అనుదినం... జనస్వరం

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

www.navatelangana.com

మంగళవారం 24-12-2024

సంపుటి : 10 సంచిక : 355 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | 14 పేజీలు | వెల : 6.50



(ఫైల్)

నోటీసుల్ని రద్దు చేయండి

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, హరీశ్‌రావు పిటిషన్లు

నేడు హైకోర్టులో విచారణ

వివరాలు 3లో

దిగ్గజ దర్శకుడు శ్యామ్ బెనగల్ కన్నుమూత

వెండితెరపై ఆర్థిక అసమానతలు, మహిళా సాధికారత, గ్రామీణ భారతాల ఆవిష్కర్త

పలువురు సినీ, రాజకీయ ప్రముఖుల సంతాపం

ముంబయి : సమాంతర సినిమాకి ఆద్యుడుగా పేరొందిన దిగ్గజ దర్శకుడు శ్యామ్ బెనగల్ (90) ఇకలేరు. కొంత కాలంగా కిడ్నీ సంబంధిత సమస్యలతో బాధపడుతున్న ఆయన ముంబ యిలోని ఓ ప్రయివేట్ ఆస్పత్రిలో సోమవారం సాయంత్రం తుదిశ్వాస విడిచారు. కమర్షియల్ సినిమాలకు భిన్నంగా సామాజిక సమస్యలు, ఆర్థిక అసమానతలు, మహిళా సాధికారతతో పాటు గ్రామీణ భారతాన్ని తన సినిమాల ద్వారా వెండితెరపై అత్యంత వాస్తవికంగా ఆవిష్కరించారు. వాస్తవిక జీవితంలోని సమస్యలను ప్రతిబింబించే సినిమాల ఉద్యమానికి నాంది పలికి, 'పయనీర్ ఆఫ్ పార్లల్ సినిమా'గా సినీ ప్రేమికుల మనసుల్ని గెల్చుకున్నారు. ఆయన మృతికి పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు సంతాపం తెలిపారు.



వివరాలు నవచిత్రంలో



అమిత్‌షా రాజీనామా చేయాల్సిందే

వామపక్షాల డిమాండ్

30న దేశవ్యాప్తంగా నిరసన దినం

జమిలీ ప్రతిపాదన సమాఖ్య నిర్మాణంపై దాడే

ఎన్నికల నిబంధనల సవరణలను ఉపసంహరించాలి

న్యూఢిల్లీ : రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోం మంత్రి అమిత్ షా వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని వామపక్ష పార్టీలు డిమాండ్ చేశాయి. సీపీఐ (ఎం), సీపీఐ, కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా (మార్క్సిస్ట్-లెనినిస్ట్), ఆల్ ఇండియా ఫార్వర్డ్‌బ్లాక్ పార్టీల నేతలు ఆదివారం న్యూఢిల్లీలో సమావేశమయ్యారు. అనంతరం సీపీఐ ప్రధాన కార్యదర్శి డి.రాజా, సీపీఐ (ఎం) పొలిట్‌బ్యూరో కో-ఆర్డినేటర్ ప్రకాష్ కరత్, సీపీఐ (ఎంఎల్) లిబరేషన్ ప్రధాన కార్యదర్శి దీపాంకర్ భట్టాచార్య, ఆర్ఎస్‌పీ ప్రధాన కార్యదర్శి మనోజ్ భట్టాచార్య, ఏఐఎఫ్‌బీ ప్రధాన కార్యదర్శి జి.దేవరాజన్ సంయుక్త ప్రకటన విడుదల చేశారు. ఆ వివరాలు...

కేంద్ర హోంమంత్రి వ్యాఖ్యలపై...

డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌ను కించపరిచి, అగౌరవపరచేలా కేంద్ర హోం మంత్రి అమిత్ షా రాజ్యసభలో చేసిన వ్యాఖ్యలు దేశవ్యాప్తంగా ఆగ్రహాన్ని కలిగించి నిరసనలకు దారితీశాయి. అయినప్పటికీ అమిత్ షా కానీ, ప్రధాని నరేంద్ర మోడీ కానీ బాధ్యత తీసుకొని దిద్దుబాటు చర్య చేపట్టేందుకు ఇష్టపడడం లేదు. ఈ నేపథ్యంలో నిరసనలను కొనసాగించాలని వామపక్ష పార్టీలు నిర్ణయించాయి. ఈ నెల 30న నిరసన దినం పాటించాలని కూడా నిర్ణయం తీసుకున్నాయి. ఆ సందర్భంగా హోం మంత్రి ...13లో

హసీనాను అప్పగించండి


భారత్‌కు బంగ్లాదేశ్ దౌత్య సందేశం 13లో.

భద్రతలేని బతుకులు

- పెరుగుతున్న కాంట్రాక్ట్ ఉద్యోగులు... తగ్గుతున్న ఆదాయాలు
- దీర్ఘకాల పెట్టుబడులపై కార్మికుల అనాసక్తి
- ధరాఘాతంతో పొదుపు శూన్యం

అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికుల కోసం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పెన్షన్ పథకానికి ఆదరణ కరువైంది. కర్ణుడి చావుకు ఆరు కారణాలు అన్న రీతిలో పథకంపై కార్మికులు ఆసక్తి చూపకపోవడానికి అనేక కారణాలు కన్పిస్తున్నాయి. 2018-23 మధ్య పది కోట్ల మందిని లబ్దిదారులుగా చేర్చాలని లక్ష్యంగా నిర్దేశించుకుంటే చేరింది మాత్రం సుమారు యాభై లక్షల మందే.

అనిశ్చితిలో ఉద్యోగాలు | పెన్షన్ పథకంపై పెదవి విరుపు



న్యూఢిల్లీ : దేశంలో ఉద్యోగావకాశాలు అందుబాటులో లేవని కేంద్రం అంగీకరిస్తోంది. అందుకే పెన్షన్ పథకంలో అసంఘటి రంగానికి చెందిన కార్మికుల వాటా గణనీయంగా పడిపోయిందని చెబుతోంది. ఇటీవల ప్రభుత్వం పార్లమెంటుకు అందజేసిన సమాచారం ప్రకారం ప్రధానమంత్రి శ్రమ యోగి మాన్-ధన్ యోజన (పీఎంఎస్‌ఏవై) పథకానికి కార్మికుల వాటా గత రెండు సంవత్సరాల కాలంలో బాగా తగ్గిపోయింది. అంటే దీనర్థం కార్మికుల సంఖ్య కూడా సగానికి సగం తగ్గింది. నిబంధనల ప్రకారం ప్రభుత్వం ఎంత వాటా చెల్లిస్తుందో కార్మికులు కూడా అంతే మొత్తాన్ని జమ చేయాల్సి ఉంటుంది.

కారణమేమిటి?

పరిశ్రమలు కాంట్రాక్ట్ కార్మికులను నియమించుకోవడం, కార్మికుల ఆదాయం తక్కువగా ఉండడం, పథకం రూపకల్పన ఆకర్షణీయంగా లేకపోవడం, అధిక ద్రవ్యోల్బణం, కార్మిక రంగంలో అనిశ్చితి వంటి కారణాలతో పెన్షన్ పథకానికి స్పందన అంతంత మాత్రంగానే ఉంటోంది. కంట్రిబ్యూటరీ పెన్షన్ పథకంలో దీర్ఘకాలం పెట్టుబడి పెట్టడం కార్మికుల ప్రాధాన్యత కాదని ఆర్థికవేత్తలు అంటున్నారు.

ఏమిటీ పథకం?

పీఎంఎస్‌వైఎం పథకాన్ని ఎన్డీఏ ప్రభుత్వం 2018లో ప్రారంభించింది. ఈ పథకం కింద అసంఘటిత రంగంలో పనిచేస్తూ 18-40 సంవత్సరాల మధ్య వయసున్న కార్మికులు తమ వయసును బట్టి నెలకు రూ.55 నుండి రూ.200 వరకూ జమ చేయాల్సి ...5లో

ఆర్థికవేత్తలు ఏమంటున్నారు?

పరిశ్రమలలో రెగ్యులర్ కార్మికులను కాంట్రాక్ట్ పద్ధతిలో తీసుకోవడం పెరుగుతోందని ఆర్థికవేత్త ప్రొఫెసర్ శ్యామ్ సుందర్ చెప్పారు. పరిశ్రమల వార్షిక సర్వే (2022-23) ప్రకారం పరిశ్రమలలో పనిచేస్తున్న 41 శాతం మంది కార్మికులవి కాంట్రాక్ట్ బతుకులే. వారికి ఉద్యోగ భద్రత ఉండదు. ద్రవ్యోల్బణం అధికంగా ఉండడంతో పొదుపుపై కార్మికులు దృష్టి సారించడం లేదు. 'సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి రావడంతో లేబర్ మార్కెట్‌లో అనిశ్చితి నెలకొంది. స్వల్పకాలిక, మధ్యకాలిక ఫలాలు అందించే పథకాలనే కార్మికులు కోరుకుంటారు. పీఎంఎస్‌ఎంవై అనేది దీర్ఘకాలిక పథకం' అని సుందర్ తెలిపారు. దేశంలో తక్కువ వేతనాలతో కూడిన ఉద్యోగాల సంఖ్య గణనీయంగా పెరుగుతోందని మరో కార్మిక ఆర్థికవేత్త ప్రొఫెసర్ అమితాబ్ కుందు చెప్పారు. ముఖ్యంగా మొత్తం ఉద్యోగులలో జీతం భత్యం లేని కుటుంబ కార్మికుల సంఖ్య 20 శాతం ఉందని ఆయన తెలిపారు. పని ఉంటుందా ఉండదా అనే అనిశ్చితి మధ్య కార్మికులు ఈ పథకంలో చేరేందుకు ఆసక్తి చూపడం లేదని, ఒకవేళ చేరినా మధ్యలోనే వైదొలుగుతున్నారని కుందు అన్నారు. పథకం ఏ వర్గాన్ని అయితే లక్ష్యంగా పెట్టుకున్నదో దానికి చెందిన కార్మికులలో చాలా మందికి ఆదాయం తక్కువగా ఉన్నదని గుర్తు చేశారు. వీరు నెలవారీగా చెల్లించాల్సిన తక్కువ మొత్తం వాయిదాలను కూడా కట్టలేకపోతున్నారని ఆయన చెప్పారు.



ప్రజాపాలన అంటే ఇదేనా?

కనీస వేతనాల సలహామండలి బోర్డులో కొందరికే చోటు సరికాదు

జీవో 21 రద్దు చేయాలి.. కార్మిక సంఘాలన్నింటికీ ప్రాతినిధ్యం కల్పించాలి

కేంద్ర, రాష్ట్ర కార్మిక సంఘాల ప్రతినిధులు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

కార్మికులకు వేతనాలను నిర్ణయించడంలో కీలకపాత్ర పోషించే కనీస వేతనాల సలహామండలి బోర్డులో కేవలం రెండు సంఘాలకే ప్రాతినిధ్యం కల్పించడమేంటి? ప్రజా, ప్రజాస్వామ్యయుత పాలన, అందరి అభిప్రాయాలు తీసుకుని ముందుకు పోవడం అంటే ఇదేనా? అని కేంద్ర, రాష్ట్ర కార్మిక సంఘాల ప్రతినిధులు రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. జీవో 21ని రద్దు చేసి ఆ బోర్డు కార్మిక సంఘాలన్నింటికీ ప్రాతినిధ్యం కల్పించేలా కొత్త జీవో తీసుకు రావాలని డిమాండ్ చేశారు. 73వ షెడ్యూల్ ఎంప్లాయిమెంట్స్‌లో కోటి మందికి సంబంధి చిన వేతనాలు పెంచకుండా కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని విమర్శించారు. సోమవారం హైదరాబాద్ లోని తెలంగాణ రాష్ట్ర కార్మిక శాఖ కార్యాలయం ఎదుట ధర్నా ...13లో

బ్యాంకర్లు సహకరించాలి

- వ్యవసాయ రుణాల పంపిణీలో వేగం పెంచండి
- పారిశ్రామిక రుణ లక్ష్యాలను అధిగమించండి
- సంక్షేమ రంగాలకు నిధులిస్తాం
- రాబోయే రోజుల్లో వైబ్రెంట్ తెలంగాణ : బ్యాంకర్ల సమావేశంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రాభివృద్ధికి సహకరించాలని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క బ్యాంకర్లకు విజ్ఞప్తి చేశారు. సోమవారం



హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల సమావేశంలో ఆయన ప్రసంగించారు. వ్యవసాయ రుణాల పంపిణీలో బ్యాంకులు వేగం పెంచాలని సూచించారు. 2024 ఖరీఫ్ సీజన్లో రూ.54,480 కోట్ల రుణాలు లక్ష్యం కాగా రూ.44,438 కోట్లు (81.57 శాతం) విడుదల చేశారని తెలిపారు. రబీ రుణాల పంపిణీకి నెలరోజుల సమయమున్నందున మరింత వేగం పెంచడం ద్వారా 100 శాతం లక్ష్యం సాధించాలని కోరారు. రాష్ట్రంలో బ్యాంకర్ల రీపేమెంట్ పెరిగిందనీ, అదే సందర్భంలో రుణాల మంజూరు తగ్గిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇది సహజ ఆర్థిక సూత్రాలకు విరుద్ధమని పేర్కొన్నారు.

ఈ విధానం నుంచి బయటపడాలని బ్యాంకర్లకు సూచించారు. రెండు నెలల వ్యవధిలోనే రూ.21 వేల కోట్లు రైతు రుణమాఫీ కింద బ్యాంకులకు రాష్ట్ర ప్రభుత్వం జమ చేసిందని గుర్తు చేశారు. టర్మ్ లోన్ల విషయంలో లక్ష్యానికి మించి పని చేయడం పట్ల బ్యాంకర్లను ఆయన అభినందించారు. అదే సందర్భంలో ఆయిల్ ఫామ్, తదితర రుణాల విషయంలో ఉదారంగా ఉండాలని కోరారు. సూక్ష్మ, చిన్న, మధ్య తరహా (ఎంఎస్ఎంఈ) పరిశ్రమల రుణ లక్ష్యాలను సాధించాలని సూచించారు. కార్పొరేట్ కంపెనీలకు పెద్ద మొత్తంలో రుణాలు ఇవ్వడం మూలంగా కొద్ది మంది చేతిలో ఆర్థిక ...13లో



అల్లు అర్జున్‌కు నోటీసులు

నేడు చిక్కడపల్లి పీఎస్‌కు రావాలని ఆదేశం

నవతెలంగాణ-హైదరాబాద్

సినీనటుడు, ఐకాన్ స్టార్ అల్లు అర్జున్‌కు చిక్కడపల్లి పోలీసులు నోటీసులు జారీ చేశారు. మంగళవారం ఉదయం 11 గంటలకు విచారణకు హాజరు కావాలని అందులో పేర్కొన్నారు. డిసెంబరు 4న ...13లో

30న మంత్రివర్గ సమావేశం

రైతు భరోసా విధి విధానాలపై చర్చ

సంక్షేమ, అభివృద్ధి పథకాల నిధుల సమీకరణపై కసరత్తు 13లో



పాఠశాలల్లో మళ్లీ డిటెన్షన్ విధానం

విద్యా హక్కు నిబంధనలకు కేంద్రం సవరణ

- 5, 8 తరగతుల విద్యార్థులకు 'పరీక్షే'
- రాష్ట్రాలదే నిర్ణయాధికారం

వివరాలు 13లో

ప్రభుత్వ రంగంతోనే నాణ్యమైన ఉచిత విద్య

సర్కారు ప్రాథమిక పాఠశాలల్లో ప్రీప్రైమరీ తరగతులు ప్రారంభించాలి

- పట్టణాలు,నగరాల్లోని కొత్త కాలనీల్లో బడులను స్థాపించాలి
- ఎయిడెడ్ విద్యాసంస్థలను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలి
- సమీకృత గురుకులాల ఆలోచన సముచిత నిర్ణయం
- విద్యలో అంతర్భాగంగా నైపుణ్యం ఉండాలి
- ఒలింపిక్స్ క్రీడల్లో రాణించాలంటే స్పోర్ట్ వర్సిటీ అవసరం

ప్రభుత్వ రంగంలో విద్యారంగం ఉంటేనే విద్యార్థులందరికీ నాణ్యమైన ఉచిత విద్య అందుతుందని టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర ఆరో విద్యా వైజ్ఞానిక మహాసభల ఆహ్వానసంఘం చైర్మెన్, ఎమ్మెల్సీ, వరంగల్-ఖమ్మం-నల్లగొండ శాసనమండలి ఉపాధ్యాయ నియోజకవర్గం ఎమ్మెల్సీ అభ్యర్థి అలుగుబెల్లి నర్సిరెడ్డి అన్నారు. అందుకోసం ప్రభుత్వాలు అవసరమైన చర్యలు చేపట్టాల్సిన అవసరముందని చెప్పారు. వచ్చే విద్యాసంవత్సరం (2025-26) నుంచి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో ప్రీప్రైమరీ తరగతులను ప్రారంభించాలని సూచించారు. తరగతికి ఒక గది, ఒక టీచర్ ఉండేలా అభివృద్ధి చేయాలని కోరారు. రాష్ట్రంలో పట్టణీకరణ, నగరీకరణ వేగంగా పెరుగుతున్నదని వివరించారు. కొత్త కాలనీల్లో ప్రభుత్వ పాఠశాలలను స్థాపించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సూచించారు. తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ పెడరేషన్ (టీఎస్‌యూటీఎఫ్) రాష్ట్ర విద్యా వైజ్ఞానిక ఆరో మహాసభలు ఈనెల 28,29,30 తేదీల్లో నల్లగొండ పట్టణంలో జరుగుతున్న సందర్భంగా నవతెలంగాణ ప్రతినిధి బొల్లె జగదీశ్వర్‌కు ఎమ్మెల్సీ నర్సిరెడ్డి ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు. ఆ వివరాలు..

విశ్వవిద్యాలయాలకు కేంద్రం ఆర్థిక సహకారం అందించాలి



విద్యారంగానికి సంబంధించి బీఆర్ఎస్ ప్రభుత్వ విధానాలు, కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలు ఎలా ఉన్నాయి? ఆ తేడాను వివరించగలరు?

బీఆర్ఎస్ ప్రభుత్వం తొమ్మిదిన్న రేండ్లు పాలించింది. ప్రభుత్వ విద్యా రంగాన్ని అభివృద్ధి చేస్తున్నామనే పేరుతో 650 గురుకులాలను అద్దె భవనాల్లో ప్రారంభించింది. 26 వేలకుపైగా ఉన్న ప్రభుత్వ, మండల పరిషత్, జిల్లా పరిషత్ పాఠశాలలతోపాటు 1,700లకుపైగా గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలను గాలికొదిలేసింది. దాని ఫలితంగా ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల సంఖ్య 2014-15 విద్యాసంవత్సరంలో 51 శాతం ఉంటే, ప్రస్తుత విద్యాసంవత్సరం (2024-25)లో 44 ...3లో



ఎన్‌హెచ్‌ఆర్‌సీ చైర్మెన్‌గా మాజీ జడ్జి వి.రామసుబ్రమణియన్

జూన్ 1 నుంచి ఈ పోస్టు ఖాళీ..ఎట్టకేలకు నియామకం 13లో



అస్తమించే సూర్యుడికి ఎదురుగా..సీపీఐ(ఎం) చిహ్నాం

బీచ్‌లో ప్రత్యేక ఆకర్షణ

తిరువనంతపురం కోవలం బీచ్‌లో అస్తమించే సూర్యుడికి ఎదురుగా భారత కమ్యూనిస్ట్ పార్టీ (మార్క్సిస్ట్) చిహ్నాం సుత్తి కొడవలి ఏర్పాటు చేశారు. పార్టీ జిల్లా సమావేశంలో భాగంగా బీచ్‌లో ఈ చిహ్నాన్ని ఏర్పాటు చేసినట్టు పార్టీ వర్గాలు తెలిపాయి. మరోవైపు నగరంలో పార్టీ శ్రేణులు కవాతు నిర్వహించాయి.

రైతాంగం పట్ల కేంద్రం విధానాలు మార్చుకోవాలి

రాష్ట్రాలపై బలవంతంగా రుద్దే యత్నం : సంయుక్త కిసాన్ మోర్చా కేంద్ర నాయకులు బి.వెంకట్

- కేంద్ర వ్యవసాయ మార్కెటింగ్ ప్రతుల దహనం



నవతెలంగాణ - ముషీరాబాద్

రైతాంగం పట్ల కేంద్ర ప్రభుత్వం విధానాలు మార్చుకోవాలని, లేదంటే ప్రతిఘటన తప్పదని సంయుక్త కిసాన్ మోర్చా కేంద్ర నాయకులు బి.వెంకట్ అన్నారు. ఎస్‌కేఎం దేశవ్యాప్త పిలుపులో భాగంగా హైదరాబాద్‌లోని ఆర్టీసీ క్రాస్ రోడ్స్ వద్ద నిరసన తెలిపారు. కేంద్ర వ్యవసాయ మార్కెట్ విధానం ప్రతులను దహనం చేశారు. ఈ సందర్భంగా బి. వెంకట్ మాట్లాడుతూ.. మూడు వ్యవసాయ నల్ల చట్టాలను తెచ్చిన మోడీ ప్రభుత్వం రైతుల పోరాటంతో వెనక్కి తగ్గినా.. చాప కింద నీరులా మళ్లీ అమలు చేయడానికి పూనుకుందన్నారు. మార్కెట్ చట్టాలను రాష్ట్రంలో రూపొందించు కుంటే మద్దతు తెలుపుతామని కేంద్రం అనడం హాస్యాస్పదం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వాల మీద బలవంతంగా రుద్దే ప్రయత్నం జరుగుతోందన్నారు. కేంద్రం చేసిన విధానాన్ని రాష్ట్రాలు అమలు చేస్తే పంటలు, సాగు విస్తీర్ణం తగ్గుతుందని, ఆత్మహత్యలు పెరుగుతాయని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం దుర్మార్గంగా వ్యవహరిస్తోందన్నారు. రైతు సంఘాల నేతలకు రాత పూర్వకంగా ఇచ్చిన ఏ హామీనీ నెరవేర్చకపోగా, ఓ రైతు నాయకుడు 28 రోజులుగా నిరాహార దీక్ష చేస్తుంటే పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఎస్‌కేఎం రాష్ట్ర కన్వీనర్లు టి.సాగర్, పశ్యపద్మ మాట్లాడుతూ.. కేంద్రం కార్పొరేట్లకు అనుకూలంగా విధానాలను రూపొందిస్తోందని అన్నారు. నోయిడాలో శాంతియుతంగా ఆందోళన చేస్తున్న రైతులపై అక్రమ కేసులు పెట్టి జైల్లో పెట్టారని.. మోడీ ప్రభుత్వం ఈ కేసులన్నింటినీ ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ మార్కెట్ల ముసాయిదాను ఉపసంహరించుకోవాలన్నారు. సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ మాట్లాడుతూ.. రైతులకు రాత పూర్వకంగా ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ఇప్పటివరకు ఏం చేశారని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం తన వైఖరిని మార్చుకోకపోతే పోరాటాలను తీవ్రం చేస్తామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో ఎస్‌కేఎం రాష్ట్ర కన్వీనర్లు విస్సా కిరణ్, బి.రాము, వస్కుల మట్టయ్య, సదానందం, ప్రసాద్, కార్మిక సంఘాల నాయకులు ఎస్.వి రమ, నాయకులు ఆర్.వెంకటరాములు, శంకర్, కొండల్, ప్రభులింగం, బి.ప్రసాద్, మూడ్ శోభన్, బొప్పని పద్మ, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.నాగరాజు, డీవైఎఫ్ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనగంటి వెంకటేష్, పీడీఎస్‌యూ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ రంగంతోనే నాణ్యమైన ఉచిత విద్య

(మొదటిపేజీ తరువాయి)

శాతానికి పడిపోయింది. అదే కాలంలో ప్రయివేటు బడుల్లో 49 శాతం నుంచి 56 శాతానికి విద్యార్థుల సంఖ్య పెరిగింది. ఈ పదేండ్లలో ప్రభుత్వ పాఠశాలల నుంచి ప్రయివేటు బడుల్లో ఏడు శాతం మంది విద్యార్థులు చేరారు. దీన్ని బట్టి ప్రభుత్వ విద్యారంగం బాగా క్షీణించిందని ఈ గణాంకాలు రుజువు చేస్తున్నాయి. ఉన్నత విద్యారంగంలో కూడా అదే పరిస్థితి ఉన్నది. ప్రభుత్వ జూనియర్, డిగ్రీ, పాలిటెక్నిక్ కాలేజీల అభివృద్ధికి ఎలాంటి చర్యలు తీసుకోలేదు. ప్రభుత్వ కాలేజీల్లో ఖాళీగా ఉన్న అధ్యాపకుల పోస్టుల భర్తీ గురించి పట్టించుకోలేదు. ప్రభుత్వ విశ్వవిద్యా లయాల్లో ఆచార్య, సహాచార్య పోస్టులను భర్తీ చేయకుండా వదిలేసింది. బ్లాక్‌గ్రాంట్‌ను కూడా పెంచలేదు. ఇంకోవైపు పది ప్రయివేటు విశ్వవిద్యా లయాలకు రెండు చట్టాల ద్వారా బీఆర్‌ఎస్ ప్రభుత్వం అనుమతించింది. విశ్వవిద్యాలయాల్లో వీసీ పోస్టులను కూడా ఏండ్ల తరబడి ఇన్‌చార్జీలతోనే కొనసాగించింది. ఇలా కేజీ టు పీజీని గత ప్రభుత్వం విస్మరించింది.

రాష్ట్రంలో ప్రభుత్వం మారింది. గతేడాది డిసెంబర్ ఏడున కాంగ్రెస్ అధికారాన్ని చేపట్టింది. స్కూల్ అసిస్టెంట్లు, పండితులు, పీఈటీ కలిపి 21 వేలకుపైగా పోస్టులను పదోన్నతుల ద్వారా భర్తీ చేసింది. గత ప్రభుత్వం 5,089 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి డీఎస్సీ ప్రకటించింది. కాంగ్రెస్ ప్రభుత్వం దాన్ని రద్దు చేసి 11,062 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి డీఎస్సీ నోటిఫికేషన్‌ను జారీ చేసింది. డీఎస్సీ చరిత్రలోనే అతితక్కువ కాలంలో ఉపాధ్యాయ నియామకాలను పూర్తి చేసింది.

గత ప్రభుత్వం పాఠశాలల పారిశుధ్యం నిర్వహణ బాధ్యతను గ్రామపంచాయతీలు, మున్సిపాల్టీలు, మున్సిపల్ కార్పొరేషన్లకు అప్పగించింది. అది సక్రమంగా అమలు కాలేదు. దీంతో పాఠశాలల్లో పారిశుధ్యం సమస్య తీవ్రంగా ఉన్నది. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక విద్యార్థుల సంఖ్యను బట్టి ఆరు దొంతరల్లో రూ.మూడు వేల నుంచి రూ.20 వేల వరకు నెలవారీగా పాఠశాల నిర్వహణకు గ్రాంట్‌ను విడుదల చేస్తున్నది. ప్రభుత్వ పాఠశాలలన్నింటికీ ఉచిత విద్యుత్ అమలవుతున్నది. ఈ ప్రభుత్వం విద్యారంగంపై కొంత శ్రద్ధ వహిస్తు న్నది. ప్రభుత్వ చర్యలు



పరవాలేదనిపిస్తున్నది.

విద్యాకమిషన్ ఏర్పాటు పట్ల మీ అభిప్రాయమేంటీ?

రాష్ట్ర ప్రభుత్వం రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ఆకునూరి మురళి చైర్మెన్‌గా విద్యా కమిషన్‌ను ఏర్పాటు చేసింది. ఇది స్వాగతించాల్సిన విషయం. ప్రాథమిక విద్య నుంచి ఉన్నత విద్య వరకు పరిశీలిస్తున్నది. ప్రభుత్వ విద్యారంగం బలోపేతం కావడం ద్వారానే బాలబాలికలందరికీ నాణ్యమైన ఉచిత విద్య అందించడానికి అవకాశం ఉంటుంది. అందుకోసం అవసరమైన చర్యలు ప్రభుత్వాలు తీసుకోవాలి. ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో వచ్చే విద్యాసంవత్సరంలో ప్రీప్రైమరీ తరగతులను ప్రారంభించాలి. ప్రాథమిక పాఠశాలల్లో తరగతికొ 15 మంది విద్యార్థులు తగ్గకుండా పాఠశాలలను పునర్‌వ్యవస్థీకరించాలి. తరగతికి ఒక గది, ఒక టీచర్ ఉండేలా చూడాలి. ప్రాథమిక పాఠశాలను అభివృద్ధి చేయాల్సిన తక్షణ అవసరమున్నది.

రాష్ట్రంలో పట్టణీకరణ, నగరీకరణ వేగంగా విస్తరిస్తున్నది. ఎలాంటి చర్యలు తీసుకోవాలంటారు?

రాష్ట్రంలో పట్టణీకరణ, నగరీకరణ వేగంగా పెరుగుతున్న మాట వాస్తవం. అందుకనుగుణంగా పట్టణాలు, నగరాల్లో నూతనంగా ఏర్పడిన కాలనీల్లో ప్రభుత్వ బడులను స్థాపించాలి. గత 30 ఏండ్లుగా అలాంటి చర్యలు తీసుకోలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం పట్టణాలు, నగరాలపై దృష్టిసారించాలి. కొత్త కాలనీల్లో అవసరం మేరకు ప్రభుత్వ పాఠశాలలను వచ్చే విద్యాసంవత్సరంలోగా ప్రారంభించాలి.

ప్రభుత్వ విద్యాసంస్థల్లో విద్యార్థుల నమోదును పెంచడానికి ఎలాంటి చర్యలు చేపడితే బాగుంటుంది?

రాష్ట్రంలో ప్రభుత్వ విద్యాసంస్థల్లో అడ్మిషన్లు తీసుకోగలిగే మేరకు విద్యార్థులు చేరని పాఠశాలలు, కళాశాలలు ఉన్నాయి. వాటిలో పూర్తిస్థాయిలో అడ్మిషన్ల సంఖ్య పెరిగే విధంగా చర్యలు చేపట్టాలి. విద్యార్థులు చేరే విధంగా వచ్చే వేసవి కాలంలో తగు చర్యలు తీసుకోవాలి. విద్యారంగంలో వేస్టేజ్‌ను తగ్గించాలి. గ్రామీణ ప్రాంతంలో ఉన్న ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కాలేజీల్లో విద్యార్థుల నమోదు తక్కువగా ఉంటున్నది. ప్రభుత్వం తగు చర్యలు తీసుకుని ఆయా కాలేజీల్లో విద్యార్థుల నమోదును పెంచడానికి కృషి చేయాలి.

రాష్ట్రంలో ఎయిడెడ్ విద్యాసంస్థలపై ప్రభుత్వం ఏం చర్యలు తీసుకోవాలంటారు?

రాష్ట్రంలో ఎయిడెడ్ విద్యాసంస్థలు ప్రముఖ పాత్ర పోషించాయి. ఈ విద్యాసంస్థలన్నీ హైదరాబాద్, వరంగల్ సహా పాత జిల్లా కేంద్రాల్లోనే ఉన్నాయి. వాటిలో 2004 నుంచి ఖాళీ పోస్టుల భర్తీ చేసేందుకు అనుమతి లేదు. దీంతో ఆ పాఠశాలలు, కాలేజీల యాజమాన్యాలు ప్రయివేటుకు మార్చుకుంటున్నాయి. కొన్ని ఎయిడెడ్ విద్యాసంస్థలను మూసివేసి ఆ స్థలాల్లో షాపింగ్ కాంప్లెక్స్‌లు చేసిన పరిస్థితి కనిపిస్తున్నది. ఇలాంటి ఎయిడెడ్ విద్యాసంస్థలను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలి. యాజమాన్యాలు విద్యాసంస్థలను నడుపుతామంటే ఖాళీ పోస్టుల భర్తీకి అనుమతించాలి.

గత ప్రభుత్వం గురుకులాలను ప్రారంభించింది. ఈ ప్రభుత్వం సమీకృత గురుకులాలను ప్రారంభిస్తున్నది. దీనిపై ఏమంటారు?

గత ప్రభుత్వం 650 గురుకులాలను అద్దె భవనాల్లో ప్రారంభించింది. కులాల వారీగా, మతాల వారీగా చదువుకునే విధంగా ఏర్పాటు చేసింది. ఈ ప్రభుత్వం సమీకృత గురుకులాల పేరుతో ప్రారంభిస్తున్నది. నూతన భవనాల నిర్మాణాలను చేపట్టాలని నిర్ణయించింది. సాంఘిక, గిరిజన, బీసీ, మైనార్టీ సంక్షేమ గురుకులాలను కలిపి ఒకే దగ్గర ఏర్పాటు చేస్తున్నది. విద్యార్థులందరికీ ఒకే దగ్గర విద్యను బోధిస్తామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రకటించారు. దీన్ని ఆహ్వానిస్తున్నాను. ఇది సముచిత నిర్ణయం. 54 ఇంటిగ్రేటెడ్ గురుకులాలకు శంకుస్థాపన చేశారు. తద్వారా 216 గురుకులాలకు ఈ భవనాల్లో తరగతులు నిర్వహించే అవకాశముంటుంది. మిగిలిన 439 గురుకులాలు కూడా భవనాల నిర్మాణానికి వచ్చే విద్యాసంవత్సరంలో తగు చర్యలు తీసుకోవాలి.

స్కిల్స్ యూనివర్సిటీ, స్పోర్ట్స్ యూనివర్సిటీ ప్రారంభించడం పట్ల మీ అభిప్రాయమేంటీ?

నైపుణ్యం అనేది విద్యలో అంతర్భాగంగా ఉండాలి. కానీ ప్రయివేటు రంగం పెరిగిపోవడం వల్ల విద్యార్థులు నైపుణ్యం ఉండడం లేదు. ముఖ్యంగా ఇంజినీరింగ్, వృత్తి విద్యా కాలేజీలు 90 శాతం ప్రయివేటు రంగంలో ఉన్నాయి. దాని వల్ల నైపుణ్యాల కొరత ఏర్పడింది. ఈ స్థితిలో ప్రభుత్వ చొరవతో స్కిల్ వర్సిటీ ఏర్పాటు చేయడం మంచి నిర్ణయం. ప్రపంచస్థాయిలో ఒలింపిక్స్, ఇతర క్రీడల్లో భారత్ పతకాల సాధనలో జనాభాతో పోల్చినపుడు అతి స్వల్పంగా ఉన్నది. ప్రపంచస్థాయి క్రీడల్లో రాణించాలంటే ప్రత్యేక శిక్షణ అవసరం. వ్యక్తిగతంగా శిక్షణ తీసుకోవడం ఔత్సాహిక క్రీడాకారులకు కష్టంగా ఉంటుంది. వ్యయంతో కూడుకున్నది. అందువల్ల ఈ స్పోర్ట్స్ యూనివర్సిటీ ఆవశ్యకత ఉందని భావిస్తున్నాను. కేంద్ర ప్రభుత్వం కూడా ఇలాంటి విశ్వవిద్యాలయాలను ఏర్పాటు చేయాలి. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈ విశ్వవిద్యాలయాలకు ఆర్థిక సహకారం అందించాలి.

పనికి తగ్గ వేతనం.. గుర్తింపు లేదు

- ఆశాలను ఏఎన్‌ఎంలుగా గుర్తించాలి : కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్కైలాబ్ బాబు, ఆశాల యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు జయలక్ష్మి
- వనపర్తి, గద్వాలలో ఆశా వర్కర్ల బస్సుజాతా



నవతెలంగాణ - వనపర్తి /జోగులాంబ గద్వాల

రాష్ట్రంలో ఆశా వర్కర్ల చేత అనేక రకాల పనులు చేయిస్తూ సరైన వేతనం, గుర్తింపు ఇవ్వడం లేదని, వారిని ప్రభుత్వం ఏఎన్‌ఎంలుగా గుర్తించాలని కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్కైలాబ్ బాబు, తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు పి.జయలక్ష్మి డిమాండ్ చేశారు. ఆశా వర్కర్ల బస్సు జాతా సోమవారం వనపర్తి, గద్వాల జిల్లాల్లో సాగింది. ఈ సందర్భంగా ఆశా కార్యకర్తలు, నాయకులు ఘన స్వాగతం పలికారు. వనపర్తిలోని పాలిటెక్నిక్ కళాశాల నుంచి ధర్నాచౌక్ మరికుంట వరకు బతుకమ్మలు, బోనాలతో బస్సుజాతా బృందంతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం జరిగిన బహిరంగ సభలో స్కైలాబ్ బాబు, జయలక్ష్మి మాట్లాడారు. ఫిబ్రవరిలో జరగనున్న రాష్ట్ర బడ్జెట్ సమావేశాల్లోనే ఆశా కార్యకర్తలకు ఫిక్స్ వేతనం రూ.18000 నిర్ణయించి అమలు చేయాలని డిమాండ్ చేశారు. పీఎఫ్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత కల్పించి రిటైర్మెంట్ బెనిఫిట్స్ సౌకర్యం కల్పించాలని కోరారు. ఫిబ్రవరి బడ్జెట్ సమావేశాల్లో ఫిక్స్‌డ్ వేతనం ప్రకటించకపోతే రాష్ట్ర వ్యాప్తంగా పెద్దఎత్తున పోరాటాలు చేస్తామని హెచ్చరించారు.

సీబీఐటీ ఇంజినీరింగ్ కాలేజీలో తొలగించిన ఉద్యోగులను విధుల్లోకి తీసుకోవాలి

- సీఐటీయూ



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

సీబీఐటీ ఇంజినీరింగ్ కాలేజీ నుంచి తొలగించిన ఆరుగురు నాన్‌టీచింగ్ ఉద్యోగులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని తెలంగాణ ప్రయివేటు ఇంజినీరింగ్ కాలేజీల నాన్‌టీచింగ్ స్టాఫ్ ఫెడరేషన్ గౌరవాధ్యక్షులు, సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్ డిమాండ్ చేశారు. జీతభత్యాలు పెంచాలని అడిగితే ఉద్యోగం నుంచి తొలగించడమేంటని ప్రశ్నించారు. ఇదే విషయంపై సోమవారం హైదరాబాద్ లోని రాష్ట్ర కార్మికశాఖ కార్యాలయంలో డిప్యూటీ లేబర్ కమిషనర్ (రంగారెడ్డి జిల్లా)కు వినతిపత్రాన్ని అందజేశారు. జి.సంజీవ, పి.యాదగిరి, వి.యాదగిరి, అహ్మద్ బాసా, రమేశ్, శ్రీనివాస్‌లు 28 ఏండ్లుగా సీబీఐటీలో సేవలు అందించారని డీసీఎల్‌కు వివరించారు. దీనిపై ఉన్నతాధికారులకు, యజమాన్యానికి పలుమార్లు విజ్ఞప్తి చేసినా ఫలితం లేకుండా పోయిందని వాపోయారు. ఏండ్లుగా పనిచేసిన వారిని ఏకపక్షంగా ఎలా తీసేస్తారని ప్రశ్నించారు. దీనికి డీసీఎల్ స్పందిస్తూ ఈ నెల 28న సీబీఐటీ యాజమాన్యం, కార్మికులతో జాయింట్ మీటింగ్ ఏర్పాటు చేస్తామని హామీనిచ్చిందని తెలిపారు. ఆ సమావేశంలో యాజమాన్యం సానుకూలంగా స్పందించి 28 ఏండ్ల పాటు సీబీఐటీలోనే సేవలందించిన ఆరుగురు ఉద్యోగులను విధుల్లోకి తీసుకోవాలని కోరారు.

సీపీఐ(ఎం) మధ్యప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శిగా జస్విందర్ సింగ్



నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

సీపీఐ(ఎం) మధ్యప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శిగా జస్విందర్ సింగ్ తిరిగి ఎన్నికయ్యారు. 30 మంది సభ్యులతో రాష్ట్ర కమిటీ ఎన్నిక కాగా 11 మందితో రాష్ట్ర కార్యదర్శి వర్గం ఎన్నికైంది. మధ్యప్రదేశ్‌లోని ఇండోర్ జిల్లాలో బీఆర్ అంబేద్కర్ స్వగ్రామం మాహులో జరుగుతున్న సీపీఐ(ఎం) మధ్యప్రదేశ్ రాష్ట్ర మహాసభ సోమవారం నాటితో ముగిసింది. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) పొలిట్ బ్యూరో సభ్యురాలు సుభాషిణి అలీ మాట్లాడుతూ ప్రస్తుత రాజకీయ సవాళ్లను వివరించి, వాటిని ఎదుర్కొనేందుకు పార్టీ, వామపక్షాల బలాన్ని పెంచుకోవాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు. ఆర్ఎస్ఎస్, బీజేపీ దాడుల నుంచి రాజ్యాంగాన్ని పరిరక్షించుకో వాల్సి ఉందని స్పష్టం చేశారు. పొలిట్‌బ్యూరో సభ్యులు అశోక్ ధావలే, కేంద్ర కమిటీ సభ్యులు ఆర్. అరుణ్ కుమార్ రాజకీయ, సంస్థాగత అంశాలను నొక్కి చెప్పారు. రాష్ట్ర కార్యదర్శి జస్విందర్ సింగ్ రాజకీయ, సంస్థాగత నివేదికను ప్రవేశపెట్టారు. 26 జిల్లాల నుంచి 198 మంది ప్రతినిధులు పాల్గొన్నారు. నివేదికపై జరిగిన చర్చలో 47 మంది పాల్గొన్నారు. అనంతరం నివేదికను మహాసభ ఏకగ్రీవంగా ఆమోదించింది. ఎనిమిది తీర్మానాలను కూడా మహాసభ ఆమోదించింది.

సీపీఐ(ఎం) ఛత్తీస్‌గఢ్ రాష్ట్ర కార్యదర్శిగా బాల్‌సింగ్



నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

సీపీఐ(ఎం) ఛత్తీస్‌గఢ్ రాష్ట్ర కార్యదర్శిగా బాల్‌సింగ్ ఎన్నికయ్యారు. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని సూరజ్‌పూర్ జిల్లా బిశ్రాంపూర్‌లో జరిగిన సీపీఐ(ఎం) ఛత్తీస్‌గఢ్ రాష్ట్ర మహాసభలో 23 మందితో రాష్ట్ర కమిటీ ఎన్నికైంది. అలాగే ఆరుగురితో రాష్ట్ర కార్యదర్శివర్గం ఎన్నికైంది. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) పొలిట్ బ్యూరో సభ్యులు రామచంద్ర డోమ్, కేంద్ర కార్యదర్శి వర్గ సభ్యుడు జోగేంద్ర శర్మ పార్టీ సంస్థాగత నిర్మాణాన్ని పటిష్టం చేయాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు. రాష్ట్ర కార్యదర్శిగా ఎంకె నంది రాజకీయ, నిర్మాణ నివేదికను ప్రవేశపెట్టారు. ఈ నివేదికను ప్రతినిధులు చర్చించి ఏకగ్రీవంగా ఆమోదించారు. నూతన కార్యదర్శిగా ఎన్నికైన బాల్‌సింగ్ మెరుగైన పరిస్థితులు, న్యాయమైన వేతనాలు, సామాజిక న్యాయం కోసం స్థానిక కార్మికులు, రైతులు, గిరిజనులను సంఘటితం చేయడంలో కీలక పాత్ర పోషించారు.

నోటీసుల్ని రద్దు చేయండి

- బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్, హరీశ్‌రావు పిటిషన్లు
- నేడు హైకోర్టులో విచారణ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

జయశంకర్ భూపాలపల్లిలోని మేడిగడ్డ ప్రాజెక్టు కుంగిపోవడానికి అక్రమాలే కారణమనే కేసులో కింది కోర్టు ఇచ్చిన నోటీసులను, కింది కోర్టులో కేసును కొట్టేయాలంటూ బీఆర్‌ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి హరీష్‌రావు హైకోర్టులో పిటిషన్ వేశారు. జయశంకర్ భూపాలపల్లి మొదటి తరగతి జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ కోర్టులో ఎన్ రాజలింగమూర్తి గతేడాది నవంబర్ ఏడున వేసిన పిటిషన్‌ను కోర్టు కొట్టేసింది. ఈ మేరకు గత జనవరి 12న ఇచ్చిన ఉత్తర్వులను సమీక్ష చేయాలంటూ రాజలింగమూర్తి భూపాలపల్లిలోని సెషన్స్ కోర్టులో పిటిషన్ వేశారు. ఈ కేసులో కేసీఆర్, హరీష్‌రావుతోపాటు నాటి స్పెషల్ చీఫ్ సెక్రెటరీ రజత్ కుమార్, సీఎంఓ కార్యదర్శి స్మితా సబర్వాల్, ఇంజినీర్ ఇన్ చీఫ్ హరిరామ్, చీఫ్ ఇంజినీర్ శ్రీధర్, మేఘా నిర్మాణ సంస్థ అధినేత కృష్ణారెడ్డి, ఎల్అండ్‌టీ సంస్థలకు గత జులై 10న నోటీసులు వెలువడ్డాయి. ఆ నోటీసులను కొట్టేయాలంటూ వాళ్లిద్దరూ సోమవారం హైకోర్టులో పిటిషన్ వేశారు. ప్రయివేట్ వ్యక్తి పిటిషన్ విచారణ జరిపే అధికార పరిధి సెషన్స్ జడ్జికి, ఈ మేరకు మెజిస్ట్రేట్ ఇచ్చిన తీర్పు ఉందనీ, దాన్ని సమీక్ష చేసే పరిధి సెషన్స్ కోర్టుకు లేదన్నారు. కేసీఆర్, హరీష్‌రావు దాఖలు చేసిన పిటిషన్‌పై హైకోర్టు మంగళవారం విచారిస్తుంది.

మోహన్‌బాబుకు లభించని ఊరట

విలేకరిపై దాడి కేసులో ముందస్తు బెయిల్ ఇవ్వాలని కోరుతూ సినీనటుడు మోహన్‌బాబు వేసిన పిటిషన్‌ను సోమవారం జస్టిస్ లక్ష్మణ్ కొట్టేశారు. కేసులోని అభియోగాలు తీవ్రమైనందున ముందస్తు బెయిల్ ఇవ్వలేమన్నారు. కేసు విచారణను ఎదుర్కొనాల్సిందేనని చెప్పారు. కింది కోర్టులో బెయిల్ పిటిషన్ వేసుకుంటామనీ, సత్వరమే ఆ పిటిషన్‌ను విచారించి ఉత్తర్వుల జారీకి ఆదేశాలు ఇవ్వాలని మోహన్‌బాబు లాయర్ కోరగా అందుకు న్యాయమూర్తి నిరాకరించారు. నిబంధనల ప్రకారం కింది కోర్టును ఆశ్రయించవచ్చనీ, అక్కడ విచారణ చేశాకే తగిన ఆదేశాలు ఉంటాయని చెప్పారు.

పట్నం నరేందర్‌రెడ్డికి ఊరట

లగచర్లలో అధికారులపై దాడి కేసులో నిందితుడు కానప్పటికీ తనను పోలీసులు అరెస్టు చేసే అవకాశం ఉందంటూ మాజీ ఎమ్మెల్యే, బీఆర్‌ఎస్ నేత పట్నం నరేందర్‌రెడ్డికి సోమవారం హైకోర్టు ముందస్తు బెయిల్ ఇచ్చింది. ఎఫ్ఐఆర్‌లో పేరు లేకపోయినప్పటికీ తన పేరు చేర్చే అవకాశం ఉందంటూ నరేందర్‌రెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. ఇప్పటికే ఈ కేసులో నరేందర్‌రెడ్డిని పోలీసులు అరెస్టు చేశారని గుర్తు చేసిన న్యాయమూర్తి ఈ పిటిషన్‌లో ముందస్తు బెయిల్ మంజూరు చేశారు.

నిరంకుశ, కార్పొరేట్ అనుకూల ప్రభుత్వంపై రైతుల ఆగ్రహం

రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు ఎస్కేఎం లేఖ

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

నిరంకుశ, కార్పొరేట్ అనుకూల ఎన్డీఏ ప్రభుత్వానికి వ్యతిరేకంగా రైతులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా జాతీయ పాలసీ ఫ్రేమ్‌వర్క్ కాపీలను దహనం చేశారు. అలాగే రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్కేఎం) లేఖ రాసింది. వ్యవసాయ ప్రాథమిక మార్కెట్ కమిటీ (ఏపీఎంసీ)లను నిర్వీర్యం చేస్తూ మోడీ సర్కార్ దొడ్డిదారిన తీసుకొచ్చిన జాతీయ వ్యవసాయ మార్కెటింగ్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేసింది. ఎస్కేఎం పిలుపులో భాగంగా దేశంలో అన్ని రాష్ట్రాల్లో ఆందోళనలు, నిరసనలు జరిగాయి. ఫ్రేమ్‌వర్క్ కాపీలను రైతులు దహనం చేశారు. పంజాబ్, హర్యానా, ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, పశ్చిమ బెంగాల్, జార్ఖండ్, హిమాచల్ ప్రదేశ్, రాజస్థాన్, తమిళనాడు, ఒరిస్సా, కర్ణాటక, పుదుచ్చేరి, కేరళ, త్రిపుర, మధ్యప్రదేశ్ తదితర రాష్ట్రాల్లో ఆందోళన జరిగింది. హిమాచల్‌ప్రదేశ్‌లో మంచు కురుస్తున్న ప్పటికీ రైతులు తమ ఆందోళనను కొనసాగించారు. అలాగే వివిధ రాష్ట్రాల్లోనూ వర్షాన్ని సైతం లెక్క చేయకుండా ఆందోళన సాగించారు. ఉత్తరప్రదేశ్‌లో జరిగిన ఆందోళలో ఏఐకేఎస్ నేతలు హన్నన్ మొల్లా, కృష్ణప్రసాద్‌తో పాటు పలువురు కేంద్ర నాయకులు పాల్గొన్నారు. రైతు నాయకుడు జగ్జీత్ సింగ్ దల్లేవాల్ ప్రాణాలను కాపాడేందుకు తక్షణమే జోక్యం చేసుకోవాలని, నోయిడా-గ్రేటర్ నోయిడా జైలులో ఉన్న రైతులను విడుదల చేయాలని, జాతీయ వ్యవసాయ మార్కెటింగ్ విధానాన్ని రద్దు చేయాలని, తక్షణమే సమన్వయం చేయాలని రాష్ట్రపతికి ఇచ్చిన మెమోరాండంలో రైతులు విజ్ఞప్తి చేశారు. వీటిపై చర్చించాలని కేంద్ర ప్రభుత్వాన్ని రైతు సంఘాలు కోరాయి. అదే విధంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము జోక్యం చేసుకుని ప్రధానమంత్రి, హోం మంత్రితో తక్షణమే చర్చలు జరపాలని కోరారు. రైతు నాయకుడికి ఏదైనా అవాంఛనీయ సంఘటన ఎదురైతే, దానికి పూర్తి బాధ్యత ప్రధాని నరేంద్ర మోడీ, హోం మంత్రి అమిత్ షా, పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్, హర్యానా ముఖ్యమంత్రి నయాబ్ సింగ్ సైనీలదేనని రైతుల సంఘాలు హెచ్చరించాయి.



దేశవ్యాప్తంగా జాతీయ పాలసీ ఫ్రేమ్‌వర్క్ కాపీలు దహనం



స్వంతపాట మాని వంతపాట



సంపాదకీయం

"పీల్చే ముందు ఒకసారి గాలిని కూడా తనిఖీ చెయ్... లేదా ఈ గాలిలో ఎన్ని రాజకీయాలో, ఎన్ని అరాచకీయాలో..." అంటాడు అలిశెట్టి ప్రభాకర్. కానీ, దీనికి స్వయం ప్రతిపత్తి కలిగిన రాజ్యాంగ సంస్థయిన ఎన్నికల సంఘం కూడా మినహాయింపు కాదా? అన్నది ఇప్పుడు అందరి మెదళ్లనూ తొలుస్తున్న సమస్య! తన నైతిక ప్రవర్తనా నియమావళికి ఎన్నికల సంఘం ప్రతిపాదిస్తున్న సవరణలే ఈ సందేహానికి కారణం. ఎన్నికలకు సంబంధించిన ఎలక్ట్రానిక్ రికార్డులను తనిఖీ చేసేందుకు అనుమతించే నిబంధనల్లో ఎన్నికల సంఘం(ఈసీ) మార్పులు చేయడానికి పూనుకుంది. దేశంలో ఎన్నికల నిర్వహణలో పూర్తి పారదర్శకత తీసుకురావాలని, అనుమానాలకు తావులేని విధంగా ఎన్నికలు నిర్వహించాలని ప్రజాస్వామ్యవాదులు డిమాండ్ చేస్తుంటే, వాటిని తుంగతోకి తొక్కుతూ కేంద్ర ప్రభుత్వం గోప్యతకే ప్రాధాన్యం ఇస్తోంది. ఎన్నికల ప్రక్రియను మరింత రహస్యంగా మార్చే దిశగా కీలక నిర్ణయం తీసుకుంది. ఇది ఒక రకంగా రాజకీయ పార్టీల హక్కులను హరించడమే అవుతుంది.

> కేంద్ర సర్కార్ తీరు ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టు. ఎన్నికల సంఘంపై కేంద్ర ప్రభుత్వ పెత్తనం ఏమాత్రం శ్రేయస్కరం కాదు. భారతదేశ ఎన్నికల కమిషన్‌కు ప్రపంచంలోనే అత్యంత పేరు ప్రఖ్యాతులు ఉన్నాయి. దాని పనితీరును ప్రపంచదేశాలు అనేక సందర్భాల్లో శ్లాఘించాయి. ఇంతటి గొప్ప నేపథ్యం ఉన్న ఎన్నికల కమిషన్‌ను మోడీ ప్రభుత్వం తమ కనుసన్నల్లో పెట్టుకోవాలని చూడటం ప్రజాస్వామ్యానికి విఘాతం. ఈసీ విధుల్లో మోడీ ప్రభుత్వం జోక్యం మానుకోవాలి. లేనిపక్షంలో దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున వ్యతిరేకత పెల్లుబుకుతుందనడంలో సందేహమే లేదు.

దేశంలో ప్రజాస్వామిక విలువలను వమ్ము చేయడమే గాక రాజ్యాంగ వ్యవస్థల స్ఫూర్తిని కూడా దెబ్బతీస్తూ నరేంద్రమోడీ ప్రభుత్వం నిరంకుశ చర్యలకు పాల్పడుతూనే ఉంది. ఈ క్రమంలో బాహాటంగా బరితెగించి వ్యవహరించినవి కొన్నయితే, అచ్చంగా చట్టబద్ధంగా చట్టం కోసమే చేస్తున్నట్టు నటిస్తూ చాపకింద నీరులా తమ పని చక్కబెట్టుకునేవి మరికొన్ని. ఎన్నికల నిర్వహణతో పాటు పోటీ చేసే అభ్యర్థులకు సంబంధించిన ఎలక్ట్రానిక్ డాక్యుమెంట్లు (సీసీటీవీ కెమెరా ఫుటేజీ, వెబ్‌కాస్టింగ్ ఫుటేజీ లాంటివి), వీడియో రికార్డింగ్‌లను సామాన్య ప్రజలు తనిఖీ చేసేందుకు వీల్లేకుండా ఎన్నికల నిబంధనల్లో సవరణలు తీసుకోస్తోంది. అధికారపక్షం కుట్రలు బయటకు రాకుండా చేసేందుకు ఈ నిషేధం విధించింది. ఇవన్నీ చూస్తుంటే ఈసీ తన స్వతంత్రతను కోల్పోతోందని స్పష్టమవుతోంది.

ఎలాంటి ప్రలోభాలకూ, అనైతిక ప్రభావాలకూ, అక్రమాలకూ అవకాశమివ్వకుండా... అత్యంత పారదర్శకంగా, స్వేచ్ఛగా ఎన్నికలు నిర్వహించడం ఎన్నికల సంఘం బాధ్యత. కానీ అవాంఛ నీయమైన రాజకీయ జోక్యాలతో ఎన్నికల సంఘం డూడూ బసవన్నలా తలాడించే వారితో నిండిపోతోంది. చివరికి ఎన్నికల్లో ఆ స్వేచ్ఛా, పారదర్శకతలే కొడిగట్టిన దీపాలవుతున్నాయి. మూడో దఫా మోడీ పాలనలో అది మరింత తీవ్రమై ఎన్నికల సంఘమంటే ఏలినవారి వ్యూహాలకు గుడ్డిగా తలాడించే కీలుబొమ్మగా మారింది. ఇందుకు ఉదాహరణలు కోకొల్లలు.

పార్లమెంటరీ ప్రజాస్వామ్యానికి తీవ్ర విఘాతం కలిగిస్తూ, భారత సమాఖ్య స్ఫూర్తికి సమాధి కట్టే వివాదాస్పద 'జమిలి ఎన్నికల' అంశం ఇప్పటికే జేపీసీ ముందు ఉంది. ఈ తరుణంలో ఉన్నట్టుండి ఈ సవరణకు ఉరుకులాడటం ఆశ్చర్యానికే కాదు, పలు అనుమానాలకూ, ఆందోళనలకూ గురిచేస్తోంది. ఎన్నికల సంఘం స్వయం ప్రతిపత్తినే సందేహాస్పదంగావిస్తోంది. ప్రస్తుతం ఎన్నికల ప్రవర్తనా నియమావళిలో ఉన్న అంశాలే అనేకం అమలుకు నోచుకోవడం లేదు. ఎన్నికల్లో డబ్బు, మద్యం ప్రభావాలను ఈసీ నియంత్రించలేక పోతోంది. ఎన్నికల్లో కుల మత విభజనలనూ, విద్వేషాలనూ అడ్డుకట్టు వేయలేక పోతోంది. నేర స్వభావం గల నేతలను పోటీ నుంచి నివారించలేకపోతోంది. తన నియంత్రణలోని అతిక్రమణలనే అడ్డుకోలేని ఎన్నికల సంఘం, తాజా నింబంధనలకు ప్రయత్నించడం అవాంఛనీయం, రాజ్యాంగ విరుద్ధం. వాటన్నిటినీ వదిలేసి ఏలినవారి ఆలోచనలకు ఊడిగం చేయడానికి వ్యవస్థలు దిగజారితే అంతకన్నా విషాదమేముంటుంది?

కేంద్ర సర్కార్ తీరు ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టు. ఎన్నికల సంఘంపై కేంద్ర ప్రభుత్వ పెత్తనం ఏమాత్రం శ్రేయస్కరం కాదు. భారతదేశ ఎన్నికల కమిషన్‌కు ప్రపంచంలోనే అత్యంత పేరు ప్రఖ్యాతులు ఉన్నాయి. దాని పనితీరును ప్రపంచదేశాలు అనేక సందర్భాల్లో శ్లాఘించాయి. ఇంతటి గొప్ప నేపథ్యం ఉన్న ఎన్నికల కమిషన్‌ను మోడీ ప్రభుత్వం తమ కనుసన్నల్లో పెట్టుకోవాలని చూడటం ప్రజాస్వామ్యానికి విఘాతం. ఈసీ విధుల్లో మోడీ ప్రభుత్వం జోక్యం మానుకోవాలి. లేనిపక్షంలో దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున వ్యతిరేకత పెల్లుబుకుతుందనడంలో సందేహమే లేదు.

కేంద్రం వ్యవస్థలను లోబరుచుకుని దొడ్డిదారిన తన ప్రయోజనాలను సాధిస్తానంటే అది ఎలా సమంజస మవుతుంది? దీనికి వంతపాడితే వ్యవస్థల స్వతంత్రతకు విలువేముంటుంది? ఇప్పటికే కొన్ని అంశాల వలన ఈసీ తన ఔన్నత్యాన్ని ప్రశ్నార్థకం చేసుకుంది. కాబట్టి, వీలైతే సమాజంలో చైతన్యానికి పాటుపడాలే తప్ప, గంగిరెద్దులా తలూపడం, ఏలికలకు వంతపాడటం వ్యవస్థలకు తగని పని.

వందేండ్ల స్ఫూర్తి - వైకోమ్ పోరాటం




జీడి సారయ్య
9949652769

చదువుకోవటం, గౌరవనీయమైన వృత్తిని ఎంచుకోవటం, మంచి బట్టలు వేసుకోవటం, స్వేచ్ఛగా అన్ని ప్రదేశాల్లో తిరగటం ఈరోజుల్లో సాధారణ విషయాలు. కానీ, 19వ శతాబ్దంలో కిందిస్థాయి కులాలపై అణచివేతలు, అవమానాలు అన్నీఇన్నీ కావు. మనుషులను అసమాన విలువలతో వర్గీకరించి వారిని ఊరికి దూరంగా ఉంచేవారు. ఫలానా విధంగానే నడుచుకోవాలని ఆంక్షలు విధించేవారు. ఒక కులం వారు కంటపడితేనే హిందూ సమాజానికి అరిష్టమని 'అస్పృశ్యులు' అని పేరు పెట్టారు. వారు పగటి సమయాల్లో ఎక్కడా సంచరించే అవకాశం ఉండేది కాదు. ఏ కులం వాళ్లు దేవాలయాలకు ఎంతెంత దూరంలో ఉండాలో, గ్రామాల్లో ఏయేస్థానాల్లో ఉండాలో కూడా బ్రాహ్మణులే నిర్ణయించేవారు. అదే మన హైందవ సాంప్రదాయమని చెప్పి రాజుల చేత శాసనాలు చేయించి మరీ అమలు చేయించేవారు. ఇంకా చెప్పాలంటే కొన్ని సంస్థానాల్లో కింది కులాలకు చెందిన స్త్రీలు బహిరంగ ప్రదేశాల్లో చాతిని కూడా కప్పుకునే అవకాశం ఇచ్చేవారు కాదు. దుర్మార్గమైన కుల ఆచారాలు, పురుషాధిపత్యం, బ్రాహ్మణీయ మనువాద వ్యవస్థలకు వ్యతిరేకంగా తమిళనాడులో పెరియార్ ఇవి రామసామి ఆరెడు దశాబ్దాల పాటు అలుపెరగని పోరాటం చేశాడు. తదానంతరం కేరళలోని వైకోమ్ అనే చిన్న పట్టణంలో 1924లో ప్రారంభమైన తిరుగుబాటు చరిత్ర గతినే తిరగరాసింది. ఇది భారతదేశంలోనే తొలి మానవహక్కుల పోరాటంగా చరిత్రకెక్కింది.2024 డిసెంబర్‌కు ఈ పోరాట విజయానికి వందేండ్లు నిండిన సందర్భంగా వైకోమ్ చారిత్రక నేపథ్యాన్ని మననం చేసుకోవాల్సిన సందర్భం ఇది.

రాచరిక పరిపాలనలో ఉన్న తిరువితాంకూర్ సంస్థానం (ప్రస్తుత కేరళ రాష్ట్రంలో ఉంది)లో గల వైకోమ్ పట్టణంలో మహదేవ దేవాలయం ఉన్నది. ఆవీధుల నుండి దళితులు, వెనుకబడిన తరగతుల వాళ్ల (శూద్రులు) నడవకూడదని శాసనాలు ఉన్నాయి. ఆ శాసనాలను ఎవరైతే ఉల్లంఘిస్తారో వాళ్లకు కఠిన శిక్షలు ఉండేవి. టి.కె. మాధవన్ అనే (ఎజవా) వెనుకబడిన కులం న్యాయవాది తిరువితాంకూర్ మహా రాజు కోటలో ఉన్న కోర్టుకు రోజూ వెళ్లాలి. అయితే ఆ రోజు ఆలస్యమైంది. గుడి చుట్టూ ఒకటిన్నర కిలోమీటర్ తిరిగి వెళ్తే ఆలస్యమవుతుందని గుడి ముందు గల రోడ్డులో వెళ్తే కోర్టుకు టైముకు చేరుకోవచ్చుననే తొందరలో, దేవాలయం వీధులగుండా వెళ్లడానికి ప్రయత్నం చేశాడు. ఆయన ప్రయత్నాన్ని అడ్డుకున్న బ్రాహ్మణులు తనని కులం పేరుతో దూషించి, చేయిచేసుకున్నారు. న్యాయవాది అయిన టి.కె. మాధవన్ అవమానంతో కుమిలిపోయి స్థానిక కాంగ్రెస్ నాయకులకు తన బాధ చెప్పుకున్నాడు. కాంగ్రెస్ పార్టీకి పెద్ద దిక్కయిన గాంధీజీకి లేఖ రాసి, వ్యక్తిగతంగా కూడా కలిసి తనకు జరిగిన అవమానాన్ని వివరించాడు. కానీ గాంధీజీ స్పందించకపోగా "సనాతన వాదులు వారి ధర్మాలను వాళ్లు పాటిస్తారు, అనుసరిస్తారు. దానికి మనమేం చేయగలం" అంటూ దాన్ని పెద్ద సమస్యగా తీసుకోలేదు. సంఘసంస్కర్త అయిన స్థానిక నారాయణ గురు ప్రభావం కలిగిన మాధవన్ స్థానిక కాంగ్రెస్ నాయకులను ఒప్పించి నిరసన కార్యక్రమాలు మొదలుపెట్టాడు. నిరసన కార్యక్రమాలకి తీవ్రంగా స్పందించిన తిరువితాంకూర్ రాజు గుడి వీధులగుండా నడవకూడదని, శాసనాలను ఉల్లంఘించడమే కాకుండా, నిరసన కార్యక్రమాలు చేపట్టడాన్ని తీవ్రంగా పరిగణించి నిరసనకారులందరినీ అరెస్ట్ చేసి, జైల్లో పెట్టించాడు.

వైకోమ్ ఉద్యమాన్ని నడపడం ఎలా అని అంతా ఆందోళనపడి, ఉద్యమాన్ని నడిపించే సమర్థవంతమైన నాయకుడు కావాలని, అప్పటికి కాంగ్రెస్ పార్టీ తమిళనాడు అధ్యక్షుడుగా ఉన్న పెరియార్ ఇవి రామసామిని అభ్యర్థించారు. కేరళలో జరుగుతున్న వైకోమ్ పోరాటం గురించి వివరంగా లేఖ రాసి, టెలిగ్రామ్ కూడా పంపించారు. అది అందిన సమయానికి పెరియార్ మధురై జిల్లా పర్యటనలో ఉన్నాడు. ఆ బాధ్యతలు కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకుడు రాజగోపాలచారి అప్పగించి, వైకోమ్ పోరాటంలో పాల్గొనడానికి వెంటనే బయలుదేరాడు. పెరియార్ వైకోమ్ వస్తున్నాడని తెలిసి ట్రావెన్ కోర్ (తిరువితాంకూర్) రాజు తన సిబ్బంది ద్వారా పెరియార్‌కు ఆహ్వానం పంపించాడు. అప్పటికే ఆయనకు తిరువితాంకూర్ రాజుకు పరిచయాలు న్నాయి. ఈరోడ్ పట్టణానికి పెరియార్ ఈవి రామసామి మున్సిపల్ చైర్మన్‌గా ఉన్నప్పుడు రాజుఢిల్లీకి ప్రయాణం చేసిన ప్రతిసారి ఈరోడ్‌లోని పెరియర్ అతిథి గృహలో విశ్రాంతి తీసుకునేవాడు. అందుకే పెరియార్‌కి రాజు ఆహ్వానం పలికాడు. కానీ ఆ ఆహ్వానాన్ని, మర్యాదను పెరి యార్ తిరస్కరించి వైకోమ్ పోరాటానికి నాయకత్వం వహిం చాడు. నిరసన కార్యక్రమాల్ని ఉధృతం చేశాడు. పెరియర్ అక్కడి ప్రజలను తన తార్కికమైన, హేతుబద్ధమైన ప్రసంగాలతో వైకోమ్ పోరాటం న్యాయమైనదని ప్రచారం చేశాడు. 'మనిషిని మనిషిగా గౌరవించలేని, ప్రేమించలేని కులవ్యవస్థ ఒక దారుణమైన అంటరాని వ్యవస్థ అని, దాన్ని పాటిస్తున్న సమాజం ఎప్పుడూ సామాజికంగా అభివృద్ధి సాధించలేదని' చైతన్యపర్చాడు. 'దళితులు, వెనుకబడిన కులాల వాళ్లు గుడి వీధుల గుండా నడిస్తే దేవుడికి అంటూ అవుతుంది అనుకుంటే అలాంటి దేవుడు మాకు అవసరం లేదు. ఆ దేవుడి శిల్పం చాకిరేవులో బట్టలు ఉతికే బండతో సమానం' అన్నాడు. ట్రావెన్ కోర్‌రాజు వైకోమ్ ఉద్యమం తీవ్రమవటం గమనించి పట్టణంలో అన్ని నిరసన కార్యక్రమాలనూ నిషేధించాడు. ఆ నిషేధాల్ని పెరియార్ కావాలనే ఉల్లంఘించాడు. ఉద్యమం మరింత ఉవ్వెత్తున లేచింది. ట్రావెన్ కోర్ రాజు పెరియార్‌ని నెలరోజుల పాటు జైల్లో పెట్టాడు. జైలు నుండి విడుదలైన పెరియార్ తమిళనాడు వెళ్లిపోతాడని రాజు భావించాడు. కానీ జైలు నుండి విడుదలైన ఆయన మళ్లీ అంతే తీవ్రంగా ఉద్యమంలో పాల్గొన్నాడు.

> 'మనిషిని మనిషిగా గౌరవించలేని, ప్రేమించలేని కులవ్యవస్థ ఒక దారుణమైన అంటరాని వ్యవస్థ అని, దాన్ని పాటిస్తున్న సమాజం ఎప్పుడూ సామాజికంగా అభివృద్ధి సాధించలేదని' చైతన్యపర్చాడు. 'దళితులు, వెనుకబడిన కులాల వాళ్లు గుడి వీధుల గుండా నడిస్తే దేవుడికి అంటూ అవుతుంది అనుకుంటే అలాంటి దేవుడు మాకు అవసరం లేదు. ఆ దేవుడి శిల్పం చాకిరేవులో బట్టలు ఉతికే బండతో సమానం' అన్నాడు. ట్రావెన్ కోర్‌రాజు వైకోమ్ ఉద్యమం తీవ్రమవటం గమనించి పట్టణంలో అన్ని నిరసన కార్యక్రమాలనూ నిషేధించాడు. ఆ నిషేధాల్ని పెరియార్ కావాలనే ఉల్లంఘించాడు. ఉద్యమం మరింత ఉవ్వెత్తున లేచింది. ట్రావెన్ కోర్ రాజు పెరియార్‌ని నెలరోజుల పాటు జైల్లో పెట్టాడు. జైలు నుండి విడుదలైన పెరియార్ తమిళనాడు వెళ్లిపోతాడని రాజు భావించాడు. కానీ జైలు నుండి విడుదలైన ఆయన మళ్లీ అంతే తీవ్రంగా ఉద్యమంలో పాల్గొన్నాడు.



విషయం తెలుసుకున్న తమిళనాడు రాష్ట్ర సీనియర్ కాంగ్రెస్ నాయకుడు రాజగోపాలచారి (రాజాజీ) వైకోమ్ ఉద్యమాన్ని భగ్నం చేయాలని పెరియార్‌పై ఒత్తిడి తెచ్చాడు. 'అది తమిళనాడుకు చెందిన ఉద్యమం కాదు. ఇక్కడికొచ్చి రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడిగా మీ బాధ్యతలు నిర్వహించాలి' అని లేఖ రాశాడు. మరో కాంగ్రెస్ నాయకుడు ఎస్ శ్రీనివాస అయ్యంగార్ అనే ఒక భాద్యున్ని వైకోమ్ పంపి పెరియార్‌ను తీసుకురమ్మని చెప్పాడు. అంటే వైకోమ్ ఉద్యమాన్ని నిలిపి వేయడానికి కాంగ్రెస్‌లో ఉన్న బ్రాహ్మణులు ఎంత ప్రయత్నం చేశారో ఒక్కసారి ఆలోచించండి. కానీ పెరియార్ తన పోరాటాన్ని ఆపలేదు. ఈ విషయం ఇతర రాష్ట్రాలకూ పాకింది. పంజాబ్ లాంటి వివిధ ప్రాంతాల నుంచి వందలాదిగా కార్యకర్తలు స్వచ్ఛందంగా వైకోమ్ ఉద్యమంలో పాల్గొనటానికి సిద్ధపడ్డారు. విషయం తెలుసుకున్న గాంధీ వైకోమ్ ఉద్యమం హిందువులకు సంబంధించినది. ఇందులో ఇతర మతాలవారు కల్పించుకోకూడదని ప్రకటన చేశాడు. అయినా ఉద్యమ ఉధృతి ఆగలేదు. పెరియార్ తన ఉపన్యాసాలతో ప్రజలను ఉత్సాహపరుస్తూ బ్రాహ్మణిజం, మనువాద వ్యవస్థలపై నిప్పులు చెరిగారు. రాజు కోపంతో పెరియార్‌ను మళ్లీ అరెస్టు చేసి, ఈసారి ఆరు నెలల పాటు జైలు శిక్ష విధించాడు. విషయం తెలుసుకున్న పెరియార్ భార్య, చెల్లెలు నాగమ్మాల్, కన్నమ్మాల్ తమిళనాడు నుండి వచ్చి వైకోమ్ పోరాటం ఆగి పోకుండా ప్రచారం చేశారు. వైకోమ్‌లో ఉవ్వెత్తున లేస్తున్నటువంటి పోరాటాలను చూసి భీతిల్లిన బ్రాహ్మణులు రాజుతో మాట్లాడి పెరియార్‌ను చంపాలని శత్రు సంహార యాగం చేశారు. కానీ అనుకోకుండా రాజుయే ఆకస్మిక మరణం చెందారు. ఆయన స్థానంలో రాజను భార్య రాణి సంస్థాన బాధ్యతలు చేపట్టారు. వైకోమ్ పోరాటానికి భయపడి పోయిన ఆమె ఉద్యమకారులతో రాజీ కుదుర్చుకోవాలనుకున్నారు. కానీ, ఈ విషయం తెలుసుకున్న తమిళనాడుకు చెందిన కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకుడు రాజగోపాలచారి ఈ ఘనత పెరియార్‌కి చెందకుండా ఉండాలని గాంధీకి సమాచారం అందించాడు. 1925లో సంధి కుదుర్చడానికి గాంధీజీ వైకోమ్ పట్టణానికి వచ్చి, రాణిని కలసి మాట్లాడి ఆమె అభిప్రాయాన్ని పెరియార్‌కి వివరించారు. దేవాలయం వీధుల్లో నడవడానికి రాణి అంగీకరించారు. కానీ, 'మీరు దేవాలయ ప్రవేశం అడుగుతారామోననే భయాన్ని ఆమె వ్యక్తపరుస్తున్నదని' గాంధీజీ పెరియార్‌కి చెప్పాడు. అప్పుడు పెరియార్ 'ముందు దేవాలయం వీధిలో నుండి నడవనీయండి, తర్వాత గుళ్లోకి పోయే ప్రయత్నం చేస్తాం' అని గాంధీతో చెప్పాడు.

సంధి కుదిరింది. వైకోమ్ పోరాటం విజయవంతమైంది. ఈ సందర్భంగా పెరియార్ అన్న మాట ప్రతి ఒక్కరి రక్తం సలసల కాగేలా చేసింది. " మలం తినే కుక్కలు, పందులు స్వేచ్ఛగా తిరుగాడే వీధుల్లోకి దళితులకు ప్రవేశం లేదనే ఆ హక్కు కోసం మేము పోరాటం చేయలేదు. మనిషికి మనిషికి మధ్య అంతరాలు తొలగించి మానవత్వం సాధించడమే మా ఉద్దేశం. అందుకోసమే దేవాలయం వీధుల్లో నడవడానికి మేము పోరాటం చేయవలసి వచ్చింది' అన్నాడు.

ఆ తర్వాత 1936 సంవత్సరంలో ఎర్నాకులంలో జరిగిన కులనిర్మూలన సదస్సులో పెరియార్ హిందూమతంలో దళితులకు, వెనుకబడిన శుద్ర కులాలకు సామాజిక గౌరవం లేదని, అంటరానితనం లేని ఇస్లాంలో కలవండి, అందులో కులం లేదంటూ ఒక తీర్మానాన్ని ప్రవేశపెట్టాడు. అప్పుడు బ్రాహ్మణులు భయపడి అన్ని దేవాలయాల్లో దళితులకు, శూద్ర వెనుకబడిన కులాలవాళ్లకు కూడా ప్రవేశాన్ని కల్పించారు. కొన్నేండ్ల తర్వాత వైకోమ్ పట్టణానికి వెళ్లిన పెరియార్‌కి ఘన స్వాగతం పలికిన దళిత, నిమ్న కులాల ప్రజలు పెద్ద సభ ఏర్పాటు చేసి, ఆ సభలో పెరియార్‌ను 'వైకోమ్ వీరుడు' (వైకొం వారియర్) అంటూ కొనియాడారు.ఇది చారిత్రకంగా భారతదేశంలో జరిగిన తొలి మానవ హక్కుల పోరాటంగా మనం చూడొచ్చు. వైకోమ్ పోరాటం జరిగి వందేండ్లు అవుతున్న సందర్భంగా కేరళ వామపక్ష ప్రభుత్వం, తమిళనాడు డిఎంకె సర్కార్ వైకోమ్ పోరాట శతాబ్దపు విజయోత్సవాన్ని ఘనంగా జరిపాయి. వైకోమ్‌లో పెరియార్ భవన్, పెరియార్ లైబ్రరీతో పాటు ఒక మ్యూజియంని కూడా ఏర్పాటు చేశాయి. పట్టుదలతో కృషి చేస్తే దేన్నయినా సాధించగలమనే ఆత్మవిశ్వాసాన్ని వైకోమ్ పోరాటం చాటిచెప్పింది. అందుకే ఇది కేరళ ప్రజలకే కాదు, భారత దేశ ప్రజలందరి విజయం. భవిష్యత్తు తరాలకు స్ఫూర్తిదాయకం.

అవగాహనే మన ఆయుధం



ప్రపంచంలో ప్రతిపౌరుడూ వినియోగదారుడే. వ్యాపారానికి కేంద్ర బిందువు కూడా అతనే. నేటి డిజిటల్ యుగంలో ఈ-వ్యాపారాలు పెరుగుతున్న వేళ వినియోగదారులు అప్రమత్తత అవసరమైంది. ఒక వస్తువును కొన్నపుడు లేదా అమ్మినపుడు సరైన న్యాయం పొందడం కనీస అవసరం. 1960ల నుంచే వినియోగదారుల చైతన్య ఉద్యమాలు ప్రారంభం కావడం, దినదినం తీవ్రరూపం దాల్చడం, వినియోగదారుల మండలి,ఫోరంలు ఏర్పడడం, వినియోగదారుల హక్కుల పరిరక్షణ చట్టాలు రావడం గమనిస్తున్నాం. అందులో కొన్ని నిర్దిష్టమైన హక్కుల్ని పరిశీలించాలి.వాటి గురించి తెలుసుకోవాలి. సంరక్షణ హక్కు (రైట్ టు సేఫ్టీ), సమాచార హక్కు (రైట్ టు ఇన్ఫర్మేషన్), ఎంపిక హక్కు(రైట్ ఛూజ్), వివరణ పొందే హక్కు(రైట్ టు బి హర్డ్), పిర్యాదుల పరిష్కార హక్కు(రైట్ టు సీక్ రిడ్రెస్సల్), వినియోగదారుల విద్యా హక్కు(రైట్ టు కన్స్యూమర్ ఎడ్యుకేషన్) అనబడే ఆరు హక్కులను భారత వినియోగదారుల పరిరక్షణ చట్టం, 1986 కల్పించడం హర్షదాయకం. వినియోగ దారులకు సంబంధించిన అతి ముఖ్యమైన ఈ చట్టం 24 డిసెంబర్ 1986న పార్లమెంట్ ద్వారా చేయబడిన సందర్భాన్ని పురస్కరించుకొని ప్రతియేటా డిసెంబర్ 24న దేశవ్యాప్తంగా "జాతీయ వినియోగదారుల హక్కుల దినోత్సవం (నేషనల్ కన్స్యూమర్ రైట్స్ డే)" పాటించుట ఆనవాయితీగా వస్తున్నది. వినియోగదారుల దోపిడీ, స్వార్థపరమైన వ్యాపారుల అనైతిక విక్రయ పద్ధతులు, వినియోగదారుల అభిరుచులను తమకు అనుకూలంగా మార్చుకోవడం, మోసపోయిన వినియోగదారులకు తిరిగి న్యాయం అందించడం, జరిగిన నష్టానికి, అసౌకర్యానికి పరిహారం పొందడం, అనారోగ్యకర వ్యాపార పద్ధతులను అరికట్టడం, అవసరమైనపుడు వినియోగదారుల ఫోరం,మండలిని ఆశ్రయించడం లాంటి వెసులుబాట్లను వినియోగదారులకు చట్టం కల్పించడం ముదావహం. జాతీయ వినియోగదారుల హక్కుల దినం వేదికగా పలు ప్రభుత్వ, ప్రభుత్వేతర సంస్థలు విద్యాలయాలు, పౌర సమాజంలో వినియోగదారుల హక్కుల పట్ల కార్యశాలలు,సెమినార్లు, అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తారు. వినియోగదారుల హక్కులకు భంగం కలిగినపుడు మూడంచెల వ్యవస్థ కలిగిన పరిహార మార్గాలను చట్టం కల్పించింది. పరిహార విలువ ఒక కోటి రూపాయల లోపు ఉన్నపుడు జిల్లా స్థాయి వినియోగదారుల వివాదాల పరిహార కమిషన్‌కు పిర్యాదు చేయడం, రూ.కోటి నుంచి పది కోట్ల వరకు రాష్ట్ర వినియోగదారుల వివాదాల పరిహార కమిషన్‌కు, పది కోట్లు దాటితే జాతీయ వినియోగదారుల వివాదాల పరిహార కమిషన్‌కు పిర్యాదులు చేసి ఉచితంగా న్యాయం పొందవచ్చు. 1986 తర్వాత కొన్ని సవరణలతో మరో వినియోగదారుల హక్కుల పరిరక్షణ చట్టం-2019ని తీసుకురావడంతో వినియోగదారుడికి న్యాయం జరగడానికి చట్టమే ఒక పదునైన ఆయుధంగా అందించింది. ఐరాస కూడా ప్రతియేటా15 మార్చిన "ప్రపంచ వినియోగదారుల హక్కుల దినం" పాటించుట కొనసాగుతున్న విషయం మనకు తెలుసు.

ప్రతి పౌరుడు ఒక వినియోగదారుడిగా తమ హక్కులను తెలుసుకుని, మోసపోకుండా, న్యాయబద్ధమైన సేవలను పొందడానికి అవసరమైన కనీస వినియోగదారుల అవగాహనను కలిగిఉండాలి. మనల్ని మనమే చట్టం ద్వారా రక్షణ పొందుతూ అనైతిక వ్యాపార పోకడలకు అడ్డుకట్ట వేయాలి. వినియోగదారుల చైతన్య ఉద్యమాల ద్వారా సామాన్య జనాలకు హక్కుల గూర్చి అవగాహన కల్పించాలి. వినియోగదారుడిని మన చట్టాలు శక్తివంతం చేసాయని, వాటి నీడన సురక్షితంగా జీవనయానం సాగించాలని చాటాలి. అడుగడుగునా అప్రమత్తంగా ఉంటూ నైతికత గీత దాటిన వ్యాపారాలకు చట్ట తీవ్రతను పరిచయం చేయాలి.

- డా. బుర్ర మధుసూదన్ రెడ్డి,
9949700037

జమిలి ఎన్నికలు: రాజ్యాంగానికి చేటు

రాజ్యాంగ రూపకల్పన 75వ వార్షికోత్సవ సందర్భంగా దాన్ని రక్షించే విషయమై బీజేపీ నేతలు ఉపన్యాసాలు దట్టించిన రెండు రోజులలోపే మోడీ ప్రభుత్వం రాజ్యాంగాన్ని దాంట్లోని సమాఖ్య వ్యవస్థనూ దెబ్బ తీసేందుకు ఒక రాజ్యాంగ సవరణ బిల్లు ప్రవేశపెట్టింది. ఇందుకోసం రెండు బిల్లులు సభలో ప్రవేశ పెట్టారు. ఒకటి రాజ్యాంగం 129వ సవరణ బిల్లు, మరొకటి కేంద్ర పాలిత ప్రాంతాల చట్టాల సవరణ బిల్లు. లోక్‌సభకూ అన్ని రాష్ట్రాలు కేంద్రపాలిత ప్రాంతాల శాసనసభలకు జమిలిగా ఎన్నికలు జరిపించాలని ఈ బిల్లులు ప్రతిపాదిస్తున్నాయి.రాజ్యాంగ సవరణ బిల్లు మూడు అధికరణాలను సవరించి ఒక కొత్త నిబంధనను రాజ్యాంగంలో ప్రవేశ పెడుతుంది. లోక్‌సభకూ అన్ని రాష్ట్రాల శాసనసభలకు జమిలిగా ఎన్నికలు జరిపించేందుకై మార్గం సుగమం చేయడమే వీటి ఉద్దేశం. ఇందుకోసం రాజ్యాంగం లోక్‌సభకూ రాష్ట్రాల శాసనసభలకు ఇచ్చిన అయిదేండ్ల కాలవ్యవధిని తీసివేయడం జరుగుతుంది.

కీలకమైన తప్పులు

మొదటి విషయం అన్ని రాష్ట్రాల శాసనసభలకు అయిదేండ్ల కాల పరిమితి ముగియగానే రాష్ట్రపతి ప్రకటించిన తేదీ ప్రకారం లోక్‌సభతో పాటు ఏకకాలంలో ఎన్నికలు జరిగేవిధంగా ఒకే సమయానికి తీసుకురా వాలంటే అన్నీ ఏక కాలంలో ఎన్నికలు జరిగేవిధంగా కాల వ్యవధినీ లోక్‌సభ అయిదేళ్ల గడువుతోపాటే ముగించాలి. అందుకోసం కొన్ని శాసనసభల అయిదేండ్ల కాలవ్యవధి ఏకకాలంలో ఎన్నికలు జరిగేవిధంగా ముందుగానే ముగిసేలా కుదించేయాలి. అయిదేండ్ల పదవీ కాలానికి ఎన్నికైన రాష్ట్రాల శాసనసభలపై ఇది మొదటి వేటు.

మరో విషయం-లోక్‌సభకూ లేదా రాష్ట్రాల శాసనసభలకు ఇస్తున్న రాజ్యాంగం అయిదేండ్ల పదవీ కాలానికి ఇకపై గ్యారంటీ ఏమీ వుండదు. లోక్‌సభ అయిదేండ్ల పదవీ కాలానికి ముందే రద్దయిపోయేట్టయితే తదుపరి లోక్‌సభ మిగిలిన పరిశేష పదవీకాలానికి మాత్రమే ఎన్నిక జరుగుతుందని ఒక సవరణ చెబుతున్నది. అంటే లోక్‌సభ అయిదేండ్ల పదవీ కాలానికి ముందే రద్దయిపోయేట్టయితే తదుపరి లోక్‌సభ మిగిలిన రెండేళ్ల పదవీ కాలం మాత్రమే ఉనికిలో వుంటుంది. రాష్ట్రాల శాసనసభల విషయంలోనూ ఇదే విధమైన సవరణ తీసుకొచ్చారు. ఒక రాష్ట్ర శాసనసభ మధ్యలోనే రద్దయిపోతే అప్పుడు మిగిలిన పరిశేష పదవీ కాలానికి మాత్రమే ఎన్నిక జరుగుతుంది. ఉదాహరణకు ఒక రాష్ట్ర శాసనసభ మూడేండ్లకే రద్దయిపోతే అప్పుడు మిగిలిన పదవీ కాలానికి అంటే రెండేండ్లకు మాత్రమే ఎన్నిక జరుగుతుంది. అందువల్ల ఎన్నికైన పార్లమెంటు లేదా శాసనసభ్యుడికి పూర్తి అయిదేండ్ల పదవీ కాలం వుండదు. ఇది రాజ్యాంగం నిర్దేశించిన పార్లమెంటరీ ప్రజాస్వామ్య మౌలిక నిర్మాణానికే వ్యతిరేకం.

సమాఖ్యతత్వానికి చేటు

ఈ విధంగా రాష్ట్ర శాసనసభ కాల వ్యవధిని ముక్కలు చేయడం సమాఖ్య విధానంపైనా ఎన్నికైన సభ్యుల హక్కులపైన తీవ్ర ప్రభావం చూపిస్తుంది. శాసనసభల అయిదేళ్ల పదవీ కాలం అనే ప్రాథమిక హక్కునే ఛిద్రం చేయడంతో రాష్ట్రాల సమాఖ్యలో ప్రతిబింబించే సమాఖ్య (ఫెడరల్) చట్రం బలహీనమైపోతుంది. అంతేగాక కేంద్రంలోని ప్రభుత్వం, పాలించే పార్టీ కుయుక్తులకు తలుపులు తీసినట్టవుతుంది. ఉదాహరణకు ఒక రాష్ట్ర ప్రభుత్వ పతనం వల్ల ఆ శాసనసభ నాలుగేండ్ల పదవీ కాలం తర్వాత రద్దయిపోతే మిగిలిన ఒక్క ఏడాది కోసమే శాసనసభ ఎన్నిక జరపడం అర్థరహిత మవుతుంది. దీనివల్ల ప్రభుత్వం పడిపోకుండా బేరసారాలు జరపడం, లేదంటే రాష్ట్రపతి పాలన విధింపును ఆహ్వానించడమే అవుతుంది. ఫెడరలిజం అంటే అంతరార్థం వైవిధ్య భరితమైన భిన్నత్వంతో కూడిన భాషా సాంస్కృతిక పరిస్థితులనూ రాజకీయ బహుళత్వాన్ని గుర్తించడమే. లోక్‌సభ ఎన్నికలతో అన్ని రాష్ట్రాల శాసనసభల ఎన్నికలనూ బ్రహ్మముడి వేయడమంటే ఒకే కేంద్రీకృత వ్యవస్థలో వాటన్నిటిని నిర్బంధంగా బిగించడమే అవుతుంది.



PEOPLE'S DEMOCRACY

> అధికార కేంద్రీకృత రాజ్యాన్ని రుద్దడంలో భాగంగానే మోడీ ప్రభుత్వం ఈ బిల్లులను ముందుకు తెచ్చింది. పద్దెనిమిదో లోక్‌సభ ఎన్నికల తర్వాత బీజేపీ, ఎన్‌డిఎ కూటమికి లోక్‌సభలో మూడింట రెండు వంతుల మెజార్టి లేకుండా పోయింది. రాజ్యసభలోనే అదే పరిస్థితి. రాజ్యాంగ సవరణలు చేయాలంటే ఉభయ సభల్లోనూ హాజరై ఓటేసిన సభ్యుల్లో మూడింట రెండు వంతుల మెజార్టీ ఉంటేనే ఆమోదం పొందగలుగుతుంది. అంతేగాక సభలో వున్న సభ్యుల్లో సగం మంది సవరణకు అనుకూలంగా ఓటేయాలి. ఆ విధమైన మెజార్టీ లేకుండానే బిల్లులను సభలో ప్రవేశపెట్టి, సంయుక్త పార్లమెంటరీ కమిటీకి పంపించారు.

నిజంగా ఖర్చు తగ్గేనా?

వేర్వేరు సమయాల్లో వచ్చే రకరకాల ఎన్నికల వల్ల వఅథా అవుతున్న ఖర్చును తగ్గిస్తుందనేది 'ఒకే దేశం-ఒకే ఎన్నిక' ప్రతిపాదకులు ముందుకు తెస్తున్న ఒక ప్రధానమైన వాదన. అయితే ఇప్పుడు ప్రతిపాదిస్తున్నట్టుగా లోక్‌సభ ఎన్నికలతో అన్ని రాష్ట్రాల శాసనసభల ఎన్నికలనూ కలగలిపే సవరణ వల్ల స్వల్ప వ్యవధిలోనే అనవసరంగా ఎన్నికలు జరపాల్సిన పరిస్థితి ఎదురవుతుంది.ఇప్పుడు ప్రతిపాదిస్తున్న రాజ్యాంగ సవరణ ప్రకారం ఒక రాష్ట్ర శాసనసభ అయిదేండ్ల కాలానికి ఎన్నికవుతుంది. ఆ ప్రభుత్వం పడిపోతే మిగిలిన పదవీ కాలానికి ఎన్నిక జరుగుతుంది. ఫలితమేమంటే అయిదేండ్లలో మిగిలిన కాలం గడచిపోగానే మరో ఎన్నిక వస్తుంది. అంటే అయిదేళ్ల కాలంలో మూడు ఎన్నికలు జరపాల్సి వుంటుంది. ఇదే గనక లోక్‌సభ స్థాయిలో జరిగేట్టయితే దేశ వ్యాపితంగా అయిదేండ్ల కాలంలో మూడుసార్లు ఎన్నికలు జరపాల్సి వుంటుంది. ఇలాంటి అర్థ రహితమైన పరిస్థితి ఎన్నికల ఖర్చును అనేక రెట్లు పెరగడానికే దారితీస్తుంది.

ఇ.సికి ఏకపక్ష అధికారం

ఎన్నికల కమిషన్ గనక ఏదైనా రాష్ట్రంలో ఎన్నికలు ఆలస్యంగా జరపాలని భావిస్తే అందుకు అధికారమిచ్చే మరో నిబంధన కూడా ప్రవేశపెట్టిన సవరణలో వుంది. ఎన్నికల కమిషన్ సిఫార్సును రాష్ట్రపతి అమలు చేయాల్సి వుంటుంది. సమాఖ్య విధానంలో వుండే ఒక ప్రాథమిక హక్కునే వమ్ముచేయడానికి ఈ నిబంధనను దుర్వినియోగం చేస్తే సమాఖ్య విధానంలో ప్రాథమిక హక్కునే వమ్ము చేసే ప్రమాదకరమైన పరిస్థితి ఏర్పడుతుంది. బీజేపీ పాలకుల కుహనా జాతీయ హిందూత్వ భావజాలమే ఈ ఒకే దేశం ఒకే ఎన్నిక విధానానికి ప్రేరణగా వుంది. నిరంకుశ కేంద్రీకృత రాజ్యం కోసం అర్రులు చాస్తున్న భావజాలమిది. సమాఖ్య వ్యవస్థకూ వైవిధ్యానికీ, బహుళత్వానికి బద్ధ విరుద్ధమైన భావజాలమిది.

ఈ వ్యూహాన్ని ఎండగట్టాలి

అధికార కేంద్రీకృత రాజ్యాన్ని రుద్దడంలో భాగంగానే మోడీ ప్రభుత్వం ఈ బిల్లులను ముందుకు తెచ్చింది. పద్దెనిమిదో లోక్‌సభ ఎన్నికల తర్వాత బీజేపీ, ఎన్‌డిఎ కూటమికి లోక్‌సభలో మూడింట రెండు వంతుల మెజార్టి లేకుండా పోయింది. రాజ్యసభలోనే అదే పరిస్థితి. రాజ్యాంగ సవరణలు చేయాలంటే ఉభయ సభల్లోనూ హాజరై ఓటేసిన సభ్యుల్లో మూడింట రెండు వంతుల మెజార్టీ ఉంటేనే ఆమోదం పొందగలుగుతుంది. అంతేగాక సభలో వున్న సభ్యుల్లో సగం మంది సవరణకు అనుకూలంగా ఓటేయాలి. ఆ విధమైన మెజార్టీ లేకుండానే బిల్లులను సభలో ప్రవేశపెట్టి, సంయుక్త పార్లమెంటరీ కమిటీకి పంపించారు. ఈ అంశాన్ని పార్లమెంటులో ఏదోవిధంగా చర్చలో పెట్టి రాజకీయ ప్రచారం చేసుకోవడం, భవిష్యత్తులో ఎప్పు డైనా అనుకూలమైన సమయం కలిసి వస్తుందేమో వేచి చూడటం లక్ష్యంగానే ఇది జరిగింది. ప్రజాస్వామ్యానికి, సమాఖ్యతత్వానికి వ్యతిరేకమైన ఈ సవరణ బిల్లుల స్వభావాన్ని గురించి విస్తృతంగా ప్రచారం చేయడం, ప్రజల్లో ఎండగట్టడం అత్యావశ్యకం.

(డిసెంబర్ 18 'పీపుల్స్ డెమోక్రసీ' సంపాదకీయం)

సీఎం రేవంత్‌ను.. ప్రశ్నిస్తే పగబడుతుండు..!

- అసెంబ్లీలో అడిగితే అదరగొడుతుండు : మెదక్‌లో మాజీ మంత్రి హరీశ్ రావు



నవతెలంగాణ-మెదక్

రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రశ్నిస్తే పగబడుతున్నాడని, అసెంబ్లీలో మైక్ ఇవ్వకుండా అదరగొడుతున్నట్టు మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డిలతో కలిసి సోమవారం మెదక్‌లోని క్యాంప్ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల్లో హామీ ఇచ్చిన ఒక్క గ్యారంటీని అమలు చేయలేదని విమర్శించారు. రుణమాఫీ పై అంతా అయిపోయిందనుకుంటున్న ముఖ్యమంత్రి గన్‌మెన్ లేకుండా మెదక్ జిల్లాలో తిరగగలరా అని సవాల్ చేశారు. ముఖ్యమంత్రి అంటే కొంచెం ఇజ్జత్, సిగ్గు ఉండాలని, కానీ రేవంత్ రెడ్డికి అవి ఏమీ లేవని అన్నారు. వందేండ్ల చరిత్ర కలిగిన మెదక్ చర్చికి పోయి ఒట్టు వేసి చెప్పాడని ఎద్దేవా చేశారు. రుణమాఫీపై బ్యాంకర్ల మీటింగ్‌లో రూ.49 వేల కోట్లు అని చెప్పి బడ్జెట్‌లో రూ.26 వేల కోట్లు ఇచ్చిండన్నారు. పొద్దున దినపత్రికల్లో రైతుల ఆత్మహత్యలు చూస్తుంటే మనసంతా కలిచి వేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పాలనలో రైతుల పరిస్థితి దారుణంగా ఉందన్నారు. చివరి గింజ వరకు కొంటామని మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి చెప్పారని, కానీ 18 లక్షల టన్నుల ధాన్యం మాత్రమే కొన్నారని చెప్పారు. రైతు రుణమాఫీ, రైతు బోనస్ రావాలంటే కాంగ్రెస్ నాయకులను ఎక్కడికక్కడ నిలదీయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ ఆరేళ్ల మల్లికార్జున గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

సెల్ టవర్ ఎక్కి ఆటో డ్రైవర్ హల్‌చల్

- పోలీసులు తనకు న్యాయం చేయాలని డిమాండ్





నవతెలంగాణ -కట్టంగూర్

తనపై అకారణంగా దాడి చేసిన వారిపై పోలీసులు చర్యలు తీసుకోవడం లేదంటూ ఓ ఆటో డ్రైవర్ సెల్ టవర్ ఎక్కి రెండు గంటల పాటు హల్‌చల్ చేశాడు. ఈ ఘటన సోమవారం నల్లగొండ జిల్లా కట్టంగూరు మండలంలోని అయిటిపాముల గ్రామశివారులో జరిగింది. వివరాల్లోకి వెళితే.. చెర్వుఅన్నారం గ్రామానికి చెందిన చిలుముల చింతాలు ఆటో డ్రైవర్. నాలుగు రోజుల కిందట తన ఆటోలో ప్రయాణికులను ఎక్కించుకొని నకిరేకల్ వెళ్తుండగా పట్టణంలో కొంత మంది వ్యక్తులు దాడి చేసి తీవ్రంగా గాయపరిచారు. అదే రోజు చింతాలు నకిరేకల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. నాలుగు రోజులైనా పోలీసులు కేసు నమోదు చేయకపోవడంతో ఆవేదన చెందిన చింతాలు.. అయిటిపాముల గ్రామశివారులోని జాతీయ రహదారి పక్కన ఉన్న సెల్‌టవర్ ఎక్కి ఆత్మహత్య చేసుకుంటానని బెదిరించాడు. విషయం తెలుసుకున్న కట్టంగూర్ ఎస్ఐ రవీందర్ సిబ్బందితో కలిసి సంఘటనా స్థలానికి చేరుకొని న్యాయం చేస్తామని నచ్చజెప్పడంతో కిందికి దిగాడు. చింతాలును నకిరేకల్ పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లారు.

అమర రాజా బ్యాటరీ కంపెనీ భవనంలో అగ్నిప్రమాదం



నవతెలంగాణ-శంషాబాద్

శంషాబాద్ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం సమీపంలో నిర్మాణంలో ఉన్న అమరరాజా బ్యాటరీ కంపెనీలో సోమవారం భారీ అగ్నిప్రమాదం సంభవించింది. దాంతో కార్మికులు ఒక్కసారిగా భయాందోళనలకు గురై బయటకు పరుగులు తీశారు. పోలీసులు, కార్మికులు తెలిపిన వివరాల ప్రకారం.. అమర రాజా బ్యాటరీ కంపెనీ నిర్మాణంలో ఉంది. ఇందులో సుమారు 150 మంది కార్మికులు పనిచేస్తున్నారు. సోమవారం ఒక్కసారిగా మూడో అంతస్తులో పెద్ద ఎత్తున మంటలు వ్యాపించాయి. దాంతో కార్మికులు బయటకు పరుగులు తీశారు. వెంటనే పోలీసులకు, అగ్నిమాపక దళ సిబ్బందికి సమాచారం అందించారు. ఫైర్ ఇంజన్లు ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేశారు. అయితే అగ్ని ప్రమాదానికి గల కారణాలు తెలియాల్సి ఉంది. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

మనోవేదనతో ఆశావర్కర్ ఆత్మహత్య

- వికారాబాద్ జిల్లా నవాబుపేటలో ఘటన



(ఫైల్)

నవతెలంగాణ-నవాబుపేట్

పెండ్లయిన కొద్ది కాలంలోనే కూతురి భర్త మరణించడంతో ఒంటరైన కూతురి జీవితం ఏమౌతుందోనని తీవ్ర మనస్తాపానికి గురైన ఆశావర్కర్ బావిలో దూకి ఆత్మహత్య చేసుకుంది. ఈ ఘటన వికారాబాద్ జిల్లా నవాబ్‌పేట మండలంలో సోమవారం జరిగింది. ఎస్ఐ కె.అరుణ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం..మండలంలోని చిట్టిగిద్ద గ్రామానికి చెందిన చాకలి అనిత (42) గ్రామంలోనే 12 ఏండ్లుగా ఆశావర్కర్‌గా విధులు నిర్వహిస్తోంది. ఆమెకు కూతురు స్వాతి, కుమారుడు ఉన్నారు. రెండేండ్ల క్రితం కూతురి వివాహం చేసింది. దీని కోసం రూ.5 లక్షల వరకు అప్పు చేసింది. ఇదిలా ఉండగా.. స్వాతి భర్త ఏడాదిన్నరకే రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. వీరికి ఐదు నెలల పాప ఉంది. భర్త చనిపోవడంతో స్వాతి తల్లి ఇంటి వద్దనే ఉంటోంది. ఒక వైపు అప్పులు ఉండటం, మరోవైపు కూతురు భవిష్యత్‌పై తీవ్ర మనస్తాపానికి గురైన అనిత గ్రామ సమీపంలోని వ్యవసాయ బావిలో దూకి ఆత్మహత్య చేసుకుంది. మృతురాలి కూతురు స్వాతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ తెలిపారు.

ఆస్తి కోసం.. తమ్ముడిని చంపిన అక్కకు యావజ్జీవ శిక్ష

- రంగారెడ్డి జిల్లా కోర్టు తీర్పు వెల్లడి

నవతెలంగాణ-షాబాద్

ఆస్తి కోసం సొంత తమ్ముడిని కొట్టి చంపిన అక్కకు రంగారెడ్డి జిల్లా కోర్టు సోమవారం యావజ్జీవ శిక్ష విధించింది. షాబాద్ ఇన్‌స్పెక్టర్ కాంతారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. రంగారెడ్డి జిల్లా షాబాద్ మండల పరిధిలోని బోడం పహాడ్ గ్రామానికి చెందిన అమడపురం నర్సింహులుకు కూతురు అరుణమ్మ కుమారుడు బాల్‌రాజు ఉన్నారు. అరుణమ్మకు పదేండ్ల క్రితం కంకల్‌కు చెందిన కర్రె లక్ష్మయ్యతో వివాహం జరిగింది. బాలారాజ్‌కు లక్ష్మీతో వివాహం జరిగింది. తండ్రి ఆస్తిలో వాటా కావాలంటూ 2014 మార్చి 3న సోదరుడితో అక్క గొడవ పడింది. ఈ తగాదాలో తండ్రి సైతం కూతురు పంతన చేరి వారిద్దరూ బాల్‌రాజ్‌పై దాడి చేశారు. ఈ దాడిలో తీవ్రంగా గాయపడిన బాలరాజ్‌ను నగరంలోని ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. అక్కడ ఆయన చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి మృతి చెందాడు. మృతుని భార్య లక్ష్మి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. ఈ కేసులో ఇరు పక్షాల వాదనలు విన్న రంగారెడ్డి జిల్లా కోర్టు బాల్‌రాజు హత్యకు కారణమైన అరుణమ్మకు యావజ్జీవ జైలు శిక్షతోపాటు రూ. 5వేల జరిమానా విధిస్తూ తీర్పు ఇచ్చినట్టు పోలీసులు తెలిపారు. హత్యకు కారణమైన మరో వ్యక్తి నర్సింహులు గతంలోనే మరణించారు.

అమిత్ షా రాజీనామా చేయాలి

అంబేద్కర్‌పై వ్యాఖ్యలతో ఎస్సీ, ఎస్టీ, ఓబీసీల గుండెల్లో గాయం : దీపాదాస్ మున్షి



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

బీజేపీ నాయకులు, కేంద్ర హోంమంత్రి అమిత్ షా తన పదవికి రాజీనామా చేయాలని ఏఐసీసీ తెలంగాణ ఇన్‌చార్జి దీపాదాస్ మున్షి డిమాండ్ చేశారు. సోమవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ తదితర నాయకులతో కలిసి ఆమె మీడియా సమావేశంలో మాట్లాడారు. ఆ వ్యాఖ్యలతో ఎస్సీ, ఎస్టీ, ఓబీసీల గుండెల్లో గాయమైందన్నారు. ఇది కేవలం ఎస్సీ, ఎస్టీ, ఓబీసీల విషయం కాదనీ, ఆ వర్గాలు అంబేద్కర్‌ను దేవుడిగా భావిస్తున్నాయని చెప్పారు. తక్షణం అమిత్ షా రాజీనామా చేసి ప్రజలను క్షమాపణ కోరాలన్నారు. అమిత్ షా వ్యాఖ్యలకు నిరసనగా 'అంబేద్కర్ సమ్మాన్ సప్తాహ' నిర్వహిస్తున్నాం. ప్రతి జిల్లా హెడ్ క్వార్టర్‌లో, అంబేద్కర్ విగ్రహాలకు పూలమాల వేసి, అమిత్ షాని బర్తరఫ్ చేయాలని కోరుతూ జిల్లా కలెక్టర్లను కలుస్తామని చెప్పారు.

బీజేపీ రాజ్యాంగాన్ని తొలగించాలనుకుంటున్నదని అమిత్ షా వ్యాఖ్యలతో మరోసారి బట్టబయలైందని విమర్శించారు. అవినీతిపై చర్చించమంటే దారి మళ్లించేలా ఇలాంటి అంశాలు మాట్లాడుతున్నారని తెలిపారు. దేశమంతటా తల మీద మానవ వ్యర్థాలు మోసే విధానం పోవాలని కోరుతుంటే 2010లో సామాజిక్ సంరస్థ పుస్తకంలో ఆ విధానం కొనసాగాలని పీఎం నరేంద్రమోడీ రాశారని ఆరోపించారు. అందులో ఎస్సీలను మానసిక వికలాంగులుగా అభివర్ణించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సామాజిక సమానతను కోరిన అంబేద్కర్‌ను క్రాంతికిరణ్ కాదంటూ పేర్కొన్నారని తెలిపారు. ఉన్నత విద్యాసంస్థల్లో విద్యార్థుల ఆత్మహత్యలపై తాము నిలదీస్తే అదంతా రాజకీయమంటూ తప్పించుకున్నారని రోహిత్ వేముల ఆత్మహత్య ఘటనలను గుర్తుచేశారు.

మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ వారం రోజులపాటు వివిధ కార్యక్రమాలు చేపట్టినట్టు తెలిపారు. కేంద్ర క్యాబినెట్ నుంచి అమిత్ షాను తొలగించాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో పార్లమెంటు అత్యున్నత వ్యవస్థ అని తెలిపారు. రాహుల్ గాంధీ వ్యక్తిత్వాన్ని దెబ్బతీసే విధంగా హత్యాయత్నం కేసు నమోదు చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

సీడబ్ల్యూసీ సభ్యులు కొప్పుల రాజు మాట్లాడుతూ దేశ పౌరులు అంబేద్కర్‌ను దేవునిగా చూస్తుంటే ఆ దేవునిపై అమిత్ షా ద్వేషంతో మాట్లాడారని విమర్శించారు. అంబేద్కర్‌ను కాంగ్రెస్ అవమానించిదంటూ ప్రధాని మోడీ చేసిన ఆరోపణలను తిప్పికొట్టారు. అంబేద్కర్‌ను డ్రాఫ్టింగ్ కమిటీ చైర్మెన్‌గా ఎన్నుకున్నది కాంగ్రెస్ పార్టీయేనని గుర్తుచేశారు. కాంగ్రెస్ చేసిన రాజ్యాంగ సవరణలు పేద ప్రజలకు ఉపయోగపడ్డాయని తెలిపారు.

దీపాదాస్ మున్షీతో మాట్లాడేందుకు అల్లు అర్జున్ మామ ప్రయత్నం

సినీ నటుడు అల్లు అర్జున్ మామ కంచర్ల చంద్రశేఖర్ రెడ్డి సోమవారం గాంధీభవన్‌కు వచ్చారు. ఆయన ఏఐసీసీ తెలంగాణ ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీతో మాట్లాడేందుకు ప్రయత్నించారు. కానీ ఆమె మాట్లాడకుండానే చంద్రశేఖర్ రెడ్డిని అక్కడి నుంచి పంపించి వేశారు. ఈ భేటీ ప్రయత్నాలపై చంద్రశేఖర్‌రెడ్డిని మీడియా ప్రశ్నించినా ఏమీ స్పందించకుండా అక్కడ్నుంచి వెళ్లిపోయారు

అల్లు అర్జున్‌పై మాకు కక్ష లేదు : మహేష్ కుమార్ గౌడ్

సినీ నటుడు అల్లు అర్జున్‌పై తమకు ఎలాంటి కక్ష లేదని టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. చంద్రశేఖర్ రెడ్డి గాంధీభవన్‌కు రావడం, దీపాదాస్ మున్షీ మాట్లాడకపోవడంపై ఆయనను మీడియా ప్రశ్నించగా, చంద్రశేఖర్ రెడ్డి తనకు పాత మిత్రుడనీ, కాంగ్రెస్ నాయకులని తెలిపారు. అల్లు అర్జున్ విషయంలో పోలీసులు చట్ట ప్రకారం వెళు తున్నారని తెలిపారు. చంద్రశేఖర్ రెడ్డి గాంధీభవన్‌కు వచ్చిన విషయం తనకు తెలియదని చెప్పారు. తాను మీడియా సమావేశంలో ఉన్నానని తెలిపారు. అనంతరం చంద్రశేఖర్ రెడ్డికి ఫోన్ చేసి మాట్లాడినట్టు వివరించారు. ఒకట్రెండు రోజుల్లో కూర్చుని మాట్లాడుకుంటామని తెలిపారు. సినీ ఇండస్ట్రీకి - కాంగ్రెస్ పార్టీకి ఉన్న అనుబంధం గురించి ప్రతిపక్షాలకు అవగాహన లేదని విమర్శించారు. తెలుగు సినీ పరిశ్రమను హైదరాబాద్ రప్పించిందే కాంగ్రెస్ పార్టీ అని తెలిపారు. పుష్ప-2 టికెట్ల రేట్లు పెంచుకునేందుకు అనుమతించినట్టు గుర్తు చేశారు.

మాజీ ప్రధాని పీవీకి సీఎం ఘన నివాళులు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

భారతదేశ మాజీ ప్రధాని, భారతరత్న పీవీ నరసింహారావు వర్ధంతి సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఘన నివాళులర్పించారు. జూబ్లీహిల్స్‌లోని సీఎం నివాసంలో సోమవారం పీవీ చిత్రపటానికి పూలమాల వేసి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా దేశానికి పీవీ చేసిన సేవలను సీఎం గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో రేవంత్ రెడ్డితో పాటు ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, మాజీ ఎంపీ రంజిత్ రెడ్డి తదితరులు పీవీ నరసింహారావు చిత్రపటానికి నివాళులు అర్పించారు.

కాగా వరంగల్ జిల్లాకు చెందిన పీవీ ఈ దేశానికి తొమ్మిదవ ప్రధానమంత్రిగా సేవలు అందించారు. ఆయన కేంద్ర ఆర్థిక మంత్రిగా పని చేసిన సమయంలో ఆర్థిక వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు తెచ్చి దేశాన్ని ఆర్థిక సంక్షోభం నుంచి కాపాడారని తెలిపారు.



భూసంస్కరణలకు ఆద్యుడు : మల్లు భట్టి విక్రమార్క

మాజీ ప్రధానమంత్రి పీ.వీ.నర్సింహారావు భూసంస్కరణలకు ఆద్యులని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. పీవీ వర్ధంతి సందర్భంగా సోమవారం హైదరాబాద్‌లోని పీవీ ఘాట్ వద్ద మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావుతో కలిసి ఆయన నివాళులర్పించారు. ఈ సందర్భంగా మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ ఈ భూ సంస్కరణలు దేశచరిత్రలో ఒక విప్లవాత్మక చర్య అని అభివర్ణించారు. భారతదేశ ఆర్థిక వ్యవస్థ ప్రపంచంతో పోటీ పడేలా చేసిన ఘనత పీవీదేనని తెలిపారు. ముఖ్యమంత్రిగా, ప్రధానమంత్రిగా పీవీ పాలన నేటికి ఆదర్శమన్నారు. పీవీ తెలంగాణలో జన్మించడం మనందరికీ గర్వకారణమన్నారు.

పీవీ కాంగ్రెస్ పార్టీ ఆస్తి : మహేశ్ కుమార్ గౌడ్

భారత రత్న, మాజీ ప్రధాని పీవీ నర్సింహారావు కాంగ్రెస్ పార్టీ ఆస్తి అని టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. పీవి నరసింహరావు 20వ వర్ధంతి సందర్భంగా ఆయన సోమవారం పీవీ జ్ఞానభూమి వద్ద పార్టీ నాయకులతో కలిసి నివాళు లర్పించారు. అనంతరం మాట్లాడుతూ ఆర్థిక సంస్కరణల పితామహుడు , అపర చాణక్యుడు, బహుభాషా వేత్త, గొప్ప సంస్కరణశీలి, మేధావి పీవీ నరసింహారావు చరిత్రను దేశం ఎన్నటికీ మర్చిపోద న్నారు.దివాలా అంచున ఉన్న ఆర్థిక వ్యవస్థను కాపాడిన గొప్ప ఆర్థిక వేత్త పీవీ అని చెప్పారు.

ప్రభుత్వాస్పత్రుల్లో పరికరాలను వినియోగంలోకి తేవాలి

- మంత్రి దామోదర రాజనర్సింహ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ప్రభుత్వ ఆస్పత్రుల్లో పరికరాలను పూర్తిస్థాయిలో వినియోగంలోకి తేవాలని వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఆయా విభాగాల అధిపతులను ఆదేశించారు. సోమవారం హైదరాబాద్‌లో వైద్య పరికరాల మరమ్మతులు, మౌలిక సదుపాయల నిర్వహణ తదితర అంశాలపై ఉన్నతాధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఇండియన్ పబ్లిక్ హెల్త్ స్టాండర్డ్స్ (ఐపీహెచ్ఎస్) ప్రకారం మౌలిక సదుపాయాల కల్పనతో పాటు పరికరాలు, సిబ్బంది నియామకాలు జరిగేలా పూర్తి స్థాయి నివేదికను సమర్పించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ ఆర్.వి.కర్ణన్, డైరెక్టర్ మెడికల్ ఎడ్యుకేషన్ డాక్టర్ వాణి, వైద్యారోగ్యశాఖ సంచాలకులు డాక్టర్ రవీందర్ కుమార్, రాష్ట్ర వైద్య విధాన పరిషత్ కమిషనర్ డాక్టర్ అజయ్ కుమార్ పాల్గొన్నారు.

ఏసుక్రీస్తు బోధనలు సర్వమానవాళికి మార్గదర్శకం

- అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ
- క్రిస్టియన్ మైనారిటీల అభివృద్ధికి ప్రభుత్వం కృషి



నవతెలంగాణ-కాశిబుగ్గ

ఏసుక్రీస్తు బోధనలు ఒక మతానికి సంబంధించినవి కావని, యావత్తు మానవాళికి మార్గదర్శకత్వమని అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. సోమవారం వరంగల్ జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మంత్రి క్యాంపు కార్యాలయంలో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో ఆమె పాల్గొన్నారు. వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదతో కలిసి క్రిస్మస్ కేక్ కట్ చేసి, తూర్పు నియోజకవర్గంలోని పాస్టర్లందరికీ తన సొంత ఖర్చులతో దుస్తులు పంపిణీ చేశారు. లేబర్ కాలనీ సీటీసీ చర్చి అభివృద్ధికి ప్రభుత్వం మంజూరు చేసిన రూ.కోటి నిధుల జీవో ప్రతిని మంత్రి పాస్టర్లకు అందించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. అన్ని మతాల సారాంశం మానవత్వమేనని ప్రపంచానికి బోధించిన శాంతి దూత ఏసు అని అన్నారు. క్రిస్టియన్ మైనారిటీల సర్వతో ముఖాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. సర్వ మతాలకు రక్షణ కల్పించడమే తెలంగాణ ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమన్నారు. రాష్ట్రంలో అన్ని జిల్లాల్లో క్రిస్మస్ వేడుకలను అధికారికంగా నిర్వహిస్తున్నట్టు తెలిపారు. గతంలో ఎప్పుడూ లేని విధంగా చర్చిల నిర్మాణానికి, మరమ్మతులకు, ఆధునీకరణకు, మౌలిక వసతుల ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుం దన్నారు. క్రైస్తవ సోదరులు వెల్ఫేర్ సొసైటీ ఏర్పాటు చేసుకున్నట్లయితే వారికి మెడికల్ గ్రూప్ ఇన్సూరెన్స్ కోసం చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌కు సూచించారు. ఈ సందర్భంగా పాస్టర్లు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ వరంగల్ కార్పొరేటర్లు గుండు చందన పూర్ణచందర్, పల్లం పద్మ, భోగి సువర్ణ, బైరబోయిన ఉమా, సురేష్ జోషి, అనిల్ కుమార్, పద్మ, కవిత, రవి, సురేష్, ప్రవీణ్, జిల్లా మైనారిటీ, బీసీ సంక్షేమ శాఖ అధికారులు పుష్పలత, రమేష్ తహసీల్దార్లు ఇక్బాల్, నాగేశ్వరరావు, వివిధ క్రైస్తవ సంఘాల పాస్టర్లు జగ్జీవన్ బాబ్జి, పీఆర్ సల్మాన్, దీన్ దయాల్, ప్రేమ అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

పుస్తకాలంటే నాగరికతను భవిష్యత్‌కు అందించేవి

బుక్ ఫెయిర్ వాక్‌లో వక్తలు





నవతెలంగాణ - ముషీరాబాద్

పుస్తకాలంటే నాగరికతను భవిష్యత్ తరాలకు అందించేవని వక్తలు అన్నారు. సోమవారం హైదరాబాద్ బుక్ ఫెయిర్‌లో 'పుస్తక నడక స్కూల్ కార్యక్రమం' శ్రీసాయి రామ్ హైస్కూల్ (బండమైసమ్మ నగర్) పిల్లలతో ఘనంగా సాగింది. లోయర్ ట్యాంక్ బండ్ నుంచి బుక్ ఫెయిర్ ప్రాంగణం వరకు ఈ నడక కొనసాగింది. ఆంధ్రజ్యోతి మాజీ ఎడిటర్ శ్రీనివాస్ జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం బుక్ ఫెయిర్‌లో సభ నిర్వహించారు. ఈ సభలో ప్రెస్ అకాడమీ మాజీ చైర్మెన్ అల్లం నారాయణ, వీక్షణం సంపాదకులు ఎన్.వేణుగోపాల్, విజయ్‌కుమార్, ఐజీ రమేశ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ.. విద్యార్థులు చాలా ఉత్సాహంగా పాల్గొని ఈ కార్యక్రమానికి ఊపిరి పోశారన్నారు. వారి యాజమాన్యం కపాల సిద్ధార్థకు ధన్యవాదాలు తెలిపారు. పుస్తకాలు చదివేవారు తగ్గిపోతున్నారని.. అందుకే పుస్తకాలను చదవండి అని ప్రత్యేకంగా నినాదం ఇస్తున్నామని అన్నారు. అయితే, హైదరాబాద్ బుక్ ఫెయిర్ వంటి కార్యక్రమాలతో ఆ ఆందోళన తగ్గుతోందన్నారు. నేడు యువకులు కూడా సాధారణంగా సభలకు సమావేశాలకు, పుస్తకాలతో సంబంధం ఉన్న కార్యక్రమాలకు పెద్దలతో కలిసి వస్తున్నారని, పుస్తకాలు రాస్తున్నారని అన్నారు. మన జీవితంలో మొబైల్ ఫోన్ల వల్ల చదివే అలవాటును కోల్పోతున్నామని, అందువల్ల దాన్ని బ్యాలెన్సింగ్ చేసుకోవాలన్నారు.

ప్రెస్ అకాడమీ మాజీ చైర్మెన్ అల్లం నారాయణ మాట్లాడుతూ.. అనేక రకాల ఆలోచనలు, ఉద్వేగపరిచే కవిత్వాలను, రకరకాల దృక్పథాలను ఒక దగ్గర చేర్చే ఏకైక కూడలి పుస్తకం అన్నారు. పుస్తకం మాత్రమే జ్ఞానాన్ని అందిస్తుందన్నారు.

ఐజీ.రమేష్ మాట్లాడుతూ.. తాను ఫోన్ల వాడటం తగ్గించి, పుస్తకాలు చదవడం ప్రారంభించానన్నారు. పనికిరాని వాట్సాప్ గ్రూపుల నుంచి బయటపడి సమయాన్ని పుస్తకాలకు కేటాయిస్తున్నానని, మూడు పుస్తకాలు కొన్నానని తెలిపారు. మొదటి రోజే పుస్తకం పూర్తి చేశానని, దాదాపు 23 ఏండ్ల తర్వాత ఇలా చదవడం ఎంతో అనుభూతిని ఇచ్చిందన్నారు. అనంతరం గ్రంథాలయ చైర్మెన్ రియాజ్ మాట్లాడారు. లైబ్రరీల్లో పుస్తకాలు చదివే వారి సంఖ్య పెరుగుతోందన్నారు. తెలంగాణలో లైబ్రరీలకు ఎంతో ప్రాధాన్యం ఇస్తున్నామని తెలిపారు. ఎమెస్కో విజయ్ కుమార్ మాట్లాడుతూ.. పుస్తకాలు చదివే అలవాటును పెంచేందుకు ప్రపంచ వ్యాప్తంగా పుస్తక మహోత్సవాలు ఎంతో ఉపయోగ పడుతున్నాయన్నారు. పుస్తక పఠనంలో హైదరాబాద్ బుక్ ఫెయిర్ ప్రాధాన్యం గొప్పదని, 37 ఏండ్లుగా ఈ పుస్తక ప్రదర్శన ఎంతో ప్రతిష్టాత్మకతను సాధించుకుందని తెలిపారు. ఆ తర్వాత ఆనందాచారి మాట్లాడారు. అనంతరం వారిని బుక్‌ఫెయిర్ సభ్యులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో బుక్‌ఫెయిర్ అధ్యక్షులు యాకూబ్, సెక్రటరీ వాసు, వైస్ ప్రెసిడెంట్ బాల్‌రెడ్డి, శోభన్ బాబు, ట్రెజరర్ నారాయణ రెడ్డి, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రూపాయి 100కు పడొచ్చు..!

మోడీ హయాంలో దిగాలే..
ఐదేండ్లలో 20 శాతం పతనం
ఆల్‌టైం కనిష్టంతో ఆర్థిక వ్యవస్థపై ఒత్తిడి



న్యూఢిల్లీ : ప్రపంచ మార్కెట్‌లో రూపాయి విలువ మరింత పడిపోవచ్చని అంచనాలు వెలుపడుతున్నాయి. గడిచిన ఐదేండ్లలో 20 శాతం పతనం కాగా.. వచ్చే ఐదేళ్లలోనూ ఇదే స్థాయిలో క్షీణించవచ్చని అంచనా. అంతర్జాతీయ ద్రవ్య మార్కెట్‌లో డాలర్‌తో రూపాయి మారకం విలువ అమాంతం పడిపోవడంతో దేశ ఆర్థిక వ్యవస్థపై ప్రతికూల ప్రభావం పడనుంది. గత వారం డాలర్‌తో పోలిస్తే భారత రూపాయి విలువ రూ.85 దిగువకు పడిపోయింది. ఇది రూపాయి చరిత్రలోనే అత్యంత కనిష్ట విలువ. 2030 నాటికి అంతర్జాతీయ ద్రవ్య మార్కెట్‌లో డాలర్‌తో రూపాయి మారకం విలువ 100కు పడిపోవచ్చని దిక్వింట్ ఓ కథనంలో వెల్లడించింది. 2019లో డాలర్‌తో రూపాయి విలువ 70గా ఉంది. గడిచిన ఐదేండ్లలో 20 శాతం పతనమై 85కు దిగజారింది. వచ్చే ఐదేళ్లలోనే మరో 20 శాతం పడిపోయే అవకాశాలున్నాయని అంచనాలు వెలుపడుతున్నాయి. 2029 డిసెంబర్ నాటికి 100కు దిగువకు పతనం కావొచ్చని అంచనా. 2025 డిసెంబర్ నాటికి 87-88 మధ్య ఉండొచ్చని.. 2027 నాటికి రూ.95కు క్షీణించొచ్చని నిపుణులు అంచనా వేస్తున్నారు. 2029 నాటికి మూడో సారి మోడీ ప్రభుత్వ పదవీ కాలం పూర్తి కానుంది. డాలర్‌తో రూపాయి మారకం విలువ బలహీనంగా ఉండటంతో ఇప్పటికే వాణిజ్య లోటు అమాంతం పెరుగుతోంది. ఈ ఏడాది నవంబర్‌లో ఎగుమతులు తగ్గి.. దిగుమతులు ఎక్కువగా ఉండటంతో 37 బిలియన్ డాలర్లు మించి పోయింది. రూపాయిపై ఒత్తిడితో ఏప్రిల్- నవంబర్ కాలంలో మొత్తం వాణిజ్య లోటు 83 బిలియన్ డాలర్లుగా నమోదయ్యింది. ఈ ఏడాది తొలి తొమ్మిది మాసాల్లో విదేశీ సంస్థాగత పెట్టుబడులు రూ.1 లక్ష కోట్లు రాగా.. రూ.1.6 లక్షల కోట్ల ఎఫ్‌పీఐలు తరలిపోయాయి. అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ గెలుపొందినప్పటి నుంచి డాలర్‌కు డిమాండ్ పెరగడంతో రూపాయిపై ఒత్తిడి నెలకొంది. దీంతో గడిచిన మూడు నెలల్లోనే ఆర్బీఐ వద్ద విదేశీ మారకం నిల్వలు 50 బిలియన్ డాలర్లు తరిగిపోయాయి.

భద్రతలేని బతుకులు

(మొదటిపేజీ తరువాయి)

ఉంటుంది. ప్రభుత్వం కూడా అంతే మొత్తాన్ని జమ చేస్తుంది. పథకంలో చేరిన ప్రతి లబ్దిదారుడు 60 సంవత్సరాల వయసు దాటిన తర్వాత నెలకు రూ.3,000 పెన్షన్ పొందుతాడు. వీధి వ్యాపారులు, బరువులు మోసే వారు, వ్యర్థాలను సేకరించే వారు, ఇంటి పనివారు, దోభీలు, రిక్షా తొక్కే వారు, వ్యవసాయ కార్మికులు, నిర్మాణ కార్మికులను ఈ పథకం లక్ష్యంగా చేసుకుంది. క్రమం తప్పకుండా పథకానికి తన వాటాను జమ చేస్తున్న లబ్దిదారుడు 60 ఏండ్లకు చేరకముందే చనిపోతే అతని భార్య ఆ పథకాన్ని కొనసాగించవచ్చు. లేదా పథకం నుండి వైదొలగవచ్చు. నిర్ణీత వయసుకు ముందే ఇరువురూ చనిపోతే వారసులకు ఏక మొత్తంలో నగదు చెల్లించే నిబంధన ఏదీ లేదు.

కేంద్రం ఏం చెప్పిందంటే...

బీజేపీ ఎంపీ బసవరాజ్ బొమ్మై నేతృత్వంలోని పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ ఈ నెల 16న పీఎంఎస్‌ఎంవైపై పార్లమెంటుకు నివేదిక సమర్పించింది. 2018-2023 మధ్యకాలంలో 10 కోట్ల మంది కార్మికులను పథకం కిందికి తీసుకురావాలని ప్రభుత్వం లక్ష్యంగా నిర్దేశించుకుంది. అయితే ఈ సంవత్సరం మార్చి 31 నాటికి కేవలం 49.98 లక్షల మంది కార్మికులు మాత్రమే పథకంలో చేరారు. పథకంపై ప్రభుత్వ వ్యయం తగ్గిపోవడానికి కారణమేమిటో తెలియజేయాలని కేంద్రాన్ని కమిటీ కోరింది. ఈ నేపథ్యంలో కార్మిక మంత్రిత్వ శాఖ ఆరు కారణాలను తెలియజేసింది. రెగ్యులర్ ఉద్యోగావకాశాలు అందుబాటులో లేవని చెప్పింది. అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికులపై కోవిడ్ ప్రతికూల ప్రభావం చూపిందని తెలిపింది. పథకంలో చేరే వారు దీర్ఘకాలం పెట్టుబడి పెట్టాల్సి ఉండడం కూడా కార్మికుల అనాసక్తతకు కారణమని అన్నది. ఉద్యోగి-యజమాని మధ్య సంబంధాలు కొరవడడమూ కారణమేనని తెలిపింది. ఇతర పెన్షన్ పథకాలు అందుబాటులో ఉండడంతో కార్మికులు దీనిపై ఆసక్తి చూపడం లేదని చెప్పింది. కార్మికులలో అవగాహన కల్పించి లబ్దిదారులను సమీకరించాల్సిన అవసరం ఉన్నదని అభిప్రాయపడింది.

అల్లు అర్జున్ ఇంటిపై దాడి కేసులో నిందితులకు బెయిల్

నవతెలంగాణ- జూబ్లీహిల్స్

హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని సినీ హీరో అల్లు అర్జున్ ఇంటి వద్ద ఓయూ జేఏసీ పేరుతో దాడి చేసిన నిందితులకు బెయిల్ మంజూరైంది. జూబ్లీహిల్స్ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. ఆదివారం ఓయూ జేఏసీ పేరుతో కొందరు అల్లు అర్జున్ ఇంట్లోకి ప్రవేశించి పూల కుండీలను, కుర్చీలను ధ్వంసం చేశారు. అలాగే, ఇంటిపైకి టమాటాలు విసిరారు. దాడిలో పాల్గొన్న ఆరుగురు నిందితులను జూబ్లీహిల్స్ ఇన్‌స్పెక్టర్ అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. వారిపై బీఎన్ఎస్ 331(5)190,191(2)292,126(2)131 సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. యూత్ కాంగ్రెస్ కొడంగల్ అధ్యక్షులు రెడ్డి శ్రీనివాస్, ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర కార్యదర్శి ప్రేమ్ కుమార్ గౌడ్, శ్రీనివాసు మొవ్వ, నాగరాజు, నరేష్ ప్రకాష్ ప్రత్యక్షంగా దాడిలో పాల్గొన్నట్టు గుర్తించారు. ఓయూ జేఏసీ ముసుగులో కాంగ్రెస్ కార్యకర్తలు అల్లు అర్జున్ ఇంటిపై దాడి చేసినట్టు పోలీసులు నిర్ధారించారు. ఆరుగురిని జూబ్లీహిల్స్ పోలీసులు సోమవారం వనస్థలిపురంలోని న్యాయమూర్తి నివాసంలో హాజరు పరిచారు. వారికి న్యాయమూర్తి బెయిల్ మంజూరు చేశారు. ఒక్కొక్కరు రూ.5వేల చొప్పున పూచీకత్తు సమర్పించాలని న్యాయమూర్తి ఆదేశించారు.



ఎస్‌హెచ్‌జీలకు సోలార్ పవర్ ప్లాంట్లు

- 150 ఎలక్ట్రిక్ బస్సుల ఏర్పాటుకు అవకాశం : ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలోని స్వయం సహాయక బృందాలకు (ఎస్‌హెచ్‌జీ) సోలార్ పవర్ ప్లాంట్లను ఇవ్వడానికి వీలుగా వెంటనే చర్యలు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అధికారులను ఆదేశించారు. మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా చేపడుతున్న పలు పథకాలపై సోమవారం సచివాలయంలో సీఎస్ సమీక్ష నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తొలిదశలో ఐదు జిల్లాల్లోని 231 ఎకరాల్లో ప్రయోగాత్మకంగా రానున్న ఆరునెలల్లో వీటిని ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు. ఖాళీగా ఉన్న దేవాదాయ భూములను లీజుకు తీసుకొని ఎంపిక చేసిన మహిళా గ్రూపులకు సోలార్ ప్లాంట్లను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. మహిళా సంఘాల సభ్యులను కోటీశ్వరులను చేయాలన్న ప్రభుత్వ సంకల్పంలో భాగంగా, మహిళా సంఘాలకు 150 ఎలక్ట్రిక్ బస్సులను తొలివిడతలో అందించాలని సూచించారు. వాటి నిర్వహణా బాధ్యతలను తెలంగాణ ఆర్టీసీకి అప్పగించాలని పేర్కొన్నారు. వివిధ జిల్లాల్లోని సమాఖ్య భవనాల నిర్మాణాలను జూన్ లోపు పూర్తయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మాదాపూర్‌లోని ఇందిరా మహిళా శక్తి బజార్‌లో జనవరి 25లోగా 'సరస్ మేళా' నిర్వహించడానికి చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ సమీక్షలో పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి సంస్థ కార్యదర్శి లోకేష్ కుమార్, కమిషనర్ శ్రీజన, సెర్ప్ సీఈఓ దివ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థి శక్తి జాతీయ శక్తి

- దేశ అభివృద్ధిలో యువత పాత్ర ముఖ్యం : ఏబీవీపీ 43వ రాష్ట్ర మహాసభల్లో రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ



నవతెలంగాణ-సిద్దిపేట

విద్యార్థి శక్తి జాతీయ శక్తి అని, జాతీయ అభివృద్ధిలో యువత పాత్ర అత్యంత కీలకమైనదని రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ అన్నారు. సోమవారం సిద్దిపేట జిల్లా కేంద్రంలో జరుగుతున్న అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) 43వ రాష్ట్ర మహాసభల్లో గవర్నర్ పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి, ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశ ప్రగతి కోసం విద్యార్థులు సరికొత్త ఆలోచన చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. వివేకానందుని లక్ష్యం వైపు యువత పయనించాలని తెలిపారు. దేశ పునర్నిర్మాణంలో విద్యార్థులు, యువత ముందుండాలని సూచించారు. భారత సంఘటన కార్యదర్శి ఆశిష్ చౌహాన్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరికి నాణ్యమైన విద్య అందాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం రాష్ట్ర నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఏబీవీపీ రాష్ట్ర అధ్యక్షునిగా జానారెడ్డి, రాష్ట్ర కార్యదర్శిగా రాంబాబును ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో భారత సంఘటన కార్యదర్శి ఆశిష్ చౌహాన్, ఎంపీ రఘునందన్ రావు, సామాజిక సమరస్యత వేదిక కన్వీనర్ జి.అప్పల ప్రసాద్, ఏబీవీపీ జాతీయ, రాష్ట్ర స్థాయి నాయకులు పాల్గొన్నారు. రాష్ట్ర గవర్నర్ వస్తున్న సందర్భంగా ఏబీవీపీ రాష్ట్ర మహాసభల వేదిక వద్ద పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. ఏసీపీ మధు బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించారు.

ట్రిబుల్ ఆర్ అలైన్‌మెంట్ మార్చాలి

- భువనగిరి కలెక్టరేట్ ఎదుట రైతుల ధర్నా



నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

ట్రిబుల్ ఆర్ అలైన్‌మెంట్‌ను మార్చాలని కోరుతూ సోమవారం యాదాద్రి భువనగిరి కలెక్టరేట్ ఎదుట రైతులు పెద్దఎత్తున దర్నా చేశారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ.. ట్రిబుల్‌ఆర్ అలైన్‌మెంట్‌ను వెంటనే మార్చాలని కోరారు. రాయగిరి ప్రాంతం నుంచి బస్వాపురం రిజర్వాయర్ కాలువలు, వరంగల్ హైవే ప్రధాన రహదారి వెడల్పు, హైటెన్షన్ విద్యుత్ లైన్లతోపాటు ట్రిబుల్ ఆర్‌తో ఈ పరిసర ప్రాంతాల్లో రైతులకు భూమి లేకుండా పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే అలైన్‌మెంట్‌ను మార్చి రైతులకు న్యాయం చేయాలని కోరారు. అనంతరం కలెక్టర్ హనుమంతరావుకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో తంగెళ్లపల్లి రవికుమార్, రైతు సంఘం జిల్లా కార్యదర్శి మాటూరి బాలరాజుగౌడ్, రైతులు అవిశెట్టి పాండు, చౌటుప్పల్ సింగిల్‌విండో చైర్మెన్ చింతల దామోదర్‌రెడ్డి, గడ్డమీది మల్లేష్, డి.రాములు, దశరథ, గిరి, భోగయ్య, ఐలయ్య, ధర్మయ్య, రైతులు పాల్గొన్నారు.

ఎన్‌ఎస్‌ఎఫ్ లే ఆఫ్‌కు తొమ్మిదేండ్లు

- కార్మికులకు పెండింగ్ వేతనాలు చెల్లించాలి
- నల్లబ్యాడ్జీలతో నిజాంషుగర్ ఫ్యాక్టరీ ఎదుట నిరసన



నవతెలంగాణ-బోధన్‌టౌన్

తమకు వేతనాలు చెల్లించాలని నిజాంషుగర్ ఫ్యాక్టరీ కార్మికులు డిమాండ్ చేస్తూ నిజామాబాద్ జిల్లా బోధన్ పట్టణంలో ఎన్‌ఎస్‌ఎఫ్ ఎదుట కార్మికులు సోమవారం నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ.. బాగా నడుస్తున్న ఫ్యాక్టరీకి లే ఆఫ్ ప్రకటించి నేటితో 9 ఏండ్లు పూర్తయినట్టు తెలిపారు. కార్మికులను నడిరోడ్డున వదిలేశారని ఆవేదన వ్యక్తం చేశారు. నాటి నుంచి నేటికీ కార్మికులకు రావాల్సిన పెండింగ్ వేతనాలపై అటు యాజమాన్యం కానీ, ఇటు ప్రభుత్వం కానీ పట్టించుకోలేదని వాపోయారు. వేతనాలు లేక కార్మిక కుటుంబాలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నాయని, పలువురు రిటైర్‌మెంట్ సైతం అయినా.. వారికి ఎలాంటి బెనిఫిట్స్ అందలేదని తెలిపారు. పలువురు కార్మికులు అనారోగ్యాలకు గురై, మరికొందరు గుండెపోటుతో మృతిచెందారని, వారి కుటుంబాలను ఇప్పటి వరకు ఆదుకున్న పాపాన పోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధి లేక రోడ్డున పడ్డ కార్మికులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నిజాం షుగర్ ఫ్యాక్టరీ మజ్దూర్ సభ యూనియన్ ప్రధాన కార్యదర్శి పి. ఉపేందర్, జనరల్ సెక్రటరీ బిక్షపతి, క్యాబినెట్ రాంబాబు, శ్రీధర్, అంజనేయులు, శ్రీనివాస్, బాలకృష్ణ, రవి శంకర్ గౌడ్, రామరాజ్, దేవదాస్, రమణ తదితరులు పాల్గొన్నారు.

సింగరేణి వ్యాప్తంగా కాంట్రాక్టు కార్మికుల నిరసనలు విజయవంతం

సమస్యల పరిష్కారానికి సీఎండీ హామీ : బి.మధు



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

కాంట్రాక్ట్ కార్మికుల వేతనాల పెంపుపై ప్రకటన చేయాలనీ, 2022 సమ్మెలో అంగీకరించిన సమస్యలను పరిష్కరించాలని రాష్ట్రవ్యాప్తంగా సింగరేణి విస్తరించిన అన్ని ఏరియాల్లో తమ యూనియన్ ఆధ్వర్యంలో చేపట్టిన నిరసనలు విజయవంతమయ్యాయని సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.మధు తెలిపారు. సోమవారం సింగరేణి ఏరియాలో గోలేటి నుంచి సత్తుపల్లి వరకు అన్ని ప్రాంతాల్లో కాంట్రాక్ట్ కార్మికులు వివిధ రూపాల్లో నిరసన కార్యక్రమాలను చేపట్టారన్నారు. కొత్తగూడెంలో సీఎండీ బసచేసిన ఇల్లందు గెస్ట్ హౌస్ ఎదుట సైతం కాంట్రాక్ట్ కార్మికులు నిరసన చేపట్టినట్టు తెలిపారు. సింగరేణి ప్రధాన కేంద్రమైన కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో జరుగుతున్న ఆవిర్భావ వేడుకల్లో పాల్గొనటానికి వచ్చిన సీఎండీ బలరాం నాయక్ ఉపన్యాసాన్ని అడ్డుకునేందుకు సింగరేణి కాంట్రాక్ట్ కార్మిక సంఘం ఎస్‌సికెఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి. మధు ఆధ్వర్యంలో కాంట్రాక్ట్ కార్మిక సంఘం నాయకులు, కార్యకర్తలు కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలోకి ప్రవేశించారు. సింగరేణి ఎస్, పీసీ అధికారులు, పోలీసు అధికారులు నాయకుల ప్రవేశాన్ని అడ్డుకోవడంతో కొద్దిసేపు వివాదం జరిగింది. పోలీసుల చొరవతో ఆ తర్వాత సింగరేణి ప్రధాన కార్యాలయంలో బలరాం నాయక్, బలరాముడు కలిసి సమస్యలపై కార్మికులతో చర్చించారు. ఈఎస్ఐ అమలుకు వెంటనే ఆదేశాలు ఇవ్వాలని ఎస్‌సికెఎస్ నాయకులు డిమాండ్ చేశారు. నర్సరీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని, పెయిడ్ హాలిడేస్ ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. వేతనాల పెంపుపై రాష్ట్ర ప్రభుత్వం నుంచి త్వరితగతిన అనుమతిని తీసుకోవాలని జీఓ నెం.22 అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. 2022లో జరిగిన 26 రోజుల సమ్మె కాలపు ఒప్పందాలు అమలు చేయడం కోసం నిర్దిష్టమైన కార్యాచరణను ప్రకటించాలని కోరారు. ఈఎస్ఐ అమలు కోసం వెంటనే ఆదేశాలిస్తామని, నర్సరీ కార్మికుల సమస్యలు పరిష్కారం చేస్తామని సీఎండీ హామీనిచ్చారు. వేతనాల పెంపుదలకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి త్వరితగతిన ఆమోదం తీసుకునేందుకు కృషి చేస్తానని భరోసానిచ్చారు. ఉన్నతాధికారులను కలిసిన బృందంలో బి. మధుతో పాటు ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కె. బ్రహ్మాచారి, కొత్తగూడెం బ్రాంచ్ కార్యదర్శి డి. వీరన్న, కొత్తగూడెం బ్రాంచ్ నాయకులు భూక్య రమేష్ తదితరులు ఉన్నారు.

రిజిస్ట్రేషన్, స్టాంపుల శాఖలో ఆ ఉద్యోగులను తిరిగి విధుల్లోకి తీసుకోండి

మంత్రి పొంగులేటికి ఉద్యోగ జేఏసీ వినతి



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలోని రిజిస్ట్రేషన్, స్టాంపుల శాఖలో కొంతమంది ఉద్యోగులను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని తెలంగాణ ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ (ఉద్యోగ జేఏసీ) ప్రభుత్వాన్ని కోరింది. ఈ మేరకు రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని సోమవారం ఉద్యోగ జేఏసీ సెక్రెటరీ జనరల్ ఏలూరి శ్రీనివాసరావు నేతృత్వంలో కలిసి వినతిపత్రం సమర్పించారు. కొన్ని సూచనలను ఉల్లంఘించినందుకు కొంత మంది ఉద్యోగులను ఆ శాఖ సస్పెండ్ చేసిందని తెలిపారు. వారికి చార్జ్ మెమోలు జారీ చేయబడ్డాయని పేర్కొన్నారు. శాఖాపరమైన విచారణకు ఆదేశించారని వివరించారు. కానీ వారు చేసిన అభ్యర్థన తర్వాత కూడా విధుల్లోకి తీసుకోలేదని తెలిపారు. మేడ్చల్ మల్కాజిగిరి జెడ్పీ మాజీ సబ్ రిజిస్ట్రార్-1 ఎ శ్రవణ్‌కుమార్ అవమానాన్ని ఎదుర్కోలేక సస్పెండ్‌లో ఉన్నపుడు ఈ ఏడాది సెప్టెంబర్ మూడున గుండెపోటుతో మరణించారని పేర్కొన్నారు.

రాష్ట్రంలో ఖమ్మం సీనియర్ అసిస్టెంట్ మోయిజ్ అలీఖాన్, నిర్మల్ ఎస్ఆర్‌వో జూనియర్ అసిస్టెంట్లు ఎంఏ అల్తాజ్, వి అరుణ్‌కుమార్, ఆదిలాబాద్ ఆడిట్ సబ్‌రిజిస్ట్రార్ గ్రేడ్-1 ఎండీ మక్సూద్ అలీ, కల్వకుర్తి ఎస్ఆర్‌వో జూనియర్ అసిస్టెంట్ పి శ్రీనివాసాచారి, మోత్కూర్ ఎస్ఆర్‌వో జూనియర్ అసిస్టెంట్ ఎస్ సుధీర్, వరంగల్ డీఐజీ కార్యాలయం సీనియర్ అసిస్టెంట్ ఎ రాజేష్, తూప్రాన్ ఎస్ఆర్‌వో సీనియర్ అసిస్టెంట్ ఎస్ రమణ, మేడ్చల్ ఆర్‌వో (ఓబీ) సబ్‌రిజిస్ట్రార్ కె సంపత్‌కుమార్, మేడ్చల్ మల్కాజిగిరి ఆర్‌వో జూనియర్ అసిస్టెంట్ ఎ విజయలక్ష్మి, ఘట్‌కేసర్ ఎస్ఆర్‌వో సీనియర్ అసిస్టెంట్ కృష్ణవేణి సస్పెన్షన్‌లో కొనసాగుతున్నారని వివరించారు. ఆ ఉద్యోగులను తిరిగి విధుల్లోకి చేర్చుకోవాలని సూచించారు.

సమగ్ర శిక్షా ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

- వార్డెన్లు, ప్రిన్సిపాల్స్‌ను కాదు.. సీఎంను సస్పెండ్ చేయాలి : మాజీ మంత్రి హరీశ్ రావు



నవతెలంగాణ-మెదక్/మెదక్ టౌన్

రాష్ట్ర ప్రభుత్వం వెంటనే సమగ్ర శిక్షా ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు డిమాండ్ చేశారు. సస్పెండ్ చేయాల్సింది ప్రిన్సిపాల్, వార్డెన్లను కాదని ఏకంగా ముఖ్యమంత్రినే సస్పెండ్ చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ప్రఖ్యాత చర్చి శతాబ్ది ఉత్సవాల్లో పాల్గొనేందుకు మెదక్‌కు వచ్చిన హరీశ్‌రావు కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరవధిక సమ్మె చేస్తున్న సమగ్ర శిక్షా ఉద్యోగుల వద్దకు వెళ్లి వారికి సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డికి అల్లు అర్జున్ సమస్య ముఖ్య మైనదని అన్నారు. సమగ్ర శిక్షా ఉద్యోగులు రోడ్డు మీద పడినా ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు. చాయ్ తాగినంత సేపట్లో సమస్యలను పరిష్కరిస్తామని చెప్పిన సీఎం.. 20వేల మంది సమగ్ర శిక్షా ఉద్యోగులు రోడ్డు మీద పడితే వారితో చర్చించకుండా సమస్యలు పరిశీలించకుండా గాలికి వదిలేశారని విమర్శించారు. మాట తప్పుతున్న ముఖ్యమంత్రిని గద్దె దింపాలని ప్రజలకు పిలుపునిచ్చారు. రాష్ట్రంలో నెలకొన్న సమస్యలపై అసెంబ్లీలో నిలదీసినా ప్రభుత్వానికి పట్టింపులేదన్నారు. విద్యాశాఖకు మంత్రి లేడని అసెంబ్లీలో ఎంతమంది మాట్లాడినా ప్రభుత్వానికి చలనం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రీన్ ఛానల్ విధులన్నీ ఉత్తుత్తివేనని విమర్శించారు. ఒకటో తేదీన జీతాలు వేస్తామని ఉద్యోగులను సైతం మోసం చేశారని తెలిపారు. మాటలు కోటలు దాటుతున్నాయని, మనసు మాత్రం ఎక్కడా కదలడం లేదని విమర్శించారు. వికలాంగుల కొత్త పింఛన్ మంజూరు చేయకుండా నిర్లక్ష్యం చేస్తూ వృద్ధాప్య పింఛన్లను ఒక నెల ఎగ్గొట్టారని అన్నారు. బడా కాంట్రాక్టర్లకు పర్సంటేజీలు తీసుకొని నిధులు మంజూరు చేస్తున్నారని ఆరోపించారు. పనులు చేసిన మాజీ సర్పంచ్‌లకు బిల్లులు ఇవ్వడం లేదని, కార్యదర్శులకు నిధులు కేటాయించడం లేదని అన్నారు. ఎక్కడికక్కడ అరెస్టు చేస్తున్నారన్నారు. ఇచ్చిన హామీలను అమలు చేసే వరకు ప్రజల పక్షాన ఉండి పోరాటం చేస్తామన్నారు. ఈ నెల 25న మెదక్‌కు వస్తున్న సీఎం రేవంత్ రెడ్డి.. ఈ రోడ్డు ముందు నుంచే వెళ్తారని, అప్పుడు ఈ టెంట్ వద్దకు రావాలని డిమాండ్ చేశారు. సోషల్ మీడియా ద్వారా సమస్యలపై ప్రజలంతా ప్రశ్నించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మెన్ మల్లికార్జున గౌడ్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య తీవ్రం

- 10 లక్షల ఉద్యోగాలను భర్తీ చేసిన మోడీ సర్కారు

కేంద్ర మంత్రి బండి సంజయ్‌కుమార్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య తీవ్రమవుతోందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. మోడీ ప్రభుత్వం కేంద్ర శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టులను ఎప్పటికప్పుడు భర్తీ చేస్తుండటం హర్షణీయమన్నారు. 10 లక్షల మందికి ఉద్యోగాలు కల్పిస్తామని గతంలో ప్రధాని మోడీ మాట ఇచ్చారనీ, దానికి కట్టుబడి నేటి వరకు 'రోజ్ గార్ మేళా' పేరుతో 9.25 లక్షల మందిని నియామక పత్రాలను అందజేశామని చెప్పారు. సోమవారం ఒక్కరోజే దేశవ్యాప్తంగా 71 వేల మందికి నియామక పత్రాలివ్వడం సంతోషంగా ఉందన్నారు. సోమవారం హైదరాబాద్‌లోని హకీంపేట నేషనల్ ఇండస్ట్రియల్ అకాడమీలోని అంతరిక్ష కేంద్రం ఆడిటోరియంలో నిర్వహించిన 'రోజ్ గార్ " మేళాలో 300 మందికి ఉద్యోగ నియామక పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమానికి ఎన్ఐఎస్ఏ డైరెక్టర్ సునీల్ ఇమ్మాన్యుయెల్, డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాసబాబుతోపాటు పలువురు పోలీస్ ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సంజయ్‌కుమార్ మాట్లాడుతూ..ప్రభుత్వ శాఖల్లో ఖాళీలుంటే ఇతర ఉద్యోగులపై భారం పడుతున్నదనీ, మారుమూల ప్రాంతాల ప్రజలకు సేవలందించడం కష్టమవుతున్నదని చెప్పారు. కేంద్రప్రభుత్వం ఎప్పటికప్పుడు భర్తీ చేస్తోందన్నారు. గతంలో మోడీ 2 కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని ప్రకటిస్తే ప్రతిపక్షాలు హేళన చేశాయనీ, ఆర్బీఐ నివేదిక ప్రకారం భారత్ ఆర్థిక వ్యవస్థ 4 కోట్ల 66 లక్షల ఉద్యోగాలను సృష్టించిందని తెలిపారు. ప్రతి ఒక్కరికి జన్ ధన్ ఖాతాను ప్రారంభించి నయాపైసా అవినీతికి తావులేకుండా ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ది నగదును నేరుగా వారి ఖాతాల్లో జమ చేస్తున్నామన్నారు. సంబంధం లేని అంశంలో సమ్మె చేసి కొత్తగా ఉద్యోగాలు పొందిన 1200 మంది తెలంగాణ పోస్టల్ ఉద్యోగులు సస్పెన్షన్‌కు గురయ్యారని తెలిపారు. ప్రధాని మోడీ, సంబంధిత శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లి సస్పెన్షన్ ఎత్తివేయించామని తెలిపారు. సబంధం లేని అంశాల్లో కొత్త ఉద్యోగులు జోక్యం చేసుకోరాదని సూచించారు.

మార్కెట్లో జెబ్ యాక్సన్..200 బీటీ

- సౌండ్ పెర్ఫార్మెన్స్ , వైవిధ్యత ఉన్న ఫీచర్ పోర్టబుల్ పవర్‌హౌస్ స్పీకర్
- వినియోగదారులకు మరిన్ని సేవలందిస్తాం : జెబ్రానిక్స్ డైరెక్టర్ అండ్ కో-ఫౌండర్ ప్రదీప్ దోషి





చెన్నై : జెబ్రానిక్స్ సంస్థ జెబ్ యాక్సన్ 200 బీటీని ప్రవేశపెట్టింది. అసమానమైన సౌండ్ పెర్ఫార్మెన్స్ , వైవిధ్యతను అందించడానికి రూపొందించబడిన ఫీచర్ ప్యాక్డ్ పోర్టబుల్ పవర్‌హౌస్ స్పీకర్‌ను ప్రారంభించడం పట్ల థ్రిల్‌గా ఉన్నదని ఆ సంస్థ ప్రకటించింది. జెడ్ సింక్స్ మోడ్‌తో, బహుళ స్పీకర్‌లను అతుకులు లేకుండా జత చేయడానికి అనుమతించే విప్లవాత్మక సాంకేతికతతో జెబ్‌యాక్సన్200 ను తయారుచేసింది. ప్రయాణంలో ఆడియో అనుభవాల కోసం కొత్త ప్రమాణాన్ని సెట్ చేసేలా తీర్చిదిద్దారు. జెబ్‌యాక్సన్200 ఒక పయనీర్ టెక్ చిప్‌సెట్‌తో వస్తుంది, ఇది ఒక బటన్ నొక్కడం ద్వారా సమకాలీకరణ ఎనేబుల్డ్ స్పీకర్‌లను సజావుగా కనెక్ట్ చేయడానికి వినియోగదారులను అనుమతిస్తుంది, ఇది సమకాలీకరించబడిన, విజృంభించే ధ్వనితో ఆకట్టుకుంటోంది. ఇందులో ఐదు డ్రైవర్స్, డ్యూయల్ పాసివ్ రేడియేటర్ ద్వారా పల్సేటింగ్ 180 డబ్ల్యూ ఆర్ఎంఎస్ అవుట్‌పుట్‌తో క్రిస్టల్ క్లియర్ సౌండర్, బాంబాస్టిక్ బాస్ లైట్ల మ్యూజిక్‌ను అందుబాటులోకి తెచ్చింది.పవర్ హౌస్, పార్టీలు చేసుకోవటానికి వీలుగా దీన్ని తయారుచేశారు.ఇండోర్ సెట్టింగ్‌లు , అవుట్‌డోర్ అడ్వెంచర్స్ అయినా జెబ్‌యాక్సన్ 200 అన్ని ఫార్మాట్‌లలో వినియోగించేలా డిజైన్ చేసినట్టు జెబ్రానిక్స్ సంస్థ తెలిపింది. దేశవ్యాప్తంగా విస్తృతమైన వినియోగదారుల స్థావరానికి అనుగుణంగా 'మాస్ కోసం ప్రీమియం' తీసుకురావాల్సిన అవసరాన్ని హేతుబద్ధం చేస్తాం. మా ఈ దార్శనికతకు కట్టుబడి ఉంటూ, మేము ఇలాంటి మరిన్ని లాంచ్‌లను రూపొందించాం. తద్వారా మా కస్టమర్‌లు తదుపరి-స్థాయి ఆడియోను ఇంట్లో లేదా అవుట్‌డోర్‌లో అనుభవించవచ్చు. అని సంస్థ డైరెక్టర్ అండ్ కో-ఫౌండర్ ప్రదీప్ దోషి వివరించారు.

ద.మ.రైల్వేకు రెండు జాతీయ అత్యుత్తమ పురస్కారాలు

- ఘనంగా జరిగిన 69వ వారోత్సవాలు



నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

దక్షిణ మధ్య రైల్వేకు రెండు జాతీయ అత్యుత్తమ పురస్కారాలు లభించాయి. ఉత్తమ నిర్వహణ విభాగంలో ఎఫిషియన్సీ షీల్డ్‌తో పాటు జోన్ పరిధిలో పనిచేస్తున్న ఆరుగురు అధికారులకు అతి విశిష్ట రైల్ సేవా పురస్కారాలు కూడా లభించాయి. ఈనెల 21న ఢిల్లీలోని ప్రగతి మైదాన్ భారత్ మండపంలో భారతీయ రైల్వే 69వ వారోత్సవ అవార్డుల కార్యక్రమం ఘనంగా జరిగింది. దక్షిణ మధ్య రైల్వే జోన్ పరిధిలోని సివిల్ ఇంజినీరింగ్ విభాగంలో ప్రదర్శించిన అత్యుత్తమ పనితీరుకు గానూ పశ్చిమ రైల్వేతో కలిసి సంయుక్తంగా అవార్డును అందుకున్నారు. నిర్మాణ విభాగంలో తూర్పు మధ్య రైల్వేతో కలిసి సంయుక్తంగా ఆలిండియా పెర్ఫార్మెన్స్ ఎఫిషియన్సీ షీల్డులను రైల్వేశాఖ మంత్రి అశ్విన్ వైష్ణవ్ చేతులమీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా దేశవ్యాప్తంగా వివిధ జోనల్ రైల్వేలకు చెందిన 101 మంది రైల్వే ఉద్యోగులు రైల్వే మంత్రి నుంచి పెరఫార్మెన్స్ సర్టిఫికెట్లు, అవార్డులు అందుకున్నారు. దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్ జైన్‌తో పాటు చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్(కన్‌స్ట్రక్షన్) సత్యప్రకాశ్, ప్రిన్సిపల్ చీఫ్ ఇంజనీర్ పీఎస్ బ్రహ్మానందం తదితరులు ఈ అవార్డులు అందుకున్నవారిలో ఉన్నారు. అతి విశిష్ట రైలు సేవా పురస్కార్ వ్యక్తిగత అవార్డులను గుంటూరు డివిజన్ సీనియర్ డివిజనల్ ఇంజనీర్ (కో-ఆర్డినేషన్) జవ్వాది వెంకట అనూష, విజయవాడ డివిజన్ సీనియర్ డివిజనల్ కమర్షియల్, మేనేజర్ వావిలపల్లి రాంబాబు, మౌలాలి జోనల్ రైల్వే ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్ ప్రిన్సిపాల్ సుమిత్ శర్మ, ప్రధాన కార్యాలయంలోని చీఫ్ కమర్షియల్ ఇన్‌స్పెక్టర్/చీఫ్ కమర్షియల్ సూపర్‌వైజర్ ఆంథోనీ దొరై రాజ్, గుంటూరు డివిజన్‌లోని నిర్మాణ విభాగం సీనియర్ సెక్షన్ ఇంజనీర్ పీ ఆదినారాయణ, సికింద్రాబాద్ డివిజన్‌కాజీపేట ఓహెచ్‌ఈ సీనియర్ సెక్షన్ ఇంజనీర్ కామారపు వినోద్ తదితరులు రైల్వే మంత్రి చేతుల మీదుగా పురస్కారాలు అందుకున్నారు.



మత్స్య మిత్ర గ్రూపులను పునరుద్ధరించాలి

- ప్రతీ మహిళా సొసైటీకి రూ. 10 లక్షల రుణాలివ్వాలి : మత్స్య మహిళల రాష్ట్ర సదస్సులో లెల్లెల బాలకృష్ణ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

మత్స్య మిత్ర గ్రూపులను పునరుద్ధరించి, ప్రతీ మహిళా సొసైటీకి రూ. 10లక్షల రుణాలివ్వాలని అఖిల భారత మత్స్యకారులు, మత్స్యకార్మిక సమాఖ్య జాతీయ కార్యదర్శి లెల్లెల బాలకృష్ణ, తెలంగాణ మత్స్యకార్మికులు, మత్స్యకార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు గోరెంకల నర్సింహ డిమాండ్ చేశారు. సోమవారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో మత్స్యకారులు మత్స్యకార్మిక సంఘం ఆధ్వర్యంలో ఫిషర్‌మెన్ కో ఆపరేటీవ్ సొసైటీ హైదరాబాద్ జిల్లా చైర్‌పర్సన్ కొప్పు పద్మ అధ్యక్షతన మత్స్య మహిళల రాష్ట్ర సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వంద శాతం సబ్సిడీతో రుణాలు ఇవ్వాలనీ, యాభై ఏండ్లు నిండిన మత్స్య మహిళలకు వృద్ధాప్య పింఛన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా మత్స్య మహిళలు గత అనేక సంవత్సరాలుగా మహిళా సొసైటీలు ఏర్పాటు చేసుకొని రోడ్లపైనే చేపలమ్ముతూ జీవనం సాగిస్తున్నారని తెలిపారు. దీంతో పాటు గత ప్రభుత్వం నూతన మత్స్య మహిళా సొసైటీలను ఏర్పాటు చేసి గాలికి వదిలేసిందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వమైనా వారి డిమాండ్లను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. సొసైటీలు ఏర్పాటైనప్పటి నుంచి మహిళలకు ఎలాంటి రుణాలు అందలేదని తెలిపారు. చేపల మార్కెట్లలో మహిళలకు ప్రత్యేక సౌకర్యాలు కల్పించాలనీ, మత్స్య మహిళలకు చేపల వంటకాలపై అలంకరణ చేపల ఉత్పత్తిపై ట్రైనింగ్ సెంటర్ ఏర్పాటు చేసి శిక్షణ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రతీ జిల్లా, మండల కేంద్రాల్లో హోల్ సేల్ చేపల మార్కెట్లను నిర్మించాలని డిమాండ్ చేశారు. వాటి నిర్వహణ బాధ్యత స్థానిక మత్స్య మహిళా సొసైటీలకు నామ మాత్రపు లీజుకు ఇవ్వాలని కోరారు. మత్స్య సొసైటీ సభ్యురాలికి ప్రసూతి సమయం లో రూ.50 వేల ఆర్థిక సహాయాన్ని అందించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో హైదరాబాద్ జిల్లా కన్వీనర్ గాండ్ల అమరావతి, మేడ్చల్ జిల్లా కన్వీనర్ బక్కి బాలమణి, రంగారెడ్డి జిల్లా కన్వీనర్ కాగు లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

టీజీసీటీఏ ప్రధాన కార్యదర్శిగా బ్రిజేష్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్



తెలంగాణ డిగ్రీ కాలేజీ టీచర్స్ అసోసియేషన్ (టీజీసీటీఏ) చైర్మెన్‌గా సౌందర్య జోసెఫ్, అధ్యక్షులుగా బి శ్రీనివాస్‌గౌడ్, ప్రధాన కార్యదర్శిగా ఈ బ్రిజేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం హైదరాబాద్‌లోని ఉస్మానియా విశ్వవిద్యాలయం (ఓయూ)లో టీజీసీటీఏ ఎన్నికలు జరిగాయి. బ్రిజేష్ రెండోసారి ప్రధాన కార్యదర్శిగా విజయం సాధించారు. మహిళా కార్యదర్శిగా ఎం భవాని, అకడమిక్ కార్యదర్శిగా గోపాల సుదర్శన్, ఆర్థిక కార్యదర్శిగా గంగాధర్ ఇండోర్ ఎన్నికయ్యారని ఎన్నికల అధికారులు ఎస్ శ్రీనివాసరావు, కె రాజేంద్ర, పరిశీలకులుగా ఎం రామచంద్రం, బండి రాజు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మల్టీజోన్-1 నుంచి ఉపాధ్యక్షులుగా ఆడెపు రమేష్, కార్యదర్శిగా ఎస్ హరీశ్‌కుమార్, మల్టీజోన్-2 నుంచి కార్యదర్శిగా ఎం రామాచారి, ఉపాధ్యక్షులుగా జీఎస్ జగన్ ఎన్నికయ్యారని వివరించారు. ఈ సందర్భంగా బ్రిజేష్ మాట్లాడుతూ ఉన్నత విద్యాశాఖలో బోధన, బోధనేతర పోస్టుల భర్తీ కోసం, విద్యార్థుల నమోదు పెంపుదల కోసం కృషి చేస్తామని చెప్పారు. వివిధ కార్యక్రమాల ద్వారా ఉన్నత విద్యాభివృద్ధికి పాటుపడతామని అన్నారు.

గీత కార్మికులను వేధిస్తున్న ప్రభుత్వం

- మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్ర ప్రభుత్వం గీతా కార్మికులను వేధిస్తోందని మాజీ మంత్రి వి .శ్రీనివాస్ గౌడ్ ఆరోపించారు. కల్తీ కల్లు పేరిట రాష్ట్ర వ్యాప్తంగా గీత కార్మికులను లక్ష్యంగా దాడులు చేస్తూ, అక్రమ కేసులు బనాయిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ మేనిఫెస్టోలో ఇచ్చిన ఏ ఒక్క హామీని ఇప్పటి వరకు నెరవేర్చక పోగా, వేధిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎక్కువ మంది తాగే పాల కల్తీ విచ్చలవిడిగా జరుగుతున్నా పట్టించుకోని ప్రభుత్వం, కల్లు దుకాలణపై కావాలని దాడులు చేస్తోందని విమర్శించారు. కల్లు దుకాణాలపై దాడులు ఆపకపోతే త్వరలోనే లక్ష మందితో హైదరాబాద్‌లో సభ నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నేతలు పల్లె రవికుమార్ గౌడ్ ,రాంచంద్ర నాయక్ తదితరులు పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మికులతో బహిరంగ సభ



నవతెలంగాణ-కాప్రా

మౌలాలి హౌసింగ్ బోర్డు కాలనీలో సుమారు 500 మంది భవన నిర్మాణ కార్మికులతో డివిజన్ మహాసభ నిర్వహించనున్నామని జై స్వరాజ్ పార్టీ కార్మిక విభాగం జై స్వరాజ్ ట్రేడ్ యూనియన్స్ కౌన్సిల్ రాష్ట్ర అధ్యక్షుడు గోలుకొండ రత్నం వెల్లడించారు. భవన నిర్మాణ కార్మికులకు డబుల్ బెడ్రూం ఇండ్లు లేదా 250 గజాల ఇంటి స్థలం, నెలకు కనీసం పది రోజుల పని దినాలు కల్పన, ప్రభుత్వ కాంట్రాక్టు పనుల్లో స్థానిక అసంఘటిత కార్మికులకే ప్రథమ ప్రాధాన్యత, భవన నిర్మాణ కార్మికులకు హెల్త్ కార్డులు మంజూరు వంటి డిమాండ్ల సాధన ఈ మహా సభ ముఖ్య ఎజెండా అని ఆయన వివరించారు. హైదరాబాద్‌లోని మెట్టుగూడలో ఉన్న జై స్వరాజ్ పార్టీ కార్యాలయంలో సోమవారం జై స్వరాజ్ ట్రేడ్ యూనియన్స్ కౌన్సిల్ నాయకులతో సమావేశమై సభ ఏర్పాట్లను సమీక్షించినట్టు గోలుకొండ రత్నం పేర్కొన్నారు.

బీసీలకు రాజకీయ రిజర్వేషన్ కల్పించాలి



నవతెలంగాణ-కాప్రా

సోషల్ డెమోక్రటిక్ జేఏసీ అధ్వర్యంలో భారత రాజ్యాంగం, ప్రజాస్వామ్యం, రాజకీయ రిజర్వేషన్లు, ఎన్నికల కమిషన్ బాధ్యతలు అనే అంశంపై సోమవారం అవగాహన సదస్సు జరిగింది. ఈ సదస్సు సీఐటీయూ కార్యాలయం, సౌత్ కమలానగర్, ఇసీఎల్‌లో నిర్వహించారు. రాజ్యాధికారమే లక్ష్యంగా వైరుధ్యాలను పక్కనపెట్టి ఐక్యత కోసం ఒకే వేదికపై అంబేద్కరిష్టులు, కమ్యూనిస్టులు, సామాజిక కార్యకర్తలు, ఉద్యమకారులు పాల్గొన్నారు. భారత పాలకులు రాజ్యాంగ బద్ధంగా నడుచుకోవాలని, చట్టసభల్లో బీసీలకు రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలని, తెలంగాణ జేఏసీ నాయకులు, కోలా జనార్దన్ అధ్యక్షతన సాగిన ఈ

ఫ్రెండ్లీ పోలీసింగ్ నేరస్తులతో కాదు..

- రాచకొండలో ఈ ఏడాది మొత్తం 33,084 కేసులు నమోదు
- 4 శాతం పెరిగిన నేరాలు
- 25,143 కేసులు క్లోజ్ చేసిన పోలీసులు
- దేశంలో మొదటిసారి మోట కొండూరు హత్య కేసులో 14 మందికి శిక్షలు
- క్విక్ రెస్పాన్స్, టెక్నాలజీతో క్రైమ్ రేట్ తగ్గించాం..
- 2024-25ఏడాది రాచకొండ వార్షిక నేర నివేదికను విడుదల చేసిన సీపీ డాక్టర్ సుధీర్‌బాబు



నవతెలంగాణ సిటీబ్యూరో/ హయత్ నగర్/ఉప్పల్

గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది రాచకొండలో క్రైమ్ రేట్ 4 శాతం పెరిగింది. ఈ యేడాది మొత్తం 33,084 కేసులు నమోదుకాగా, 25,143 కేసులు పరిష్కరించారు. శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా 3 షిఫ్టుల్లో పెట్రోలింగ్ ఏర్పాటు చేశారు. సోమవారం నాగోల్‌లోని ఎస్‌వీఎం గ్రాండ్ హోటల్‌లో 2024-25ఏడాదికి సంబంధించిన రాచకొండ కమిషనరేట్ వార్షిక నేర నివేదికను సీపీ డాక్టర్ సుధీర్‌బాబు విడుదల చేశారు. కమిషనరేట్‌లో చోటుచేసుకున్న కిడ్నాప్‌లు, హత్యలు, లైంగిక దాడులతోపాటు సంచలనాత్మక కేసులను చేధించామని, ఈ ఏడాది మహిళల వేధింపుల కేసులు తగ్గాయన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు సీపీలు, జాయింట్ సీపీలు, డీసీపీలు, అదనపు డీసీపీలు, ఏసీపీలు, సీఐలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడారు. విజిబుల్ పోలీసింగ్, క్విక్ రెస్పాన్స్, టెక్నాలజీని ఉపయోగించి క్రైమ్ రేటును తగ్గించామని రాచకొండ సీపీ డాక్టర్ సుధీర్‌బాబు తెలిపారు.

రాచకొండ కమిషనరేట్ విస్తీర్ణంలో చాలా పెద్దది

రాచకొండ కమిషనరేట్ విస్తీర్ణంలో చాలా పెద్దదని, అందులో నగరంతో పాటు, పల్లెలు, పట్టణాలు, మున్సిపాలిటీలు,గ్రామ పంచాయతీల తో కలిసి ఉంటుదన్నారు. రాచకొండ పరిధిలో చోటుచేసుకున్న సంచలన కేసులను ఛేదించామని, పోలీస్ అధికారులు పక్కాగా సాక్ష్యాధారాలను సేకరించి కోర్టులో సమర్పించడంతో కరుడుగట్టిన నేరస్తులు, భూకబ్జాదారులకు జైలు శిక్షలు పడ్డాయన్నారు. హర్యానా, యూపీ, ఎంపీ, రాజస్తాన్ తోపాటు ఇతర రాష్ట్రాలకు చెందిన ముఠా సభ్యులను రాచకొండ పోలీసులు అరెస్టు చేశారన్నారు. దానికి తగ్గట్టుగా సిబ్బంది లేకున్నా ప్రధాన కేసుల్లో మాత్రం రాష్ట్ర చరిత్రలో గతంలో జరగని కేసుల్లో పురోగతి సాధించి కరుడుగట్టిన నేరస్తులకు జీవిత ఖైదు విధించడంతో పాటుగా రోడ్ ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకున్నామన్నారు. ఈ ఏడాది మొత్తం 33వేల 84కేసులు రిపోర్ట్ అవ్వగా.11,440కేసులు నమోదయ్యాయి. రాష్ట్రంలో 25వేల 143 కేసులు లోక్ అదాలత్‌లో రాజీ అయ్యాయని, ప్రధాన కేసుల్లో 30 మంది నేరస్తులకు జీవిత ఖైదు కోర్టు విధించిందని గుర్తు చేశారు. 253డ్రగ్స్ కేసులు నమోదు అవ్వగా 88 కోట్ల 25 లక్షల రూపాయల గంజాయిని సీజ్ చేసి 521 నేరస్తులను అరెస్ట్ చేశామన్నారు. 16 కోట్ల రూపాయల విలువ గల అనుమతి లేని మద్యం సీజ్ చేశామన్నారు.సైబర్ క్రైమ్ బాధితులకు 22కోట్ల రూపాయల నగదు రికవరీ చేసినట్లు వెల్లడించారు.

హత్య కేసుల్లో 160మందికి జీవిత ఖైదు

గత ఏడాది కంటే నేరాల సంఖ్య కేవలం 4శాతం మాత్రమే పెరిగిందని వెల్లడించారు. మహిళలపై, చిన్నారులపై అఘాయిత్యాలు గత ఏడాది కంటే ఈ ఏడాది 9శాతం తగ్గిందన్నారు. డ్రగ్స్ కేసులు 253అవ్వగా 521మంది నేరస్తులను అరెస్ట్ చేశామని, 88కోట్ల రూపాయల 25లక్షలు సీజ్ చేశామన్నారు. మానవ అక్రమ రవాణా నుండి 33కేసులు అవ్వగా 61మందిని అరెస్ట్ చేశామని తెలిపారు. పేకాట ఆడుతున్న 236మంది పై కేసులు నమోదు చేయగా, 1486మందిని అరెస్ట్ చేశామన్నారు. వివిధ కేసులో 160 మందికి శిక్ష ఖరారైందన్నారు. 64శాతం మేర నిందితులకు శిక్ష విధించింది. గత ఏడాది కంటే 42శాతం సైబర్ క్రైమ్ నేరాలు పెరిగాయని, సీసీఎస్‌లో మొత్తం 354కేసులు నమోద య్యాయన్నారు. 3కోట్ల, 63లక్షల, 87వేల, 895 రూపాయల నగదు సీజ్ చేసినట్లు తెలిపారు. గత ఏడాది కంటే రోడ్ ప్రమాదాలు 12శాతం తగ్గిందని, మొత్తం రాచకొండ లో 2,10,891కెమెరాలు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. 2,41,742 డయాల్ 100కాల్స్ వచ్చాయన్నారు. రూ. 88.25 కోట్ల డ్రగ్స్‌ను సిజ్ చేసామని, ఏడాది మొత్తం 521 డ్రగ్స్ నేరస్తులను అరెస్టు చేసామన్నారు. అందులో తెలంగాణలో 319, అంతరాష్ట్రానికి చెందిన 202 డ్రగ్స్ నిందితులను అరెస్టు చేసామని తెలిపారు. డ్రగ్స్ నిందితులపై 165 హిస్టరీ షీట్స్ ను ఓపెన్ చేశామన్నారు. 17 పేకాట స్థావరాలు, 5 వ్యభిచారం స్థావరాలు, ఒకటి బార్ క్లోజ్ చేసామన్నారు. రూ. 22 కోట్ల రూపాయలను సైబర్ బాధితులకు రిఫండ్ చేసామని, గేమింగ్ యాక్ట్ కింద 236కేసులు నమోదు చేసి, 1486మంది అరెస్ట్ చేసి 1కోటి రూపాయల సొమ్మును సీజ్ చేశామని స్పష్టం చేశారు. సైబర్ క్రైమ్ కేసులు 42.05 శాతం పెరుగుదల ఉందని, అందులో డిజిటల్ అరెస్టులు, ఏఐ ద్వారా మోసాలు చేస్తున్నారన్నారు. 2023లో 2562 కేసులు, 2024లో 4458కేసులు నమోదయ్యాయన్నారు. సైబర్ క్రైమ్ కేసులు కంట్రోల్ చేసేందుకు అవగహన కల్పిస్తున్నామన్నారు. సైబర్ క్రైమ్ కేసుల్లో 23.12కోట్ల డబ్బును బ్యాంకు ఖాతాల్లో ఫ్రీజ్ చేశామన్నారు. 21.94కోట్లు సైబర్ క్రైమ్ బాధితులకు అందజేశామన్నారు. సైబర్ నెరల్లో 53మంది విదేశీయులను అరెస్ట్ చేశామని తెలిపారు. రాచకొండ కమిషనరేట్ పరిధిలో ఈ యేడాది 15,692 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేయగా, 102 మందికి జైలు శిక్ష విధించారన్నారు.

రాచకొండ పోలీసులు అన్ని కమిషనరేట్స్ కంటే ముందున్నాం..

రాచకొండ పోలీసులు అన్ని కమిషనరేట్స్ కంటే ముందున్నారని, సేవ కార్యక్రమాలు, ప్రజలకు అందుబాటులో ఉంటున్నారని సీపీ తెలిపారు. విసుబుల్ పోలీసింగ్‌ని ఏర్పాటు చేస్తామని తెలిపారు. ప్రజల్లోకి వెళ్తూ వారి బాధలను పోలీసులు తెలుసుకుంటున్నారన్నారు. క్షేత్రస్థాయిలో నిఘావేయడంతోపాటు సైకిల్ ద్వారా గల్లీ గల్లీ గస్తీ కాస్తున్నారు. దాంతో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ప్రశాంతంగా ఇయర్ గడిచిందన్నారు. విజిబుల్ పోలీసింగ్, క్విక్ రెస్పాన్స్, టెక్నాలజీని ఉపయోగించి క్రైమ్ రేటు తగ్గించామని రాచకొండ సీపీ సుధీర్ బాబు తెలిపారు.. 2024లో మొత్తం 33,084 కేసులు నమోదయ్యాయని చెప్పారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థంగా వినియోగించామని, ఈ ఏడాది రాష్ట్రంలో అత్యధిక కేసులను పరిష్కరించిన కమిషనరేట్గా రాచకొండ నిలిచిందన్నారు.. మా పరిధిలో నమోదైన కేసుల్లో 30 మందికి జీవిత ఖైదు శిక్ష పడిందని, అందులోనూ అగ్రస్థానంలో నిలిచామన్నారు. సంచలనం సష్టించిన మోటకొండూరు పీఎస్ పరిధిలో 14 మంది నిందితులకు జీవిత ఖైదు పడిందని, ఇది దేశంలోనే మొదటిదన్నారు.

మోహన్ బాబుకు నోటీసులు ఇస్తాం..

హద్దు దాటే బౌన్సర్లపై తీవ్ర చర్యలు ఉంటాయని, భయానక వాతావరణాన్ని సష్టించడంతో పాటు ప్రజలను ఇబ్బందులకు గురిచేసి దురుసుగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సినీనటుడు మోహన్ బాబు కేసు దర్యాప్తు కొనసాగుతోందని, ఇది కోర్టు పరిధిలో ఉంద`న్నారు. హైకోర్టు మోహన్‌బాబుకు ఈనెల 24 వరకు గడువు ఇచ్చిందన్నారు. ఆ తర్వాత నోటీసులు ఇచ్చి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అని రాచకొండ సీపీ సుధీర్ బాబు తెలిపారు.

ఇచ్చిన హామీలు నెరవేర్చలేక ప్రజల్ని తప్పు తోవ పట్టిస్తున్న రేవంత్ సర్కార్



- ఇంటింటికి నల్ల నీరు అందించింది కేసీఆర్
- మహేశ్వరం ఎమ్మెల్యే సబిత ఇంద్రారెడ్డి

నవతెలంగాణ-మీర్‌పేట్/బడంగ్‌పేట్

ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయలేని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అన్నారు. సోమవారం మహేశ్వరం నియోజక వర్గంలోని బడంగ్‌పేట్, మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో నిర్మితమైన మూడు రిజర్వాయర్లను అమె పరిశీలించారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ.. ప్రజలకు మంచినీటి కష్టాలు తొలగించింది మాజీ ముఖ్య మంత్రి కేసీఆర్ అని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం లోని అన్ని ఇండ్లకు మంచినీరు ఇచ్చేంతవరకు ఓటు అడగనని ఆనాడు మాట్లాడిన కేసీఆర్ ఇచ్చిన మాట నిలబెట్టుకుని ప్రతి ఇంటికి నల్ల నీరు అందించారని గుర్తు చేశారు. ఈరోజు రాష్ట్రంలో పరిపాలన ఏలా ఉందో.. ఏం జరుగుతుందో తెలియని స్థితిలో ప్రజలు ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పరిపాలన మీద ఎలాంటి అవగాహన లేకుండా ఏ రంగంపైన సరైన అవగాహన లేకుండా తెలంగాణ రాష్ట్రాన్ని హస్తవ్యస్తంగా చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మేయర్ దుర్గా దీప్ లాల్ చౌహాన్, డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి, ఫ్లోర్ లీడర్ అర్కల భూపాల్ రెడ్డి, బీఆర్ఎస్ అధ్యక్షులు అర్కల కామేష్ రెడ్డి, మహిళా అధ్యక్షురాలు సునీత బాల్ రాజ్, ప్రజా ప్రతినిధులు, నాయకులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, కాలనీవాసులు, బీఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

లెనిన్‌నగర్ ఫంక్షన్ హాల్ పనుల్ని త్వరితగతిన పూర్తి చేయాలి



ఫంక్షన్‌హాల్ పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

ప్రజల అవసరాల కోసం నిర్మాణం చేస్తున్న ఫంక్షన్ హాల్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలనీ మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో లెనిన్‌నగర్‌లో నిర్మాణంలో ఉన్న ఫంక్షన్ హాల్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ.. లెనిన్‌నగర్‌లో నిర్మిస్తున్న ఫంక్షన్ హాల్ నిరుపేదల కోసం నిర్మాణం చేస్తున్నామని తెలిపారు. రెక్కాడితే డొక్కాడని ప్రజలు ఇక్కడ నివాసం ఉంటున్నారని ఏదైనా శుభకార్యాలు చేసుకోవడానికి ఉచితంగా ఫంక్షన్ హాల్ నిర్మిస్తున్నామని చెప్పారు. వెంటనే అధికారులు, కాంట్రాక్టర్లు త్వరితగతిన ఫంక్షన్ హాల్ పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ జ్ఞానేశ్వర్, డిప్యూటీ మేయర్ విక్రం రెడ్డి, స్థానిక కార్పొరేటర్లు సౌందర్య విజయ్, బీమ్ రాజ్, మాజీ ఎంపీపీ సిద్దాల లావణ్య బీరప్ప, కోఆప్షన్ సభ్యులు అనుబంధ సంఘాల అధ్యక్షులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ వందేండ్ల ఉత్సవాలను జయప్రదం చేయండి



నవతెలంగాణ-తుర్కయంజాల్

సీపీఐ శత జయంతి ఉత్సవాల గోడపత్రికను సోమవారం తుర్కాయాంజల్ చౌరస్తాలో జిల్లా కౌన్సిల్ సభ్యులు పి.శివకుమార్ గౌడ్ విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు ఓరుగంటి యాదయ్య మాట్లాడుతూ.. సీపీఐ 1926 డిసెంబర్ 26న ఆవిర్భవించి అనేక పోరాటాలు చేసిందన్నారు. భారత స్వాతంత్రోద్యమంలో పాల్గొని ఎంతో మంది ప్రాణత్యాగలు చేసి దేశ స్వాతంత్రం కోసం అలుపెరుగని పోరాటాలు చేసిందని తెలిపారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో భూమి కోసం, భుక్తి కోసం అనే నినాదంతో గెరిల్లా దలాన్ని నడిపి, 4000 మంది ప్రాణ త్యాగం చేసిన ఘనత సీపీఐదని అన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో సీపీఐ ఎక్కడా రాజీపడకుండా రాష్ట్ర ఏర్పాటు కచ్చితంగా జరగాలని నిరంతరం పోరాటం చేసిందని పేర్కొన్నారు. సాధించుకున్న తెలంగాణలో ప్రజల సమస్యల పరిష్కారం కోసం సీపీఐ నాటి నుంచి నేటి వరకు అనేక ఉద్యమాలు చేస్తుందని తెలిపారు. ఈ తరుణంలోనే సీపీఐ శత జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకోవాలని ప్రజలందరికి ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు పల్లపు శివకుమార్, పిల్లి కృష్ణ, బ్రహ్మయ్య శ్రీను గౌడ్, చెక్క యాదగిరి, కొట్య నాయక్, భాస్కర్, శ్రీను, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీకాంత్, గండికోట శివ, వివేక్ తదితరులు పాల్గొన్నారు.

విద్యాశాఖలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు



- స్కూల్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో పలువురికి సన్మానం

నవతెలంగాణ-సిటీబ్యూరో

జిల్లా విద్యాశాఖలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. సోమవారం గన్‌ఫౌండ్రీలోని డీఈవో కార్యాలయంలో టీఎన్జీవోస్ యూనియన్ జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్, స్కూల్ ఎడ్యుకేషన్ యూనిట్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు కె.ఆర్.రాజ్ కుమార్, కార్యదర్శి ఎం.భాస్కర్, వారి కార్యవర్గం అధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా జిల్లా పరీక్షల విభాగం అసిస్టెంట్ కమిషనర్ జి.నర్సింగ్ రావు హాజరైనారు. పాస్టర్ సందేశం అనంతరం కేక్ కట్ చేసి.. అతిథులను స్కూల్ ఎడ్యుకేషన్ నాయకులు శాలువతో సత్కారించారు. ఈ సందర్భంగా కార్యాలయ ఉద్యోగులు, సిబ్బందికి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో జాయింట్ సెక్రటరీ జయంతి రెడ్డి, ప్రచార కార్యదర్శి ఫెరోస్ అహ్మద్, ఈసీ ముజాహిద్ అలీ, ఠాకూర్, మొయినుద్దీన్, ప్రాథమిక సభ్యులు ఫోరం లీడర్ దేవేందర్, యూసుఫ్ పాషా, రమేష్, సూర్య, మీర్జా, సుదర్శన్, శివ, అరుణ, లావణ్య జేమ్స్, డేవిడ్ రథన్, రాకేష్, రాణి, రేణుక, సునీల్, అనురాధ విజయలక్ష్మి ప్రవీణ, సుగుణ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, శ్రీకాంత్, కనీజ్ ఫాతిమా, హేమావతి, బషీర్ అహ్మద్ ఒవైసీ, యుగేందర్, సూర్య, శ్రీధర్, వెంకటేష్, అర్చన, నర్సింహ, ఖాజా సోహైల్ అహ్మద్, ఫయాజ్ అలీ, అజ్మత్, రాజేందర్, రాణి, గిరిజా, జాకీర్, మంజు, శ్రీధర్, సాజిద్, దేవిప్రసాద్, జంబయ్య, కిరణ్, ఎ.రాకేష్, లక్ష్మీపతి, జాకీర్, కృష్ణ, అనిల్ , గౌసియా, చైతన్య, శశాంక్, సౌజన్య, సుకన్య, ఎండీఎం శ్రీకాంత్, జయ, పరమేష్, కుశాల్, రవి, శంకర్, సునీత, పూర్ణిమ, రోషన్, లక్ష్మి, మారతమ్మ, ప్రవీణ్, రాజు, దామోదర్ పాల్గొన్నారు.

ఆక్రమించిన స్థలాలను పరిశీలించి హైడ్రా



- కబ్జాదారుల పై కఠిన చర్యలు తప్పవు : చెరుకుపల్లి వెంకట్ రెడ్డి

నవతెలంగాణ-బడంగ్‌పేట్

మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న కొన్ని డివిజన్లలో ఇప్పటికే కోట్లాది రూపాయల విలువ చేసే ప్రభుత్వ ఓపెన్ స్థలాలను, పార్కులను కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు అక్రమంగా ఆక్రమించుకున్నారని సీడీఎంఏ అధికారులు అన్నారు. ప్రభుత్వ ఖజానాకు గండి కొట్టి కోట్లాది రూపాయలను గడించారని హైడ్రా అధికారులకు, వారు పిర్యాదు చేశారు. స్పందించిన హైడ్రా అధికారులు సోమవారం ఆక్రమణకు గురిచేసిన ఓపెన్ స్థలాలను, పార్కులను పరిశీలించారు. బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బీజేపీ అధ్యక్షులు చెరుకుపల్లి వెంకట్ రెడ్డి ఒక ప్రకటనలో మాట్లాడుతూ.. గత కొంత కాలంగా లే అవుట్‌లలోని పలు కాలనీలలో కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఓపెన్ స్థలాలు, పార్కులను ఆక్రమించారన్నారు. వారిపై అన్ని వివరాలతో, కొన్ని సాక్షదారాలతో మున్సిపల్ కమిషనర్, మేయర్‌కు ఎన్ని సార్లు పిర్యాదు చేసిన, పత్రిక సమావేశాల్లో వివరాలు వెల్లడించిన వారు పట్టించుకోలేదన్నారు. కనీసం ప్రాథమిక విచారణ చేయకుండా కబ్జాదారులకు ప్రోత్సహించటంతో పాటు కాలయాపన చేశారని మండిపడ్డారు. గత కౌన్సిల్ సమావేశంలో ఏకంగా ప్రతిపక్ష పార్టీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ ఓపెన్ స్థలాలు, ప్రభుత్వ పార్కు స్థలాలను కొందరు నేతలు ఆక్రమణకు గురిచేసిన విషయాన్ని మాట్లాడిన ఎవ్వరు పట్టించుకోలేదన్నారు. ఈ విషయంపై ఉన్నతాధికారులకు పిర్యాదు చేయటంతో కమిషనర్, టౌన్ ప్లానింగ్ అధికారులకు మేమోలు జారీ చేసిన పట్టించుకోలేదన్నాదని పేర్కొన్నారు. విసిగిపోయిన తాము ఈనెల 16న హైడ్రా కమిషనర్‌కు ఎనిమిది అంశాలతో కూడిన విషయంపై పిర్యాదు చేశామని తెలిపారు. అందుకు స్పందించిన హైడ్రా అధికారులు సోమవారం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో విచారణ కోసం వచ్చారని ఆ సమయంలో కమిషనర్, టౌన్ ప్లానింగ్ అధికారి అందుబాటులో లేకపోవటంతో అవుట్ సోర్సింగ్ ఉద్యోగులతో కలసి ఆక్రమణకు గురిచేసిన ఓపెన్ స్థలాలను పార్కులను పరిశీలించారని తెలిపారు. నివేదిక ఆధారంగా త్వరలో చర్యలు తీసుకుంటారని హెచ్చరించినట్టు ఆయన తెలిపారు.

టీఎన్జీవోస్ జిల్లా ఆధ్వర్యంలో క్రిస్మస్ సంబురాలు

- ముజీబ్, సీమా ముజీబ్ తరపున అనాథ పిల్లలకు నూతన వస్త్రాలు, నిత్యావసర సరుకులు పంపిణీ



నవతెలంగాణ-సిటీబ్యూరో

టీఎన్జీవోస్ కేంద్రం సంఘం అధ్యక్షులు మారం జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్.ఎం.హుస్సేని(ముజీబ్) ఆదేశాల మేరకు సోమవారం జిల్లా అధ్యక్షులు ఎస్.విక్రమ్ కుమార్ ఆధ్వర్యంలో క్రిస్మస్ సంబురాలు నాంపల్లిలోని గృహకల్ప కార్యాలయంలో కార్యవర్గ సభ్యులు, జిల్లా ఉద్యోగుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. అంతకుముందు కేంద్రం సంఘం మాజీ సభ్యులు బి.రెచల్ సువార్త సందేశం ఇచ్చారు. అనంతరం కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా డాన్ బాస్కో అనాథ శరణాలయం చిన్నారులు 50 మందికి డాక్టర్ ముజీబ్ దంపతుల తరపున నూతన వస్త్రాలు, సరుకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ యూనియన్ అధ్యక్షులు మారం జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్.ఎం. హుస్సేని(ముజీబ్), ఉపాధ్యక్షులు కస్తూరి వెంకట్, మహిళా సభ్యులు ఉమ, గీత, శైలజ, సంగారెడ్డి అధ్యక్షులు ముహమ్మద్ జావీద్ అలీ, సీమ ముజీబ్, జిల్లా సభ్యులు ఉమర్ ఖాన్, కుర్రాడి శ్రీనివాస్, వైదిక్ శాస్త్ర, శ్రీధర్ నాయుడు, గీత సింగ్, సుజాత, ముఖీమ్ ఖురేషి, మాజీ సభ్యులు ప్రభాకర్, దేవేందర్, జానకి, లైబ్రరీ రాణి, తుమకుంట రాజు, ముహమ్మద్ వహీద్, ముస్తఫా షరీఫ్, వివిధ యూనిట్ల మహిళలు, ప్రాథమిక సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ ముజీబ్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రజలకు, తెలంగాణ ఉద్యో గులకు క్రిస్మస్, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

నవతెలంగాణ-బడంగ్‌పేట్

మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో నాదర్‌గుల్ గ్రామంలోని భాగ్యనగర్ రైతు సేవ సహకార సంఘం బ్యాంకు చైర్మెన్ మర్రి నరసింహా రెడ్డి కర్మాంఘట్‌లోని శ్రీ హరిహర క్షేత్ర అయ్యప్ప స్వామి గుడికి శాశ్వత నిత్య అన్నదానం కొరకై రూ.1లక్ష 51వేలు విరాళం అందజేశారు.



అభివృద్ధిలో దూసుకపోతున్న బడంగ్‌పేట్



- మేయర్ పారిజాత నర్సింహారెడ్డి

నవతెలంగాణ-బడంగ్‌పేట్

రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అన్ని రంగాల్లో అభివృద్ధిలో ముందుకు సాగుతున్నట్టు బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, చిగిరింత పారి జాత నర్సింహారెడ్డి అన్నారు. సోమవారం మహేశ్వరం నియోజకవర్గ పరిధి లోని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పోరేషన్ 24వ డివిజన్‌లోని ఏఆర్‌సీఆర్ కమ్యూనిటీ హాల్ నిర్మాణం పనులను మేయర్ స్థానిక కార్పొరేటర్ ఏనుగు రాంరెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ.. బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న అన్ని డివిజన్లలో ఇప్పటికే కోట్లాది రూపాయల నిధులతో అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను అమ లు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ డైరెక్టర్ బోయపల్లి గోవర్ధన్ రెడ్డి, డీఈఈ నర్సింహ రాజు, బాలాపూర్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రవికాంత్ రెడ్డి, నాయకులు ఎదుళ్ల ప్రతాప్ రెడ్డి, రంజిత్ రెడ్డి, కాలనీవాసులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

శ్రీ గాయత్రి పాఠశాలలో క్రిస్మస్ వేడుకలు



- హాజరైన మేయర్ పారిజాత నర్సింహారెడ్డి

నవతెలంగాణ-బడంగ్‌పేట్

బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పోరేషన్ 23వ డివిజన్ బడంగ్‌పేట్ ప్రజా భవన్‌లో శ్రీగాయత్రి పాఠశాల వార్షికోత్సవం, క్రిస్టమస్ వేడుకలు ఘనంగా పాఠశాల యాజమాన్యం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ.. నేటి సమాజంలో విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పేరుప్రఖ్యాతులు సంపాదించుకోవాలన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థుల ప్రతిభను గుర్తించి వారిని ప్రోత్సహించాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పెద్దబావి సుదర్శన్ రెడ్డి, సీనియర్ నాయకులు రాళ్లగూడెం శ్రీనివాస్ రెడ్డి, ప్రిన్సిపాల్ సామ వినీత్ కుమార్ రెడ్డి, కరస్పాండెంట్ ఎల్బుల విజయ ప్రసాద్, డైరెక్టర్ సామ అనుషా రెడ్డి, నాయకులు ఎదుళ్ల ప్రతాప్ రెడ్డి, నయనా చారి, రంజిత్ రెడ్డి, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్య వైశ్యులకు అన్ని విధాలా తోడ్పాటును అందిస్తాం

- టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్ అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త





నవతెలంగాణ-నాగోల్

ఆర్య వైశ్యులకు అండగా ఉంటూ వారికి అన్నీ విధాలా సహాయ సహకారాలు అందిస్తామని టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కో-కన్వీనర్ అంతర్జాతీయ ఆర్య వైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త అన్నారు. సోమవారం ముషీరాబాద్‌లోని వాసవీ ఆర్య వైశ్య ఫంక్షన్‌హాల్‌లో జరిగిన అంతర్ రాష్ట్రీయ వైశ్య మహా సమ్మేళనం, తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సమావేశం, 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో శ్రీనివాస్ పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశ వ్యాప్తంగా ఉన్న ఆర్య వైశ్యులను ఏకం చేయడమే ఐవీఎఫ్ లక్ష్యమని, ఆర్య వైశ్యులు అన్ని రంగాల్లో రాణించాలని తెలిపారు. ఎన్నో ఏండ్ల కల ఆర్య వైశ్య కార్పొరేషన్‌ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిందని ఆయన అన్నారు. రాజకీయంగా ఆర్థికంగా, అభివృద్ధి చెందాలని, దానికి తాను కూడా అండగా ఉండాన్నరు. ఐఏఎస్ సాధించిన వారికి లక్ష రూపాయలు నాన్ రిఫరెబుల్‌ఫండ్ అందజేస్తామని తెలిపారు. పేద ప్రజలందరికీ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అందుకు కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఐవీఎఫ్ అడ్వైజరీ కమిటీ చైర్మెన్ గంజి రాజమౌళి గుప్త మాట్లాడుతూ.. తన దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని ఆర్య వైశ్యులకు అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో, సంస్థ ప్రధాన కార్యదర్శి శ్రీ పబ్బ చంద్రశేఖర్ గుప్తా నివేదికను చదివారు. క్యాలెండర్ కమిటీ చైర్మెన్ శ్రీ ఏం సత్తయ్య క్యాలెండర్ గురించి ప్రసంగించారు. క్యాలెండర్ కమిటీ సభ్యులు శ్రీ కాశం కృష్ణమూర్తి, శ్రీ ప్రసాద్, శ్రీ చింతల రజినీకాంత్, సభ్యులుగా వ్యవహరించారు. నూతనంగా మలక్‌పేట డివిజన్ అధ్యక్షులు సౌమ్య జూబ్లీహిల్స్ ప్రెసిడెంట్ సిద్ధి స్వాతికి నియామక పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐవీఎఫ్ రాష్ట్ర కోశాధికారి నారాయణ, కార్యదర్శి కటకం శ్రీనివాస్, శ్రీధర్, మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు పాండు గుప్త, అశోకు ప్రవీన్ గుప్తా, పీఎస్ఆర్ మూర్తి, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు చింతల రజినీకాంత్ గుప్త, ముషీరాబాద్ జిల్లా వీరేందర్ కార్యవర్గ సభ్యులు, వివిధ జిల్లాల ప్రతినిధులు, మహిళా కమిటీ చైర్‌పర్సన్ శ్రీమతి ఉప్పల స్వప్న తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధికి నిధులు మంజూరు చేయండి

- కమిషనర్‌కు కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ వినతి



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు మల్కాజిగిరి సర్కిల్ గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని ఉత్తమ్ నగర్, మల్లికార్జున్ నగర్, గౌతమ్ నగర్ తదితర కాలనీలోని అభివృద్ధి పనుల కోసం నిధులను మంజూరు చేయాలని సోమవారం జీహెచ్ఎంసీ కమిషనర్ ఇలాంబర్తిని గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ మర్యాదపూర్వక కలిసి వినతి పత్రంను అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. గౌతమ్ నగర్ డివిజన్‌లోని పలు కాలనీలు, బస్తీల అభివృద్ధికి ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా కమిషనర్‌కు వినతి పత్రం ఇచ్చామని, దీనికి కమిషనర్ సానుకూలంగా స్పందించినట్టు తెలిపారు.

ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి భూ సేకరణ ప్రక్రియ పరిశీలన

- మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి



నవతెలంగాణ-శామీర్‌పేట

ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి స్థల సేకరణ, మార్కింగ్ పనులను మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి పరిశీలించారు. ప్యారడైజ్ నుంచి మేడ్చల్ జిల్లాలోని శామీర్ పేట్ వరకు నిర్మించనున్న ఎలివేటెడ్ కారిడార్‌కు రోడ్డు విస్తరణకు సంబంధించి భూసేకరణ ప్రక్రియలో భాగంగా అల్వాల్, తూంకుంటలో స్థల సేకరణ మార్కింగ్‌లను సోమవారం ఇన్‌చార్జి డీఆర్ఓ శంకర్ కుమార్‌తో కలిసి పరిశీలించారు. ఈ ప్రాజెక్టు క్రింద నిర్మాణాలు కోల్పోతున్న వారి ఇంటి దస్తావేజులు రేషన్ కార్డులు, ఆధార్, ఓటర్ ఐడీ కార్డులను పరిశీలించారు. భూసేకరణకు సంబంధిత వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.

మసీద్ భవన నిర్మాణానికి శంకుస్థాపన

- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



నవతెలంగాణ-కాప్రా

మీర్‌పేట్ హెచ్‌బీ కాలనీ డివిజన్ పరిధిలోని న్యూ నరసింహనగర్ కాలనీలో మసీదు ఏ-అలీ-అబు తాలిబ్ నూతన భవన నిర్మాణానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ జెర్రిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డిలతో కలిసి సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..ముస్లింలకు ఎల్లప్పుడూ తోడ్పాటు అందిస్తానన్నారు. మసీదు నూతన భవన నిర్మాణానికి పూర్తి సహకారం చేస్తానని తెలిపారు. ఎలాంటి ఆటంకాలు రాకుండా త్వరగా మసీదు నిర్మాణం జరగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సాయిజెన్ శేఖర్, గంధం నాగేశ్వరరావు, ముస్లింలు వాషింగ్ ఖాన్ ఇమామ్, ముస్తఫా మజాయిన్, హనీఫ్, ఎండీ రిజ్వాన్, ఎండీ జావీద్, ముజాహిద్ నవాజ్, కబీర్ భాయ్, సయ్యద్ సబేర్, అబ్దుల్ వాహీద్, నిస్సార్ అహ్మద్ ఘోరి, దండెం నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

అమిత్‌షాను వెంటనే బర్తరఫ్ చేయాలి

- డీసీసీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్‌రెడ్డి
- రాహుల్‌గాంధీకి ఓ న్యాయం.. అమిత్ షాకు మరో న్యాయమా..?
- మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్‌రెడ్డి
- అమిత్‌షావి అహంకారపూరిత మాటలు : కాంగ్రెస్ మేడ్చల్ నియోజకర్గ ఇన్‌చార్జి వజ్రేష్ యాదవ్



నవతెలంగాణ-సిటీబ్యూరో

పార్లమెంట్ నిండు సభలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షాను వెంటనే బర్తరఫ్ చేయాలని మేడ్చల్-మల్కాజిగిరి డీసీసీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్‌రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం తూంకుంటలోని జిల్లా ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో హరివర్ధన్‌రెడ్డి మాట్లాడారు. అంబేద్కర్‌ను ప్రపంచ దేశాలు మేధావి అని పేర్కొంటూ ఉంటే పార్లమెంట్‌లో కేంద్ర మంత్రి కించపర్చే విధంగా మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. అమిత్ షా అహంకారపు మాటలు యావత్ దేశం గమనిస్తోందన్నారు. ప్రధాని మోడీ, అమిత్ షా వారికి అనుగుణంగా చట్టాలను రూపొందిస్తున్నారని తెలిపారు. అదానీ భారతదేశ గౌరవాన్ని అమెరికాలో తాకట్టు పెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అమిత్ షాపై చర్యలు తీసుకునేంత వరకు ఇండియా కూటమి ఆందోళనలను కొనసాగిస్తుందని చెప్పారు. అంబేద్కర్‌పై అమిత్ షా వ్యాఖ్యలను ఖండిస్తూ నేడు తూంకుటంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి, ర్యాలీగా బయల్దేరి కలెక్టర్‌కు వినతిపత్రం అందజేయనున్నట్టు వెల్లడించారు. సంధ్య థియేటర్ ఘటనకు సినీ నటుడు అల్లు అర్జునే బాధ్యుడు అన్నారు. ప్రభుత్వం కేసు పెడితే జైలుకు వెళ్లొచ్చిన అల్లు అర్జున్‌ను సినీ ప్రముఖులంతా పరామర్శించడం విడ్డూరంగా ఉందన్నారు. బాధితురాలు చనిపోయి, కుమారుడు చావు బతుకుల మధ్య ఉన్న కుటుంబంపై కనీసం జాలి చూపకపోవడం శోచనీయమన్నారు. ఈ విషయం పట్ల సీఎం రేవంత్‌రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదనీ, అల్లు అర్జున్ వెంటనే క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. అమిత్‌షా సభ్యత్వాన్ని రద్దు చేసి చర్యలు తీసుకోవాలన్నారు. మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ 'అంబేద్కర్‌ను తలుసుకుంటే ఏమొస్తది, దేవున్ని తలుచుకుంటే పుణ్యం వస్తుంది' అంటూ సంబోధించిన అమిత్‌షాపై ప్రధాని మోడీ వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రధానిని కించేపర్చే విధంగా వ్యాఖ్యలు చేశారని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీని ఎంపీ పదవి నుంచి బర్తరఫ్ చేయడంతో పాటు తన బంగళాను కూడా ఖాళీ చేయించారని గుర్తు చేశారు. ఇలాంటి సందర్భంలో అమిత్‌షాపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. టీపీసీసీ ఉపాధ్యక్షులు, కాంగ్రెస్ మేడ్చల్ నియోజకర్గ ఇన్‌చార్జి తోటకూర వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ అమిత్ షా ఉద్దేశపూర్వకంగానే అంబేద్కర్‌ను కించపర్చే విధంగా మాట్లాడారన్నారు. రాజ్యాంగాన్ని రచించిన మహనీయుడిని చట్టసభలో అవమానించడం సరికాదన్నారు. అంబేద్కర్‌ను ప్రపంచ దేశాలు మేధావిగా పేర్కొంటూ ఉంటే మన దేశంలో సాక్ష్యాత్తూ కేంద్ర హోంమంత్రే అవమానించడం సిగ్గు మాలిన చర్య అన్నారు. అధికారం చేపట్టినప్పటి నుంచి రాజ్యాంగం, లౌకిక వాదం, ప్రజాస్వామ్యంపై దాడి చేయడమే పనిగా పెట్టుకుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో జిల్లా మార్కెట్ కమిటీ చైర్మెన్, మూడు చింతలపల్లి అధ్యక్షులు బొమ్మలపల్లి నరసింహులు యాదవ్, మేడ్చల్ నియోజకర్గం ఏబీ బ్లాక్ అధ్యక్షులు వేణుగోపాల్‌రెడ్డి, మహేష్‌కుమార్ గౌడ్, తూంకుంట మున్సిపాల్టీ అధ్యక్షులు జైపాల్‌రెడ్డి, శామిర్‌పేట మండలాధ్యక్షులు వై.శంకర్‌గౌడ్, పాల్గొన్నారు.

మల్కాజిగిరి డివిజన్ సమస్యలను పరిష్కరించాలి



- డీసీ రాజుకు కార్పొరేటర్ శ్రవణ్ వినతి

నవతెలంగాణ-నేరేడ్‌మెట్

మల్కాజిగిరి డివిజన్‌లోని సమస్యలను పరిష్కరించాలని కార్పొరేటర్ శ్రవణ్ మల్కాజిగిరిలోని జీహెచ్ఎంసీ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో డీసీ రాజుకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. సఫిల్‌గూడ నుంచి నేరేడ్‌మెట్ వరకు రోడ్డు మధ్యలో డివైడర్‌లు వేసేందుకు పరిశీలన చెయ్యాలని, ఓల్డ్ నేరేడ్ మెట్ మూడు గుళ్ల వద్ద ఉన్న అంబేద్కర్ భవన్ లో రెండో అంతస్తు నిర్మించాలని, అక్కడ రోడ్డు మీద ఆగిపోయిన 600 ఎం.ఎం డయ స్టోర్మ్ వాటర్ డ్రైన్‌ను ఓల్డ్ నేరేడ్‌మెట్ వరకు పొడిగించాలన్నారు. ప్రజావాణి అయిపోయాక ఈఈ లక్ష్మణ్, డీఈ మహేష్, ఏఈ నవీన్‌లతో కలిసి సంబంధిత ఏరియాలకు వెళ్లి పరిశీలించారు. సాయినాథ్ పురం నుంచి ఏఎస్ రావు నగర్ వరకు పోయే దారిలో బీటీ రోడ్డు పునురుద్ధరించాలని కోరగా త్వరలోనే ప్రతిపాదనలు సిద్ధం చేస్తామని అధికారులు చెప్పారని తెలిపారు. కార్యక్రమంలో రవి, నందు యాదవ్, మురళి గౌడ, సంతోష్, కరెంటు శ్రీను, బళ్లారి అశోక్, గణేష్ పాల్గొన్నారు.

పుష్ప-2 సినిమాను ఆపేయండి

- పోలీసులను కించపరిచేలా సన్నివేశాలు
- డైరెక్టర్ సుకుమార్, హీరో అల్లు అర్జున్, ప్రొడ్యూసర్లపై చర్యలు తీసుకోవాలని మేడిపల్లి పీఎస్‌లో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ఫిర్యాదు



నవతెలంగాణ-బోడుప్పల్

ప్రముఖ నటుడు అల్లు అర్జున్ నటించిన పుష్ప సినిమా ప్రదర్శనను ఆపేయ్యాలని శాసనమండలి సభ్యులు తీన్మార్ మల్లన్న డిమాండ్ చేశారు. ఈ మేరకు రాచకొండ కమిషనరేట్ పరిధిలోని మేడిపల్లి పీఎస్‌లో నటుడు అల్లు అర్జున్, డైరెక్టర్ సుకుమార్‌తో పాటు ప్రొడ్యూసర్లపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ మేడిపల్లి సీఐ ఆర్.గోవింద్ రెడ్డికి లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ..“థియేటర్‌కు వెళ్లి సినిమా చూశాను. సినిమాలో కొన్ని సన్నివేశాలు దారుణంగా ఉన్నాయి. పోలీసుల పట్ల చిన్నచూపు చూసే విధంగా గంధపు చెక్కల స్మగ్లర్ పెద్ద హీరోగా వచ్చి పోలీస్ ఆఫీసర్ కారును ఢీ కొట్టి పోలీస్ ఆఫీసర్ స్విమ్మింగ్ పూల్‌లో పడిపోయిన తర్వాత స్విమ్మింగ్ పూల్‌లో హీరో వ్యవహరించిన తీరు పోలీసులను అవమానించేలా ఉంది. దీనిపైన డైరెక్టర్ సుకుమార్, ప్రొడ్యూసర్, హీరో అల్లు అర్జున్‌పైన చర్యలు తీసుకోవాలి”అని అన్నారు. పోలీసు అధికా రులను కించపరిచేలా ఉన్న సన్నివేశాలను తొలగించాలని కోరారు. ఇటువంటి సన్నివేశాలతో కూడిన ఈ సినిమాకు సెన్సార్ బోర్డు నుండి అను మతులు ఎలా వచ్చాయో చెప్పాలని డిమాండ్ చేశారు. అసలు సెన్సార్ బోర్డులో ఏం జరుగు తుంది.. ఏం మెసేజ్ ఇస్తున్నారని ప్రశ్నించారు. ప్రజలకు స్మగ్లర్లే హీరోలుగా చూపిస్తే నేటి యువత అదే మార్గంలో వెళ్తే ఇది సమాజాన్ని నాశనం చేయడం కాదా అని అన్నారు. ఇటువంటి సినిమా లను ప్రోత్సహించకుండా మంచి సినిమాలను ప్రోత్సహించి పదిమందికి ఉపయోగపడే సినిమాల ను ఎంకరేజ్ చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఇటువంటి సినిమాలు తీసిన దర్శక, నిర్మాతలు యాక్టింగ్ చేసిన హీరోలపైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

తైక్వాండోలో నాగారం సెరినిటి విద్యార్థి సత్తా..

- గోల్డ్ మెడల్ సాధించిన షణ్ముఖి ప్రియ



నవతెలంగాణ-కీసర

హైదరాబాద్‌లోని ఎల్బీ నగర్ 47కేజీల విభాగంలో జరిగిన తైక్వాండో పోటీలలో నాగారం సెరినిటీ పాఠశాల విద్యార్థిని షణ్ముఖప్రియ అత్యంత ప్రతిభ ప్రదర్శించి బంగారు పతకాన్ని సాధించింది. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ నోముల జంగిరెడ్డి క్రీడకారిణిని సోమవారం అభినందించారు. ఆయనతో పాటు ఉపాధ్యాయ బృందం, తోటి విద్యార్థులు, తల్లిదండ్రులు అభినందించారు.

ఏ బ్లాక్ ఎస్సీసెల్ ఉపాధ్యక్షుడిగా పెగుడ శ్యామ్ రావు

- గుండ్లపోచంపల్లి మున్సిపల్ ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా కుండా భానుచందర్



నవతెలంగాణ-మేడ్చల్

మేడ్చల్ నియోజకవర్గ ఏ బ్లాక్ ఎస్సీసెల్ ఉపాధ్యక్షుడిగా మేడ్చల్ పట్టణానికి చెందిన పెగుడ శ్యామ్ రావు, గుండ్లపోచంపల్లి మున్సిపల్ ఎస్సీసెల్ అధ్యక్షుడిగా కుండా భానుచందర్‌లను నియమిస్తూ జిల్లా ఎస్సీసెల్ చైర్మెన్ పత్తి కుమార్, మేడ్చల్ మున్సిపల్ ఏ బ్లాక్ ఎస్సీసెల్ అధ్యక్షులు పానుగంటి మహేష్ కుమార్‌లు సోమవారం నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పత్తి కుమార్ మాట్లాడుతూ.. పార్టీలో కష్టపడే వారికి ఎల్లప్పుడూ గుర్తింపు ఉంటుందన్నారు. పార్టీకి చేసిన సేవలు పరిశీలించి పార్టీ ప్రతి ఒక్కరికీ అవకాశం కల్పిస్తుందని వారికి శుభాకాంక్షలు తెలిపారు. నూతనంగా నియమితులైన నాయకులు పెగుడ శ్యామ్ రావు, కుండా భానుచందర్ మాట్లాడుతూ సీఎం ఏనుముల రేవంత్, రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మెన్ నగరి ప్రీతం, మేడ్చల్ నియోజకవర్గం ఇన్‌చార్జి తోటకూర వజ్రేష్ యాదవ్, జిల్లా అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి, మున్సిపల్ అధ్యక్షులు వేముల శ్రీనివాస్ రెడ్డి, నాయకులు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు. ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలలోకి తీసుకెళ్తూ పార్టీకి అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో మేడ్చల్ మున్సిపల్ అధ్యక్షులు దండు శ్రీకాంత్,కుండ ప్రవీణ్ కుమార్, కొమ్ము రాజు, పాల్గొన్నారు.

రజక రాష్ట్ర మహా సభలను విజయవంతం చేయండి

- రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు గోపి, లక్ష్మణ్
- రాష్ట్ర 3వ మహాసభ వాల్ పోస్టర్ ఆవిష్కరణ



నవతెలంగాణ - జవహర్ నగర్

తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి ఆధ్వర్యంలో నిర్వహించే రాష్ట్ర మహా సభలను విజయవంతం చేయాలని రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు గోపి రజక, లక్ష్మణ్ రజక పిలుపునిచ్చారు. సోమవారం జవహర్ నగర్, అంబేద్కర్ నగర్, చాకలి ఐలమ్మ కాలనీలో రాష్ట్ర 3వ మహాసభ వాల్ పోస్టర్లను మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు శాగంటి వెంకటేష్‌తో కలిసి ఆవిష్కరించారు. డిసెంబర్ 29న జనగామ పట్టణంలో ఎన్ఎమ్ఆర్ పంక్షన్ హాల్లో నిర్వహించే మహా సభకు రజకులు భారీగా తరలి వచ్చి మన ఐక్యతను నిరూపించుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నుండి మనకు రావలిసిన నిధులను రావడానికి సమిష్టిగా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు సాంబరాజ్ కుమార్, మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఓరుగంటి రాజ్ కుమార్, కాప్రా మండల అధ్యక్షులు కొత్తపేట క్రాంతి కుమార్, నాయకులు సిహెచ్ యాదగిరి, పొలాస సాయికుమార్, సాంబ రాజు బాలరాజు, అలుగు నూరు సుభాష్, సత్తయ్య, సిద్దయ్య, సిహెచ్ కృష్ణ, కొన్నిస్వామి, రుద్రాక్ష సత్యానారాయణ, రాజు, మహిళలు కనకమ్మ, బుచ్చమ్మ కనకలక్ష్మి, కవిత, లక్ష్మి, దివ్య, పాల్గొన్నారు.

రైతులు బాగుంటేనే దేశం అభివృద్ధి చెందుతుంది

- కాంగ్రెస్ నాయకులు రొండ మల్లారెడ్డి



నవతెలంగాణ-మేడ్చల్

రైతులు బాగుంటేనే దేశం అభివృద్ధి పథంలో దూసుకెళ్తోందని కాంగ్రెస్ మేడ్చల్ జిల్లా నాయకులు, అయ్యప్ప స్వామి ఆలయ ధర్మకర్త రొండ మల్లారెడ్డి అన్నారు. సోమవారం జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా మేడ్చల్ మున్సిపాలిటీ పరిధి పూడూరు గ్రామంలో అధికంగా పంటల సాగుచేసే రైతులు మర్యంటి లింగం, బాసుపల్లి భూపాల్ రెడ్డిలను అయ్యప్ప స్వామి ఆలయంలో శాలువాతో సత్కరించి, జ్ఞాపికలు అందజేసి సన్మానించారు. అనంతరం ఆర్. మల్లారెడ్డి మాట్లాడుతూ మనం తినే ప్రతీ మెతుకులో రైతుల కష్టం దాగుంటుందని, అలాంటి రైతులు అన్ని విధాలుగా బాగుండాలని కాంక్షించారు. రైతును రాజుగా చేసేందుకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని కోరారు.కార్యక్రమంలో నాయకులు ఎల్లారెడ్డి, మధుసూదన్ రెడ్డి, రవి, పవన్, సంతోష్ రెడ్డి, శ్రీశైలం, తదితరులు పాల్గొన్నారు.

బాక్స్ డ్రైన్ పనులు పరిశీలన : కార్పొరేటర్ క్యానం



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

వినాయక్ నగర్ డివిజన్ పరిధిలోని జేకే కాలనీలో జరిగే బాక్స్ డ్రైన్ పనులను అధికారులు, కాలనీ వాసులతో కలిసి స్థానిక కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ బాక్స్ డ్రయినేజీ పనులు త్వరగా పూర్తి చేయాలని, జేకే కాలనీలో కొత్త బాక్స్ డ్రైన్ కు ప్రపోజల్స్ పెట్టాలని అధికారులకు సూచించారు. అనంతరం వెస్ట్ దీనదయాళ్ నగర్ కు సప్లై చేసే నీటి షట్టర్ (వాల్వ్) పనిచేయకపోవడం వల్ల నీటి సమస్య నెలకొనడంతో వాటర్ వర్క్స్ మేనేజర్ కృష్ణ ప్రసాద్‌ను పిలిపించి సిబ్బందితో రిపేర్ చేయించారు. ఈ కార్యక్రమంలో ఏఈ సత్యలక్ష్మి, వర్క్ ఇన్‌స్పెక్టర్ వెంకటేష్, సాగర్, డివిజన్ బీజేపీ నాయకులు సాయి సురేష్, శ్రీకాంత్, గోపాల్, జగదీష్ చారీ, శివ, స్థానికులు నవీన్, లత, దీపక్, తదితరులు పాల్గొన్నారు.

జీసస్ మార్గంలో పయనిస్తే ప్రపంచశాంతి



- డెక్కన్ స్ప్రింగ్స్ గ్లోబల్ స్కూల్ చైర్మెన్ కె.నవనీతరావు
- స్కూల్‌లో ఘనంగా సెమీ క్రిస్మస్



నవతెలంగాణ - చర్లపల్లి

జీసస్ చూపించిన ప్రేమ మార్గంలో అందరూ పయనిస్తే, ప్రపంచశాంతి చేకూరుతుందని, అందరూ సౌభ్రాతృత్వంతో మెలగాలని డెక్కన్ స్ప్రింగ్స్ గ్లోబల్ స్కూల్ చైర్మన్ కె.నవనీతరావు అన్నారు. సోమవారం నాచారం రాఘవేంద్ర నగర్‌లోని డెక్కన్ స్ప్రింగ్స్ గ్లోబల్ స్కూల్ పాఠశాలలో క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల చైర్మెన్ కె.నవనీతరావు, మేనేజింగ్ డైరెక్టర్ నవీన్ కుమార్, కోర్ హెడ్ ఆపరేషన్స్ కిషోర్ కుమార్ రెడ్డి, ప్రిన్సిపాల్ సుమ మెనన్ లు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు ఆటపాటలతో ఎంతో ఉత్సాహంగా సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ముఖ్యంగా క్రిస్మస్ కెరల్స్ “ఏసుక్రీస్తు జననం” నాటిక, నృత్యాలు, గీతాలు అందరినీ ఆకట్టుకున్నాయి. పాఠశాల ప్రిన్సిపాల్ సుమమీనన్ విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ.. జీసస్ చూపించిన ప్రేమ మార్గంలో అందరూ పయనిస్తే, ప్రపంచశాంతి చేకూరుతుందని, ఏసుక్రీస్తు చూపిన శాంతి టమార్గాన్ని మానవాళి అనుసరించాలని అన్నారు. కుల, మతాలకు అతీతంగా అందరూ జరుపుకునే క్రిస్మస్ వేడుకల్లో దేవుని ఆశీస్సులు పొందాలని ఆకాంక్షించారు. పాఠశాల ఆవరణ మంతా క్రిస్మస్ చెట్లతో, రంగురంగుల కాగితాల అలంకరణతో ఎంతో రమణీయంగా కనబడింది. విద్యార్థులు, ఉపాధ్యాయులు అందరూ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొని డెక్కన్ స్ప్రింగ్స్ గ్లోబల్ స్కూల్లో ఒక మరుపురాని రోజుగా నిలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్స్, కో- ఆర్డినేటర్, ఉపాధ్యాయుల బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

రైల్వే వంతెన బాధితులను న్యాయం చేయాలి

- ఘట్కేసర్ మున్సిపల్ చైర్‌పర్సన్ పావనీ జంగయ్య యాదవ్ ఆర్‌డీవోకు వినతి



నవతెలంగాణ-ఘట్కేసర్

ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలోని కొండాపూర్ సర్వే నెంబర్ 257లో ప్రభుత్వ భూమి కబ్జాలకు గురికాకుండా కాపాడి ఘట్కేసర్-కొండాపూర్ రైల్వే వంతెనలో ఇండ్లు కోల్పోతున్న బాధితులకు అందజేయాలని ఘట్కేసర్ మున్సిపల్ చైర్పర్సన్ ముల్లి పవనిజంగ యాదవ్, ఘట్కేసర్ మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు మామిళ్ల ముత్యాల యాదవ్ ఆధ్వర్యంలో సోమవారం ఆర్‌డీఓ సైదులుకు వినతి పత్రం అందజేశారు. వెంటనే ఆర్‌డీఓ స్పందించి కబ్జాకు గురికాకుండా చర్యలు తీసుకొని బాధితులకు అందే విధంగా చూస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కుతాడి రవీందర్, రైతు సమన్వయ కమిటీ ఘట్కేసర్ మండల మాజీ అధ్యక్షుడు కొంతం అంజిరెడ్డి, మాజీ వార్డు సభ్యులు బర్ల దేవేందర్ ముదిరాజ్, చంద్ర శేఖర్ గుప్త, డీసీసీ కార్యదర్శి ఆంజనేయులు యాదవ్ పాల్గొన్నారు.

కృష్ణానగర్ సంక్షేమ సంఘానికి ఎమ్మెల్యే శుభాకాంక్షలు



నవతెలంగాణ-కాప్రా

మీర్‌పేట్ హెచ్‌బీ కాలనీ డివిజన్ పరిధిలోని కృష్ణానగర్ కాలనీకి నూతనంగా ఎన్నికైన సంక్షేమ సంఘం నాయకులకు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. సోమవారం స్థానిక కార్పొరేటర్ జెర్రిపోతుల ప్రభుదాస్‌తో కలిసి ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు బండారిని శాలువాతో సన్మానించారు. కాగా కాలనీ అభివృద్ధికి సహకరిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. నూతన కమిటీ అధ్యక్షులుగా మొర మల్లారెడ్డి, ఉపాధ్యక్షులుగా ఎంఎస్ఎన్ మూర్తి, జె.రాజయ్య, జయమ్మ, ప్రధాన కార్యదర్శిగా దేవరాజు, కోశాధికారిగా అంజయ్య, జాయింట్ సెక్రటరీగా బాలరాజు గౌడ్, డి.శ్రీనివాస్, శ్యామ్ సుందర్, కృష్ణవేణి ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు సుఖేందర్‌రెడ్డి, స్థానిక నాయకులు ఈసి మెంబర్లు చారి, శ్రీకాంత్ రెడ్డి, సుజాత, శ్రీనివాస్, కృష్ణారెడ్డి, రాజు, తదితరులు పాల్గొన్నారు.

శ్రీ చైతన్య స్కూల్లో గణిత శాస్త్ర దినోత్సవ వేడుకలు



నవతెలంగాణ- మేడ్చల్

మేడ్చల్ పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాలలో సోమవారం గణిత శాస్త్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని 1వతరగతి నుండి 9వ తరగతి వరకు విద్యార్థులు గణితానికి సంబంధించిన చతుర్విద ప్రక్రియలను నిర్వహించారు. ఇందులో విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. గణితానికి సంబంధించిన క్విజ్, వ్యాసరచన, వక్తృత్వ పోటీలో పాల్గొని తమ ప్రతిభను కనబరిచారు.

నేడు పోచారం మున్సిపల్‌లో విద్యుత్ అంతరాయం

నవతెలంగాణ - పోచారం

మున్సిపల్ పరిధిలోని పలు ప్రాంతాల్లో నేడు (మంగళవారం) విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ అధికారి ప్రదీప్‌కుమార్ తెలిపారు. 11కేవీ నిర్వహణ, డీటీఆర్ ఇంప్రూవ్‌మెంట్ పనుల కారణంగా 11 కేవీ ధరణి ఫీడర్‌లో మధ్యాహ్నం 12:00 నుంచి 01:30 వరకు 33/11 కేవీ పీఅండ్ టీ కాలనీ విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుదని తెలిపారు. సాయి హిల్స్ కాలనీ, పీఅండ్ టీ కాలనీ, శ్రీనివాస నగర్, వినాయక నగర్, సంపూర్ణ కాలనీ మెయిన్ రోడ్డు, సాయి రామ్ నగర్ కాలనీ, క్రాంతి కాలనీ, గ్రీన్ ల్యాండ్స్ కాలనీ, పంచవటి కాలనీ రోడ్డు నెం. 1,2,3, విహారిక కాలనీ రోడ్ నెం. 1,2, 3,4,5, కాకతీయ నగర్ కాలనీ, ధరణి కాలనీ, మధ్యాహ్నం 02:00 నుండి 03:30 వరకు 11 కేవీ కెనరా నగర్ ఫీడర్ నుండి 33/11కేవీ పీఅండ్‌టీ కాలనీ ఎస్-ఎస్, మారుతీ నగర్, పీ అండ్‌ట ఈ కాలనీ, ప్రశాంత్ నగర్ రోడ్డు నెం-1, ఓం విహార్ కాలనీలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని తెలిపారు.

'పది' విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేత



నవ తెలంగాణ- మేడ్చల్

మేడ్చల్ మున్సిపల్ పరిధిలోని అత్వెల్లి ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి విద్యార్థులు వార్షిక పరీక్షల్లో మంచి గ్రేడ్ సాధించాలని సోమవారం స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. స్కూల్ హెచ్ఎం అభ్యర్థన మేరకు మల్కాజిగిరిలోని నేరేడ్‌మెట్‌లోగల సెయింట్ మార్క్స్ గ్రామర్ హై స్కూల్ కరస్పాండెంట్ మల్లికార్జున్ ఆల్ ఇన్ వన్ స్టడీ మెటీరియల్ అందజేశారు. దాదాపు 65మంది విద్యార్థులకు రూ.40వేల విలువ చేసే స్టడీ మెటీరియల్ పంపిణీ చేసినట్టు తెలిపారు. ఈ సందర్భంగా వారికి స్కూల్ హెచ్ఎం, ఉపాధ్యాయ బృందం వారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం మాణిక్యాలరావు, ఉపాధ్యాయులు నవీన్, వసీం, మంజుల, రంగారావు, రాంబాబు, స్వరూపారాణి, రీతు, ప్రభాకర్, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పీవీ అపర చాణక్యుడు : వజ్రేష్ యాదవ్



నవతెలంగాణ-శామిర్‌పేట

పీవీ నర్సింహ రావు అపర చాణక్యుడని, ఆయన దేశానికి అందించిన సేవలు ఎనలేనివని టీపీసీసీ ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ కొనియాడారు. సోమవారం మాజీ ప్రధాని పీవీ 20వ వర్ధంతి సందర్భంగా తూంకుంట మున్సిపాలిటీ, అంతాయిపల్లిలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మెన్, మూడుచింతల పల్లి మండల అధ్యక్షుడు నర్సింహులు యాదవ్, మాజీ జెడ్పీటీసీ బాలేశ్, మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఏ,బీబ్లాక్ అధ్యక్షులు జిడిపల్లి వేణుగోపాల్ రెడ్డి, వేముల మహేష్ కుమార్ గౌడ్, తూంకుంట మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు భీమిడి జైపాల్ రెడ్డి, శామీర్ పేట్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు యాస్కి శంకర్ గౌడ్, మేడ్చల్ మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు వేముల శ్రీనివాసరెడ్డి తదితరులున్నారు.

25న ఉచిత కంటి శస్త్ర చికిత్స శిబిరం

నవతెలంగాణ-కాప్రా

డాక్టర్ ఏఎస్ రావు నగర్‌లోని శారద థియోటర్ బస్‌స్టాప్ సమీపంలోని ప్రేమ కంటి చికిత్స కేంద్రంలో ఈనెల 25న ఉచిత కంటి శస్త్ర చికిత్స శిబిరాన్ని నిర్వహించనున్నట్టు ఆస్పత్రి ఎండీ డాక్టర్ డీఎస్ మిట్ట తెలిపారు. నిరుపేదలకు ప్రేమ ఐ కేర్ సెంటర్‌లో క్రిస్మస్ సందర్భంగా ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహిస్తామని తెలిపారు. తెల్ల రేషన్ కార్డు కలిగి ఉన్నవారు మాత్రమే అర్హులని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మరిన్ని వివరాలకు 040- 27127919, 9966992368 నెంబర్లలో సంప్రదించవచ్చు.

శివకుమార్ ఆధ్వర్యంలో టీడీపీ సభ్యత్వ నమోదు



నవతెలంగాణ-కూకట్‌పల్లి

తెలుగుదేశం పార్టీ సభ్యత నమోదు కార్యక్రమంలో భాగంగా.. కూకట్ పల్లి డివిజన్ ఏబీవీపీపురంలో, తెలుగుదేశం పార్టీ తెలంగాణ రాష్ట్ర సీనియర్ నాయకులు శ్రీరామోజు శివ కుమార్ ఆధ్వర్యంలో.. సభ్యత నమోదు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో మెంబర్ అరవింద్ కుమార్ గౌడ్ రావడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు పాతూరి వెంకట్రావు, సిద్దయ్య, వెంకటేష్, శ్రీధర్, రాంబాబు, భీం, సీత, హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

డాడీరోడ్ క్యూఆర్ డెక్కల్ ప్రారంభం



నవతెలంగాణ-దుండిగల్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ గండి మైసమ్మలోనే సోమవారం నూతనంగా ఏర్పాటు చేసిన డాడీరోడ్ క్యూఆర్ డెక్కల్‌ను కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రజలు వారి వాహనాలకు సేఫ్టీ కొరకు క్యూఆర్ కోడ్‌ను ఉప యోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు సాయి యాదవ్, ఆనంద్ కుమార్, పాక్స్ డైరెక్టర్ జీతయ్య, నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ





నవతెలంగాణ-కూకట్‌పల్లి

కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు క్యాంపు కార్యాలయములో కూకట్‌పల్లి నియోజకవర్గానికి చెందిన.. 26 మందికి సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా.. మంజూరైన పది లక్షల డెబ్బై ఒక్కవేయి ఐదు వందల రూపాయలు విలువ గల చెక్కులను.. ఆయన చేతుల మీదుగా.. లబ్ధిదారులకు పంపిణీ అందజేశారు.

క్రిస్మస్ వేడుకల్లో ఎమ్మెల్యే కృష్ణారావు..

ఆల్విన్ కాలని షంషీగూడ ఇంద్రా హిల్స్‌లోని స్నేహ మోడల్ స్కూల్‌లో క్రిస్మస్ వేడుకల్లో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పాల్గొన్నారు. క్రిస్మస్ వేడుకల్లో భాగంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమములో మాధవరం రంగారావు, ఎర్రవల్లి సతీష్, స్కూల్ కరస్పాండెంట్ ఎం.రాజు, ప్రిన్సిపాల్ ఎం.మమతరాజ్, శామ్యూల్, పాస్టర్ హారిస్, పాస్టర్ ఇజ్రాయెల్, తదితరులున్నారు.

కేఫ్ అండ్ బేకరి ప్రారంభించిన ఎమ్మెల్యే..

మూసా పేట్‌లో ఎస్ఎస్ డైమండ్ కేఫ్ అండ్ బేకరీని సోమవారం ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పాల్గొన్నారు. అనంతరం రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమములో మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్, అంబటి శ్రీను పాల్గొన్నారు.



ఆశా వర్కర్స్‌కు రూ.18వేలు ఇవ్వాలి



- అసెంబ్లీలో చర్చించాలని వాల్ పోస్టర్ విడుదల
- సీఐటీయు మేడ్చల్, మల్కాజిగిరి జిల్లా సహాయ కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్

నవతెలంగాణ-బాలానగర్

రాష్ట్ర వ్యాప్తంగా ఆశా వర్కర్స్‌ల సమస్యలను పరిష్కరించాలని నడుస్తున్న బస్ జాతా పోస్టర్‌లను పారిశ్రామిక వాడలోని బాలానగర్ మండలంలో ఎమ్మార్వో కార్యా లయం దగ్గర ఆశా వర్కర్లు సోమవారం విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్, ఆశా వర్కర్స్ యూనియన్ నాయకురాలులు అనిత, సబియాలు మాట్లాడుతూ ఆశా వర్కర్స్‌కు కనీస వేతనాలు రూ.18 వేలు ఇవ్వాలన్నారు. అదేవిధంగా కాంగ్రెస్ ప్రతి పక్షంలో ఉన్నప్పుడు ఆశా వర్కర్స్ రూ.26 వేలు ఇస్తామని హామీ ఇచ్చారని, కాగా.. ఇచ్చిన హామీని పరిష్కరించాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అసెంబ్లీ సమావేశాలలో ఆశా వర్కర్స్‌ల సమస్యలకు వేతనాల పెంపు కోసం కనీసం రూ.18 వేలు ఇవ్వాలన్నారు. అదేవిధంగా ఆశా వర్కర్స్ బస్ జాతను జయ ప్రదం చేయాలని.. ఆశా కార్యకర్తలకు ఫిక్సడు వేతనం రూ.18 వేలు నిర్ణయించి అమలు చేయాలన్నారు. పీఎఫ్, ఈయస్ఐ, ఉద్యోగ భద్రత కల్పించి, రిటైర్మెంట్, బెనిఫిట్స్ వంటి సౌకర్యం కల్పించాలని తదితర డిమాండ్లతో బస్సు జాతాను నిర్వహి స్తున్నామని తెలిపారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఆరోగ్య తెలంగాణగా మార్చడం కోసం క్షేత్రస్థాయిలో విస్తృత సేవలు అందిస్తున్న ఆశా కార్యకర్తలను విస్మరిస్తే సహించేది లేదన్నారు. అదేవిధంగా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఎన్‌హెచ్ఎం లకు బడ్జెట్ కెటాయించాలన్నారు. ఆశా వర్కర్స్‌ల శ్రమను దోచుకుంటున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కరోనా లాంటి సమయంలో ప్రాణాలను పణంగా పెట్టి దేశాన్ని కాపాడిన ఆశా వర్కర్లకు కనీస వేతన రూ.18 వేలు ఇవ్వక పోవడం బాధాకరమన్నారు. కేంద్ర ప్రభుత్వం ఎన్ హెచ్ ఎం కు ఎక్కువ బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ నెల 31 న చలో ఇందిరా పార్క్ వద్ద బస్ జాతా ముగింపు సభ ను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అనిత, సబియా, మంజుల, లలిత, సోమలతల, మారుత, అఫ్రీన్, రుక్మిణి, లక్ష్మీ రేణుక, భాగ్యలక్ష్మి, రవళి, దీప్తి, నజీమా తదితరులు పాల్గొన్నారు.

కష్టపడి చదివే ప్రతి విద్యార్థి భవిష్యత్తులో మేధావులౌతారు..





- బాపూజీ హై స్కూల్ చైర్మెన్ కరస్పాండెంట్ నవ్వా ప్రభాకర్ రావు

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

కష్టపడి చదివి ప్రతి విద్యార్థి భవిష్యత్తులో మేధావులు తప్పక అవుతారని బాపూజీ హై స్కూల్ చైర్మెన్ కరస్పాండెంట్ నవ్వా ప్రభాకర్ రావు తెలిపారు. జాతీయ గణిత దినోత్సవం పురస్కరించు కొని సోమవారం పాఠశాల క్యాంపస్ హాలులో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై గణితంలో విద్యార్థులు తయారుచేసిన పలు ప్రదర్శనను తిలకించి అభినందించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ గణితం, తరచుగా సైన్స్ భాషగా పరిగణించబడుతుందని, మన చుట్టూ ఉన్న ప్రపంచం మన అవగాహనకు పునాది అన్నారు. ఇది సంఖ్యలు, సమీకరణాల గురించి మాత్రమే కాదు తర్కం, నమూనాలు, సంక్లిష్ట సమస్యలను పరిష్కరించగల సామర్థ్యం గురించి వివరించారు. గణిత శాస్త్ర రంగంలో చెరగని ముద్ర వేసిన శ్రీనివాస రామా నుజన్ జీవిత కథ కచ్చితమైన తెలివితేటలు, అంకిత భావానికి నిదర్శనంఅని వ్యాఖ్యానించారు. మనం ఈ రోజును జరుపుకుంటున్నప్పుడు మన విద్యార్థులలో గణితంపై ప్రేమను పెంపొం దించడం యొక్క ప్రాముఖ్యతను మనం ప్రతిబింబిద్దామన్నారు. ఉత్సుకత, విమర్శనాత్మక ఆలోచన, జ్ఞాన సాధనను ప్రోత్సహించండం గణిత సమస్యల ద్వారా ఎదురయ్యే సవాళ్లను స్వీకరించాలని సూచించారు. ఎందుకంటే పట్టుదల ద్వారానే మనం నిజంగా మన సామర్థ్యాన్ని అన్‌లాక్ చేసుకోగలుగుతామన్నారు. మా పాఠశాల ప్రతి విద్యార్థికి గణితంలో రాణించడానికి అవసరమైన సాధనాలు, మద్దతును అందించడానికి కట్టుబడి ఉన్నామన్నారు. పాఠశాలలో గణిత పోటీలు, వర్క్‌షాప్‌లు, ప్రాజెక్ట్‌లలో పాల్గొనడాన్ని ప్రోత్సహిస్తూ వారిలోని ప్రతిభను వెలికి తీస్తున్నామని తెలిపారు. గణిత నైపుణ్యాలను పెంపొందించడమే కాకుండా ఈ విషయం పట్ల లోతైన ప్రశంస లను ప్రేరేపిస్తాయన్నారు. గణితంతో చురుకుగా నిమగ్నమై వివిధ రంగాలలో దాని అనువర్త నాలను అన్వేషించడం, తరువాతి తరం గణిత శాస్త్రజ్ఞులను ప్రేరేపించడం ద్వారా శ్రీనివాస రామా నుజన్ వారసత్వాన్ని ముందుకు తీసుకువెళతామని ప్రతిజ్ఞ చేద్దామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం నాగిరెడ్డి, రేణుక, జగదీష్, కరుణాకర్, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

విద్యార్థులకు భవిష్యత్తుపై లక్ష్యం ఉండాలి



- మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

విద్యార్థులకు భవిష్యత్తుపై లక్ష్యం ఉండాలని మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి అన్నారు. శ్రీ ఆధ్య ఐఐటీ-జేఈఈ, నీట్ అకాడమీ ఆధ్వర్యంలో.. కుత్బుల్లాపూర్‌లోని వివిధ పాఠశాలల్లో 10వ తరగతి చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు పరీక్షలను ఎలా అధిగమించాలి.. ఎలా ఉత్తీర్ణత సాధించాలి..అనే దానిపై మోటివేషన్ క్లాస్ సంద్ర సుధీర్ కుమార్ తీసుకుంటున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా 130 డివిజన్ మాజీ కార్పొరేటర్ గుడిమెట్ల సురేష్ రెడ్డి పాల్గొని, ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులనుద్దేశించి ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు లక్ష్యం కోసం కష్టపడి చదవాలన్నారు. ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు. పదో తరగతిలో ఉత్తీర్ణత సాధించిన తర్వాత ఏ రంగంలోకి వెళ్లాలన్న స్పష్టత విద్యార్థులకు ఉండాలని చెప్పారు. ఏ కోర్సు చదవాలో నిర్ణయం తీసుకుని ఆ అంశానికి సంబంధించిన జ్ఞానాన్ని అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. విద్యతోనే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్ ఉంటుందని, అందుకు ప్రణాళికాబద్ధంగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు.

విద్యార్థులు ఉజ్వల భవిష్యత్తు కోసం ఆలోచనలు చేయాలి



- ప్రముఖ మానసిక వ్యక్తిత్వ నిపుణులు సుధీర్ సంద్ర
- ట్రపసా,శ్రీ ఆధ్య అకాడమీ ఆధ్వర్యంలో పదవతరగతి విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

విద్యార్థులు చెడు వ్యసనాల వైపు పరుగులు తీయ కుండా ఉజ్వల భవిష్యత్తు కోసం ఆలోచనలను చేయాలని ప్రముఖ సైకాలజిస్టు, మానసిక వ్యక్తిత్వ నిపుణులు సుధీర్ సంద్ర విద్యార్థులను కోరారు. తెలంగాణ గుర్తింపు పొందిన అఫర్డబుల్ స్కూల్స్ అసోసియేషన్ (ట్రపసా) గ్రేటర్ కుత్బుల్లాపూర్,చింతల్‌లోని శ్రీ ఆధ్య అకాడమీలు సంయుక్తంగా పదవ తరగతి విద్యార్థులకు మోటివేషనల్ శిక్షణను ఏర్పాటు చేశారు. సోమవారం సాయంత్రం గాజులరామారంలోని ఎస్.జి.కన్వెన్షన్ హాల్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి సుధీర్ సంద్రతో పాటు సూరా రం కాలనీ డివిజన్ మాజీ కార్పొరేటర్ గుడిమెట్ల సురేష్‌రెడ్డి, జీడిమెట్ల సర్కిల్ ఇన్‌స్పెక్టర్ గడ్డం మల్లేష్, మండల విద్యాధికారి జెమిని కుమారిలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. విద్యార్థుల పలు అంశాలపై అవ గాహన కల్పించారు. దాదాపు55 పాఠశాలలకు చెందిన సుమారు 2200 మంది పదవతరగతి విద్యార్థులు ఈ శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా సుధీర్ సంద్ర మాట్లాడుతూ విద్యార్థులు తమ జీవితంలో తల్లిదండ్రులను, గురువులను, సైనికులను, రైతులను మాత్రమే నిజమై హీరోలుగా గుర్తించి గౌరవించాలన్నారు. పదవతరగతి, ఇంటర్మీడియెట్ కలిపి మూడు సంవత్సరాలు కష్టపడి చదువుతూ భవిష్యత్తుకు ప్రణాళికలను సిద్ధం చేసుకుంటే ఇక జీవితంలో మిమ్మల్ని ఎవరూ ఆపలేరన్నారు. జీడిమెట్ల సిఐ గడ్డం మల్లేష్ మాట్లాడుతూ మత్తు పానీయాలు, డ్రగ్స్ మహమ్మారిలకు విద్యార్థులు దూరంగా ఉండాలని కోరారు. లక్ష్యాన్ని నిర్ధారించుకొని దానిని సాధించుకునేందుకు ముందుకు సాగాలని విద్యార్థులను ఆకాంక్షించారు. మండల విద్యాధికారి జెమిని కుమారి మాట్లాడుతూ పదవతరగతి విద్యార్థులకు మోటివేషన్ తరగతులు నిర్వహించడం హర్షనీయమని నిర్వహకులను ప్రత్యేకంగా అభినందించారు. కుత్బుల్లాపూర్‌లో ఉత్తమ ఫలితాలను సాధించి మేడ్చల్ జిల్లాలోనే ఆదర్శవంతంగా ఉండాలని ఆమె ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ట్రస్మ మెడ్చల్ జిల్లా అధ్యక్షులు కే.రామేశ్వ ర్‌రెడ్డి, ఉపాధ్యాక్షులు బిర్రు ఆంజనేయులు, శ్రీ ఆధ్య అకాడమీ కరస్పాండెంట్ విశ్వనాథ్ చారి,ట్రపస చైర్మెన్ కోల వెంకటేశ్ ముదిరాజ్, అధ్యక్షులు డాక్టర్.వినోద్ జాదవ్, ప్రధానకార్యదర్శి దయాకర్, కోశాధికారి శ్రీశైలం, కార్యనిర్వాహక కార్యదర్శి మధుకుమార్, పాఠశాలల కరస్పాండెంట్‌లు పాల్గొన్నారు.

అమిత్ షా వెంటనే రాజీనామా చేయాలి



నవతెలంగాణ-దుండిగల్

కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై చేసినటువంటి అనుచిత వ్యాఖ్యల పట్ల ఖండిస్తూ.. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బాచుపల్లి కాంగ్రె స్ పార్టీ కార్యాలయంలో సోమవారం విలేకరుల సమావేశం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కొలన్ హన్మంత్ రెడ్డి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్‌ను కించపరిచేలా దేశ ప్రజల మనోభావాలను దెబ్బతీసిన అమిత్ షా చేసిన వ్యాఖ్యలను కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ తరపున తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. అంబేద్కర్‌ను అవమానిస్తే దేశం సహించబోదన్నారు. అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన అమిత్ షా క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు. మతోన్మాద మంత్రికి బుద్ధి ప్రసాదించాలని వారు ఎద్దేవా చేశారు. దేశానికి దిశా నిర్దేశం చేసిన అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. వెంటనే బేషరతుగా క్షమాపణ చెప్పి తన మంత్రి పదవికి రాజీనామా చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా దళిత సేన అధ్యక్షులు డా అవిజె జేమ్స్, డీసీసీ ఉపాధ్యక్షులు దమ్మని శ్రవణ్ కుమార్ ముదిరాజ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కోలన్ శ్రీనివాస్ రెడ్డి, గడ్డం రాజేందర్ రెడ్డి, కోలన్ రాజశేఖర్ రెడ్డి, 129 డివిజన్ మాజీ కార్పొరేటర్ పాల క్రిష్ణ, బహదురుపల్లి మాజీ సర్పంచ్ మైసిగారి శ్రీనివాస్, డివిజన్ అధ్యక్షులు బేకు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణికి 94 అర్జీలు

- మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి



నవతెలంగాణ-సిటీబ్యూరో

జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారుల సమస్యల అర్జీలను ఇన్‌చార్జి డీఆర్ఓ శంకర్ కుమార్‌తో కలిసి మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి స్వీకరించారు. కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో 94 ఫిర్యాదులు అందినట్టు వారు తెలిపారు. వివిధ శాఖల్లో ప్రజా సమస్యలను సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే స్పందిస్తూ వాటిని వెంట వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. వినతులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ ఆన్‌లైన్ పోర్టల్‌లో అప్లోడ్ చేయాలని సూచించారు. ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తులకు ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలనీ, అర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులకు సూచించారు.

14వ రోజుకు సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగుల దీక్ష



నవతెలంగాణ-సిటీబ్యూరో

తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా సమగ్ర శిక్ష అభియాన్ జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టిన దీక్ష 14వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా సోమవారం వినూత్నంగా వంటావార్పులో భాగంగా జేఏసీ సభ్యులందరూ రోడ్డుమీద కూర్చొని భోజనం చేశారు. ఈ సందర్భంగా సమ్మె ప్రభావం గురించి చర్చించారు. వినూత్నంగా క్రిస్మస్ వేడుకలు నిర్వహించి సీఎం రేవంత్‌రెడ్డి మనస్సు మార్చి, తమను రెగ్యులర్ చేయాలని కోరుకున్నట్టు వారు తెలిపారు. ఈ కార్యక్ర మంలో జిల్లా జేఏసీ అధ్యక్షులు ఫణి, ఉపాధ్యక్షులు దేదీ ప్య కోశాధికారి మల్లేశ్, జిల్లా సమగ్ర ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ గణిత దినోత్సవం



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

టీవీఆర్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ నందు టీవీఆర్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ మేనేజింగ్ డైరెక్టర్ వంశీకృష్ణ రెడ్డి ఆధ్వర్యంలో.. సోమవారం 13వ జాతీయ గణిత దినోత్సవం ఘనంగా నిర్వహించారు. "శ్రీనివాస రామానుజన్" 125వ జన్మదినాన్ని పురస్కరించుకొని ఆనాటి భారతప్రధాని మన్మోహన్ సింగ్ జాతీయ గణిత దినోత్సవంగా ప్రకటించారు. నాటి నుంచి నేటి వరకు ప్రతి సంవత్సరం రామానుజన్ జన్మదిన రోజున కార్యక్రమాన్ని జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుంది. టీవీఆర్ స్కూల్స్ మేనేజింగ్ డైరెక్టర్ వంశీకృష్ణ రెడ్డి మాట్లాడుతు.. రామానుజన్ అత్యంత ముఖ్య భూమిక పోషించే గణిత శాస్త మెలుకులతో సంఖేయుఖ శాస్త్రం పై పట్టు బిగించి యావత్ ప్రపంచానికి గణితం శాస్త్ర గొప్పతనాన్ని చాటిన గొప్ప మహానుభావుడు. నేటికీ తాను వ్రాసిన కొన్ని ప్రశ్నలకు ఇప్పటికీ సమాధానాలు లేవు అని, ప్రముఖ గణిత శాస్త్ర నిపుణులు తెలిపారు అన్నారు. రామానుజన్‌ని స్ఫూర్తిగా విద్యార్థినీ, విద్యార్థులు గణితం శాస్త్రంలో నిష్ణాదులు అవ్వాలన్నారు. అందుకు గణిత శాస్త్ర అధ్యాపకులకు సూచించారు. చిన్నారులు గణిత శాస్త్ర నమూనాలను తయారుచేసి ప్రదర్శించి అందరినీ ఆకట్టుకున్నారు. విద్యార్థిని విద్యార్థులకు" గణిత శాస్త్ర గొప్పతనం" మరియు "రామానుజన్ జీవిత చరిత్ర"వ్రాత పరీక్ష నిర్వహించి వీరిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థిని, విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను అందజేశారు. విద్యార్థులను తీర్చిదిద్దిన గణిత శాస్త్ర ఉపాధ్యాయులను టీవీఆర్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ టి కోటి రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు, ఉపాధ్యాయుల బృందం పాల్గొన్నారు.

" స్ప్రింగ్ హిల్ మోంటెస్సోరి స్కూల్ " లో ఘనంగా జాతీయ గణిత దినోత్సవం..

సూరారం విశ్వకర్మ కాలనీలోని " స్ప్రింగ్ హిల్ మోంటెస్సోరి " పాఠశాలలో రామానుజన్ పుట్టినరోజు వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. శ్రీనివాస రామానుజన్ తమిళనాడులో జన్మించి గణిత మేధావిగా ప్రశంసలను అందుకున్నారు. ఆదివారం సెలవు దినం కారణంగా సోమవారం రోజు ఆయన పుట్టిన రోజు సందర్భాన్ని పురస్కరించుకొని.. గణిత శాస్త్ర ఫేర్ ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపల్ డి.అరుణ రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. విద్యార్థులకు వివిధ క్విజ్ పోటీలను, ఉపన్యాసాలను , చిలిపి ప్రశ్నలు, లాజికల్ ప్రశ్నలు, గణిత పద్యాలు,గణితం విశిష్టత, గణిత పాటల పైన నృత్యాలు మొదలగు కార్యక్రమాలు విద్యార్థులతో నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ... గణిత శాస్త్ర పితామహుడు శ్రీనివాస రామానుజన్ మన దేశంలో జన్మించడం గర్వకారణమని అన్నారు. భారతదేశంలో గణితానికి సుదీర్ఘ ప్రస్థానం ఉందని, గణితాన్ని విద్యార్థులలో ప్రోత్సహించడంలో " స్ప్రింగ్ హిల్ మోంటెస్సోరి" పాఠశాల ముందుంటుందని తెలిపారు. పాఠశాల డైరెక్టర్ డి.రాందాస్ మాట్లాడుతూ... గణితం పట్ల ఆసక్తి పెంచుకుంటే ఎంతో సాధించవచ్చన్నారు. విద్యార్థులు తదితర అంశాలలో ఏర్పాటు చేసిన గణిత శాస్త్ర ప్రాజెక్టులు ప్రదర్శించి చూపరులను ఎంతో విశేషంగా ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.





నర్సింహారెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో ఘనంగా గణితోత్సవ్..

మేడ్చల్ : ప్రపంచ గణిత మేధావుల్లో ఒకరైన శ్రీనివాస్ రామానుజన్ నూట ముప్పై ఏడవ జన్మదినాన్ని పురస్కరించుకుని మైసమ్మగూడలోని నర్సింహారెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో గణితోత్సవ్‌ను సోమవారం కళాశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కళాశాల కార్యదర్శి జె.త్రిశూల్ రెడ్డి మాట్లాడుతూ గణితం ప్రపంచానికి వెన్నుముక లాంటిదని, అందులో రామా నుజన్ కృషి ఎనలేనిదని తెలిపారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ డా.ఆర్ లోకనాథం మాట్లాడుతూ రామానుజన్ గణితంలో ప్రతి సారి ఏదో ఒక కొత్త సూత్రాన్ని కనుగొనేవారన్నారు. తద్వారా నూతన ఆవిష్కరణలు జరిగే దిశగా వారి ఆలోచనలు ఉండేవని తెలిపారు. అలాగే విద్యార్థులు కూడా తమ ఆలోచనా పరిధిని పెంచుకోవాలన్నారు. అలాగే ప్రపంచానికి గొప్ప గణిత శాస్త్రజ్ఞులను అందించిన ఘనత భారత దేశానిదే అని తెలిపారు. ఫ్రెష్మెన్ ఇంజినీరింగ్ విభాగాధిపతి ప్రొ.సాయి కిరణ్మయి మాట్లాడుతూ గణితం లేనిదే జీవితం లేదని, గణితం ద్వారా జీవితంలో కూడా ఎదురయ్యే క్లిష్ట సమస్యలను సైతం ఎదుర్కోగలం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా కళాశాలలోని ప్రథమ సంవత్సర విద్యార్థులకు, గణితంపై, ప్రశ్న వినోదము, జస్ట్ ఏ మినిట్, ప్రహేళికలు, పోస్టర్ రూపకల్పన, వ్యాస రచన వంటి పోటీలు నిర్వహించారు. అందులో తమ ప్రతిభను కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మెన్ జె.నర్సింహారెడ్డి, కార్యదర్శి జె.త్రిశూల్ రెడ్డి, కోశాధికారి త్రిలోక్ రెడ్డి, ప్రిన్సిపాల్ డా.ఆర్.లోక నాథం, కార్యక్రమ కన్వీనర్ ప్రొ.సాయి కిరణ్మయి, కో-కన్వీనర్లు శ్రీవిద్య, మహేంద్ర వర్మ, పలువిభాగాధిపతులు, అధ్యాపకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పీవీకి డిప్యూటీ మేయర్ నివాళ్లు



నవతెలంగాణ-ఓయూ

భారత మాజీ ప్రధాని, భారతరత్న పి.వి. నరసింహారావు 20వ వర్ధంతి సందర్భంగా డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి సోమవారం పీవీ గార్డెన్స్‌లోని పి.వి. నరసింహారావు సమాధి వద్ద వారి చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి అర్పించారు.

అల్లు అర్జున్ ఇంటిపై దాడి చేసింది కాంగ్రెస్ గూండాలు



నవతెలంగాణ-ఓయూ

ఓయూ జేఏసీ పేరు చెప్పి అల్లు అర్జున్ ఇంటిపై దాడి చేయడాన్ని ఓయూ విద్యార్థులుగా తీవ్రంగా ఖండిస్తున్నామని బుషిపాక గణేష్ మాదిగ అన్నారు. సోమ వారం ఆయన మాట్లాడుతూ ఓయూ జేఏసీగా చెప్పుకునే నాయకులు కాంగ్రెస్ పార్టీలో కీలకంగా పనిచేస్తున్నారని తెలిపారు. వాళ్లు కాంగ్రెస్ పార్టీలో ఉన్న యువజన నాయకులు కాబట్టి పోలీసులకు వాంగ్మూల్యంలో తప్పుడు సమాచారం ఇచ్చారు. కాబట్టి వారి మీద క్రిమినల్ చర్యలు తీసుకోవాలని కోరారు. సంధ్య థియేటర్ ఘటనలో మతి చెందిన కుటుంబానికి సానుభూతి తెలియజేస్తున్నామన్నారు. వారి కుటుంబానికి న్యాయం జరగాలని కోరుకుంటున్నామన్నారు. ప్రజాస్వామ్య దేశంలో ఉన్నటువంటి పౌరులుగా ఒకరి ఇంటిపై దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.

సెల్‌ఫోన్లు పోగొట్టుకున్న వారు

సీఈఐఆర్ పోర్టల్‌లో నమోదు చేసుకోవాలి



- నార్త్‌జోన్ డీసీపీ రష్మి పెరుమాళ్
- సీఈఐఆర్ పోర్టర్ ద్వారా 153 ఫోన్లు రికవరీ
- 117 మందికి ఫోన్లు అందజేసిన పోలీసులు...

నవతెలంగాణ-బేగంపేట్

సెల్‌ఫోన్లు చోరీకి గురైనా, పోగొట్టుకున్నా వెంటనే సమీప పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేసి సీఈఐఆర్ పోర్టల్లో నమోదు చేసుకోవాలని నార్త్‌జోన్ డీసీపీ రష్మి పెరుమాళ్ సూచించారు. నార్త్‌జోన్ వివిధ పోలీసు స్టేషన్ల పరిధిలో పోగొట్టుకున్న 153 సెల్ ఫోన్లు రికవరీ చేసిన పోలీసులు 117 మంది బాధితులకు వాటిని తిరిగి అందజేశారు. ఒకే సారి 153 సెల్‌ఫోన్లు రికవరీ చేయడం ఇది మొదటి సారి అని అన్నారు. ఇక నుం రికవరీ చేసిన సెల్‌ఫోన్లను నెలకు ఒక సారి బాధితులకు అందజేస్తామన్నారు. సికింద్రాబాద్ సోమవారం గోపాలపురం పోలీసు స్టషన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో డీసీపీ మాట్లాడుతూ మొత్తం 153 సెల్‌ఫోన్లు రికవరీ చేశామని, అందులో గోపాలపురం-60, తుకారాంగేట్-05, తిరుమలగిరి-16, మార్కెట్-15, మహంకాళి-10, బోయిన్‌పల్లి-10 , బేగంపేట-05 సెల్‌ఫోన్లు రికవరీ చేసి బాధితులకు అందజేసిట్టు చెప్పారు. ఎక్కువగా గోపాలపురం పోలీసుస్టేషన్ పరిధిలో సెల్‌ఫోన్లు చోరీకి గురవుతున్నాయనిచెప్పారు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌కు వివిధ ప్రాంతాల నుంచి రోజూ లక్షల మంది వస్తుంటారని, ఇక్కడ రద్దీగా ఉండే సమయాల్లో దొంగలు సెల్‌ఫోన్లు కొట్టేస్తుంటారని, ఇదే కాకుండా చాలా మంది తొందర పాటుగా రైలు వెళ్లిపోతుందనో,బస్సు ఎక్కాలనో వెళ్లే క్రమంలో వాటిని పోగొట్టుకుంటున్నారని, ఇలా పోగొట్టుకున్న వారు ఫిర్యాదు చేయగా అలాంటి ఫోన్లు కూడా రికవరీ చేసినట్టు చెప్పారు.ఓ మహిళ రెండేండ్ల క్రితం ఫోన్ పోగొట్టుకుని పోలీసులకు ఫిర్యాదు చేయగా, రికవరీ చేసి తిరిగి ఆమెకు అందించామని చెప్పారు. అయితే చాలా మంది సెల్‌ఫోన్లు పోగొట్టుకున్నా అవి దొరకవని నిర్ధారణకు వచ్చి ఫిర్యాదు చేయకుండా వదిలేస్తారని, దీని వల్ల అలాంటి ఫోన్లు రికవరీ కావన్నారు. సెల్‌ఫోన్ వినియోగిస్తున్నవారు తప్పని సరిగా తమ ఫోన్ ఐఎం ఈఐ(ఇంటర్నేషనల్ మొబైల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటి) నెంబరును గుర్తుంచుకోవాలని, సెల్ ఫోన్ బాక్సులను భద్రపరచాలని సూచించారు. సెల్‌ఫోన్లు చోరీకి గురైనా,లేదా ఎక్కడైనా పడిపోయిన వెంటనే ఫిర్యాదు చేయాలంటే ఐఎంఈఐ నెంబర్ తప్పనిసరిగా ఉండాలని, తద్వారా వాటిని సులువుగా రికవరీ చేయవచ్చన్నారు. ఐఎంఈఐ నంబరు లేకుంటే వాటిని రికవరీ చేయడం కష్టమన్నారు. ఏసీపీలు రమేష్, సుబ్బయ్య, నార్త్‌జోన్ పరిధిలోని పోలీసు స్టేషన్ల ఇన్ స్పెక్టర్లు పాల్గొన్నారు.

మోండా మార్కెట్ అభివృద్ధికి త్వరలో ప్రణాళికలు

- ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్
- మార్కెట్‌ను పరిశీలించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-బేగంపేట

ఎంతో చరిత్ర కలిగిన మోండా మార్కెట్ సమగ్ర అభివృద్ధికి త్వరలో ప్రణాళికలు రూపొందించనున్నట్టు మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. సోమవారం ఆయన వివిధ శాఖల అధికారులతో కలిసి మోండా మార్కెట్ మొత్తం కలియతిరిగారు. వ్యాపారాలు ఎలా సాగుతున్నాయి... సమస్యలు ఏమైనా ఉన్నాయా అని పలువురు వ్యాపారులను అడిగి తెలుసుకున్నారు. వారు పలు సమస్యలను ఎమ్మెల్యే దష్టికి తీసుకు రాగా వెంటనే సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సుమారు 100 సంవత్సరాల చరిత్ర కలిగిన మోండా మార్కెట్ పై ఆధారపడి వేలాదిమంది జీవనం సాగిస్తున్నారని తెలిపారు. అన్ని రకాల కూరగాయలతో పాటు ఇంట్లోకి అవసరమైన నిత్యావసర వస్తువులు ఒకేచోట లభించే మోండా మార్కెట్‌కు ఒక్క హైదరాబాద్ నగరంలోని ప్రజలే కాకుండా ఇతర ప్రాంతాల నుంచి కూడా ప్రజలు వచ్చేవారని వివరించారు. హెూల్ సేల్ , రిటైల్ వ్యాపారాలతో ఎంతో గుర్తింపు పొందిన మోండా మార్కెట్ నేడు సరైన వ్యాపారాలు లేకపోవడంతో వ్యాపారులు కూడా కొంత ఇబ్బందులకు గురవుతున్నారని చెప్పారు. ప్రస్తుతం ప్రతి బజారులో కూరగాయలు, నిత్యావసర వస్తువులు అమ్మే షాపులు ఏర్పాటు కావడమే ఇందుకు కారణంగా పేర్కొన్నారు. మార్కెట్ లో సరైన సౌకర్యాలు, వసతులు లేకపోవడం వల్ల వ్యాపారులతో పాటు మార్కెట్‌కు వచ్చే ప్రజలు కూడా ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. మార్కెట్ లో ఉన్న చెత్త డంపింగ్ యార్డ్ లోని చెత్త చెల్లాచెదురు అవుతున్నదని, దీంతో తాము ఇబ్బందులు పడాల్సి వస్తుందని పలువురు వ్యాపారులు ఎమ్మెల్యే దష్టికి తీసుకు రాగా దాని చుట్టూ కాంపౌండ్ వాల్ నిర్మించాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. అదేవిధంగా మార్కెట్ లోని రెండు చోట్ల మ్యాన్ హెూల్స్ దెబ్బతిని ఉండటాన్ని గమనించిన ఎమ్మెల్యే వెంటనే వాటి మరమ్మతులు చేపట్టాలన్నారు. నూతన రోడ్ల నిర్మాణం చేపట్టేందుకు అవసరమైన ప్రతిపాదనలను వెంటనే సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. మార్కెట్ లో తిరుగుతున్న పశువుల వలన అనేక ఇబ్బందులు పడుతున్నామని, ప్రమాదాలు చోటు చేసుకునే అవకాశాలు ఉన్నాయని ఎమ్మెల్యే దష్టికి తీసుకురాగా, వెంటనే సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఎంతో చరిత్ర కలిగిన మోండా మార్కెట్‌ను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసేందుకు చేపట్టాల్సిన చర్యలపై త్వరలోనే అన్ని శాఖల అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి ప్రణాళికలను రూపొందించే విధంగా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.

బాధిత కుటుంబాలను ఆదుకోవాలి : ఎమ్మెల్యే

ఇటీవల మోండా మార్కెట్‌లో అగ్నిప్రమాదం జరిగి నష్టపోయిన కుటుంబాలను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని ఎమ్మెల్యే డిమాండ్ చేశారు. ప్రమాదవశాత్తు జరిగిన అగ్నిప్రమాదంలో కాలిపోయిన షాపులను ఆయన సందర్శించి బాధితులను పరామర్శించారు. ముగ్గురు బాధితులకు తన వ్యక్తిగతంగా ఒకొక్కరికి రూ. 10 వేల చొప్పున ఆర్థిక సహాయం అందించారు. బాధితులకు ప్రభుత్వ పరంగా రావాల్సిన నష్టపరిహారం వీలైనంత త్వరగా మంజూరయ్యే విధంగా చూడాలని తహసీల్దార్ పాండు నాయక్‌ను ఆదేశించారు. ప్రమాదానికి గల కారణాలను బాధితులు, స్థానిక వ్యాపారులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం బాధితులకు వెంటనే నష్టపరిహారం అందజేయడం ద్వారా కష్టకాలంలో ఆసరా అవుతుందని చెప్పారు. రాత్రి వేళల్లో ఆకతాయిలు చలిమంటలు వేసుకొని నిర్లక్ష్యంగా వ్యవహరించిన కారణంగానే ఈ ప్రమాదం చోటు చేసుకుందని వివరించారు. ఇక ముందు ఇలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా రాత్రి వేళల్లో మోండా మార్కెట్ లో పోలీసు గస్తీ నిర్వహించాలని పోలీసు అధికారులను ఆదేశించారు. అదేవిధంగా మార్కెట్‌లో అవసరమైన ప్రాంతాలలో మార్కెట్ వ్యాపారుల సహకారంతో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి పోలీస్ స్టేషన్ కు వాటిని అనుసంధానం చేయడం ద్వారా పర్యవేక్షణ జరపాలని అన్నారు. సికింద్రాబాద్ తహసిల్దార్ పాండు నాయక్, ఈఈ సుదర్శన్, శానిటేషన్ డీఈ దేవేందర్ రెడ్డి, మోండా మార్కెట్ సీఐ రామకష్ణ, ట్రాఫిక్ సీఐ, స్ట్రీట్ లైట్ ఏఈ అనూష, మార్కెట్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మధు, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు ఆకుల హరికష్ణ, నాయకులు రాములు, మహేందర్, మహేష్ యాదవ్, అత్తిలి శ్రీనివాస్ గౌడ్, వెంకటేషన్ రాజు, శ్రీహరి తదితరులు ఉన్నారు.

సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో జోనల్ కమిషనర్‌కు వినతిపత్రం



నవతెలంగాణ-ఓయూ

అడ్డగుట్ట మల్టీపర్పస్ కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులు వెంటనే ప్రారంభించాలని సోమవారం సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో జోనల్ కమీషనర్ రవి కిరణ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ సికింద్రాబాద్ జోన్ కన్వీ నర్ ఎం.అజయ్ బాబు, ఆర్.మల్లేష్, శారద , షైక్ ఫాతిమా పాల్గొన్నారు. "అడ్డగుట్ట ఆసియాలో అతి పెద్ద మురికి వాడలో పేదలు పెద్ద సంఖ్యలో నివాసం ఉండే ప్రాంతం. ఎమ్మెల్యే పద్మారావుకు ఇక్కడ కమ్యూనిటీ తొందరగా నిర్మాణం కావడం ఇష్టం లేదా ?. ఈ ప్రాంత ప్రజలు ఆయనకు ఓట్లు వేయడం దురదష్టకారం" అని అజయ్ బాబు అన్నారు. స్థానికులు పెండ్లీలకు, పేరంటలకు డబ్బులు లేక ఇంటిముందు స్థలం లేక నాన్న ఇబ్బందులు పడుతూ, రోడ్ల మీద లేదా అప్పులు చేసి కార్యక్రమాలు జరుపుకుంటున్నారన్నారు. ఇప్పటికైనా జోనల్ కమీషనర్ స్పందించి నిర్మాణం పనులు చేపట్టాలని కోరారు.

ఎడ్ సెట్ కన్వీనర్‌గా ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ ప్రొఫెసర్లను నియమించాలి



- ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ ఎల్ మూర్తి

నవతెలంగాణ-ఓయూ

ఎడ్ సెట్ కన్వీనర్ గా ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ ప్రొఫెసర్లను నియమించాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ ఎల్ మూర్తి డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఓయూలో ఆర్ట్స్ కళాశాల వద్ద సోమవారంనిరసన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఆయన హాజరై మాట్లాడుతూ. అన్ని సెట్ల కన్వీనర్లను సంబంధించిన డిపార్ట్మెంట్ వారిని మాత్రమే కేటాయించి ఎడ్ సెట్‌కు నిబంధనలకు విరుద్ధంగా సంబంధం లేని వారిని నియమించడం విడ్డూరంగా ఉందన్నారు. ఇలాంటి అంశాల్లో ఉన్నత విద్యా మండలి జాగ్రత్త వహించాలనిచ వెంటనే తీసుకున్న నిర్ణయాన్ని వెనక్కి తీసుకొని అనుభవజ్ఞుల ను సంబధిత శాఖ కు సంబంధించిన ప్రొఫెసర్లను నియమించాలని డిమాండ్ చేశారు. లేదంటే ఉన్నత విద్యా మండలిని ఎస్ఎఫ్ఐ ముట్టడిస్తుందని హెచ్చరించారు. ఎస్ఎఫ్ఐ ఓయూ అధ్యక్షులు కలకోటి ఉదయ్ కుమార్ మాట్లాడుతూ వత్తి విద్యా కోర్సులకు సంబంధించిన నియామకాల్లో ఆయా రంగాల్లో విషయ నైపుణ్యం కలిగిన వారిని నియమించడమే సరైనదని, నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. రీసెర్చ్ స్కాలర్స్, బీఎడ్, ఎంఎడ్ విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రపంచ దేశాలకు ఆదర్శం భారతీయ విద్యార్థులే



- కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

నవతెలంగాణ-బంజారా హిల్స్

జూబ్లీహిల్స్ డివిజన్ పరిధిలో కేంద్రమంత్రి జి కిషన్ రెడ్డి, బీజేపీ ఉపాధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డిలు కలిసి ఫిలింనగర్ రౌండ్ టేబుల్ పాఠశాలకు డ్యూయల్ డెస్క్, టాయిలెట్స్ క్లీనింగ్ మిషన్స్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ... సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో వివిధ ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించే కార్యక్రమం నిరంతరం కొనసాగుతుందని తెలిపారు. టాయిలెట్స్ నిర్మాణం,టాయిలెట్స్ క్లీనింగ్ మిషన్స్,ఫర్నిచర్స్ పంపిణీతో పాటు వేల కోట్ల రూపాయల నిధులు కేటాయించిన పాఠశాలల్లో మౌలిక వసతుల కొరత ఉందనీ స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలనిడ కోరారు. విద్యార్థులు బాగా కష్టపడి చదువుకొని మీ తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకు వచ్చి, టీచర్లను గౌరవించుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో బీజేపీ ఖైరతాబాద్ అసెంబ్లీ నేతలు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా కూతవేటు దూరంలో ఓ పాఠశాల మరుగున పడిందని, నిధులు వేచించి నూతన భవనం ఏర్పాటు చేస్తే మరో 400 మంది విద్యార్థుల భవిష్యత్తు ముందుకు వెళుతుందని కేంద్రమంత్రికి స్థానిక ప్రజలతోపాటు కార్పొరేటర్ తరపున పలువురు తెలియజేస్తూ సహకరించాలని కోరారు.

కాళేశ్వరంలో ఎమ్మెల్యే శ్రీ గణేష్



నవతెలంగాణ-కంటోన్మెంట్

ఎమ్మెల్యే శ్రీ గణేష్ సోమవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరం లోని శ్రీ కాళేశ్వర, ముక్తేశ్వర స్వామి దేవాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దేవాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఆయల పూజారులు ఎమ్మెల్యేకు వేద ఆశీర్వచనం అందించారు. గోదావరి, ప్రాణహిత, సరస్వతి నదుల త్రివేణీ సంగమ తీరము, దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన శ్రీ కాళేశ్వర దేవాలయన్ని సందర్శించు కోవడం ఎవరికైనా ఆధ్యాత్మిక ఆనందాన్ని, ప్రశాంతతను ఇస్తుందని అన్నారు. ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని స్వామి వారిని ప్రార్థించానని ఎమ్మెల్యే తెలిపారు.



డైరెక్టర్‌కు శుభాకాంక్షలు

నవతెలంగాణ-ఓయూ

ఓయూ ఎస్సీ ఎస్టీ సెల్ డైరెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన ప్రొ. డైసీని సోమవారం ఎమ్మార్పీఎస్, ఎంఎస్ఎఫ్ నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రొ. డైసీ అద్భుతమైన పరిపాలన నైపుణ్యం కలిగిన ప్రొఫెసర్ అని, విద్యార్థులకు నిత్యం అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారం కోసం ఎంతో చొరవ తీసుకొని పనిచేసే చిత్తశుద్ధి కలిగిన వ్యక్తి అని వారు హర్షం వ్యక్తం చేశారు. ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోవిందు నరేష్ మాదిగ, ఎమ్మార్పీఎస్ నేతలు బొర్ర బిక్షపతి మాదిగ, ఎంఎస్ఎఫ్ చిప్పలపల్లి సోమశేఖర్ మాదిగ, కొమ్ము శేఖర్ మాదిగ, డాక్టర్ పల్లేర్ల సుధాకర్ మాదిగ, రాష్ట్ర కార్యదర్శి బైరపోగు శివకుమార్ మాదిగ, రాష్ట్ర నాయకులు ఏదేల్లి అజయ్ మాదిగ పాల్గొన్నారు.

ఆయమ్మలకు రెండు నెలల వేతనాలు వెంటనే ఇవ్వాలి

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎం వెంకటేష్



నవతెలంగాణ- జూబ్లీహిల్స్.

యూసఫ్‌గూడ శిశు విహార్ లో పనిచేయు ఆయమ్మలకు, బకాయి ఉన్న రెండ నెలల వేతనాలు వెంటనే ఇవ్వాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎం వెంకటేష్ డిమాండ్ చేశారు. సోమవారం సీఐటీయూ ఆధ్వర్యంలో కార్మికులతో కలిసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "ఆయమ్మలకు అక్టోబర్, నవంబర్ రెండు నెలల వేతనాలు ఇప్పటివరకు ఇవ్వలేదు. ఇచ్చే వేతనాలు కూడా చాలా తక్కువ. అది కూడా నెల నెల ఇవ్వడం లేదు. ఆయమ్మల కుటుంబాలు పస్తులు ఉంటున్నారు. ఇంటి కిరాయిలు, పిల్లల స్కూలు ఫీజులు కట్టలేక పోతున్నారు. దాని వలన ఇంటి యజమానులు ఇల్లు ఖాళీ చేయాలని ఒత్తిడి చేస్తున్నారు. వేతనాలు సమయానికి రాక ఆయమ్మలు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారు. మానసికంగా ఆందోళన చెందుతున్నారు. అనారోగ్యానికి గురవుతున్నారు. దీని ప్రభావం కొన్ని సందర్భాలలో వీరి పని మీద కూడా పడుతున్నది. కావున బకాయి ఉన్న వేతనాలు వెంటనే ఇవ్వాలని కోరుతున్నాము. చట్ట ప్రకారం కాంట్రాక్ట్ కార్మికులకు ప్రతి నెలా 7వ తేదీ లోపు వేతనాలు ఇవ్వాలి. ప్రతినెలా పే స్లిప్పులు ఇవ్వాలి" అని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జూబ్లీహిల్స్ జోన్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆర్ అశోక్ ,ప్రజా సంఘాల నాయకులు సాయి శేషగిరిరావు, యూనియన్ నాయకులు శ్యామల, సుశీల, కవిత, ఆయమ్మలు పాల్గొన్నారు.

ఫిబ్రవరి 2న మాదిగ విద్యార్థి యువగర్జన



- డాక్టర్ పిడమర్తి రవి...

నవతెలంగాణ - బంజారా హిల్స్...

మాదిగలకు 12 శాతం రిజర్వేషన్ కల్పించాలని జిల్లాల వారీగా వర్గీకరణ చేయాలని ప్రధాన డిమాండ్‌తో 2025 ఫిబ్రవరి 2న మాదిగ విద్యార్థి యువగర్జన బహిరంగ సభ నిర్వహిస్తున్నామని ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మెన్ మాదిగ జేఏసీ వ్యవస్థాపకులు డాక్టర్ పిడమర్తి రవి ప్రకటించారు.సోమవారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ప్రజా సంఘాల జేఏసీ చైర్మెన్ గజ్జలకాంతంతో కలిసి మాట్లాడారు. ఓయూలో 10 విద్యార్థి సంఘాలు, 17 ప్రజా సంఘాల ఆధ్వర్యంలో విద్యార్థి యువ గర్జన బహిరంగ సభ నిర్వహిస్తున్నామని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంట నడుస్తాం.. 12 శాతం సాధిస్తాం అనే ప్రధాన డిమాండ్‌తో ఈ బహిరంగ సభ ఉంటుందన్నారు. రాష్ట్రంలో మాదిగలకు వారి జనాభా దామాషా ప్రకారం జిల్లాల వారిగా వర్గీకరణ చేయాలని అన్నారు. రాష్ట్రంలో మాదిగ విద్యార్థులు యువకులు మేధావులు ఈ సభకు తరలిరావాలని పిలుపునిచ్చారు. గజ్జలకాంతం మాట్లాడుతూ... విద్యార్థి యువగర్జన సభను చేసేందుకు ప్రజాప్రతినిధులు శాసనసభ్యులు కషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఒక్కల గడ్డ చంద్రశేఖర్, మాదిగ నవనిర్మాణ సమితి రాష్ట్ర అధ్యక్షులు పాల్వాయి నాగేష్, నేషనల్ దళిత సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బుదాల బాబురావు, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు బొమ్మెర స్టాలిన్, తెలంగాణ దళిత దండు రాష్ట్ర అధ్యక్షులు బచ్చలకూర బాలరాజ్, మాదిగ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గడ్డ యాదయ్య, ఎమ్మార్పీఎస్ తెలంగాణ అధ్యక్షులు నంద్రు నరసింహ, బహుజన స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర కన్వీనర్ బోరెల్లి సురేష్, మిట్ట యాదన్న, గడ్డమీది గోపాల్,మహా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు ముత్యపాగా నర్సింగారావు తదితరులు పాల్గొన్నారు.

ఓయూ అభివృద్ధికి పూర్వ విద్యార్థులు కలసి రావాలి

- ఓయూ వీసీ ప్రొ. కుమార్
- ఓయూ టెక్నాలజీ కళాశాలలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం



నవతెలంగాణ-ఓయూ

ఓయూ అభివృద్ధికి పూర్వ విద్యార్థులు కలసి రావాలని వీసీ ప్రొ. కుమార్ అన్నారు. ఓయూ కాలేజ్ ఆఫ్ టెక్నాలజీ అలుమిని అసోసియేషన్ మీట్ -2024 ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఓయూ వీసీ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో ఓయూసీటీ అలుమిని అసోసియేషన్ ప్రెసిడెంట్ రాజ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ ఓయూ కాలేజ్ ఆఫ్ టెక్నాలజీలో ఎనిమిదేండ్లుగా చేసిన అభివద్ధి కార్యక్రమాలను వివరించారు. సెక్రటరీ సిపి రాములు మాట్లాడుతూ. గత సంవత్సరం నిర్వహించిన పలు అభివద్ధి కార్యక్రమాల రిపోర్టును వినిపించారు. టెక్నాలజీ కళాశాల ప్రిన్సిపాల్ వి.రమేష్ కుమార్ మాట్లాడుతూ. కళాశాల ప్రస్థానాన్ని వివరించారు.

ఓయూ వీసీ మాట్లాడుతూ. 107 ఏండ్ల చారిత్రక ఓయూ దేశంలోని ఏడో అతి పురాతనమైన విశ్వవిద్యాలయం అన్నారు. ఇందులో 180 ప్రోగ్రామ్స్, 56 డిపార్ట్మెంట్లు, 12 ఫ్యాకల్టీస్, 750 కాలేజీలలో మూడు లక్షల 50 వేల మంది విద్యార్థులు, క్యాంపస్ కాలేజీల్లో 20వేల మంది విద్యార్థులు ఉన్నారన్నారు. ఓయూ వీసీగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ప్రధానంగా నాలుగు అంశాల పైన దష్టి సారించామని తెలిపారు. టీచింగ్, రీసెర్చ్, ఇన్నోవేషన్, ఇన్ఫ్రాస్ట్రక్చర్ పై దష్టి సారించామని తెలిపారు. ప్రతి విద్యా సంస్థకు పూర్వ విద్యార్థులు మూల స్తంభం అన్నారు. ఇటీవల ఐఐటి బాంబే పూర్వ విద్యార్థులు 250 కోట్ల గుప్తదానం చేశారని చెప్పారు. ఓయూలో చదువుకున్న ప్రతి ఒక్క విద్యార్థి పే బ్యాక్ టు సొసైటీ అనే నినాదంతో ఓయూ ఆర్థికంగా లేదా టెక్నికల్ గా వారి సహాయ సహకారాలు అవసరమని తెలిపారు.రాబోయే మూడు సంవత్సరాలు ఓయూలో పలు వినూత్న మార్పులు చేపట్టబోతున్నట్లు ఎన్నో అభివద్ధి కార్యక్రమాలకు బీజం వేయనున్నట్లు తెలిపారు.

విశిష్ట అతిథిగా విచ్చేసిన వైస్ ప్రెసిడెంట్ సచిన్ కులకర్ణి మాట్లాడుతూ. టెక్నాలజీ కళాశాలలో అవివా ప్రోటు సాఫ్ట్‌వేర్‌ను ఇన్‌స్టాల్ చేసినట్టు చెప్పారు. అవివా ప్రోటూ సాఫ్ట్వేర్ను ప్రతి ఒక్క విద్యార్థి నేర్చుకోవాలి అని తెలిపారు. ముఖ్యఅతిథి తెలంగాణ హైకోర్టు జస్టిస్ మాధవి దేవి మాట్లాడుతూ.ఓయూ పూర్వ విద్యార్థిగా గర్వపడుతున్నాను అన్నారు. టెక్నాలజీ కళాశాల అతి పురాతన కాలేజ్ కావడం దాని యొక్క పూర్వ విద్యార్థులు దేశ విదేశాల్లో టెక్నాలజీ కళాశాల గొప్పదనాన్ని విస్తరింప జేయడం చాలా గొప్ప విషయం అన్నారు.ఓయూ అభివద్ధికి పూర్వ విద్యార్థులు సహకరించడం ప్రత్యేకంగా టెక్నాలజీ కళాశాల అల్యూమిని అసోసియేషన్ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు అభినందనీయమని ప్రశంసించారు. విద్యార్థులు వినూత్నంగా ఆలోచించాలని అనేక ఆవిష్కరణలకు బాటలు వేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో వివిధ రంగాలలో రాణించిన పూర్వ విద్యార్థులను సన్మానించారు. బీటెక్ కెమికల్ ఇంజనీరింగ్ నుండి అయినాల వినయ్,సాహితీ అమన్ ఇందుర్ కర్, ఫుడ్ టెక్నాలజీ నుండి గోనే శ్రీయాని,టెక్స్టైల్ టెక్నాలజీ నుండి జడి పూజిత, ఎం .ఫార్మసీ నుండి ప్రశాంత్, సౌమ్యలకు బెస్ట్ స్టూడెంట్ అవార్డులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షుడు ప్రొ. ఎస్ వెంకటేశ్వర్లు, జమ్మూ కాశ్మీర్ సెంట్రల్ యూనివర్సిటీ వీసీ ఆచార్య రవీంద్రనాథ్,ప్రొ. సాయిలు,ప్రొ. ఎస్ .శ్రీను నాయక్,ప్రొ. బి. రాజం ,ఏ. భాస్కర్ రెడ్డి, జి.వి.సేతురామన్,ప్రొ. ఎస్ సీతారామయ్య,ప్రొ. డి.జయ ప్రకాష్,ఆర్. కిరణ్ కుమార్, విద్యా భూషణ్,డాక్టర్ ఎ .కవిత డాక్టర్ వి .పవన్ కుమార్ ,డాక్టర్ వి .భాస్కర్, విద్యా భూషణ్, అమర్ నాథ్ కోటగిరి, డాక్టర్ ఎస్.ఐలయ్య, సైదులు డా.వి.భాస్కర్ కళాశాల అధ్యాపకులు పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

యుద్ధాలను చిన్న చిరునవ్వు ఆపగలదు

- డాక్టర్ కోట నీలిమ



నవతెలంగాణ -బేగంపేట్

ఆరోగ్య, విద్యా శిబిరంలో జాగ్రత్తలు తీసుకోవాలని కాంగ్రెస్ సనత్ నగర్ నియోజకవర్గం ఇన్‌చార్జి కోట నీలిమ అన్నారు. సోమవారం సనత్ నగర్ నియోజకవర్గం లోని ఆరోగ్య, విద్య శిబిరంలో పాల్గొన్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ " నేను కూడా ప్రభుత్వ పాఠశాలలోనే చదువుకున్నాను. పిల్లల విద్యా ప్రమాణాలు మెరుగుపరచడం, పాఠశాలలో శుభ్రత, తాగునీటి సౌకర్యాలు పెంపొందించడం అంటే నాకు ఎంతో ప్రత్యేకమైన భావన. పిల్లల ఆరోగ్యంపై దృష్టి పెట్టడం ఎంతో అవసరం. ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను సమర్థంగా వినియోగించుకుంటే మన చిన్నారులు గొప్ప భవిష్యత్తు సాధిస్తారు" అని అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులకు ఆరోగ్య సదుపాయాలు, శుభ్రత గురించి అవగాహన కల్పించారు. డాక్టర్ హరి పాల్గొన్నారు.

పీజేఆర్ వర్ధంతికి పలువురికి కార్పొరేటర్ ఆహ్వానం

నవతెలంగాణ - బంజారాహిల్స్

ఈ నెల 28 న మాజీ సి.ఎల్. పి నాయకులు కీ.శే. పి. జనార్ధన్ రెడ్డి 17 వ వర్ధంతి ఉదయం 10 గంటలకు నిర్వహించనున్నట్టు ఖైరతాబాద్ డివిజన్ కార్పొరేటర్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పి విజయ రెడ్డి తెలిపారు. సోమవారం కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి దీపా దాస్ మున్షి, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ఐటీ శాఖ మంత్రివర్యులు శ్రీధర్ బాబు, రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, మాజీ ఎంపీలు వి. హనుమంతరావు, అంజన్ కుమార్ యాదవ్, మధు యాష్కి గౌడ్‌లతో పాటు ప్రముఖులను ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల ప్రజలతో పాటు హైదరాబాద్ నగర ప్రజల ప్రజా నాయకుడిగా పేరు సంపాదించుకున్న పి జనార్ధన్ రెడ్డి వర్ధంతికి నగర ప్రజలందరూ ఖైరతాబాద్ పీజేఆర్ కూడలి విగ్రహం వద్ద జరిగే కార్యక్రమానికి హాజరుకావాలని కోరారు.






పేదలను ఆదుకునేందుకు ముందుకు రావాలి



నవతెలంగాణ-బేగంపేట్...

పేదలను ఆదుకునేందుకు ప్రభుత్వాలతో పాటు స్వచ్ఛంద సంస్థలు, సామాజిక కార్యకర్తలు ముందుకు రావాలని ఎంఐఎం ఎమ్మెల్సీ మీర్జా రియాజుల్ హసన్ అన్నారు. ఆదివారం రాత్రి ఎంఐఎం రాంగోపాల్‌పేట్ డివిజన్ అధ్యక్షులు పాపడ్ అశోక్ ఆధ్వర్యంలో మదర్ థెరీసా విగ్రహం వద్ద ఫుట్‌పాత్ వద్ద నివసిస్తున్న వారికి దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరంలో ఎంతో మంది ఫుట్‌పాత్లపై ఉంటూ జీవనం సాగిస్తున్నారని చలికాలంలో చలికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. మానవత్వంతో స్పందించి దుప్పట్లు పంపిణీ చేయడం ఎంతైనా అభినందనీయం అని అన్నారు. తమ పార్టీ కూడా పేద, బడుగు, బలహీన, ముస్లిం మైనార్టీ వర్గాల సంక్షేమం కోసం నిరంతరం పాటుపడుతుందన్నారు. నందికంటి రవి తదితరులు పాల్గొన్నారు.

శ్రీ చైతన్యలో జాతీయ రైతు దినోత్సవం



నవతెలంగాణ-చంపాపేట్

చంపాపేట్ డివిజన్ కర్మన్ ఘాట్ పరిధిలోని శ్రీ చైతన్య పాఠశాలలో సోమవారం జాతీయ రైతు దినోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఉపా ధ్యాయులు రైతులకు ఘన సన్మానం చేసి వారి గొప్పతనం విద్యార్థులకు తెలియ జేశారు. రైతు లేకుంటే మనకు ఆహారం లేదని, అందరం వ్యవసాయాన్ని కాపాడుకోవల్సిన అవసరం ఎంతైన ఉందని, ప్రిన్సిపాల్ ఫణి మాధవి అన్నారు. ఈ సంద ర్భంగా రైతులు వ్యవసాయం గురించి విద్యార్థులకు వివరి ంచారు. ఈ కార్యక్రమంలో ఎ.జి.యం సతీష్, ఆర్.ఐ రవీ ందర్ రెడ్డి, అకాడమిక్ కోఆర్డినేటర్ రఘువంశీ, వైస్ ప్రిన్సిపాల్ సుందర్ సింగ్, డీన్ వెంకట రమణ పాల్గొన్నారు

ప్రజావాణికి 1637 దరఖాస్తులు



- **అత్యధికంగా 1593 డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కోసం దరఖాస్తులు**
- **అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ కదిరివన్ పి**

నవతెలంగాణ-సిటీబ్యూరో

ప్రజలనుండి స్వీకరించిన ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కారించాలని అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ కదిరివన్ పి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి 1637 మంది తమ సమస్యల పరిష్కారం కోసం దరఖాస్తు చేసుకున్నారు. అట్టి అర్జీలను వెంటనే పరిశీలించి సత్వరమే పరిష్కారం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో 1637 దరఖాస్తులు రాగా అత్యధికంగా గృహ నిర్మాణ శాఖకు 1593,పెన్షన్19, జిల్లా విద్యాశాఖ 06, జిల్లా ఇంటర్ మీడియట్ శాఖ 02 అలాగే ఇతరములు 17దరఖాస్తులు అందాయని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ఆర్డీఓలు రామకృష్ణ, జిల్లా అధికారులు జి ఆశన్న,ఆర్ రోహిణి,డాక్టర్ వెంకటి, ఇలియాజ్అహ్మద్,రాజేందర్ ,శ్రీరామ్, రమేష్, సిబ్బంది, అర్జీదారులు తదితరులు పాల్గొన్నారు.



దేశానికి అన్నం పెట్టేవాడే రైతు

- **శ్రీ చైతన్య పాఠశాల ఏజీఎం ఖాసీం అలీ**

నవతెలంగాణ-బడంగ్‌పేట్

దేశానికి రైతే వెన్నెముకనీ, రైతులేనిదే రాజ్యంలేదని శ్రీ చైతన్య పాఠశాల ఏజీఎం ఖాసీం అలీ అన్నారు. సోమవారం బడంగ్‌పేట్‌లోనీ శ్రీ చైతన్య పాఠశాలలో రైతు దినోత్సవం చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల తల్లిదండ్రులలో ఎవరైన రైతుగా ఉంటే వారిని పాఠశాల యాజమాన్యం చైర్మెన్ మల్లెంపాటి శ్రీధర్‌తో కలిసి ఏజీఎం ఖాసీం అలీ పూలమాలలు వేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రైతు దేశానికి వెన్నెముకనీ రైతులేకపోతే రాజ్యం లేదన్నారు. ఎంత కోటీశ్వరులైన ప్రతి ఒక్కరికి అన్నం అవసరమని, దేశంలోని ప్రతి ఒక్కరికి రైతు రాత్రింబవల్లు కష్టపడి పంటలు పండించి అన్నం పెడుతున్నారని తెలిపారు. అందుకోసం రైతు ఎంతో గొప్పవారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ శ్రీవిద్య, కో ఆర్డినేటర్ రమేష్, ప్రధానోపాధ్యాయులు విజయలక్ష్మి, డీన్ మల్లికార్జున్, సీ బ్యాచ్ ఇన్‌చార్జి శ్రీనివాస్, ఏఓ ఉపేందర్, ప్రైమరీలు ఇన్‌చార్జిలు మయూరి, స్వేత, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

తెలుగు సాహిత్యంపై సెమినార్

నవతెలంగాణ-ఓయూ

తెలుగు సాహిత్య అధ్యయన ప్రారంభమే వివిధ శాస్త్రాల నేపథ్యంతో విస్తరించిందని ప్రముఖ విమర్శకులు, ఢిల్లీ విశ్వవిద్యాలయ ప్రొఫెసర్ గంపా వెంకట రామయ్య అన్నారు. ఆర్ట్స్ కళాశాల వేదికగా, తెలుగుశాఖ అధ్యక్షులు ప్రొ. సాగి కమలాకర శర్మ అధ్యక్షతన నిర్వహించిన అతిథి ఉపన్యాస కార్యక్రమానికి ముఖ్య వక్తగా విచ్చేసిన ఆయన తెలుగు సాహిత్య విమర్శ, పరిశోధన రంగాల్లో నూతన కోణాలను వెలికితీసే విధంగా అధ్యయనాలు రావాలన్నారు. గతంలో జరిగిన అధ్యయనాలపై కూడా పునర్మూల్యాంకనం కోణంలో అధ్యయనం చేయాల్సిన ఆవశ్యకతను తెలియజేశారు. వివిధ శాస్త్రాల గురించి తెలియజేస్తూ, వాటిని సాహిత్యానికి ఎలా అన్వయించవచ్చో వివరించి చెప్పారు. ఆత్మీయ అతిథిగా విచ్చేసిన ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొ. సి. కాశీం మాట్లాడుతూ సాహిత్యం, సమాజం పరస్పర ఆధారితాలని అన్నారు. తెలుగు సాహిత్యాన్ని వివిధ శాస్త్రాల నేపథ్యం నుంచి అర్థం చేసుకున్నప్పుడు నూతన అధ్యయన మార్గాలు ఏర్పడతాయని చెప్పారు. సామాజిక శాస్త్రాలను సాహిత్యం సజనాత్మకంగా వ్యాఖ్యానించిన సందర్భాలను విశ్లేషించారు. ఈ కార్యక్రమంలో తెలుగుశాఖ పాఠ్య ప్రణాళిక సంఘం అధ్యక్షులు డా. ఏలే విజయలక్ష్మి, డా. చంద్రయ్య, ఇమ్మిడి మహేందర్ వంటి అధ్యాపకులతో పాటు పరిశోధక విద్యార్థులు, పీజీ విద్యార్థులు పాల్గొన్నారు.

పరిశోధక విద్యార్థుల సబ్మిషన్ గడువును పొడిగించాలి

- **విద్యార్థి సంఘాల నాయకులు, పరిశోధక విద్యార్థులు**



నవతెలంగాణ-ఓయూ

2018 బ్యాచ్ పరిశోధన విద్యార్థుల సబ్మిషన్ గడువు ను ఒక సంవత్సరం కాలం పొడగించాలని ఓయూ రిజిస్ట్రార్, ఓఎస్డి లకు సోమవారం విద్యార్థి సంఘాల నాయకులు, పరిశోధక విద్యార్థులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2018 సంవత్సరంలో జాయిన్ అయిన పీహెచ్.డి విద్యార్థులకు కరోనా లాక్ డౌన్ వల్ల 2020 నుంచి 2022 వరకు రెండు సంవత్సరాల కాలంపాటు పరిశోధన ఆగిపోయిందన్నారు. గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చి మొదటి తరంగా పరిశోధన చేస్తున్న విద్యార్థులకు ఫెల్లోషిప్స్ లేక అనేక ఇబ్బందులను ఎదుర్కోవడం జరిగిందని అనేక ఆర్థిక సమస్యలతో సతమవుతున్న సందర్భంలో యూనివర్సిటీ యంత్రాంగం డెడ్ లైన్‌లు పెట్టడం వల్ల అనేక ఇబ్బందులకు గురై సబ్మిషన్ చేయలేకపోతున్నారని తెలిపారు. పీ.హెచ్డీ పరిశోధనకు తమకు అదనంగా సంవత్సరకాలం పాటు గడువును పొడగించాలనీ, ప్రోగ్రెస్ సెమినార్-2కు, రిసెర్చ్ డిజైన్ సెమినార్ కు కూడా అనుమతి ఇవ్వాలని, ప్రీ పీహెచ్డీ విద్యార్థులు మరోసారి పరీక్ష రాసేందుకు అనుమతి కల్పించాలని కోరారు. 2016-17 బ్యాచ్ పరిశోధకుల సబ్మిషన్‌కు కూడా అనుమతి ఇవ్వాలని కోరారు.రిజిస్ట్రార్,ఓ.ఎస్.డి సానుకూలంగా స్పందించారు. వీసీ దష్టికి తీసుకెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో కొమ్ము శేఖర్ మాదిగ, జంగిలి దర్శన్, వలిగొండ నరసింహ, అరుణ్, కాంతి ప్రణయ్ కుమార్, కాంపాటి వెంకన్న,సామ్రాట్ అజయ్, జన్నపాల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

అమిత్ షాను తక్షణమే భర్తరఫ్ చేయాలి



- **ఓయూ ప్రొఫెసర్ సౌధ నవీన్ డిమాండ్**

నవతెలంగాణ-ఓయూ

అంబేద్కర్‌ను అవమానించేలా పార్లమెం టులో కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ ప్రొఫెసర్ సౌధ నవీన్ ఆధ్వర్యంలో ఓయూ ప్రొఫెసర్లు, రీసెర్చ్ స్కాలర్స్, విద్యార్థులు ఆర్ట్స్ కళాశాల ఆవరణలో సోమవారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రొ. సౌధ నవీన్ మాట్లాడుతూ "బడుగు బలహీన వర్గాల జీవితాలను మార్చిన దేవుడు అంబేద్కర్. మేం అంబేద్కర్ ను తలుచుకుంటే అమిత్ షా కు భయమెందుకు. అంబేద్కర్ పై అమిత్ షా చేసిన వ్యాఖ్యలు ఆర్ఎస్ఎస్ కుట్రలో భాగం గా భావిస్తున్నాం. నేడు భారత సమాజం మొత్తం అంబేద్కర్ గొప్పదనాన్ని కీర్తిస్తుంటే ఆర్ఎస్ఎస్ దాని అనుబంధ రాజకీయ పార్టీ బీజేపీ మాత్రం ఆయన గొప్పదనాన్ని తక్కువ చేసే కుట్రలు, ఆయన రాసిన భారత రాజ్యాంగాన్ని ఎత్తివేసే కుట్రలు, ఆయన కల్పించిన రిజర్వేషన్లు ఎత్తివేసే కుట్రలు చేస్తున్నాయి. ఒక వైపు మోడీ ఛాయ్ వాలా ప్రధాన మంత్రి అయ్యాడంటే కారణం అంబేద్కర్ అంటుంటే, ఆయన మంత్రి వర్గంలోని వ్యక్తి మాత్రం అంబేద్కర్‌ను అవమానించడం సిగ్గు చేటు. అమిత్ షాను మంత్రి వర్గం నుండి తక్షణమే బర్తరఫ్ చేయాలి. పార్లమెంట్ సభ్యత్వాన్ని రద్దు చేయాలి" అని డిమాండు చేశారు.ఈ కార్యక్రమంలో ప్రొ. కొండా నాగేశ్వర్, ప్రొ. మాయాదేవి, ప్రొ. కరుణ సాగర్, ప్రొ. కరుణ రూప్ల, ప్రొ. వనిత బాగ్దే, డా. యుగంధర్, డా. మంచాల లింగస్వామి, డా. రామేశ్వర్, డా. వెంకటేశ్వర్లు, డా. ప్రేమ్, అంసా నాయకులు నామ సైదులు, మంచాల శంకర్ , పాల్గొన్నారు.



'పెండింగ్ ఫీజు బకాయిలు విడుదల చేయాలి'

నవతెలంగాణ-ఓయూ

పెండింగ్ లో ఉన్న ఫీజు బకాయిలు విడుదల చేయాలని కోరుతూ మంత్రి కోమటిరెడ్డిని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ సోమవారం మంత్రుల నివాసంలో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. గత బీఆర్ఎస్ ప్రభుత్వం సకాలంలో విద్యార్థులకు ఫీజు రీయంబర్స్మెంట్ అందించలేకపోవడంతో 4 సంవత్సరాలుగా విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కోర్సులు పూర్తి అయిన విద్యార్థులు సర్టిఫికెట్స్ కోసం వెళితే ఫీజులు మొత్తం చెల్లిస్తేనే ఒరిజినల్ ధ్రువపత్రాలు ఇస్తామని కాలేజీ యాజమాన్యాలు ఖరాఖండిగా చెపుతున్నాయని అన్నారు. విద్యార్థుల భవిష్యత్‌ను దష్టిలో పెట్టుకొని పూర్తి ఫీజులు చెల్లించి విద్యార్థులను ఆదుకోవాలని కోరారు. కాలేజీ యాజమాన్యాలు కూడా పూర్తి ఫీజులు చెల్లిస్తేనే పరీక్షలకు అనుమతి ఇస్తామని హాల్ టికెట్లు ఆపడం సరికాదు. ఈ కార్యక్రమంలో రమేశ్ టిల్లు పాల్గొన్నారు.

రవాణాశాఖ కార్యాలయంలో సెమీ క్రిస్మస్ వేడుకలు



- **పాల్గొన్న జాయింట్ ట్రాన్స్‌పోర్టు కమిషనర్లు**

నవతెలంగాణ-సిటీబ్యూరో

రవాణాశాఖ ఆధ్వర్యంలో సోమవారం ఖైరతాబాద్ ఆర్టీఏ కార్యాలయంలో సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు జాయింట్ ట్రాన్స్‌పోర్టు కమిషనర్లు సి.రమేష్, మమతా ప్రసాద్, చంద్రశేఖర్ గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరై.. కేక్ కట్ చేసి ఉద్యోగులకు, సిబ్బందికి క్రీస్తు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రేయర్ మీటింగ్‌లో పాస్టర్ విన్సెంట్ క్రీస్తు జన్మదిన సందేశమిచ్చారు. ప్రజలందరూ సోదరభావంతో మెలగాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం జేటీసీ రమేష్ మాట్లాడుతూ క్రిస్మస్ చాలా ప్రత్యేకమైం దని, చల్లని, ఆహ్లాదకర వాతావరణంలో నిర్వహించుకునే పండుగని చెప్పారు. క్రీస్తు బోధనలనుసారం అందరూ జీవించాలని ఆయన కోరారు. జేటీసీ మమతా ప్రసాద్ మాట్లాడుతూ క్రీస్తు బోధనలు, సందేశం యావత్ ప్రపంచానికి ఆదర్శప్రాయమని, లోక రక్షకుడైన ప్రభువు కరుణ మనందరిపై ఉండాలని ఆమె ఆకాంక్షించారు. జేటీసీ చంద్రశేఖర్ గౌడ్ మాట్లాడుతూ క్రిస్టియానిటీ.. కరుణ, ప్రేమ, సేవకు ప్రతీక అని చెప్పారు. తోటివారిని ప్రేమించాలనే క్రీస్తు సందేశం యావత్ ప్రపంచానికే ఆదర్శమని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీవోలు పురుషోత్తం రెడ్డి, సీపీ వెంకటేశ్వర్ రావు, కిష్టయ్య యర్రి స్వామి, ఏవోలు హనుమంతేశ్వర్ రావు, శ్రీనివాస్ రావు, యాదమ్మ, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.



అయ్యప్ప మండల పూజ, ఊరేగింపునకు ఏర్పాట్లు చేయాలి

- **అధికారులకు ఎమ్మెల్యే పద్మారావుగౌడ్ ఆదేశాలు**

నవతెలంగాణ-ఓయూ

మెట్టుగూడ లోని చరిత్రాత్మకమైన అయ్యప్ప స్వామి దేవాలయం ఆధ్వర్యంలో ఈ నెల 26న నిర్వహించే మండల పూజ, శోభా యాత్ర ఊరేగింపు కార్యక్రమానికి పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని ఎమ్మెల్యే పద్మారావుగౌడ్ అధికారులను ఆదేశించారు. మెట్టుగూడ డివిజన్ కార్పొరేటర్ రాసురి సునీత, అయ్యప్ప దేవాలయం కమిటీ ప్రతినిధులతో సోమవారం సికింద్రాబాద్ లోని తన నివాసంలో సమావేశం నిర్వహించారు. అయ్యప్ప దేవాలయం నిర్వహించే శోభా యాత్రకు ముఖ్య అతిథిగా ఎమ్మెల్యేను ఆహ్వానించిన ఆలయం ప్రతినిధులు శోభా యాత్ర సాఫీగా జరిగేలా తగిన ఏర్పాట్లు జరపాలని విజ్ఞప్తి చేశారు.

వెంటనే ఆయన టెలిఫోన్ ద్వారా ఏ.సీ.పీ.తో సహా ఉన్నతాధికారులను సంప్రదించి తగిన బందోబస్తు ఏర్పాటు చేయాలని, మహిళా సిబ్బందిని బందో బస్తుకు వినియోగించాలని సూచించారు. జీ.హెచ్.ఎం.సీ. వంటి అన్ని విభాగాల స్థానిక అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించాలని కార్పొరేటర్‌కు సూచించారు.

IN THE COURT OF THE CHAIRMAN: MOTOR ACCIDENTS CLAIMS TRIBUNAL (HON'BLE IV ADDITIONAL DISTRICT JUDGE CUM WOMENS COURT) AT NALGONDA
O.P.NO. 7 OF 2022

Between:
Subedari Vijayalaxmi and Others .....*Claimants*
AND
Bachalakuri Pavan Kumar and Others .....*Respondents*

NOTICE To Respondent No.1 and 4
To
1. Bachalakuri Pavankumar S/o Sudhakar, Age: Major, Occ: Owner of Maruthi Zen VXI bearing no. AP 29 BA 5973, R/o H.no. 30-193, Shafinagar, Shafil nagar, Malkajigiri, Hyderabad **(Respondent no.1)**
2. Liberty Videocon General Insurance company Ltd. 101, 1st Floor, 6-3-1093 / 101, VV Vintage Boulevard, Raj Bhavan Road, Somajiguda, Hyderabad, Telangana-500082 **(Respondent no.4)**

Take notice that the petitioner filed above M.V.O.P against Respondent no.1 and 4 and the case is posted to dt. 03.01.2025 for your appearance. You should appear before the Hon'ble Court personally or through your Advocate. If you fail to appear on the above said date by 10:30 A.M. Respondent no.1 and 4 will be set exparte and decided the case in your absence

//BY ORDER OF THE COURT //
P.SHYAM SUNDER,
ADVOCATE
H.NO: 6-7-54, SHIVAJI NAGAR
NALGONDA

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS:: GUNTUR
Dispute No.67/2023

Between:
M/s.Margadarsi Chit Fund Pvt.Ltd., Market Centre, Guntur. ....Disputant
And
Mr.P.Chandra Sekhara Reddy and Others ...Opponents

To
OPP. NO.2: MR.PEDDI REDDY ESWARA REDDY, S/O. P.NARAYANA REDDY, F.NO.102, H.NO.1.182, PERFECT TOWERS, BLOCK.A, MIYAPUR, HYDERABAD-500 050

Please take notice that the above dispute is filed against Opponent No.for Recovery of Rs.10,04, 962/- (Rupees Ten Lakhs Four Thousand Nine Hundered and Sixty Two Only) and the same is posted to Dt.28-01-2025 for the appearance of you before the Deputy Registrar of Chits O/o District Registrar, Guntur at 10:30 a.m. If you fail to attend the office of Deputy Registrar of Chits on that day the matter will be heard and decided exparte basis on the material available.

(By order of the Deputy Registrar of Chits)
Foreman / Branch Senior Manager, Margadarsi Chit Fund Pvt, Ltd., Market Centre, Guntur.

IN THE COURT OF THE HON'BLE II ADDITIONAL. JUNIOR CIVIL JUDGE -CUM-VI ADDITIONAL. JUDICIAL MAGISTRATE OF FIRST CLASS MEDCHAL - MALKAJGIRI DISTRICT:: AT :: LB NAGAR
O.S.No. 716 OF 2024

Between:
Savalla Rekha & another ..... Plaintiffs
And
The Tahsildar,
Medipally Mandal & All Concerned ....Defendants

To,
ALL CONCERNED
Please take notice that the above named Plaintiffs filed the above plaint against the Defendants stating that the Plaintiffs are the only legal heirs of Late Sri Savalla Ramachandraiah and they are praying the Hon'ble court to declare them as Legal Heirs and pass decree in their favour. If anybody are having any objection or claims to declare the Plaintiffs as legal heirs, they shall appear before the **HON'BLE II ADDITIONAL. JUNIOR CIVIL JUDGE-CUM-VI ADDITIONAL. JUDICIAL MAGISTRATE OF FIRST CLASS, MEDCHAL MALKAJGIRI DISTRICT:: AT :: LB NAGAR** on 06-01-2025 at 10.30 AM along with relevant documents. Otherwise the above matter will be decided according to law. Hence this notice.

//By Order of the Hon'ble Court//
Sd/- **M/S. SV LAW FIRM,**
Rep. by Swamy Venkatesh,
Advocate & Associates,
O/o. Flat No.703, 6th Floor, Vasavi MPM Grand, Ameerpet, Hyderabad-500016
Cell No.9666359180, 8121846033

IN THE COURT OF THE HON'BLE IIL JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT: AT: HYDERABAD
O.S.NO.814 OF 2023

BETWEEN:
M/s.State Bank of India, Having its Regional Office at, Hyderabad and one of its Branch is situated at Khairathabad, Represented by its Authorized Officer, ...PLAINTIFF
AND
Mr.Banka Upender Rao, S/o. Narsaiah, aged about 47 years, Occ: Govt. Employee, R/o. H.No. 3-9-17, Guttala Bazar, Khammam, Khammam - 507 002. ...DEFENDANT

Please take notice that the Petitioner/Plaintiff has filed Money Recovery Suit Proceeding before THE COURT OF THE III JUNIOR CIVIL JUDGE: CITY CIVIL COURTS: AT Hyderabad vide O.S.No.814 of 2023 against the respondent. The Respondent is Mr. Banka Upender Rao, S/o. Narsaiah, Now the matter stand posted on 26-12 2024 at 10:30 a.m for your appearance either in person or through advocate. failing which matter would be decided as per Law.

(BY ORDER OF THE COURT)
AKELLA SUBBA LAKSHMI,
Advocates
Flat No.202
A.N Mishra Apartment,
Street No.14 Himayath Nagar,
Hyderabad-500029.

గౌరవ నీయులైనా ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ & సెషన్స్ జడ్జి వికారాబాద్ జిల్లా
I.A.NO. OF 2024
IN
I.A.NO.712 OF 2024
IN
A.S.S.R NO.2020 OF 2024

శ్రీ శ్రీనివాస్ ...వాది
మరియు
శ్రీ.S.సూర్య నారాయణ మరియు ఇతరులు ......ప్రతివాదులు

1. శ్రీ. S. నాగేశ్వర రావు తండ్రి: Late చంద్రకళ, వయసు: 40, వృత్తి: వ్యాపారము, నివాసము: ఇంటి నెంబర్: 14-33, గాజుల రామారం రోడ్, కుత్బుల్లాపూర్ మండలము, మేడ్చల్ జిల్లా, తెలంగాణ రాష్ట్రం. (ప్రతివాది నేంబర్ : 11).
2. శ్రీ.S. శ్యామ్ రావు తండ్రి: Late చంద్రకళ, వయసు:40, వృత్తి: వ్యాపారము, నివాసము: ఇంటి నెంబర్: 14-33, గాజుల రామారం రోడ్, కుత్బుల్లాపూర్ మండలము, మేడ్చల్ జిల్లా, తెలంగాణ రాష్ట్రం. (ప్రతివాది నేంబర్ : 12).

పైన తెలిపిన వాది గౌరవనియ ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ & సెషన్స్ జడ్జి వికారాబాద్ కోర్టులో ప్రతివాదులు శ్రీ. S.సూర్య నారాయణ మరియు ఇతరులు పైన Appeal వేసియున్నారు. ఇట్టి Appeal లో శ్రీ. S. నాగేశ్వరరావు ప్రతివాది నెంబర్:11, శ్రీ.S.శ్యామ్ రావు ప్రతివాది నెంబర్:12, పై A.S.S.R NO. 2020 OF 2024లో చేర్చియున్నారు. పై కేసును గౌరవనీయ కోర్టువారు తమరి హాజరుకై 03-01-2025 నాటికి మార్చినారు కావున తమరు 03-01-2025 నాడు ఉదయం 10:30 గంటలకు గౌరవనీయ కోర్టుయందు స్వయముగా లేదా న్యాయవాది ద్వారా హాజరు కాగలరు లేదా కోర్టువారు ఏకపక్ష నిర్ణయము గైకొందురు.

//కోర్టు ఆదేశానుసారము ఈ ప్రకటన జారీ చేయడమైనది//
శ్రీ పి.సంపూర్ణ ఆనంద్
అడ్వకేట్,
H.No.4-2-879/10/1,
నియర్ గౌతమి జూనియర్ కాలేజీ,
వికారాబాద్ మున్సిపాలిటీ & టౌన్,
వికారాబాద్
జిల్లా ఫోన్ No. 9440356499

IN THE COURT OF THE IInd ADDL CHIEF JUDGE CITY CIVIL COURTS, AT: HYDERABAD
I.A.No.3556/2024
In
I.A No. 224/2019
In
O.S No. 530/2009

Between:
N.Mahender & Ors., ...Petitioners/Plaintiffs
AND
Smt.Lalitha @ Lalithabai & Ors., ...Respondents/Defendants

Notice to Show Cause in I.A No. 3558/ 2024 to 13th, 15th, 16th, 31st, 32nd and 33rd Respondents/ Proposed Defendants

1.N.Sulochana Bai W/o Late N.Laxmi Narayana, Aged.75 Yrs, R/o H.No.9-1-34/15/44, Prashanti Nagar Colony, Lungerhouse, Hyderabad, Occ.household. -R13
2.Phoolmati Bai S/o Mohan Singh, Aged. 43 Yrs, R/o H.No. 14-11- 454, Machipuram, Hyderabad, Occ. household.- R15
3.Sunitha Bai W/o Mohan Singh, Aged.43 Yrs, R/o H.No.14-11-454 Machlipura, Hyderabad, Occ.household -R16
4.C.Shanta Bai W/o Late C.Yadgiri, Aged. Major, Occ. household. -R31
5.C.Dhanraj S/o Late C.Yadagiri, Aged. Major, Occ. service. -R32
6.C.Balraj S/o Late C.Yadagiri, Aged. Major, Occ. Service. -R33
(All R/o H.No.21-6-652, Cherlapura, Ghansi Bazaar, Hyd)
...Respondents/Proposed Defendants

The 13th, 15th, 16th, 31st, 32nd and 33rd Respondents/Proposed Defendants in I.A No.3558 2024 may please take notice that I.A No. 3558/ 2024 in O.S No.530/2009 stands posted to 21.01.2025 at 10.30 A.M on the file of the Hon'ble IInd Additional Chief Judge, City Civil Courts, Hyderabad for appearance in person or, through pleader duly instructed your failing which the matter shall proceed Exparte.

//By Order of Court//
M/s.Rakesh Sanghi
Advocates
C-308, 3rd Floor, Upasana,
4-1-970, Ahuja Estate, Abids,
HYDERABAD-1

IN THE COURT OF CHIEF JUDGE, CITY CIVIL COURT AT: HYDERABAD
I.A.No.5537 of 2024
In
P.L.C.No.91 of 2017

Between:
H.Nirmala & 2 others ...Petitioners
And
G.Prabhakar Rao & 5 others ...Respondents

1.G.Deepika, D/o.late G.Narendra Babu, 1-1-230/16/F, Viveknagar, Chikkadpally, Hyd-20
2.Smt.Revathi, D/o.late G.Madhusudan Rao,1-1-230/16/G, Viveknagar, Chikkadpally, Hyd-20
3.Sri.G.Sandeep, S/o.late G.Madhusudan Rao,1-1-230/16/G, Viveknagar, Chikkadpally, Hyd-20
4.Smt.Pallavi, D/o.late G.Madhusudan Rao,1-1-230/16/G, Viveknagar, Chikkadpally, Hyd-20
...Respondents No.2,4,5 & 6

Please take notice that the above petitioners have filed the petition for final decree for partition of the petition schedule property i.e. House bearing M.C.H.No.1-1-230/12 admeasuring 432 Sq.yds on Plot No.7, situated at Chikkadpally, Hyderabad into five shares in metes and bounds as per the orders in PLC No.91 of 2017. The above case is posted for your appearance on 03-01-2025 at 10:30 am in person or through an advocate. If you fail to attend before the Hon'ble court on the above said date and time the matter will be decided according to law.

//BY ORDER OF THE COURT//
T.Bhagya Raju,
Advocate
Flat no.402, Nirmal Ratna
Apts. R.R.District-50,
M.No.9440411241

IN THE COURT OF THE HON'BLE III ADDL. DISTRICT JUDGE: RANGA REDDY DISTRICT, AT: L.B.NAGAR
I.A.NO.443 OF 2020
IN
O.S.NO. 282 OF 2020

Between:
Smt.Baddam Bujjamma & others
And
...Petitioners/Plaintiffs
Baddam Raj Shekar Reddy & others ...Respondents/Defendants

To
(R-4) Baddam Rajender Reddy, S/o.Late.Chenna Reddy, Aged about 49yrs, Occupation: Service, R/o.Flat NO.203, Phase-1, Sri Krishna Gayatri Towers, Indraprastha Colony, Saidabad, Hyderabad.
(R-6)Smt.B.Sabitha, W/o.Malla Reddy, Aged about 46 years, Occupation: Housewife, R/o. H.No.7-60/30, Risala Bazar, Bollaram, Malkajgiri Mandal, Ranga Reddy District.

That the petitioners have filed the above suit against you and others for partition and separate possession in respect of the suit schedule property. Wherein the above I.A.No.443 of 2020 was filed for granting ad-interim injunction order by restraining you and other respondents from allenating the suit schedule property to the third parties pending disposal of the main suit and now the above I.A is posted on 28-01-2025 for your appearance. Hence, you are hereby required to appear before the said Court on 28-01-2025 at 10:30 AM either personally or through an Advocate, otherwise the matter will be decided exparte.

SUIT SCHEDULE PROPERTY
All that agricultural lands in Sy.No. 1, adm. Ac.5-29 gts, Sy No.2 adm. Ac.1-06 Gts, Sy No.4 adm. Ac.0-04 gts, Sy No.8 adm. Ac.1-20 gts, Sy No.9 adm. Ac.1-14 gts, Sy No. 10 adm. Ac.2-08 gts. Sy No.11 adm. Ac.2-02 gts, Sy No.12 adm. Ac.1-09 gts, Sy No.13 adm. Ac.2-00 Gts, Sy No.14 adm. Ac.1-23 gts, Sy No.15 adm. Ac. 4-08 gts, Sy No.24 adm. Ac.3-17 gts, Sy No. 26 adm. Ac.1-25 gts, Sy No.27 adm.Ac.0-15 gts, Sy No.197 adm. Ac.0-09 gts, Sy No.256/A adm. Ac. 0-33 gts, Sy No.271 adm. Ac.2-05 gts, Sy No.274 adm. Ac.2-04 gts, Sy No.281 adm. Ac.1-37 gts, Sy No.286 adm. Ac.0-35 gts, total admeasuring Ac.36-23 guntas, situated MUCHINTAL VILLAGE, Shamshabad Mandal, Ranga Reddy District, bounded by:- NORTH: Land of B.Narsimlu & others. SOUTH:Road leads to Muchintal to Palmakul. EAST: Village Gramakantam.WEST: Land of My Homes (P) Ltd.

//BY ORDER OF THE COURT//
M/S.G.SUDHAKAR REDDY
Advocate
Plot No.131, Sai Ram Nagar Colony, Champapet, Hyderabad,
Ph. 9848470673
Counsel for the Petitioners.

IN THE COURT OF THE HON'BLE PRL. SENIOR CIVIL JUDGE : AT BHONGIR
O.S.NO. 223 OF 2019

BETWEEN:
Kethidi Komal Reddy .....*plaintiff*
AND
Sanga Mithra Properties Management Services and Others .....*Defendants*

NOTICE
1. Sanga Mithra Properties Management services, Registered office at H.No.1-1-29/3/F, Road No.1, Commercial Tax Colony, Mohan Nagar, Kothapet, Hyderabad.
2. Dr.Y.Srinivas S/o.Y.Saidulu, Aged about 53 years, Occupation: Doctor R/o. Flat Nos. 302 & 304 Raja Ram Rice Mills Apartment, Nandipadu Road, Miryalguda, Nalgonda District.
3. L.Jayaraj S/o. Devadas, Aged about 49 years, Occupation: Business R/o. H.No.1-1-29/3/F, Road No.1, Commercial Tax Colony, Mohan Nagar, Kothapet, Hyderabad..
Defendant No. 1 to 3

Please take notice that the above named plaintiff filed the above suit for Cancellation of Sale deed against the above named defendants No. 1 to 3 and the above said case is posted to 2-01-2025 for appearance defendant No. 1 to 3. In spite of this notice if you the above named defendant 1 to 3 fails to appear before the above said court on 02-01-2025 at 10:30 Am either in person or through an advocate you will be set ex-parte and the Hon'ble Court will be passed appropriate Orders

//BY ORDER OF THE COURT//
Sd/- **Ch. Narendra Prasad**
P. Sreedhar
Advocates Bhongir
Cell No. 9247121003

IN THE COURT OF THE HON'BLE II ADDITIONAL JUNIOR CIVIL JUDGE, MEDCHAL MALKAJGIRI DISTRICT AT: L.B.NAGAR
O.S.NO. 2324 OF 2022

Between:-
Smt.Relangi Sirisha ...Plaintiff
AND
Sri.B.Pradeip Rao and another ...Defendants

To.2
1).Sri.Pradeip Rao, S/o.Sri.Vidya Sagar Rao Aged about 59 years, Occ: Business, R/o.Plot No.23, Arul Colony, Kapra, Hyderabad, Telangana State.
2)Sri.Shiv Raj, S/o.Ismail Aged about 70 yrs, Occ: Retired Employee, R/o.H.No.406/2, North Lalaguda, Secunderabad, Telangana State.

Whereas the above named plaintiff has instituted the present suit against you for cancellation of Registered Sale Deed bearing registered document Nos. 3299 of 2004, dated 05.03.2004 and permanent injunction. The said case is posted to 24.01.2025. the notices sent by the Hon'ble court returned unserved. Therefore the Hon'ble court ordered notice by way of publication. Hence you are hereby called upon to appear before this court in person or through an advocate on 24.01. 2025 at 10.30 A.M. otherwise the suit will be heard and determined in your absence. (The Present notice is being published as substituted service as per the Hon'ble court order dated 23.12.2024 in O.S.No. 2324 of 2022)

//By the order of the court//
K.MANYAM KONDA
ADVOCATE
KV & B LAW PARTNERS #6-3-1099/14 & 15, Flat No. 301, 3rd Floor, Lake Melody Apartment, Lane Next to park Hotel, Raj Bhavan Road, Somajiguda, Hyderabad- 500 082. 1

IN THE COURT OF THE HON'BLE III ADDL. DISTRICT JUDGE: RANGA REDDY DISTRICT, AT: L.B.NAGAR
O.S.NO.282 OF 2020

Between:
Smt.Baddam Bujjamma & others ...Plaintiffs
And
Baddam Raj Shekar Reddy & others ...Defendants

To
(D-6)Smt.B.Sabitha, W/o. Malla Reddy, Aged about 46 years, Occupation: Housewife, R/o. H.No.7-60/30, Risala Bazar, Bollaram, Malkajgiri Mandal, Ranga Reddy District.

That the plaintiffs have filed the above suit against you and others for partition and separate possession in respect of the suit schedule property and the above suit is posted on 28-01-2025 for your appearance. Hence, you are hereby required to appear before the said Court on 28-01-2025 at 10:30 AM either personally or through an Advocate, otherwise the matter will be decided exparte.

SUIT SCHEDULE PROPERTY
All that agricultural lands in Sy No. 1, adm.Ac.5-29 gts, Sy No.2 adm. Ac.1-06 Gts, Sy No.4 adm. Ac.0-04 gts, Sy No.8 adm. Ac.1-20 gts, Sy No.9 adm. Ac.1-14 gts, Sy No. 11 adm. Ac.2-08 gts, Sy No.11 adm. Ac. 2-02 gts, Sy No. 12 adm. Ac.1-09 gts. Sy No.13 adm. Ac.2-00 Gts, Sy No.14 adm. Ac.1-23 gts, Sy No.15 adm. Ac.4-08 gts, Sy No.24 adm. Ac.3-17 gts, Sy No.26 adm. Ac.1-25 gts, Sy No.27 adm. Ac.0-15 gts. Sy No.197 adm. Ac. 0-09 gts, Sy No.256/A adm. Ac.0-33 gts, Sy No.271 adm. Ac.2-05 gts, Sy No.274 adm. Ac.2-04 gts, Sy No.281 adm. Ac.1-37 gts, Sy No.286 adm. Ac.0-35 gts, total admeasuring Ac.36-23 guntas, situated MUCHINTAL VILLAGE, Shamshabad Mandal, Ranga Reddy District, bounded by:- NORTH: Land of B.Narsimlu & others. SOUTH: Road leads to Muchintal to Palmakul. EAST: Village Gramakantam. WEST: Land of My Homes (P) Ltd.

//BY ORDER OF THE COURT//
M/S.G.SUDHAKAR REDDY
Advocate
Plot No.131, Sai Ram Nagar Colony, Champapet, Hyderabad,
Ph. 9848470673
Counsel for the Petitioners.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హైదరాబాద్
మంగళవారం డిసెంబర్ 24, 2024 www.navatelangana.com

'రేవతి కుటుంబానికి అండగా వైశ్య సమాజం'



నవతెలంగాణ-హిమాయత్ నగర్

సంధ్య థియేటర్ ఘటనలో మృతి చెందిన రేవతి కుటుంబానికి వైశ్య సమాజం అండగా ఉంటుం దని వీబీజీ ఫౌండర్ మడిపడిగె రాజు అన్నారు. వీబీజీ ఫౌం డేషన్ ఆధ్వర్యంలో ప్రతినిధులు సోమవారం రేవతి భర్త భాస్కర్‌ను కలిసి తమకు తోచిన విధంగా ఆర్థిక సహా యాన్ని అందజేసి ఆ కుటుంబానికి భరోసా కల్పిం చారు. వైశ్యులకు ఎక్కడ ఏ ఆపద ఉన్న తాము అండగా ఉంటామని సిల్వెల్ అధినేత బండారు సుబ్బారావు తెలిపారు. కాశీ, ఇమ్మడి రమేష్, రామ సత్యనారాయణ, అలపాటి శ్రీకర్, పబ్బతి రవి, కొల్లిపర రవి, నరేష్, డాక్టర్ శ్రీకాంత్, చికోటి దయాకర్ తదితరులు రేవతి కుటుంబానికి సహకరించిన వారిలో ఉన్నారు. రేవతి కుటుంబానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ఆయన ధన్యవాదాలు తెలిపారు.

ప్రభుత్వ జిల్లా ఆస్పత్రికి మిషన్లు వితరణ



నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

కింగ్ కోఠి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి సహాయతా ట్రస్టు ప్రతినిధులు సోమ వారం ఆస్పత్రి మెడికల్ సూపరింటెం డెంట్ డాక్టర్ రాజేంద్రనాథ్, ఆర్ఎంఓ డాక్టర్ సాధన, గైనిక్ హెచ్ఓడి సూర్యశ్రీ లకు రోగుల సహాయార్థం పీటల్ హృదయ స్పందనలను పరిశీలించే డాక్టర్ మిషన్స్ 3, టీ ఫ్లాస్క్, దుప్పట్లు అందజే శారు. గతంలో కరోనా సమయంలో మాస్కులు, భోజనం వంటివి అందించినట్లు చెప్పారు. ప్రతి సంవత్సరం వేసవిలో రోగుల సహాయార్థం మజ్జిగను పంపిణీ చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు రంజన్ బెన్, దినేష్ సురాన, సునీత, గీతా బెన్, గీతాసురాన, దిలీప్ బాయ్, వైద్యులు డాక్టర్ మాధవి, డాక్టర్ సరిత, డాక్టర్ మమత, ఉద్యోగులు తదితరులున్నారు.

తెలంగాణ జానపద అకాడమీ ఏర్పాటు చేయాలి

- తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్ర, రాష్ట్ర అధ్యక్షుడు భూపతి వెంకటేశ్వర్లు
- రౌండ్ టేబుల్ తీర్మానం



నవతెలంగాణ-ముషీరాబాద్

తెలంగాణలో భాషా సాంస్కృతిక శాఖ నుండి జాన పద కళాకారులను వేరుచేసి ప్రత్యేకంగా తెలంగాణ జానపద అకాడమీ తక్షణమే ఏర్పాటు చేయాలని జానపద కళాకారుల సంక్షేమం కోసం రూ.1000 కోట్లు కేటాయిం చాలని తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్ర, రాష్ట్ర అధ్య క్షుడు భూపతి వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. సోమవారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో రౌండ్ టేబుల్ సమావే శాన్ని నిర్వహించారు. ఈసమావేశంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సాంస్కృతిక విధానం బడ్జెట్ కేటాయింపులు అమలుపై అనేకమంది మాట్లాడారు. భాషా సాంస్కృతిక శాఖ తెలంగాణ నుండి జానపద కళాకారులకు గత పదకొండు సంవత్సరాలుగా ఏమీ ఒరిగింది లేదని, కనీసం గుర్తింపు కార్డులు, వృద్ధాప్య పెన్షన్లు కూడా అందలేదని, జానపద కళాకారులకు వృత్తి, ఉపాధి పోయి ఆకలి చావుల కు ఆత్మహత్యలకు దగ్గరవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్ర,రాష్ట్ర అధ్యక్షుడు భూపతి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రూ.45 లక్షల కోట్లు సాంస్కృతిక విధా నాన్ని ప్రకటించింది. కనీసం ఒక్క పైసా కూడా తెలంగాణ కళాకారులకు, జానపద కళాకారులకు అందలేదని అది ఆర్ఎస్ఎస్, బీజేపీ అనుబంధ సంస్థలకు మాత్రమే ఆ నిధులు అందుతున్నాయని అట్టి నిధులనుపై సమగ్ర విచా రణ జరపాలని ఈ సమావేశం డిమాండ్ చేసింది. యావ త్తు తెలంగాణ జానపద కళాకారులంతా కలిసి దగాపడ్డ జానపద కళాకారుల డప్పుల మోత 24 గంటల కార్యక్ర మం ఫిబ్రవరి నెలలో ప్రకటించి ప్రభుత్వం దృష్టికి తీసుకు రావాలని డిమాండ్ చేయడం జరిగింది. జానపద కళారూ పాలకు నేటి తరానికి నేర్పించి 100 రోజులకు తగ్గకుండా ప్రదర్శనలు ఇప్పించి వారికి ఉపాధి కల్పించాలని రౌండ్ టేబుల్ సమావేశం డిమాండ్ చేసింది. జానపద కళాకా రులకు గుర్తింపు కార్డు ఇచ్చి ఉచితబస్సు, రైలు ప్రయా ణాలు కల్పించాలి. కళాకారుల పిల్లలకు ప్రయివేట్, కార్పొరేట్ స్కూల్లో చేర్పించి చదువు ఖర్చును ప్రభుత్వమే భరించాలి 50 ఏండ్లు దాటిన జానపద కళా కారులకు రూ.15వేల చొప్పున పెన్షన్ ఇవ్వాలని రౌండ్ టేబుల్ సమావేశం డిమాండ్ చేసింది. ఈ కార్యక్రమం అరుణో దయ సాంస్కృతిక సమైక్య రాష్ట్ర కార్యదర్శి రావన్ రాకేష్ అధ్యక్షతన జరిగింది. అరుణోదయ జనరల్ సెక్రెటరీ పోతుల రమేష్, కొండూరు భాస్కర్, జంజూరు రాఘవులు డాక్టర్ ఖాజా, మన్సూర్ , మురళీధర్, దేశ్‌పాండే, కస్తూరి శ్రీనివాస్, భూక్య శ్రీనివాస్, రాజేష్ తదితర జానపద వృత్తి కళాకారులు పాల్గొన్నారు.

2025-26కు జీహెచ్ఎంసీ బడ్జెట్ రూ. 8,440 కోట్లు

- బడ్జెట్‌కు స్టాండింగ్ కమిటీ ఆమోదం



నవతెలంగాణ-సీటీబ్యూరో

2025-26 ఆర్థిక సంవత్సరానికి జీహెచ్ఎంసీ రూ. 8,440 కోట్లతో ప్రవేశపెట్టిన బడ్జెట్ అంచనా ప్రతిపాదనలను సోమవారం జరిగిన ప్రత్యేక బడ్జెట్ సమావేశంలో స్టాండింగ్ కమిటీ ఆమోదించింది. నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి అధ్యక్ష తన జరిగిన ప్రత్యేక బడ్జెట్ సమావేశానికి జీహెచ్ఎంసీ కమిషనర్ ఇలంబర్తి, స్టాండింగ్ కమిటీ సభ్యులు బన్నాల గీత ప్రవీణ్ ముది రాజ్, మహమ్మద్ ముజఫర్ హుస్సేన్, మహమ్మద్ ఖదీర్, మన్నె కవితారెడ్డి, మహమ్మద్ రషీద్ ఫరాజుద్దీన్, ఉప్పల పాటి శ్రీకాంత్, సబిహా బేగం, చింతల విజయ శాంతి, కంది శైలజ, అడిషనల్ కమి షనర్లు శివకుమార్ నాయుడు, గీతా రాధిక, సుభద్ర దేవి, నళిని పద్మావతి, వేణుగోపాల్ రెడ్డి, సత్యనారాయణ, పంకజ, సరోజ, అశోక్ సామ్రాట్, రఘు ప్రసాద్, చంద్ర కాంత్‌రెడ్డి, యాదగిరి రావు, జోనల్ కమిషనర్లు అపూర్వ్ చౌహాన్, అనురాగ్ జయంతి, రవికిరణ్, వెంకన్న, ఉపేందర్ రెడ్డి, ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ వెంకటేశ్వర్ రెడ్డి, ఫైనాన్స్ అడ్వైజర్ శరత్ చంద్ర, సీసీపీ శ్రీనివాస్, చీఫ్ వెటర్నరీ అబ్దుల్ వకీల్, సీ.ఇ మెయింటెనెన్స్ భాస్కర్ రెడ్డి తదితరులున్నారు. స్టాండింగ్ కమిటీ సమావేశంలో విస్తృతంగా చర్చించి ఆమోదించారు. పలు విభాగాలకు సంబంధించి అడిగిన సభ్యుల సందేహాలను ఆయా అధికారులు నివృత్తి చేశారు.

27, 28న వార్షిక ఆల్ ఇండియా మెడికల్ కాన్ఫరెన్స్ ఉత్సవ్-2024



- ఐఎంఏ చైర్మెన్ డాక్టర్ బి రవీందర్ రెడ్డి

నవతెలంగాణ-సుల్తాన్ బజార్

ఈనెల 27, 28న గచ్చిబౌలిలోని సెంటర్ కన్వెన్షన్ లో వార్షిక ఆలిండియా మెడికల్ కాన్ఫరెన్స్ -ఉత్సవ్ 2024 నిర్వహిస్తున్నామని ఐఎంఏ చైర్మెన్ డాక్టర్ ఈ రవీందర్ రెడ్డి తెలిపారు. సోమవారం కోఠి లోని ఇండియన్ మెడికల్ హాల్ లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఈనెల 27, 28న వార్షిక ఆల్ ఇండియా మెడికల్ కాన్ఫరెన్స్ ఉత్సవ్-2024ను ఐఎంఏ సిటీ బ్రాంచ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామన్నారు. ఈ కాన్ఫరెన్స్‌లో 2024-25 సంవత్సరా నికి జాతీయ అధ్యక్షుడిగా డాక్టర్ దిలీప్ బానుశాలిని నియమిస్తారని తెలిపారు. ఆయన సిటీ బ్రాంచ్ నుండి జాతీయ అధ్యక్షుడిగా నియమితులైన సందర్భంగా ఐఎంఏ సిటీ బ్రాంచ్ ఎంతో సంతోషం వ్యక్తం చేస్తుందన్నారు. ఐఎంఏ హైదరా బాద్ సిటీ బ్రాంచ్ లో 6 వేల మంది పైగా సభ్యులు ఉన్నారన్నారు. దక్షిణ భారత దేశంలోని అతిపెద్ద బ్రాంచ్ అని తెలిపారు. ఈ కాన్ఫరెన్స్ ద్వారా వైద్య చికిత్సలో ఇటీవల వచ్చిన పోకడలపై, పరిణామాల గురించి చర్చ ఉంటుందన్నారు. దీని కోసం దేశవ్యాప్తంగా ఉన్న ప్రముఖ వైద్య అధ్యాపకులు, మెడికల్‌కు సంబంధిం చిన ప్రతినిధులు ఈ సమావేశానికి వివిధ దేశాల నుంచి 15 వందల మంది ప్రతినిధులు వస్తారని తెలిపారు. రాష్ట్రంలో గ్రామీణ స్థాయిలో వైద్య సేవలు, సిటీలో ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందిస్తున్నామన్నారు. వైద్యులపై జరుగు తున్న దాడులను అరికట్టడానికి పీసీపీఎన్‌డీటీ చట్టం తీసుకురావాలని ప్రభుత్వా న్ని కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సీఎం రేవంత్ రెడ్డి, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఎమ్మెల్సీ, పీసీసీ ప్రెసిడెంట్ మహేష్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రావణ్ రెడ్డి, ఐఎంఏ నేషనల్ లీడర్స్ డాక్టర్ కేతన్ దేశాయ్, డాక్టర్ అనిల్ కుమార్, మిగతా ప్రతినిధులు హాజరవుతారని తెలిపారు. ఈ సమావేశంలో ఐఎంఏ నేషనల్ కాన్ఫరెన్స్ ఆర్గనైజ్ సెక్రెటరీ డాక్టర్ దిలీప్ బనుశాలి, జాయింట్ సెక్రెటరీ డాక్టర్ సంజీవ్ సింగ్ యాదవ్, ఐఎంఏ సిటీ బ్రాంచ్ డాక్టర్ శ్రీరంగ్ అబ్కారీ, సెక్రటరీ డాక్టర్ మిన్ వాజ్ నసీరాబాద్ హెూని, ప్రతినిధులు పాల్గొన్నారు.

యువత అంకిత భావంతో విధులు నిర్వహించాలి

- కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి



నవతెలంగాణ-ధూల్‌పేట్

యువత అంకిత భావంతో విధులు నిర్వహించాలని, అప్పుడే దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తుందని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి అన్నారు. దేశ ప్రధాని ప్రవేశపెట్టిన రోజ్‌గార్ మేళా (ఉద్యోగ ఉపాధి) కార్యక్రమం లో భాగంగా సోమవారం హైదరాబాద్ పాతబస్తీ చాంద్రాయణగుట్ట సెగ్మెంట్ బార్క్స్ సీఆర్‌పీఎఫ్ గ్రూప్‌సెంటర్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ఉద్యోగ నియమక పత్రాల అందజేత కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన యువతను ఉద్దేశించి మాట్లాడుతూ... యువత ఉద్యోగం కుటుంబంతో పాటు దేశ సేవా విషయంలో నీతి నిజాయితీ అంకిత భావంతో విధులు నిర్వహించాలన్నారు. అప్పుడే దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తుందన్నారు. దేశ ప్రధాని సూచనాల మేరకు 2020 అక్టోబర్ నుండి ప్రారంభించిన రోజ్‌గార్ మేళాలో, నేటి వరకు దాదాపు 10లక్షల మంది నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి కల్పించామని ఆయన పేర్కొన్నారు. గతంలో అనేక కుంభకోణాలు జరిగాయని పరోక్షంగా విమర్శించారు. నేడు యువతకు ఉపాధి అవకాశాలు రాజకీయ నాయకుల సిఫారసులు లేకుండా ప్రభుత్వ ఉద్యోగం పొందుతున్నారన్నారు. దశల వారిగా యువతను ఉద్యోగ అవకాశాలను కల్పిస్తామన్నారు. తన నిర్వహిస్తున్న బొగ్గు గనుల్లో ఉన్న ఖాళీలను భర్తీ పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. కరోన సమయంలో భారతదేశం ఆర్థిక మాంద్యం ఏర్పడిన తరువాత దేశ ప్రధాని వాటిని గాడిలో పెట్టారన్నారు. వీటితోపాటు ఎస్సీ, ఎస్టీ మహిళలకు బ్యాంకుల ద్వారా రుణాలు అందజేత, నూతన విద్యా విధానంతో అందరికి విద్యా అందుబాటులో తేవడం జరుగుతుందన్నారు. నేడు భారతదేశం దిగుమతుల కంటే ఎగుమతులు అధికంగానే చేస్తుందన్నారు. ప్రస్తుతం దాదాపు 150 దేశాలకు మన దేశంలో తయారు చేసిన ఎల్రక్టానిక్ పరికరాలను ఎగుమతి చేస్తుందన్నారు. రక్షణ శాఖకు అధిక బడ్జెట్ 60శాతం కేటాయించడంతో రక్షణ రంగానికి బలోపేతం చేయడమే దీన్ని ముఖ్య ఉద్దేశమన్నారు. దాదాపు రూ.25వేల కోట్ల విలువ గల ఎగుమతులు చేశామని ఆయన పేర్కొన్నారు. ప్రపంచ దేశాల సరసాన భారదేశం 5వ ఆర్థిక దేశంగా ఉందని రానున్న రోజుల్లో 3వ స్థానానికి భారతదేశం ఎగబాకుతుం న్నారు. మన దేశంలో అన్ని రాష్ట్రల నుంచి జాతీయ రహదారుల అభివృద్ధి అనుసందానం చేశామన్నారు. ప్రస్తుతం భారతదేశం యువత ఐటి రంగం ఇన్ఫర్ మేషన్ టెక్నాలజీలో ప్రపంచ దిగ్గజ కంపెనీలో ఉన్నత స్థానాల్లో డ్యూటీలు చేస్తు సాంకేతిక రంగానే శాసిస్తుండటం గర్వకారణమన్నారు. మేకిన్ ఇండియాలో భాగంగా సాంకేతిక అభివృద్ధి ప్రధాని కృషి చేస్తున్నారన్నారు. మన దేశం అనేక అగ్ర రాజ్యంలో ఐటీ కంపేనిలు మన దేశంలో వారి కార్యలయాలను స్థాపిస్తున్నా రన్నారు. మనం వాడే సెల్‌ఫోన్‌ల తయారీ కూడా మన దేశంలోనే జరుగుతుం దని, వాటిని మనం ఇతర దేశాలకు ఎగుమతులు చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. చివరకు తెలుగు రాష్ట్రలకు చెందిన వివిధ ప్రభుత్వ శాఖలో ఉద్యోగం పొందిన దాదాపు 526 మంది యువత ఆయన చేతుల మీదుగా నియమక పత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో సీఆర్‌పీఎఫ్ గ్రూప్ సెంటర్ డీఐజీ ఉదయ్‌భాస్కర్ బిల్లా ఐపీఎస్‌తోపాటు మేడికల్ ఐజీపీ ఇతర సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

డివిజన్‌లో పెండింగ్ అభివృద్ధి పనులు పూర్తి చేయాలి

- గాంధీనగర్ డివిజన్ కార్పొరేటర్ ఎ.పావని వినయ్ కుమార్
- జోనల్ కమిషనర్‌కు వినతి



నవతెలంగాణ-ముషీరాబాద్

గాంధీనగర్ డివిజన్‌లోని పెండింగ్‌లో ఉన్న అనేక అభివృద్ధి పనులను పూర్తి చేయాలని గాంధీనగర్ డివిజన్ కార్పొరేటర్ ఎ.పావని వినయ్ కుమార్ సోమవారం జోనల్ కమిషనర్ రవి కిరణ్‌ను ప్రజావాణి కార్యక్రమం జరుగు తున్న నేపథ్యంలో కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యంగా నిలిచిపోయిన రోడ్డు ప్యాచ్ వర్క్ పనులు, నూతన రోడ్డు నిర్మాణం, డివిజన్‌లోని పార్క్ ల సుందరీకరణ, అతిముఖ్యంగా స్ట్రీట్ లైట్ల క్రమ బద్దీకరణలపై జోనల్ కమీషనర్‌కి మరోసారి ఫిర్యాదు చేశా రు. పనులకు అనుమతులు కల్పించి సంబంధిత అధికా రుల ద్వారా పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అందుకు సానుకూలంగా స్పందించిన జోనల్ కమి షనర్ వెంటనే డివిజన్ అభివృద్ధి పనులను పూర్తి చేసే విధంగా అధికారులకు ఆదేశాలు జారీ చేస్తానని హామీ ఇచ్చి నట్లు తెలిపారు. సమీక్షలో బీజేపీ సికింద్రాబాద్ పార్లమెం ట్ జాయింట్ కన్వీనర్ ఎ.వినయ్ కుమార్ పాల్గొన్నారు.

'అల్లు అర్జున్‌పై జాతీయ బాలల హక్కుల కమిషన్‌కు ఫిర్యాదు'

- బీసీ పొలిటికల్ జేఏసీ రాష్ట్ర చైర్మెన్ రాచాల యుగంధర్ గౌడ్



నవతెలంగాణ-హిమాయత్‌నగర్

హీరో అల్లు అర్జున్ నిర్లక్ష్యం, దుష్ప్రవర్తన కారణంగా బాలల హక్కులతో పాటు వారి సంక్షేమం ప్రమాదంలో పడిం దని, ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని జాతీయ బాలల హక్కుల సంరక్షణ కమిషన్‌కు బీసీ పొలిటికల్ జేఏసీ రాష్ట్ర చైర్మెన్ రాచాల యుగంధర్ గౌడ్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు సోమవారం న్యూఢిల్లీ జనపథ్‌లోని ఎన్ సీపీసీఆర్ కార్యాలయంలో సభ్య కార్యదర్శిని కలిసి సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనపై ఫిర్యాదు చేసినట్లు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. థియేటర్ మేనేజ్‌మెంట్ తగిన భద్రతను కల్పించడంలో, ప్రేక్షకుల కదలి కలను నియంత్రించడంలో తగిన అత్యవసర వైద్య సహాయా న్ని ఏర్పాటు చేయడంలో విఫలమైందని, ఇది తొక్కిసలాటకు దారి తీసిందన్నారు. ఈ సంఘటన భారత రాజ్యాంగం, బాలల హక్కులపై ఐక్యరాజ్యసమితి కన్వెన్షన్ కింద హామీ ఇవ్వబడిన జీవితం, భద్రత హక్కు, ఆరోగ్య హక్కు, హాని నుండి రక్షణ హక్కుల ఉల్లంఘనకు ఉదాహరణగా నిలిచిం దన్నారు. ఈవెంట్ నిర్వాహకులు, థియేటర్ మేనేజ్‌మెంట్, నటుడు అల్లు అర్జున్ ప్రజల భద్రతకు భరోసా ఇవ్వడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించినందుకు ఉల్లంఘనలపై సమగ్ర విచారణ జరపాలని కోరినట్లు తెలిపారు. మాస్టర్ శ్రీతేజ్ చికిత్స, పునరావాసం కోసం తక్షణ ఆర్థిక, వైద్య సహాయం కోసం ఏర్పాట్లు చేయడంతో పాటు అత్యున్నత స్థాయి సంరక్షణను నిర్ధారించాలని కోరామన్నారు. పబ్లిక్ ఈవెంట్‌ల సమయంలో భద్రత ప్రోటోకాల్‌ల గురించి పిల్లలకు, వారి కుటుంబాలకు అవగాహన కల్పించడానికి దేశవ్యాప్త ప్రచారా న్ని ప్రారంభించాలన్నారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయ కులు అనంతుల రామ్మూర్తి గౌడ్, బడేసాబ్, రాఘవేందర్ గౌడ్, మహేందర్ నాయుడు, గౌతమ్ శంకర్ గౌడ్, దేవర శివ తదితరులు పాల్గొన్నారు.

సాంకేతిక యుగంలో వినియోగదారుల సాధికారతపై చర్చ..



నవతెలంగాణ-ధూల్‌పేట్

ప్రభుత్వ సిటీ కాలేజీలో కామర్స్-మేనేజ్‌మెంట్ విభాగం ఆధ్వర్యం లో జాతీయ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా సాంకేతిక యుగం లో వినియోగదారుల సాధికారతపై ప్రత్యేక చర్చా కార్యక్రమం నిర్వహించారు. "ఎంపవరింగ్ కన్స్యూమర్స్ ఇన్‌ది ఏఐ ఎరా రైట్స్, రెస్పాన్సిబిలిటీస్, అండ్ ఛాలెంజెస్' అనే అంశంపై నిర్వహించిన ఈ చర్చలో ముఖ్య వక్తగా విచ్చేసిన కెప్టెన్ ఖైరతాబాద్ గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ కామర్స్ సహాయా చార్యులు డాక్టర్.ఎన్. శ్రీనివాస్ మాట్లాడారు. తన ప్రసంగంలో వక్త ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) యుగంలో వినియోగదారులు ఎదుర్కొనే సవాళ్లను, వాటిని ఎదుర్కోవడానికి తీసుకోవాల్సిన చర్యలను గురించి వివరించారు. వ్యక్తిగత డేటా భద్రత, యాప్స్ వినియోగం, బ్యాంకింగ్ మోసాల నుండి రక్షణ వంటి విషయాల్లో వినియోగదారులలు జాగ్రత్తలు తీసుకోవాలని పిలు పునిచ్చారు. ఈ సందర్భంగా సిటీ కాలేజి కామర్స్-మేనేజ్మెంట్ విభాగా ధ్యక్షులు డాక్టర్.కె. మల్లికార్జున రావు మాట్లాడుతూ.. వినియోగదారుల ప్రవర్తన, నిర్ణయాలు ఆర్టిఫీషియల్ ఇంటలిజెన్స్ వలన ప్రభావితమవు తున్న ఈ తరుణంలో వినియోగదారులు అవగాహన పెంచుకోవటంతో పాటు అప్రమత్తంగా ఉండటం అత్యంత ఆవశ్యకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్.వి. శిరీష, మిస్. ఇఫత్ ఉన్నీసా, లలిత చైతన్య తదితర అధ్యాపకులు పాల్గొని, ఎథికల్ ఏఐ పద్ధతులు, డేటా ప్రైవసీ, వినియోగదారుల హక్కుల గురించి చర్చించారు.

కులతత్వం లేని నాయకుడు ఆర్. కృష్ణన్న



- పీఆర్ఓగా నూతనంగా ఎన్నికైన ఎస్. రవి కుమార్ యాదవ్

నవతెలంగాణ-ముషీరాబాద్

విద్యానగర్ బీసీ భవన్ నందు నూతనంగా ఎస్ రవి కుమార్‌ను రాజ్యసభ సభ్యులు, జాతీయ బీసీ సంక్షేమ సం ఘం జాతీయ అధ్యక్షులు ఆర్. కృష్ణయ్య, ఎంపీ ఆఫీసు పీఆర్ఓ గా నియమించడం జరిగింది. ఈ సందర్భంగా ఆర్. కృష్ణయ్య చేతుల మీదగా నియామక పత్రం అంద జేశారు. అనంతరం ఎస్. రవి కుమార్ మాట్లాడుతూ అంద రూ ఆర్.కృష్ణన్న బీసీల కులానికి నాయకుడని పరిమితం చేస్తుంటారు. కానీ విశేషం ఏమిటో తెలుసా.! ఆయన వద్ద కు పనిమీద వెళ్ళిన ఎవరిని 'కులం' అడగరన్నారు. ఆయన అన్ని వర్గాల ప్రజలకు తారతమ్య బేధాలు లేకుండా సేవ చేస్తారు. కులభేదం లేకుండా పేద వారిని ఆదరించి పని చేసే గొప్ప గుణం ఆయనకే సొంతం. కృష్ణన్నను బీసీలు, దళితులే కాదు అగ్రకులాల వారు కూడా అభిమానిస్తార న్నారు. బీసీల అభివృద్ధికి చిత్తశుద్ధితో, అంకితభావంతో పోరాడుతున్న నిస్వార్థ పరుడని అగ్ర కులాల వారు కూడా గుర్తించడం, ప్రశంసించడం గొప్ప ప్రత్యేకత. కృష్ణన్న బీసీల, దళితుల అభివృద్ధి ప్రగతిని, వికాసాన్ని కోరుకునే నాయకుడే తప్ప, ఇతర కులాల అభివృద్ధికి వ్యతిరేకం కాదు. అంతే కాదు అగ్రకులాల వారు పని మీద వస్తే వారికి కూడా సహాయం చేస్తారన్నారు.

రిక్వెస్ట్ బస్ స్టాప్ ఏర్పాటు చేయండి

- గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎం.ధర్మనాయక్



నవతెలంగాణ-ధూల్‌పేట్

చాంద్రాయణ గుట్ట, జాగీరాబాద్ లేబర్ అడ్డా గిరిజన కాలేజ్ హాస్టల్ దగ్గర ఆర్టీసీ బస్సులను ఆపాలని తెలంగాణ గిరిజన సం ఘం రాష్ట్ర అధ్యక్షులు ఎం.ధర్మనాయక్. జిల్లా అధ్యక్షులు వి.రామ్ కుమార్ నాయక్‌లు అన్నారు. వారు మీదానీ డిపో మేనేజర్ విజయ్ కుమార్, ఫలక్‌నామా డిపో మేనేజర్ కలిసి కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ.. జాంగిరాబాద్ అడ్డా దగ్గర అనేక రకాల బస్తీల నుంచి కూలీలుగా వస్తు న్నారు. అదేవిధంగా గిరిజన కాలేజీ హాస్టల్ లో దాదాపుగా 300 మంది విద్యార్థులు ఇంటర్, డిగ్రీ , పీజీ చదువుతున్నారు. రిక్వెస్ట్ స్టాప్ లేకపోవడంతో ప్రయివేట్ వాహనాల ను ఆశ్రయిస్తున్నారు. ప్రజల సౌకర్యం కో సం వారికి రిక్వెస్ట్ స్టాప్ ఏర్పాటు చేయాల ని వారు కోరారు. డిపో మేనేజర్లు స్పందించి తప్పకుండా ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. వారికి గిరిజన సంఘం తరఫున ప్రత్యేక ధన్య వాదాలు తెలియజేశారు.

గర్భిణులు, బాలింతలు పోషకాహారం తీసుకోవాలి



నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

ముర్రుపాలతో పిల్లల్లో రోగ నిరోధక శక్తి పెరుగు తుందని, గర్భిణీలు, బాలింత లు తప్పని సరిగా పోషకా హారం తీసుకోవాలని మేతర్ బస్తీ సూర్య నగర్ బస్తీ దవా ఖాన డాక్టర్ సాయి ప్రియ అన్నారు. సోమవారం మాట్లా డుతూ.. గర్భిణీలు సమతుల్య మైన ఆహారం తీసుకోవాలని తెలిపారు. చిన్నపిల్లలకు ముర్రుపాలు అందించాలని బాలింతలకు సూచించారు. ముర్రుపాల వల్ల పిల్లలు శారీ రక ఎదుగుదల, రోగ నిరోధక శక్తి పెరుగు తుందన్నారు. అంగన్వాడీ కేంద్రాలను గర్భిణీలు, బాలింతలు, చిన్నారుల తల్లిదండ్రులు సద్విని యోగించుకోవాలని సూచించారు. ప్రతి రోజు పాలు, గుడ్లు, బాలామృతం తీసుకోవాలని, సహజ సిద్ధంగా లభించే ఆకు కూరలు, పండ్లు, కూర కాయలు, పాలు, పెరుగు, చిరు ధాన్యాలు, పప్పుల ను క్రమంగా తీసుకో వాలని గర్భిణీ స్త్రీలకు సూచించారు. ఎలాంటి ఆందో శనకు గురి కావద్దన్నారు. సమస్యలుంటే వెంటనే వైద్యుని సంప్రదించాలని కోరారు.

ఏంజెల్స్ స్కూల్‌లో సందడిగా క్రిస్మస్ వేడుకలు..



నవతెలంగాణ-అంబర్‌పేట

తిలక్ నగర్ లోని ఏంజెల్స్ ప్రీ ప్రైమ రీ స్కూల్ లో సోమవారం క్రిస్మస్ వేడుకలు కోలాహలంగా జరిగాయి. హ్యాపీ క్రిస్మస్ అంటూ చిన్నారులు వేష ధారణ, క్రిస్మస్ పాటలు అందరిని అలరించాయి. ఈ సందర్భంగా జీసస్ బోధనలు స్కూల్ ప్రిన్సిపాల్ సం తోషి లక్ష్మి వివరించారు. విద్యార్థులు ప్రదర్శించిన క్రీస్తు జననం నాటిక, కంఠస్త వ్యాఖ్యలు, అభినయ నృత్యాలు, శాంతా క్లాస్ ప్రద ర్శన అందర్నీ విశేషంగా ఆకర్షించాయి.

ఈ కార్యక్రమంలో ఉపాధ్యా య బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నా రు.

అల్విన్ కాలనీలో ముగ్గుల పోటీలు



నవతెలంగాణ-సిటీబ్యూరో

అల్విన్ కాలనీలో పీజేఆర్ ముగ్గుల పోటీలను రామ స్వామి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ ముగ్గుల పోటీలలో స్థానిక మహిళలు, విద్యార్థులు పాల్గొని తెలంగాణ సంస్కృతి ఉట్టిపడేలా రంగు రంగుల ముగ్గులు వేసి ప్రతిభ ను చాటుకున్నారు. ఈ ముగ్గుల పోటీలలో గెలుపొందిన మహిళలకు మాజీ అధికారి రామస్వామి, యూసుఫ్ బహు మతులను అందజేశారు. అల్విన్ కాలనీలో ముగ్గుల పోటీల లో పాల్గొన్న రామస్వామి, యూసుఫ్, శ్రీదేవి, ప్రియాంక, అంజలీదేవి, లక్ష్మి, వరలక్ష్మి, తెలంగాణ సం స్కృతి, సంప్రదాయాలను ప్రతి ఒక్కరూ రాబోయే తరా లకు అందించాలని సంఘ సేవకుడు, జీహెచ్ఎంసీ మాజీ అధికారి రామస్వామి పిలుపునిచ్చారు.

వేగంగా నడిస్తే..

నడక ఆరోగ్యానికి ఎంతో మంచిది. దీన్ని సులభమైన వ్యాయామాల్లో ఒకటిగా పేర్కొంటారు వైద్య నిపుణులు. రోజూ వాకింగ్ చేస్తే ఎన్నో రోగాలు నయమవుతాయని, శరీరంలో చెడు కొలెస్ట్రాల్ తగ్గుతుందని అనేక అధ్యయనాల్లో తేలింది. అయితే, వేగంగా నడవడం ద్వారా మరిన్ని ప్రయోజనాలున్నాయని వారు



చెబుతున్నారు. దీని ద్వారా శరీరంలో అధికంగా కేలరీలు ఖర్చవుతాయి. తద్వారా సులభంగా బరువు తగ్గవచ్చు. దీర్ఘకాలంలో అనారోగ్య సమస్యలను నివారించడానికి వేగవంతమైన నడక ఉత్తమ మార్గమని చెప్పవచ్చు.

కండరాలు, కీళ్ళకు బలం

వేగవంతమైన నడకను మీ దినచర్యలో భాగం చేసుకోవడం ద్వారా మీ శరీరం మరింత దృఢంగా తయారవుతుంది. వేగంగా కండరాలను కదిలించడం ద్వారా మీ కండరాలకు బలం చేకూరుతుంది. ముఖ్యంగా వెన్నునొప్పి సమస్యతో బాధపడుతున్న వారికి వేగంగా నడవడం కొంత ఉపశమనాన్ని అందిస్తుంది. ఇది రక్త ప్రసరణను పెంచడంలో కూడా సహాయపడుతుంది.

చిట్కా: బ్రిస్క్ వాక్ కి ముందు క్వాలిటీ గల ఫుట్‌వేర్‌ను ధరించండి. ఒకవేళ మీరు గట్టి నేలపై నడిస్తే కీళ్ల నొప్పులు రాకుండా ఈ ఫుట్‌వేర్ మిమ్మల్ని రక్షిస్తుంది.

మెరుగైన జీవక్రియ

వేగంగా నడవడానికి ఎక్కువ శక్తి అవసరం. వేగంగా నడవడం ద్వారా మీ శరీర జీవక్రియ మెరుగుపడుతుంది. దీనివల్ల మీ ఆహారం తొందరగా జీర్ణం అవుతుంది. శరీరంలో కొవ్వు శాతాన్ని తగ్గించి పొట్ట వద్ద కొవ్వును తగ్గిస్తుంది.

చిట్కా: మీరు నడుస్తున్నప్పుడు క్రమంగా వేగం పెంచండి.

హార్మోన్ల నియంత్రణ

విరామం లేకుండా పని చేయడం, శారీరక శ్రమ లేకపోవడం హార్మోన్ల ఆరోగ్యంపై గణనీయమైన ప్రభావాన్ని చూపిస్తాయి. కార్టిసాల్ వంటి ఒత్తిడి కలుగజేసే హార్మోన్లను తగ్గించడమే కాకుండా, ఎండార్ఫిన్లు, హార్మోన్లను కూడా ఉత్పత్తి చేస్తుంది. ఎండోర్ఫిన్లు కూడా శరీరంలో సానుకూల అనుభూతిని కలిగిస్తాయి. పిసిఓడి వంటి హార్మోన్ల అసమతౌల్యత కారణంగా ఉత్పన్నమయ్యే ఆరోగ్య సమస్యలను తగ్గించడానికి ఈ వేగవంతమైన నడక సహాయపడుతుంది.

చిట్కా: దీర్ఘకాలిక ప్రయోజనాల కోసం హెచ్ఐఐటీ ప్రయత్నించండి.

అధిక బరువుకు చెక్

వేగవంతమైన నడక ద్వారా మీరు క్యాలరీల రూపంలో ఎక్కువ శక్తిని బర్న్ చేస్తారు. నడుము చుట్టూ ఉన్న కొవ్వును కరిగించడానికి, గుండె వేగంగా కొట్టుకోవడానికి బ్రిస్క్ వాక్ ఎంతగానో ఉపయోగపడుతుంది. నడక సమయంలో గట్టిగా ఊపిరి పీల్చుకోవడం ద్వారా మీ కొవ్వు కరుగుతుంది. ఇది మీ కేలరీలను వేగంగా కోల్పోవటానికి సహాయపడుతుంది.

చిట్కా: ఆరోగ్యకరమైన ఆహారం మీ శరీరానికి సరైన పోషక వనరులు అందిస్తుంది. అందువల్ల, సరైన శరీర బరువు కోసం మంచి క్యాలరీలు కలిగిన ఆహారాన్ని తీసుకోండి. ■

బాధితురాలే పోరాట యోధగా..

అమ్మాయిల అభివృద్ధికి బాల్య వివాహాలు అవరోధంగా ఉన్నాయి. నేరమని చట్టాలు వచ్చినా ఆర్థిక పరిస్థితుల రీత్యా తల్లిదండ్రులు తమ పిల్లలకు అత్యంత చిన్న వయసులోనే పెండ్లి చేసి పంపుతున్నారు. చాలా మంది ఎదురు చెప్పలేక మౌనంగా బాధను భరిస్తున్నారు. కానీ జ్యోత్స్నా అక్తర్ అలా కాదు. ఒకప్పుడు ఆమె ఓ సాధారణ విద్యార్థిని. ఇప్పుడు బాల్య వివాహాలకు వ్యతిరేకంగా వాదించే ఓ ధిక్కార స్వరంగా అవతరించింది. తాను చేస్తున్న కృషికి ఈ ఏడాది జాతీయ బాల పురస్కారాన్ని సైతం అందుకున్న ఆమె ప్రయాణం...



జ్యోత్స్నా అఖ్తర్‌కు దక్షిణ త్రిపుర జిల్లాలోని అమ్మాదీనగర్ హైస్కూల్‌లో 9వ తరగతి చదువుతుండగా వివాహం చేయాలనుకున్నారు. ఆ సమయంలో ఆమె బాల్య వివాహాలపై అవగాహన కల్పించేందుకు ఏర్పాటు చేసిన బాలికా మంచా అనే వేదికకు యాక్టివ్ కన్వీనర్‌గా పనిచేస్తోంది. 'నా తల్లిదండ్రులు పేదరికం కారణంగా నేను 9వ తరగతిలో ఉన్నప్పుడు పెండ్లి చేయాలనుకున్నారు. నా చదువును కొనసాగించడానికి అనుమతించమని నేను వారిని వేడుకున్నాను. కానీ వారు వినలేదు. ఈ విషయం నేను మా అక్కకు చెప్పాను. ఆమె మా ప్రధానోపాధ్యాయుడికి తెలియజేసింది. దాంతో చైల్డ్ లైన్ సభ్యులు మా ఇంటికి వచ్చి బాల్య వివాహాల వల్ల వచ్చే సమస్యల గురించి చెప్పి పెండ్లి ఆపించేశారు' అని జ్యోత్స్నా గుర్తు చేసుకుంది.

తన పనిని కొనసాగిస్తోంది

అమ్మదీనగర్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు జ్యోత్స్న వివాహాన్ని అడ్డుకోవడంలో సహాయం చేయడంతోపాటు ఆమె పాఠశాల విద్యను కొనసాగించేందుకు సైకిల్‌ను కూడా ఏర్పాటు చేశారు. 'ఆర్థిక సమస్యల కారణంగా జ్యోత్స్న చదువును కొనసాగించలేమని ఆమె తల్లిదండ్రులు నాతో చెప్పారు. నేను ఆమె చదువు ఖర్చులు భరిస్తానని, ఆమె వివాహాన్ని రద్దు చేయమని వారిని అభ్యర్థించాను. ఈ కేసులో చైల్డ్ లైన్ కూడా సహకరించింది' అని ఆయన చెప్పారు. ప్రస్తుతం బెలోనియాలోని ఆర్య కాలనీ హయ్యర్ సెకండరీ స్కూల్‌లో హ్యుమానిటీస్ స్ట్రీమ్‌లో చదువుతున్న జ్యోత్స్న తన పాఠశాలతో పాటు, స్థానిక సంఘంలో బాలికా మంచా ద్వారా బాల్య వివాహాలకు వ్యతిరేకంగా తన పనిని కొనసాగిస్తుంది. 'నా తల్లిదండ్రుల ఆర్థిక ఒత్తిడిని తగ్గించడానికి నేను చదువుకుని మంచి ఉద్యోగం చేయాలనుకుంటున్నాను. బాల్య వివాహాల వల్ల కలిగే ప్రతికూల ప్రభావాలను అర్థం చేసుకుని చదువుపై దృష్టి పెట్టాలనే సందేశాన్ని బాలికలందరికీ తెలియజేయాలనుకుంటున్నాను' అని ఆమె అంటుంది. ఇలా బాల్య వివాహాల వ్యతిరేక ప్రచారంలో ఆమె చేసిన కృషికి ఈ ఏడాది జాతీయ బాల పురస్కారం అందుకుంది.

పొరపాటును గుర్తించి

ఆర్య కాలనీ హయ్యర్ సెకండరీ స్కూల్ ఇన్‌చార్జి హెడ్‌మిస్ట్రెస్ రీనా మిత్ర మాట్లాడుతూ 'ఆమె ఈ జూలైలో మా పాఠశాలలో అడ్మిషన్ తీసుకుంది. ఆమె అమ్మాయిలకు స్ఫూర్తిదాయకం' అన్నారు. జ్యోత్స్న తన కుటుంబంలో అందరి కంటే చిన్నది. చదువుతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలలో కూడా పాల్గొంటుంది. ఆమె అక్క హోస్నా అఖ్తర్ 10వ తరగతి పరీక్ష పూర్తయిన తర్వాత 18 ఏండ్లకు వివాహం చేసుకుంది. ఆమె సోదరుడు పాఠశాల తర్వాత విదేశాల్లో ఉద్యోగం చేస్తున్నాడు. అతను ఇటీవలె గ్రామానికి తిరిగి వచ్చాడు.



జ్యోత్స్న తల్లి రూమా తాము చేసిన పొరపాటును గుర్తించి కూతురు చదువుకు, సామాజిక కార్యకలాపాలకు మద్దతునిస్తోంది. 'మేము పేదరికంతో పోరాడుతున్నాం. మా ఇద్దరు పిల్లలను సరిగ్గా చదివించలేకపోయాం. జ్యోత్స్నకు కూడా పెండ్లి చేయాలనుకున్నాం. బాల్య వివాహాల వల్ల వచ్చే సమస్యల గురించి మాకు తెలియదు. ప్రధానోపాధ్యాయుడు, చైల్డ్ లైన్ సభ్యులు వివరించడంతో మా తప్పును గ్రహించాం' అని ఆమె చెప్పింది.



నెలకు 15-20 బాల్య వివాహాలు

జ్యోత్స్న పెండ్లిని ఆపివేసిన బృందంలో భాగమైన చైల్డ్ లైన్ మాజీ సభ్యుడు ప్రసేన్‌జిత్ సిన్హా మాట్లాడుతూ 'దక్షిణ త్రిపురలో సగటున నెలకు 15-20 బాల్య వివాహాల కేసుల గురించి ప్రభుత్వ సంస్థకు సమాచారం అందించాము. 2023 నుండి ఆగస్టు 2024 వరకు మొత్తం 199 బాల్య వివాహాల కేసులు గుర్తించాము. వీటిలో 78 కేసులను నమోదు చేసాము. ఈ వివాహాలన్నింటినీ ఆపగలిగాము' అని అతను చెప్పారు. సిన్హా ప్రస్తుతం సౌత్ డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్‌లో ప్రొటెక్షన్ ఆఫీసర్ (ఇన్‌స్టిట్యూషనల్ కేర్)గా పనిచేస్తున్నారు.

కొనసాగుతున్న సవాళ్లు

2019 నివేదిక ప్రకారం త్రిపురలోని నాలుగు జిల్లాల్లో బాల్య వివాహాలు అత్యధికంగా జరుగుతున్నాయి. రాష్ట్రంలో అత్యధికంగా ధలైలో 24.7 శాతం కేసులు నమోదయ్యాయని, దక్షిణ త్రిపురలో 24.1 శాతం కేసులు నమోదయ్యాయని నివేదిక పేర్కొంది. పశ్చిమ త్రిపురలో 20.4 శాతం, ఉత్తర త్రిపురలో 19.8 శాతం నమోదయ్యాయి. సర్వేలో పాల్గొన్న బాలికల్లో 52 శాతం మంది కనీసం ఒక్కసారైనా గర్భం దాల్చినట్లు కూడా వెల్లడించింది. 2023లో ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే-5 ప్రకారం ఆంధ్రప్రదేశ్, అస్సాం, బీహార్, జార్ఖండ్, తెలంగాణ, పశ్చిమ బెంగాల్, త్రిపురలలో బాల్య వివాహాల రేటు జాతీయ సగటు కంటే ఎక్కువగా ఉంది.

బాల్య వివాహాల ప్రాబల్యం

యునైటెడ్ నేషన్స్ పాపులేషన్ ఫండ్ నివేదిక ప్రకారం ఎనిమిది రాష్ట్రాల్లో జాతీయ సగటు కంటే బాల్య వివాహాల ప్రాబల్యం ఎక్కువగా ఉంది. పశ్చిమ బెంగాల్, బీహార్, త్రిపుర ఈ జాబితాలో అగ్రస్థానంలో ఉన్నాయి. ఈ మూడు రాష్ట్రాల్లో 20-24 ఏండ్ల వయసున్న మహిళల్లో 40 శాతానికి పైగా 18 ఏండ్లలోపు వివాహాలు జరుగుతున్నాయి. అందుకే బాల్య వివాహాలను రూపొందించేందుకు జ్యోత్స్న వంటి యువతులు ముందుకొచ్చి తమ వాదనలను వినిపిస్తున్నారు. తమ లాంటి అమ్మాయిలకు ఆదర్శంగా నిలుస్తున్నారు. ■

ప్రజాపాలన అంటే ఇదేనా?

(మొదటిపేజీ తరువాయి)

నిర్వహించారు. సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి జె.వెంకటేశ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో కోటి మందికిపైగా కార్మికులకు ప్రాతినిధ్యం వహిస్తూ వారి సమస్యలపై అనేక ఆందోళనా, పోరాటాలకు నాయ కత్వం వహిస్తున్న కార్మిక సంఘాలకు కనీస వేతనాల సలహా మండలిలో చోటు కల్పించ కుండా గొంతునొక్కడం యాజమాన్యాలకు మేలు చేయడమేనని విమర్శించారు. తెలంగాణ ఏర్పడినప్పటి నుంచి సలహా మండలిలో సభ్యులుగా ఉన్న సంఘాలకు కూడా ప్రాతినిధ్యం లేకుండా చేయడం అన్యాయమన్నారు. రాజకీయ నిరుద్యోగులకు పునరావాసం కల్పించేందుకు బోర్డులో సభ్యులను నియమించినట్టు ఉందనీ, బోర్డులో నియమించినవారు పోరాటాల్లోనూ లేరని గుర్తుచేశారు. ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాలరాజ్ మాట్లాడుతూ.. బోర్డులో అన్ని కార్మిక సంఘాలకు ప్రాతినిధ్యం కల్పించకపోవడాన్ని ఖండిస్తు న్నామన్నారు. ఐఎన్‌టీయూసీతో కలిసి జాతీయ వ్యాప్తంగానూ, రాష్ట్రంలోనూ బీజేపీ విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలు చేస్తుంటే ఇక్కడి రాష్ట్ర ప్రభుత్వం మాత్రం కార్మికుల, కార్మిక సంఘాల ఐక్యతను దెబ్బతీసేలా వ్యవహరిస్తున్నదని విమర్శించారు. కనీస వేతనాలు పెరగాలన్నా, సవరించాలన్నా జీవోలను సాధించాలంటే ఐక్యత అవసరమన్నారు. టీయూసీఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సూర్యం మాట్లాడుతూ...సింగరేణికి సంబంధించి ఇద్దరు సభ్యులకు చోటిచ్చారనీ, మిగతా ముగ్గురు కార్మికుల పట్ల అవగాహన లేని వారని విమర్శించారు. సెంట్రల్ గవర్నమెంట్ జీవోల ప్రకారం వేతనాలు పొందే సింగరేణి కార్మికులకు ప్రతినిధులైన వారు రాష్ట్ర కార్మికుల గురించి ఏం మాట్లాడుతారని ప్రశ్నించారు. డీఏ, బేసిక్ కలిపి కొత్త జీవో డ్రాఫ్టులు విడుదల చేయడం దుర్మార్గమన్నారు. బీఆర్‌టీయూ రాష్ట్ర అధ్యక్షులు రాంబాబు యాదవ్ మాట్లాడుతూ..కార్మికుల కనీస వేతనాల కోసం వారి హక్కుల కోసం దశాబ్దాలుగా పోరాడుతున్న సంఘాల సలహాలు తీసుకునేందుకు కూడా రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా లేదని విమర్శించారు. ఇది కార్మిక, ప్రజా ప్రభుత్వం కాదనీ, కార్మిక వ్యతిరేక, యాజమాన్యాల అనుకూల ప్రభుత్వమని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కనీస వేతనాల సలహా మండలి చైర్మెన్, సలహా మండలి సభ్యులను కార్మికుల ప్రయోజనాల కోసం కాకుండా ప్రభుత్వం చెప్పుచేతల్లో ఉండే విధంగా నిబంధనలకు విరుద్ధంగా నియమించిందన్నారు. ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు శివబాబు, హెచ్ఎంఎస్ జంట నగరాల అధ్యక్షులు అంజాద్ మాట్లాడుతూ...కనీస వేతనాల సలహా మండలి బోర్డును కూడా రాజకీయ నాయకులతో నింపడం సరికాదన్నారు. కార్మికుల పక్షాన నిరంతరం పోరాడుతున్న కార్మిక సంఘాల ప్రతినిధులకు అందులో చోటు కల్పించాలని కోరారు. ధర్నా అనంతరం అడిషనల్ కమిషనర్ గంగాధర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కనీస వేతనాల సలహా మండలి మాజీ చైర్మెన్ నారాయణ, సీఐటీయూ రాష్ట్ర కోశాధికారి వంగూరు రాములు, రాష్ట్ర ఉపాధ్యక్షులు వీఎస్. రావు, రాష్ట్ర కార్యదర్శులు జె. చంద్రశేఖర్, కూరపాటి రమేష్, టీయూసీఐ నాయకులు పద్మ, సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యులు ఆర్. కోటంరాజు, యాటల సోమన్న, పి. సుధాకర్, అశోక్, రామ్మోహన్, కుమారస్వామి, బాలు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌హెచ్‌ఆర్‌సీ చైర్మెన్‌గా మాజీ జడ్జి వి.రామసుబ్రమణియన్

న్యూఢిల్లీ : జాతీయ మానవ హక్కుల కమిషన్ (ఎన్‌హెచ్‌ఆర్‌సీ) నూతన చైర్మెన్‌గా సుప్రీంకోర్టు మాజీ జడ్జి వి.రామసుబ్రమణియన్ సోమవారం నియమితులయ్యారు. జూన్1న సుప్రీంకోర్టు మాజీ జడ్జి అరుణ్ కుమార్ మిశ్రా పదవి విరమణ చేసినప్పటి నుంచి ఈ పదవి ఖాళీగా ఉంది. ప్రస్తుతం ఎన్‌హెచ్‌ఆర్‌సీ సభ్యురాలు విజయ భారతి సయానీ తాత్కాలిక చైర్‌పర్సన్‌గా వ్యవహరిస్తున్నారు. భారతదేశ మాజీ ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) లేదా సుప్రీంకోర్టు రిటైర్డ్ జడ్జిని ఎంపిక కమిటీ సిఫారసుపై రాష్ట్రపతి ఎన్‌హెచ్‌ఆర్‌సీ చైర్మెన్‌గా నియమిస్తారు. గతంలో మాజీ సీజేఐలు హెచ్.ఎల్.దత్తు, కె.జి. బాలకృష్ణన్‌లు ఎన్‌హెచ్‌ఆర్‌సీ చైర్మెన్‌లుగా బాధ్యతలు చేపట్టారు. ఎన్‌హెచ్‌ఆర్‌సీ తదుపరి చైర్‌పర్సన్‌ను ఎంపిక చేసేందుకు ప్రధాని మోడీ నేత ృత్వంలోని ఉన్నతస్థాయి కమిటీ ఇటీవల సమావేశం నిర్వహించింది. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, ఆ పార్టీ నేత రాహుల్ గాంధీలు రాజ్యసభ, లోక్‌సభలో ప్రతిపక్ష నేతలుగా ఈ సమావేశానికి హాజరయ్యారు.

బ్యాంకర్లు సహకరించాలి

(మొదటిపేజీ తరువాయి)

వ్యవస్థ కేంద్రీకృతమవుతుందనీ, ఫలితంగా ఆర్థిక అసమానతలు పెరుగుతాయని గుర్తు చేశారు. పెద్ద మొత్తంలో ఉపాధి, వస్తువులను ఉత్పత్తి చేస్తున్న ఎంఎస్ఎమ్ఈ రంగానికి విరివిగా రుణాలు మంజూరు చేయాలని పేర్కొన్నారు. మహిళల ను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఏటా రూ. 20 వేల కోట్ల వడ్డీలేనీ రుణాలు అందించడం ద్వారా రాబోయే ఐదేండ్లలో కోటి మందిని కోటీశ్వరులను చేయడమే లక్ష్యమని అన్నారు. ఈ పథకానికి బ్యాంకులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. స్వయం సహాయక సంఘాల ద్వారా 1000 మెగావాట్ల సోలార్ పవర్ ఉత్పత్తికి రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందం చేసుకుందనీ, గ్రీన్ పవర్ ఉత్పత్తికి బ్యాంకర్లు పెట్టుబడులు సమకూర్చాలని కోరారు. విస్తృతమైన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో రాబోయే రోజుల్లో వైబ్రెంట్ తెలంగాణను చూస్తారని అన్నారు. మూసీ పునర్జీవం ప్రాజెక్ట్, స్కిల్, స్పోర్ట్స్ యూనివర్సిటీలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు దన్నుగా ఉండే ఫార్మా కంపెనీల నిర్మాణం పెద్ద ఎత్తున చేపడుతున్నట్టు తెలిపారు. రీజినల్ రింగ్ రోడ్డు నిర్మాణానికి అనుమతులు వచ్చాయనీ, త్వరలో టెండర్లు పిలవబోతున్నట్టు తెలిపారు. రైతు రుణమాఫీ, రైతు భరోసా ద్వారా రైతులకు, ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు సంక్షేమ పథకాల రూపంలో వేల కోట్లు విడుదల చేస్తున్నామని అన్నారు. ఆయా సబ్సిడీ పథకాలకు మ్యాచింగ్ గ్రాంట్ల రూపంలో పెద్ద సంఖ్యలో రుణాలు ఇచ్చేందుకు బ్యాంకర్లు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని కోరారు.

పాఠశాలల్లో మళ్లీ డిటెన్షన్ విధానం

విద్యాహక్కు నిబంధనలకు కేంద్రం సవరణ

- 5, 8 తరగతుల విద్యార్థులకు 'పరీక్షే'
- రాష్ట్రాలదే నిర్ణయాధికారం



న్యూఢిల్లీ : ఉచిత, నిర్బంధ విద్యకు సంబంధించి పిల్లలకు ఉన్న హక్కు (ఆర్టీఈ) నిబంధనలను కేంద్రం సవరించింది. ఈ సవరణల కారణంగా రాష్ట్ర ప్రభుత్వాలు 5, 8 తరగతుల విద్యార్థులకు పరీక్షలు నిర్వహించవచ్చు. పరీక్షల్లో వారు ఉత్తీర్ణులు కాకపోతే తిరిగి అదే తరగతిలో ఉంచవచ్చు. విద్యా వ్యవస్థలో చాలా కాలంగా కొనసాగుతున్న 'నో డిటెన్షన్' విధానానికి దీంతో స్వస్తి చెప్పినట్లు అయింది. 2009లో ఆర్టీఈ చట్టాన్ని ఆమోదించినప్పటి నుండీ ఈ విధానం కొనసాగుతోంది. 2019లో ఈ చట్టాన్ని సవరించారు. సవరించిన నిబంధనల ప్రకారం ప్రతి విద్యా సంవత్సరం చివరలో 5,8 తరగతులకు రాష్ట్ర ప్రభుత్వాలు వార్షిక పరీక్షలు నిర్వహించవచ్చు. పరీక్షలో ఫెయిలైన వారికి అదనపు క్లాసులు నిర్వహించి రెండు నెలల తర్వాత మళ్లీ పరీక్ష నిర్వహిస్తారు. అప్పుడూ ఫెయిలైతే డిటెయిన్ చేసి మళ్లీ అదే క్లాసులో ఉంచుతారు. కేంద్ర ప్రభుత్వ చర్యపై వివిధ రాష్ట్రాలలో మిశ్రమ స్పందన కన్పించింది. గుజరాత్, ఒడిషా, మధ్యప్రదేశ్, జార్ఖండ్, కర్నాటక, ఢిల్లీ రాష్ట్రాలు కేంద్ర నిర్ణయాన్ని అమలు చేయాలని ఇప్పటికే నిర్ణయించాయి. అయితే అన్ని రాష్ట్రాలూ కేంద్ర నిర్ణయాన్ని స్వాగతించడం లేదు. ఉదాహరణకు 5, 8 తరగతులకు వార్షిక పరీక్షలు నిర్వహించడంపై కేరళ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది.

కేంద్ర నిర్ణయం విద్యార్థులపై ఒత్తిడి పెంచుతుందని అభిప్రాయపడింది. పరీక్షలో ఫెయిలయిన విద్యార్థులను తిరిగి అదే తరగతిలో కొనసాగించడాన్ని 2009లో ప్రవేశపెట్టిన ఆర్టీఈ చట్టం నిషేధిస్తోంది. 2019లో ఈ విధానానికి సవరణ చేశారు. కాగా 5, 8 తరగతులకు వార్షిక పరీక్షలు నిర్వహించి డిటెన్షన్ విధానాన్ని అమలు చేయాలా వద్దా అనే విషయంపై నిర్ణయం తీసుకోవాల్సింది రాష్ట్రాలే. అయితే సవరించిన నిబంధనల ప్రకారం పరీక్షలు సరిగా రాసినా లేకున్నా 8వ తరగతి పూర్తయ్యే వరకూ ఎవరినీ పాఠశాల నుంచి బయటికి పంపకూడదు. అయితే తాజాగా...విద్యా ప్రమాణాలు పాటించని విద్యార్థులను అదే తరగతిలో కొనసాగించేందుకు పాఠశాలలకు అధికారాలు కల్పించారు.

డ్రాపౌట్స్ పెరిగే ప్రమాదం

పేదలకు విద్య దూరమవుతుంది : టీఎస్‌యూటీఎఫ్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

దేశంలో ఐదు, ఎనిమిది తరగతుల్లో డిటెన్షన్ విధానం అమలైతే ప్రభుత్వ విద్యాసంస్థల్లో డ్రాపౌట్స్ పెరిగే ప్రమాదముందని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేసన్ (టీఎస్‌యూటీఎఫ్) రాష్ట్ర కమిటీ ఆందోళన వ్యక్తం చేసింది. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం వల్ల పేదలకు విద్య దూరమవుతుందని తెలిపింది. ఈ మేరకు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కె జంగయ్య, ప్రధాన కార్యదర్శి చావ రవి సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. విద్యాహక్కు చట్టం ప్రకారం ఆరు నుంచి 14 ఏండ్ల వయసు వరకు బాలబాలికలకు ఉచిత నిర్బంధ విద్యను అందించాల్సి ఉంటుందని తెలిపారు. ఎనిమిదో తరగతి వరకు ఏ ఒక్క విద్యార్థినీ ఫెయిల్ లేదా నిలుపుదల చేయకూడదని వివరించారు. కానీ కేంద్ర ప్రభుత్వం జాతీయ విద్యావిధానం పేరుతో విద్యా హక్కు చట్టానికి తూట్లు పొడుస్తూ నో డిటెన్షన్ విధానాన్ని రద్దు చేసినట్టు కనిపిస్తోందని విమర్శించారు. 2018లోనే కేంద్ర ప్రభుత్వం ఈ ప్రతిపాదన తీసుకు రాగా ఆనాడే టీఎస్‌యూటీఎఫ్ తీవ్రంగా వ్యతిరేకించిందని గుర్తు చేశారు. అప్పటి తెలంగాణ ఉపముఖ్యమంత్రి, విద్యా మంత్రి కడియం శ్రీహరి రాష్ట్రంలో డిటెన్షన్ విధానాన్ని అమలు జరపబోమని ప్రకటించారని తెలిపారు. ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం కూడా డిటెన్షన్ విధానాన్ని తిరస్కరించాలని డిమాండ్ చేశారు.

30న మంత్రివర్గ సమావేశం

రైతు భరోసా విధి విధానాలపై చర్చ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

డిసెంబరు 30న తెలంగాణ మంత్రివర్గ సమావేశం జరగనుంది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి సోమవారం సర్క్యులర్ జారీ చేశారు.

రైతు భరోసా, రేషన్ కార్డుల జారీ విధివిధానాలపై చర్చించే అవకాశముంది. భూమిలేని పేదలకు నగదు బదిలీ, యాదగిరిగుట్ట ఆలయ బోర్డు అంశాలు కూడా చర్చకు వచ్చే అవకాశముంది. సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరగనున్న ఈ భేటీలో పలు అంశాలపై చర్చించి కీలక నిర్ణయాలు తీసుకోనున్నారు. రైతుభరోసా విధి విధానాలతో పాటు గత ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధి పనులు, ఇప్పటి వరకు తీసుకున్న నిర్ణయాలు, అవినీతి ఆరోపణలపై కొనసాగుతోన్న విచారణలపై ఈ సమావేశంలో చర్చించనున్నారు. రైతు భరోసా విషయంలో కొందరిని మినహాయించాలని

హసీనాను అప్పగించండి

- భారత్‌కు బంగ్లాదేశ్ దౌత్య సందేశం

ఢాకా : మాజీ ప్రధాని షేక్ హసీనాను తిరిగి ఢాకాకు పంపాలంటూ బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వం సోమవారం భారత్‌కు దౌత్యపరమైన సందేశాన్ని పంపింది. బంగ్లాదేశ్ విదేశీ వ్యవహారాల సలహాదారు తౌహిద్ హుస్సేన్ తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ 'మేము భారత ప్రభుత్వానికి దౌత్యపరమైన సందేశాన్ని పంపాము. న్యాయపరమైన ప్రక్రియ కోసం ఆమె స్వదేశానికి రావాలని బంగ్లాదేశ్ కోరుకుంటోంది' అని చెప్పారు. అంతకుముందు ఉదయం హోం శాఖ సలహాదారు జహంగీర్ ఆలం మాట్లాడుతూ తన కార్యాలయం విదేశాంగ మంత్రిత్వ శాఖకు ఓ లేఖ పంపిందని తెలిపారు. పదవీచ్యుతురాలైన హసీనా అప్పగింతకు వీలు కల్పించాల్సిందిగా అందులో కోరామని వివరించారు. 'హసీనా అప్పగింతకు సంబంధించి విదేశాంగ శాఖకు లేఖ పంపాము. ఆ ప్రక్రియ కొనసాగుతోంది' అని అన్నారు. భారత్, బంగ్లాదేశ్ మధ్య నేరస్థుల అప్పగింత ఒప్పందం అమలులో ఉన్నదని ఆలం తెలిపారు. ఈ ఒప్పందం కింద హసీనాను ఢాకాకు తీసుకురావచ్చునని చెప్పారు. 77 సంవత్సరాల హసీనా ఆగస్టు ఐదవ తేదీ నుండి భారత్‌లో ప్రవాస జీవితం గడుపుతున్నారు. విద్యార్థుల నేతృత్వంలో పెద్ద ఎత్తున జరిగిన ఆందోళన కారణంగా 16 సంవత్సరాల హసీనా పాలనకు తెర పడింది. ఢాకాలోని అంతర్జాతీయ నేరాల ట్రిబ్యునల్ (ఐసీటీ) హసీనా, పలువురు క్యాబినెట్ మాజీ మంత్రులు, సలహాదారులు, సైనిక, పౌర అధికారులపై అరెస్ట్ వారంట్లు జారీ చేసింది.

అమిత్ రాజీనామా చేయాల్సిందే

(మొదటిపేజీ తరువాయి)

పదవికి అమిత్ షా రాజీనామా చేయాలని డిమాండ్ చేయడం జరుగుతుంది.

'జమిలి' ఎన్నికలపై...

'ఒకే దేశం....ఒకే ఎన్నిక' ప్రతిపాదనను వామపక్ష పార్టీలు నిర్ద్వంద్వంగా వ్యతిరేకించాయి. రాజ్యాంగ సవరణ బిల్లు సహా రెండు బిల్లుల ద్వారా ఈ ప్రతిపాదనను పార్లమెంటులో ప్రవేశపెట్టారు. రాజ్యాంగంలో ప్రతిపాదించిన ఈ సవరణలు సమాఖ్య నిర్మాణంపై నేరుగా దాడికి ఉద్దేశించినవి. రాష్ట్రాల చట్టసభల హక్కులు, వాటిని ఎన్నుకునే ప్రజల హక్కులను ఇవి హరిస్తాయి. ఇది కేంద్రీకృత వ్యవస్థకు దారితీస్తుంది. శాసనసభలకు ఉండే ఐదు సంవత్సరాల కాలపరిమితిని ఏకపక్షంగా కుదించడం ద్వారా ప్రజాభీష్టాన్ని తృణీకరించడమే అవుతుంది. 'ఒకే దేశం...ఒకే ఎన్నిక' పథకానికి వ్యతిరేకంగా వామపక్ష పార్టీలు దేశవ్యాప్త ప్రచారోద్యమం చేపడతాయి.

ఎన్నికల నిబంధనల సవరణలపై...

ఎన్నికల నిర్వహణకు సంబంధించిన నిబంధనలకు చేపడుతున్న సవరణలను ఉపసంహరించుకోవాలని కూడా వామపక్షాలు డిమాండ్ చేశాయి. సీసీటీవీ కెమేరా, వీడియో ఫుటేజ్ వంటి ఎలక్ట్రానిక్ పత్రాలను తనిఖీ చేసే హక్కును ఈ సవరణలు ప్రజలకు లేకుండా చేస్తాయి.

ఇతర నిర్ణయాలు

రాబోయే రోజులలో రాజకీయ, ప్రజలకు సంబంధించిన అంశాలలో వామపక్షాల ప్రమేయాన్ని పెంచాలని సమావేశం నిర్ణయించింది. ఇందుకోసం తరచుగా సమావేశాలు నిర్వహించి వామపక్ష విధానాలను ప్రజలకు తెలియజేస్తారు. సంయుక్తంగా చర్యలు చేపడతారు.

అల్లు అర్జున్‌కు నోటీసులు

(మొదటిపేజీ తరువాయి)

'పుష్ప 2' ప్రీమియర్ షో సందర్భంగా సంధ్య థియేటర్‌లో జరిగిన తొక్కిసలాట ఘటనపై ప్రశ్నించనున్నారు. అయితే ఈ తొక్కిసలాటలో రేవతి అనే మహిళ మృతి చెందగా ఆమె కుమారుడు శ్రీతేజ్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలిసిందే. ఈ ఘటనకు సంబంధించి పోలీసులు 18 మందిపై కేసు నమోదు చేశారు. అందులో అల్లు అర్జున్ 11వ నిందితుడిగా ఉన్నారు. డిసెంబరు 13న ఆయనను పోలీసులు అరెస్టు చేసి కోర్టులో ప్రవేశపెట్టగా న్యాయస్థానం రిమాండ్ విధించింది. అనంతరం రూ.50 వేల వ్యక్తిగత పూచీకత్తుతో నాలుగు వారాల మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. ఈ క్రమంలో అల్లు అర్జున్‌కు మరోసారి నోటీసులు జారీ చేసిన పోలీసులు.. తొక్కిసలాట ఘటనపై మరింత లోతుగా విచారించే అవకాశముంది.

స్పిన్ లభించదు!

- కొత్త బంతితో ఐదు రోజులూ పేస్
- మెల్‌బోర్న్ పిచ్‌పై క్యూరేటర్ వ్యాఖ్యలు



నవతెలంగాణ-మెల్‌బోర్న్ : బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ కీలక దశకు చేరుకుంది. మూడు టెస్టుల అనంతరం భారత్, ఆస్ట్రేలియా 1-1తో సమవుజ్జీలుగా కొనసాగుతున్నాయి. కీలక బాక్సింగ్ డే టెస్టులో పైచేయి సాధించి సిరీస్ సాధించాలనే తపనతో ఇటు భారత్, అటు ఆస్ట్రేలియా కనిపిస్తున్నాయి. భారత క్రికెటర్లు శనివారం నుంచే ప్రాక్టీస్ మొదలెట్టగా.. పిచ్‌లు మరీ నాసిరకంగా మారాయి. మరోవైపు కంగారూ క్రికెటర్లు పచ్చికతో కూడిన కొత్త పిచ్‌లపై సోమవారం నుంచి సాధన షురూ చేశారు. భారత్‌కు పాత ప్రాక్టీస్ పిచ్‌లు ఇవ్వటంపై దుమారం రేగటంతో క్యూరేటర్ మాట్ పేజ్ స్పందించాడు. సహజంగా మ్యాచ్‌కు మూడు రోజుల ముందే ప్రాక్టీస్ పిచ్‌లు సిద్ధం చేస్తామని, భారత్ ముందుగానే రావటంతో కొత్త పిచ్‌ల రూపకల్పన సాధ్యపడలేదని తెలిపారు.

పేస్‌కు అనుకూలం : మెల్‌బోర్న్ పిచ్ పేసర్లకు గొప్పగా అనుకూలిస్తుందని క్యూరేటర్ తెలిపారు. 'గత కొన్నేండ్లుగా మెల్‌బోర్న్‌లో అందిస్తున్న పిచ్‌ల పట్ల సంతృప్తిగా ఉన్నాం. గతంలో మెల్‌బోర్న్ పిచ్ ఫ్లాట్‌గా ఉండేది. కానీ టెస్టులను మరింత ఉత్తేజంగా నిలిపేందుకు పిచ్‌పై మరింత పచ్చిక ఉంచాలని, బౌలర్లకు అదనపు బలం చేకూర్చాలని అనుకున్నాం. అందుకే పిచ్‌పై పచ్చిక ఉంచాం. మ్యాచ్ రోజు ఉదయానికి 6మిమి పచ్చిక ఉండేలా చూస్తాం. కొత్త బంతితో పేసర్లు వికెట్‌కు ఇరువైపులా స్వింగ్ రాబట్టవచ్చు. కానీ బంతి పాతబడిన తర్వాత బ్యాటింగ్‌కు సైతం పిచ్ అనుకూలించనుందని' మాట్ అన్నాడు.

స్పిన్ ఉండదు! : 'మెల్‌బోర్న్ పిచ్ స్పిన్‌కు అనుకూలించదు. ఇక్కడ స్పిన్నర్లకు టర్న్ లభించదు. గతంలో ఇక్కడ జరిగిన రెడ్‌బాల్ ఫార్మాట్ మ్యాచులు చూస్తే.. ఇక్కడ పేసర్లకే ఎక్కువగా పిచ్ సహకరించింది. పెర్త్, బ్రిస్బేన్ తరహాలో మెల్‌బోర్న్ మరీ వేగంగా ఉండకపోవచ్చు. కానీ గత కొన్నేండ్లుగా పిచ్‌పై నిలకడగా పేస్ లభించేలా జాగ్రత్తలు తీసుకుంటున్నాం. ఫాస్ట్ బౌలర్లు ఇక్కడ బంతి అందుకునేందుకు ఉత్సాహం చూపిస్తారు' అని క్యూరేటర్ తెలిపాడు.

తనుశ్‌కు పిలుపు : బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ మూడో టెస్టు బాక్సింగ్ డే రోజున మెల్‌బోర్న్‌లో ఆరంభం కానుండగా.. ముంబయి యువ స్పిన్ ఆల్‌రౌండర్ తనుశ్ కొటియన్ జాతీయ జట్టు నుంచి పిలుపు అందుకున్నాడు. సీనియర్ ఆఫ్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ బ్రిస్బేన్ టెస్టు అనంతరం అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికాడు. దీంతో యువ ఆఫ్ స్పిన్ ఆల్‌రౌండర్ తనుశ్‌కు సీనియర్ సెలక్షన్ కమిటీ అవకాశం కల్పించింది. విజయ్ హజారే ట్రోఫీలో ముంబయి తరఫున ఆడుతున్న తనుశ్ మంగళవారం మెల్‌బోర్న్‌కు బయల్దేరనున్నాడు. రంజీ ట్రోఫీ, సయ్యద్ ముస్తాక్ అలీ టోర్నీలో బెంగాల్ తరఫున బరిలోకి దిగిన మహ్మద్ షమి.. బౌలింగ్ వర్క్‌లోడ్‌తో మోకాలులో వాపు వచ్చింది. దీంతో ఆస్ట్రేలియాతో చివరి రెండు టెస్టులకు షమిని పరిగణనలోకి తీసుకోలేదు. విజయ్ హజారే ట్రోఫీలో సైతం షమి ఆడేది అనుమానమే!.

బరోడా 403/4

నవతెలంగాణ-హైదరాబాద్ : విజయ్ హజారే ట్రోఫీలో రికార్డుల మోత మోగుతోంది. సోమవారం ఉప్పల్ స్టేడియం వేదికగా జరిగిన గ్రూప్-ఈ మ్యాచ్‌లో బరోడా 50 ఓవర్లలో 403 పరుగులు చేసింది. కేరళపై తొలుత బ్యాటింగ్ చేసిన బరోడా..8.06 రన్‌రేట్‌తో దంచికొట్టింది. ఓపెనర్ నినాద్ రత్వ (136, 99 బంతుల్లో 19 ఫోర్లు, 3 సిక్సులు) శతకంతో కదం తొక్కగా.. కృనాల్ పాండ్య (80 నాటౌట్, 54 బంతుల్లో 7 ఫోర్లు, 3 సిక్సులు), విష్ణు సోలంకి (46, 25 బంతుల్లో 3 ఫోర్లు, 3 సిక్సులు), భాను పానియ (37 నాటౌట్, 15 బంతుల్లో 4 ఫోర్లు, 2 సిక్సులు) ధనాధన్ ఇన్నింగ్స్‌లతో చెలరేగారు. ఛేదనలో కేరళ సైతం దుమ్మురేపింది. వికెట్ కీపర్ మహ్మద్ అజహరుద్దీన్ (104, 58 బంతుల్లో 8 ఫోర్లు, 7 సిక్సులు) సెంచరీతో చెలరేగగా.. రోహన్ (65), ఇమ్రాన్ (51) అర్థ సెంచరీలతో రాణించారు. బరోడా బౌలర్లు ఆకాశ్ సింగ్ (3/70), రాజ్ (2/73), రత్వ (2/81), కృనాల్ (2/44) క్రమం తప్పకుండా వికెట్లు కూల్చటంతో కేరళ 45.5 ఓవర్లలో 341 పరుగులకు ఆలౌటైంది. 62 పరుగుల తేడాతో బరోడా భారీ విజయం సాధించింది. ఇదిలా ఉండగా, జింఖానా గ్రౌండ్‌లో జరిగిన మ్యాచ్‌లో మధ్యప్రదేశ్‌పై ఢిల్లీ 79 పరుగులతో విజయం సాధించింది. తొలుత ఢిల్లీ 211 పరుగులు చేయగా.. మధ్యప్రదేశ్ 132 పరుగులకే కుప్పకూలింది. జెన్‌నెక్స్ గ్రౌండ్‌లో జరిగిన మ్యాచ్‌లో బీహార్‌పై త్రిపుర 5 వికెట్ల తేడాతో గెలుపొందింది. బీహార్ 226/8 పరుగులు చేయగా, త్రిపుర 48.2 ఓవర్లలోనే 228/5 పరుగులతో ఛేదించింది.





దాయాదుల ఢీ దుబాయ్‌లో..

- ఫిబ్రవరి 23న భారత్, పాక్ పోరు
- ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ

దుబాయ్ : ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ 2025 పీటముడి వీడింది. హైబ్రిడ్ మోడల్‌లో చాంపియన్స్ ట్రోఫీ నిర్వహణకు పాకిస్తాన్ క్రికెట్ బోర్డు (పీసీబీ) అంగీకరించటంతో.. ఊహించినట్టుగా భారత్ మ్యాచులు యుఏఈ వేదికగా షెడ్యూల్ చేశారు. ఫిబ్రవరి 19న పాకిస్తాన్, న్యూజిలాండ్ మ్యాచ్‌తో చాంపియన్స్ ట్రోఫీ ఆరంభం కానుండగా.. దాయాదులు భారత్, పాకిస్తాన్ గ్రూప్ దశలో ఫిబ్రవరి 23న తలపడనున్నాయి. ఈ మేరకు యుఏఈ మంత్రితో పీసీబీ చైర్మన్ మోషిన్ నక్వీ సమావేశం అయ్యారు. ఎనిమిది జట్లు పోటీపడుతున్న చాంపియన్స్ ట్రోఫీ గ్రూప్ దశ, నాకౌట్ పద్దతిలో జరగనుంది. గ్రూప్-ఏలో పాకిస్తాన్, బంగ్లాదేశ్, భారత్, న్యూజిలాండ్ ఉన్నాయి. గ్రూప్-బిలో అఫ్గనిస్తాన్, ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్, దక్షిణాఫ్రికా చోటు చేసుకున్నాయి. గ్రూప్ దశలో భారత్ ఆడే మూడు మ్యాచులు యుఏఈలో జరుగుతాయి. భారత్ నాకౌట్, ఫైనల్‌కు అర్హత సాధిస్తే.. ఆ మ్యాచులు సైతం దుబాయ్‌లోనే నిర్వహించనున్నారు. టోర్నమెంట్‌లో భారత్ తొలుత ఫిబ్రవరి 20న బంగ్లాదేశ్‌తో తలపడనుంది. న్యూజిలాండ్‌తో మార్చి 2న పోటీపడనుంది. భారత్ గ్రూప్ దశలో ఆడే మూడు మ్యాచులు దుబాయ్‌లో జరుగనున్నాయి.

మార్చి 4, మార్చి 5న సెమీఫైనల్స్ షెడ్యూల్ చేయగా.. రెండో సెమీస్‌కు మాత్రమే రిజర్వ్ డే సదుపాయం కల్పించారు. మార్చి 9న టైటిల్ పోరు జరుగుతుంది. షెడ్యూల్‌పై ప్రాథమిక కసరత్తు ఇప్పటికే పూర్తవగా... త్వరలోనే ఐసీసీ, పీసీబీ అధికారికంగా షెడ్యూల్‌ను విడుదల చేయనున్నాయి.

హైదరాబాద్ ఓటమి

3 వికెట్ల తేడాతో ముంబయి గెలుపు
విజయ్ హజారే ట్రోఫీ 2024



అహ్మదాబాద్ : దేశవాళీ ప్రతిష్టాత్మక వైట్‌బాల్ టోర్నమెంట్ విజయ్ హజారే ట్రోఫీ (50 ఓవర్ల ఫార్మాట్)లో హైదరాబాద్ రెండో మ్యాచ్‌లోనే నిరాశపరిచింది. గ్రూప్-సిలో సోమవారం అహ్మదాబాద్ వేదికగా జరిగిన మ్యాచ్‌లో ముంబయి చేతిలో పరాజయం పాలైంది. తొలుత బ్యాటింగ్ చేసిన హైదరాబాద్ 38.1 ఓవర్లలో 169 పరుగులకే కుప్పకూలింది. ఓపెనర్ తన్మయ్ అగర్వాల్ (64, 74 బంతుల్లో 9 ఫోర్లు, 1 సిక్స్), అరవెల్లి అవనీశ్ రావు (52, 47 బంతుల్లో 5 ఫోర్లు, 3 సిక్సులు) అర్థ సెంచరీలతో మెరిసినా.. ఇతర బ్యాటర్లు తేలిపోయారు. కెప్టెన్ తిలక్ వర్మ (0) వరుసగా రెండో మ్యాచ్‌లో పరుగుల ఖాతా తెరువలేదు. అభిరాత్ రెడ్డి (35) రాణించగా.. వరుణ్ (1), రోహిత్ రాయుడు (1), అజయ్ దేవ్ గౌడ్ (7), తనయ్ త్యాగరాజన్ (1), సివి మిలింద్ (3) విఫలం అయ్యారు. ముంబయి బౌలర్లలో అతర్వ వినోద్ (4/55), ఆయుశ్ (3/17) రాణించారు. స్వల్ప లక్ష్యాన్ని ముంబయి 25.2 ఓవర్లలోనే ఛేదించింది. శ్రేయస్ అయ్యర్ (44 నాటౌట్, 20 బంతుల్లో 4 ఫోర్లు, 3 సిక్సులు), తనుశ్ కొటియన్ (39 నాటౌట్, 6 ఫోర్లు) ఎనిమిదో వికెట్‌కు 40 బంతుల్లోనే 70 పరుగులు జోడించారు. మరో 148 బంతులు మిగిలి ఉండగానే 3 వికెట్ల తేడాతో ముంబయి తొలి విజయం సాధించింది. హైదరాబాద్ బౌలర్లలో నిశాంత్ (3/42) రాణించాడు. ముంబయి ఆల్‌రౌండర్ తనుశ్ 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్'గా నిలిచాడు.



చాంపియన్లను తయారు చేయాలి!

నిఖత్ జరీన్ ఫౌండేషన్ ఆవిష్కరణలో మహేశ్ కుమార్ గౌడ్

నవతెలంగాణ-హైదరాబాద్ : భారత స్టార్ బాక్సర్, ఒలింపియన్ నిఖత్ జరీన్ తెలంగాణకు గర్వకారణం. నిఖత్ జరీన్ తొలుత మా నిజామాబాద్ బిడ్డ. కఠోర శ్రమతో ప్రపంచ చాంపియన్‌గా ఎదిగింది. ఇప్పుడు ఫౌండేషన్ ఏర్పాటుతో తెలంగాణలో చాంపియన్లను తయారు చేయాలనే మంచి సంకల్పంతో ముందుకొచ్చింది. నిఖత్ జరీన్ ఫౌండేషన్ ఏర్పాటు హర్షనీయం అని తెలంగాణ పీసీసీ ప్రెసిడెంట్ బొమ్మ మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. షేక్‌పేట్‌లోని జిహెచ్‌ఎంసీ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మహేశ్ కుమార్ గౌడ్.. నిఖత్ జరీన్ ఫౌండేషన్ లోగోను ఆవిష్కరించారు. కార్యక్రమంలో నిఖత్ జరీన్, తెలంగాణ బాక్సింగ్ సంఘం ఆఫీస్ బేరర్లు, బాక్సింగ్ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

చాంపియన్ హుస్సాముద్దీన్ : 8వ ఎలైట్ మెన్స్ తెలంగాణ రాష్ట్ర స్థాయి బాక్సింగ్ చాంపియన్‌షిప్స్‌లో భారత స్టార్ బాక్సర్ హుస్సాముద్దీన్ చాంపియన్‌గా నిలిచాడు. నిఖత్ జరీన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ టోర్నమెంట్‌లో పురుషుల 60 కేజీల విభాగంలో హుస్సాముద్దీన్ గెలుపొందాడు. ఫైనల్లో హుస్సాంపై 5-0తో ఏకపక్ష విజయం నమోదు చేసిన హుస్సాముద్దీన్ టైటిల్ కైవసం చేసుకున్నాడు.

అమెరికా క్రికెటర్ నితీశ్‌కు అల్లీపురం అభినందన



హైదరాబాద్ : అమెరికా అండర్-19 మెన్స్ క్రికెట్ జట్టుకు ఎంపికైన నాగర్‌కర్నూల్ జిల్లాకు చెందిన సూదిని నితీశ్ రెడ్డిని టీడీసీఏ ప్రెసిడెంట్, శాట్ మాజీ చైర్మన్ అల్లీపురం వెంకటేశ్వర్ రెడ్డి అభినందించారు. అమెరికాలోనే పుట్టి పెరిగిన సూదిని నితీశ్ రెడ్డి క్రికెట్‌లో రాణిస్తున్నాడు. నాగర్‌కర్నూల్ జిల్లా నుంచి ఓ ఆటగాడు అమెరికా క్రికెట్ జట్టులో ఆడటం ఎంతో సంతోషం. నితీశ్ రెడ్డి స్ఫూర్తితో తెలంగాణ గ్రామీణ ప్రాంత క్రికెటర్లు జాతీయ జట్టులోకి రావాలని ఆకాంక్షిస్తున్నానని వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు. సూదిని విక్రమ్ రెడ్డి, నాగర్‌కర్నూల్ జిల్లా టీడీసీఏ కన్వీనర్ సురేందర్ రెడ్డి తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు. మంగళవారం అమెరికా బయల్దేరనున్న నితీశ్ రెడ్డి.. అక్కడ్నుంచి యుఎస్‌ఏ జట్టుతో పాటు దక్షిణాఫ్రికా పర్యటనకు వెళ్లనున్నాడు.


విజేతలు ఓక్రిడ్జ్, ఫ్యూచర్ కిడ్స్

కెఎస్‌జి వర్సిటీ బాస్కెట్‌బాల్ లీగ్



హైదరాబాద్ : 55 స్కూల్స్, 600కు పైగా అథ్లెట్లు, నాలుగు నెలల పాటు 12 వేదికల్లో 120 మ్యాచులతో ఆద్యంతం ఉత్సాహభరితంగా సాగిన కెఎస్‌జి వర్సిటీ బాస్కెట్‌బాల్ లీగ్ ఘనంగా ముగిసింది. డ్రీమ్ బాస్కెట్‌బాల్ అకాడమీలో జరిగిన ఫైనల్స్‌లో బాయ్స్ విభాగంలో ఓక్రిడ్జ్ గచ్చిబౌలి చాంపియన్‌గా నిలిచింది. చిరెక్ కొండాపూర్‌పై 80-65తో ఓక్రిడ్జ్ విజయం సాధించింది. గర్ల్స్ చాంపియన్‌షిప్ ఫైనల్లో ఫ్యూచర్ కిడ్స్ స్కూల్ విజేతగా నిలిచింది. 46-28తో డిపిఎస్ హైదరాబాద్‌పై గెలుపొందింది. 'పాఠశాల స్థాయి నుంచే ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించి వారిని అంతర్జాతీయ ప్రమాణాలకు తగిన విధంగా తీర్చిదిద్దే లక్ష్యంతో కెఎస్‌జి వర్సిటీ బాస్కెట్‌బాల్ లీగ్ మొదలుపెట్టామని కెఎస్‌జి చైర్మన్ అభిషేక్ కంకణాల తెలిపారు. అనంతరం వర్సిటీ స్పోర్ట్స్ ఫౌండర్ రిత్విక్ జంపనతో కలిసి విజేతలకు బహుమతులు అందజేశారు.

వాస్తవిక చిత్రాల దార్శనికుడు



శ్యామ్ బెనగల్

ఆయన సినిమాలు ప్రశ్నిస్తాయి.. ఆలోచించేలా చేస్తాయి..
అందుకే ఆయన్ని పార్లల్ సినిమా ఉద్యమకారుడిగా,
భారతీయ సినిమా దిశని మార్చిన దిగ్గజ దర్శకుడిగా నిలబెట్టాయి.

శ్యామ్ బెనగల్ హైదరాబాద్ సంస్థానంలోని సికింద్రాబాద్ తిరుమల గిరిలో 1934 డిసెంబర్ 14న జన్మించారు. ఉస్మానియా యూనివర్శిటీ నుంచి అర్థికశాస్త్రంలో ఎంఏ పట్టా అందుకున్నారు. చిన్నప్పట్నుంచే సినిమాలపై ఆసక్తి పెంచుకున్న ఆయన గుజరాతీ భాషలో 'ఘర్ బెతా గంగా' (1962) పేరుతో తొలి డాక్యుమెంటరీని చిత్రీకరించారు.

తొలి చిత్రంగా అప్పటి తెలంగాణలోని అర్థిక అసమానతలకు, లైంగిక దోపిడీకి అద్దం పడుతూ 'అంకుర్' (1973) చిత్రాన్ని రూపొందించారు. షబానా అజ్మీ, అనంత్‌నాగ్ వంటి హేమాహేమీలు ఈ చిత్రం ద్వారా పరిచయం కావడం విశేషం. ఈ సినిమా జాతీయ ఉత్తమ ద్వితీయ చిత్రంగా అవార్డును దక్కించుకోగా, జాతీయ ఉత్తమ నటిగా షబానా అజ్మీ అవార్డుని అందుకున్నారు. ఒక గ్రామంలో ధనిక కుటుంబం, అక్కడి పేద ప్రజలపై పెట్టే ఒత్తిడిని చూపించే కథతో తీసిన 'నిషాంత్' (1975), భారతదేశంలో పాల ఉత్పత్తి ఉద్యమం గురించి తెరకెక్కించిన 'మంథన్' (1976), మహిళల భావజాలం, కుటుంబ జీవితంలోని ఒత్తిడులు, వారి ఆత్మవిశ్వాసం వంటి అంశాలతో రూపొందించిన 'భూమిక' (1977), వివక్షపై దళితుల పోరాటంగా 'సమర్'... ఇలా ఆయన తీసిన ప్రతి సినిమా వాస్తవికతకి అద్దం పట్టింది.



యావత్ భారతదేశం గర్వించ దగ్గ దర్శకుడిగా పేరొందిన శ్యామ్ బెనగల్ భారతీయ సినిమాకి చేసిన విస్తృత సేవలకుగాను కేంద్రప్రభుత్వం 1976లో పద్మశ్రీ, 1991లో పద్మభూషణ్ వంటి అత్యంత ప్రతిష్టాత్మక పురస్కారాలతో సముచితంగా గౌరవించింది. అత్యధిక జాతీయ చలన చిత్ర పురస్కారాలు పొందిన దర్శకుడిగానూ నిలిచారు. 2003లో ఇందిరా గాంధీ జాతీయ సమైక్యత పురస్కారం, 2013లో ఏఎన్నార్ జాతీయ అవార్డు ఆయన్ని వరించాయి. అనేక అంతర్జాతీయ పురస్కారాలను ఆయన దక్కించుకున్నారు.

ఆయన దర్శకత్వంలో వచ్చిన చివరి చిత్రం 'ముజీబ్:ది మేకింగ్ ఆఫ్ ఏ నేషన్' గతేడాది విడుదలైంది. పలు లఘు చిత్రాలు, ధారా వాహికలకూ బెనగల్ దర్శకత్వం వహించి తనదైన ముద్ర వేశారు. ఈ దిగ్గజ దర్శకుడి మరణం పట్ల పలువురు సినీ ప్రముఖులు, అభిమానులు సోషల్‌మీడియా వేదికగా సంతాపం వ్యక్తం చేశారు.

నవచిత్రం

సరికొత్త బాలయ్యని చూస్తారు




బాబీ కొల్లి, సూర్యదేవర నాగవంశీ

బాలకృష్ణ నటిస్తున్న కొత్త సినిమా 'డాకు మహారాజ్'. బాబీ కొల్లి దర్శకుడు. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్‌ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మిస్తున్నారు. సంక్రాంతి కానుకగా జనవరి 12న విడుదల కానుంది.

సినిమా విడుదల నేపథ్యంలో సోమవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో నిర్మాత సూర్యదేవర నాగవంశీ మాట్లాడుతూ, 'గత 20-30 ఏళ్ళలో బాలకృష్ణని చూడనంత కొత్తగా ఇందులో కనిపించబోతున్నారు. సినిమా చాలా బాగా వచ్చింది. ఈ చిత్రం ఘన విజయం సాధిస్తుందనే నమ్మకం మాకుంది. బాలకృష్ణ కెరీర్‌లో గుర్తుండిపోయే చిత్రాలలో ఒకటిగా నిలుస్తుంది. సినిమాని ప్రపంచ వ్యాప్తంగా భారీస్థాయిలో విడుదల చేయ బోతున్నాం. దీనికోసమై జనవరి 2న హైదరాబాద్‌లో ట్రైలర్ లాంచ్ వేడుక, జనవరి 4న యూఎస్‌లో ప్రీ రిలీజ్ వేడుకతోపాటు ఒక పాట విడుదల చేస్తాం, అలాగే జనవరి 8న ఆంధ్రాలో ప్రీ రిలీజ్ వేడుక ప్లాన్ చేస్తున్నాం' అని తెలిపారు.

'పోస్ట్ ప్రొడక్షన్ చివరి దశలో ఉంది. బాలకృష్ణ నుంచి ప్రేక్షకులు కోరుకునే అన్ని అంశాలు ఇందులో ఉంటాయి. ఈ సినిమా విజువల్‌గా ప్రేక్షకులకు గొప్ప అనుభూతిని ఇస్తుంది. మీరు ఊహించిన దానికంటే బ్రహ్మాండమైన యాక్షన్ సన్నివేశాలు, వినోదం ఉంటుంది' అని దర్శకుడు బాబీ కొల్లి చెప్పారు.

పవర్‌ఫుల్ యాక్షన్ ఎంటర్‌టైనర్



కిచ్చా సుదీప్

కిచ్చా సుదీప్ కథానాయకుడిగా నటించిన యాక్షన్ థ్రిల్లర్ ఫిల్మ్ 'మ్యాక్స్'. వరలక్ష్మీ శరత్ కుమార్, సునీల్, 'అఖండ' ఫేమ్ శరత్ లోహితస్య కీలక పాత్రల్లో నటించారు.

వీ క్రియేషన్స్, కిచ్చా క్రియేషన్స్ సంస్థలపై కలైపులి ఎస్ థాను ఈ చిత్రాన్ని నిర్మించారు. విజయ్ కార్తికేయ దర్శకత్వం వహించారు. ఈనెల 27న ఏషియన్ సురేష్ ఎంటర్‌టైన్‌మెంట్ ద్వారా తెలుగులో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కానుంది. తాజాగా మేకర్స్ ట్రైలర్ విడుదల చేశారు.

'మా పొలిటికల్ కెరీర్‌కి ఈ రాత్రి చాలా ఇంపార్టెంట్' అని వాయిస్ ఓవర్‌లో డైలాగ్ వస్తుండగా ట్రైలర్ మొదలైంది. 'అఖండ'తో పాటు తెలుగు సినిమాలు కొన్నింటిలో నటించిన శరత్ లోహితస్యను చూపించారు. ఆయన పొలిటికల్ లీడర్ క్యారెక్టర్ చేసినట్టు అర్థం అవుతోంది. అలాగే ఇందులో సునీల్ బ్రూటల్ విలన్ రోల్ చేశారు. ఓ మనిషిని సునీల్ క్రూరంగా నరికినట్టు చూపించారు. ఆ తర్వాత తమ కూతురు మిస్సింగ్ అని ఓ తల్లి కన్నీరు పెట్టుకుంటుంది. బైకర్ గ్యాంగ్స్, విలన్స్, పోలీస్... ఒక టెన్షన్ వాతావరణం క్రియేట్ అయ్యింది. వరలక్ష్మి శరత్ కుమార్ పోలీస్ రోల్ చేశారు. 'చావు ఎదురొచ్చినా సరే మా అబ్బాయి ఒంటరిగా నిలబడి పోరాడతాడు' అని హీరో మదర్ డైలాగ్ చెప్పిన తర్వాత కిచ్చా సుదీప్ ఎంట్రీ అదిరింది. ఆయన చేసిన యాక్షన్ ప్యాక్డ్, పవర్‌ఫుల్ రోల్ ప్రేక్షకులను, ముఖ్యంగా ఆయన అభిమానులను విశేషంగా అలరిస్తాయి అని చిత్ర బృందం తెలిపింది.

అందరూ బాగా కనెక్ట్ అవుతారు



బసవరాజు లహరిధర్

ధర్మ, ఐశ్వర్య శర్మ హీరో, హీరోయిన్లుగా నటించిన సినిమా 'డ్రింకర్ సాయి'. బ్రాండ్ ఆఫ్ బ్యాడ్ బాయ్స్ అనేది ఈ చిత్ర ట్యాగ్ లైన్.

ఈ చిత్రాన్ని ఎవరెస్ట్ సినిమాస్, స్మార్ట్ స్క్రీన్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్స్ పై బసవరాజు శ్రీనివాస్, ఇస్మాయిల్ షేక్, బసవరాజు లహరిధర్ నిర్మిస్తున్నారు. కిరణ్ తిరుమలశెట్టి దర్శకుడు. ఈ నెల 27న ఈ సినిమా రిలీజ్‌కు రెడీ అవుతోంది. ఈ నేపథ్యంలో సోమవారం నిర్మాత బసవరాజు లహరిధర్ మాట్లాడుతూ, 'మా నాన్న బసవరాజు శ్రీనివాస్‌కి చిరంజీవితో పరిచయం ఉంది. చిరంజీవి ఈ కథ గురించి తెలుసుకుని, ఓకే ప్రొసీడ్ అన్నారు. మా చిత్రంలోని సాంగ్స్‌ను ఆయనకు చూపిస్తే బాగున్నాయంటూ అప్రిషియేట్ చేశారు. సినిమా ఫస్టాఫ్‌లోనే యూత్‌ఫుల్ ఎలిమెంట్స్ ఉంటాయి. సెకండాఫ్ నుంచి ఫ్యామిలీ ఆడియెన్స్ కూడా ఇంప్రెస్ అయ్యేలా స్టోరీ ఉంటుంది. ఆడియెన్స్‌ను థియేటర్స్‌కు రప్పించేందుకు ప్రమోషనల్ కంటెంట్‌లో కొన్ని యూత్‌ఫుల్ ఎలిమెంట్స్ రివీల్ చేశాం. ఈ లవ్‌స్టోరీలో మంచి మెసేజ్ కూడా ఉంది. కొన్ని వాస్తవ సంఘటనల ఆధారంగా మా దర్శకుడు కిరణ్ ఈ చిత్రాన్ని అద్భుతంగా తెరకెక్కించారు. శ్రీ వసంత్ సంగీతం, చంద్రబోస్ పాటలు మా చిత్రానికి ప్రధాన ఆకర్షణ అవుతాయి. మా సినిమా అన్ని వర్గాల ప్రేక్షకుల్ని అలరిస్తుందనే నమ్మకంతో ఉన్నాం' అని తెలిపారు.

భార్యాభర్తల అనుబంధం నేపథ్యంలో..



అనిల్ ఆర్కా, విహారికా చౌదరి

అనిల్ అర్కా, విహారికా చౌదరి జంటగా రాధాకృష్ణ ఆర్ట్స్ బ్యానర్‌పై శ్రీ కృష్ణ దర్శకత్వంలో తెరకెక్కిన మూవీ 'వారధి'. పెయ్యాల భారతి, ఎం.డి. యూనస్ నిర్మాతలు. ఈ మూవీ ఈ నెల 27న థియేటర్‌లలో విడుదల కాబోతోంది. ఈ సందర్భంగా సోమవారం ప్రసాద్ ల్యాబ్‌లో ప్రీరిలీజ్ వేడుకను మేకర్స్ ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న 'ఎర్రచీర' మూవీ డైరెక్టర్ సుమన్ మాట్లాడుతూ,'ఇది యూత్‌ను ఆకట్టుకునే రొమాన్స్ థ్రిల్లర్‌లా ఉంది. కాన్సెప్ట్ బాగుంది. హిట్ కొట్టడం ఖాయంగా కనిపిస్తోంది' అని తెలిపారు. 'ఇదొక ఎమోషనల్ డ్రామా. భార్య భర్త మధ్య ఎలాంటి విభేదాలు రాకుండా ఎలా ఉండాలో భావోద్వేగంగా తెరకెక్కించాం. గుడ్ ఫీల్ మూవీ' అని దర్శకుడు శ్రీకృష్ణ చెప్పారు.

హీరో అనిల్ అర్కా మాట్లాడుతూ,'ఈ మూవీలో నాకు అవకాశం ఇచ్చిన డైరెక్టర్, ప్రొడ్యూసర్‌కి రుణపడి ఉంటాను. భార్యాభర్తల మధ్య బంధాన్ని చాలా ఎమోషనల్‌గా, ఎట్రాక్టీవ్‌గా ఉండబోతుంది' అని అన్నారు. 'మంచి సినిమాతో ప్రేక్షకుల ముందుకు వస్తున్నందుకు సంతోషంగా ఉంది. నటీనటుల దగ్గర్నుంచి మా దర్శకుడు అద్భుతమైన నటనని రాబట్టుకున్నారు' అని కథానాయిక విహారికా చౌదరి తెలిపారు.

థియేటర్లకు ప్రాణం పోశారు



తెలంగాణ రాష్ట్రంలో ఇక స్పెషల్ సినిమా షోస్‌కు అనుమతి ఇవ్వమని, టికెట్ రేట్స్‌ను కూడా పెంచబోమని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం అని తెలంగాణ ఎగ్జిబిటర్స్ అసోషియేషన్ స్పష్టం చేసింది.

ఈ సందర్భంగా తెలంగాణ ఎగ్జిబిటర్స్ అసోసియేషన్ చైర్మన్ విజేందర్ రెడ్డి మాట్లాడుతూ, 'సినిమా టికెట్ ధరలను పెంచటం వలన ప్రేక్షకులకు కన్‌ఫ్యూజన్ క్రియేట్ అవుతుంది. ఎందుకంటే సాధారణ సినిమాలకు కూడా పెరిగిన టికెట్ ధరలనే వసూలు చేస్తున్నారని వారు భావిస్తున్నట్లు మాకు తెలిసింది. ఒక్కో సినిమాకు ఒక్కో రేటు పెట్టటం వలన ప్రేక్షకులు ఇబ్బంది పడుతున్నారు. టికెట్ రేట్స్‌ను పెంచుతూ వచ్చే జీవోలను ప్రేక్షకులు సరిగ్గా గమనించరు. అదే రేట్స్ కంటిన్యూ అవుతున్నాయని భావిస్తుంటారు. ఆ ప్రభావం సినిమా కలెక్షన్స్‌పై పడుతున్నాయి. ఇకపై టికెట్ రేట్స్ పెంచబోమంటూ సీఎం రేవంత్ రెడ్డి తీసుకున్న నిర్ణయంతో థియేటర్స్‌కు ప్రాణం పోసినట్టయ్యింది. టికెట్ రేట్స్ పెరగకుండా ఫిక్స్‌గా ఉంటే ఎక్కువ మంది ప్రేక్షకులు సినిమాను చూసి ఆదరిస్తారు. అందరికీ మేలుజరిగే నిర్ణయం తీసుకున్న ముఖ్యమంత్రికి, సినిమాటోగ్రఫీ మంత్రికి ధన్య వాదాలు' అని అన్నారు.

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State, Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.

'సన్న'మైనా వద్దట..!

- ప్రభుత్వ జాబితాలో ఉన్న వంగడాలైనా కొనుగోళ్లకు విముఖత
- ఎంటీయూ 1271, 1262 వెరైటీల ధాన్యం తిరస్కరణ
- మిల్లర్లు తీసుకోవట్లేదంటున్న క్షేత్రస్థాయి అధికారులు
- రూ.500 బోనస్‌ను కోల్పోతున్న అన్నదాతల్లో ఆందోళన
- 33 రకాలను కొంటున్నామంటున్న జిల్లాస్థాయి ఆఫీసర్లు

నవతెలంగాణ- ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి

ప్రభుత్వం ప్రకటించిన 33 రకాల సన్నాల్లో పలు వెరైటీలను కొనుగోలు చేసేందుకు కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు విముఖత వ్యక్తం చేస్తుండటంపై రైతుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. ఒకవేళ కొనుగోలు చేసినా దొడ్డు రకంగా పరిగణిస్తామనడంతో ప్రభుత్వం ప్రకటించిన క్వింటాకు రూ.500 బోనస్‌ను రైతులు కోల్పోవాల్సి ఉంటుంది. ప్రభుత్వం విడుదల చేసిన జాబితాలో ఉన్న వంగడాలను తీసుకొచ్చినా పొడవు తక్కువ ఉందనో.. లావు ఎక్కువుందనో కొర్రీలు పెడుతూ కొనుగోలు కేంద్రాల అధికారులు తిరస్కరిస్తున్నారు. కొన్ని జాబితాలో లేకపోయినా కొనుగోలు చేస్తున్నారు. ఉదాహరణకు జై శ్రీరామ్ సూపర్ ఫైన్ రకం సన్నాల లిస్టులో లేదు. అయినా ఈ రకం వంగడాలను కొనుగోలు చేసేందుకు మిల్లర్లు ఆసక్తి చూపుతుండటంతో పలు కేంద్రాల్లో కొంటున్నారు. కానీ జాబితాలో ఉన్న మారుతీరు మసూరి (ఎంటీయూ) 1262, 1271 వంటి రకాల ధాన్యం కొనుగోళ్లు చేయటం లేదని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

రైతుల మారు'తీరని' వ్యథలు..

మారు తీరు మసూరి వంగడాలను సాగు చేసిన రైతుల పరిస్థితి వర్ణనాతీతం. దోమకాటు, ఇతర పలు రకాల తెగుళ్లను తట్టుకోవడంలో ఈ రకం పేరుగాంచింది. దీన్ని దృష్టిలో పెట్టుకొని ఈ సన్నరకం విత్తనాలను వరుణ్ అగ్రోటెక్, కరీంనగర్ నుంచి ఉమ్మడి ఖమ్మం, వరంగల్, నల్లగొండ జిల్లాల్లోని పలు మండలాల రైతులు తెప్పించుకున్నారు. ఈ రకం విత్తనాలు 25 కేజీలున్న ఒక్కో బ్యాగ్‌ను రూ.1,234కు రైతులు కొనుగోలు చేశారు. ఇది ప్రభుత్వం ప్రకటించిన 33 రకాల జాబితాలో ఉండటంతో రైతులు నిశ్చింతగా వీటిని నాటారు. కానీ తీరా ఉత్పత్తి వస్తున్న దశలో ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు వీటిని తీసుకునేందుకు విముఖత వ్యక్తం చేస్తున్నారు. ఇదేమంటే మిల్లర్లు ఈ రకం విత్తనాలను దొడ్డువడ్ల కింద పరిగణిస్తున్నారని క్షేత్రస్థాయి అధికారులు చెబుతున్నారు. జాబితాలో ఉంది కాబట్టి ఇదీ సన్న రకమేనని జిల్లాస్థాయి అధికారులు అంటున్నారు. ఖమ్మం జిల్లా కారేపల్లి మండలం బాజుమల్లాయిగూడెం రైతులు పలువురు వీటిని సాగు చేశారు. ఉత్పత్తి రావడంతో మండలంలోని ఎర్రబోడు ఐకేపీ కొనుగోలు కేంద్రానికి పలుమార్లు శాంపిల్ తీసుకెళ్లారు.

> ధాన్యం కొనుగోళ్లలో ప్రభుత్వం చెబుతున్న దానికి భిన్నమైన పరిస్థితులు క్షేత్రస్థాయిలో ఉన్నాయి. కొనుగోలు చేసే 33 రకాల సన్నాల జాబితాను సర్కారు ప్రకటించింది. ఆ వంగడాలకు క్వింటాకు రూ.500 చొప్పున బోనస్ కూడా చెల్లిస్తామంది. అయితే ఆ లిస్టులో ఉన్న వడ్లను కొనుగోలు చేసేందుకు కొనుగోలు కేంద్రాల్లో విముఖత వ్యక్తం చేస్తుండటంపై అన్నదాతల్లో ఆందోళన నెలకొంది.





పరీక్షించిన అధికారులు పొడవు తక్కువ ఉందనే పేరుతో వీటిని మిల్లర్లు కొనుగోలు చేయడం లేదని చెప్పారు. ఒకవేళ కొనుగోలు చేయాల్సి వస్తే దొడ్డురకం కింద తీసుకుంటామన్నారు. ఇలా చేస్తే సన్నాలు క్వింటాకు వచ్చే రూ.500ను రైతులు కోల్పోవాల్సి ఉంటుంది. బీపీటీ సాంబ మసూరిని మాత్రమే మిల్లర్లు ఎక్కువగా కొనుగోలు చేస్తున్నారు.

సన్నాల జాబితాలోని రకాలు..

సిద్ధి (డబ్ల్యూజీఎల్ 44), కంపసాగర్ వరి-1 (కేసీఎస్ 2874), సాంబ మసూరి (బీపీటీ 5204), జగిత్యాల వరి-3 (జేజీఎల్ 28545), జగిత్యాల వరి-2 (జేజీఎల్ 28545), వరంగల్ సాంబ (డబ్ల్యూజీఎల్ 14), వరంగల్ సన్నాలు (డబ్ల్యూజీఎల్ 32100), జగిత్యాల మసూరి (జేజీఎల్ 11470), పొలాస ప్రభ (జేజీఎల్ 384), క్రిష్ణ (ఆర్ఎన్ఆర్ 2458), మానేరు సోనా (జేజీఎల్ 3828), తెలంగాణ సోనా (ఆర్ఎన్ఆర్ 15048), వరంగల్ వరి -1119, కూనారం వరి-02 (కేఎన్ఎం 1638), వరంగల్ వరి-02 (డబ్ల్యూజీఎల్ 962), రాజేంద్రనగర్ వరి-04 (ఆర్ఎన్ఆర్ 21278), కూనారం వరి-1 (కేఎన్ఎం 733), జగిత్యాల సన్నాలు (జేజీఎల్ 1798), జగిత్యాల సాంబ (జేజీఎల్ 3844), కరీంనగర్ సాంబ (జేజీఎల్ 3855), అంజన (జేజీఎల్ 11118), నెల్లూరి మసూరి (ఎన్ఎల్ఆర్ 34449), ప్రత్యుమ్న (జేజీఎల్ 17004), సుగంధ సాంబ (ఆర్ఎన్ఆర్ 2465), శోభిని (ఆర్ఎన్ఆర్ 2354), సోమ్‌నాథ్ (డబ్ల్యూజీఎల్ 347), ఆర్ఎన్ఆర్ 31479 (పీఆర్‌సీ), కేపీఎస్ 6251 (పీఆర్‌సీ), జేజీఎల్ 33124 (పీఆర్‌సీ), హెచ్ఎంటీ సోనా, మారుతీరు సాంబ (ఎంటీయూ 1264), మారుతీరు మసూరి (ఎంటీయూ 1262), ఎంటీయూ 1271 తదితర సన్న రకాలను కొనుగోలు కేంద్రాల్లో సేకరించాలని ప్రభుత్వం సూచించింది. కానీ ఈ జాబితాలో ఉన్న పలు రకాల వంగడాలను కొనుగోలు చేసేందుకు మిల్లర్లు విముఖత వ్యక్తం చేస్తున్నారు.

జాబితాలో ఉన్నా కొనట్లేదు



సన్నాల జాబితాల్లో ఎంటీయూ- 1271, 1262 రకాలు ఉన్నాయి. నేను 8 ఎకరాల్లో ఎంటీయూ 1271 సాగు చేశాను. మా గ్రామంలో పలువురు 1262 రకాన్ని వేశారు. కరీంనగర్ వరుణ్ ఆగ్రోటెక్ నుంచి ఈ విత్తనాలను తెప్పించాం. దిగుబడి వచ్చాక ఎర్రబోడు ఐకేపీ కేంద్రానికి పలుమార్లు శాంపిల్ తీసుకెళ్లాం. అన్ని చూసుకొనే సాగు చేస్తే తీరా మిల్లర్లు తీసుకోమంటున్నారు. కొనుగోలు చేయడం కుదరదని అక్కడి అధికారులు చెబుతున్నారు. గట్టిగా అడిగితే మిల్లర్లతో మాట్లాడుతామంటున్నారు.

వినోద్‌చందర్‌రావు, రైతు, బాజుమల్లాయిగూడెం, కారేపల్లి

మిల్లర్లు తీసుకోవట్లేదు : గౌసియా, సీసీ ఐకేపీ, మాణిక్యారం క్లస్టర్

ఎంటీయూ రకాలను మిల్లర్లు తీసుకోవట్లేదు. సాంబ కంటే లావు అధికంగా ఉందని తిరస్కరిస్తున్నారు. కేవలం బీపీటీ సాంబ మాత్రమే కావాలంటున్నారు. మా దగ్గర కొనుగోలు చేసిన ధాన్యాన్ని జిల్లాలోని ముదిగొండ మండలం శ్రీలక్ష్మి రైస్‌మిల్‌కు పంపుతున్నాం. వారు సూచించిన బీపీటీ సాంబ రకాన్ని మాత్రమే కొంటున్నారు. విషయాన్ని ఏపీఎం, ఆ పై అధికారుల దృష్టికి తీసుకెళ్లాం.

ఎంటీయూ 1271 దొడ్డురకం కింద కొంటాం

ఎంటీయూ 1271 రకం ధాన్యం సన్నరకాలకు ఉండాల్సిన పరిమాణంలో లేదు. కాబట్టి దీన్ని దొడ్డురకం కింద పరిగణిస్తున్నారు. ఇదీ ప్రభుత్వం ఇచ్చిన వెరైటీ. ఇది కాకుండా ప్రయివేటు రకాలు కొన్ని ఉన్నాయి. డీహెచ్ఎస్ 1271 మాత్రం దొడ్డు రకం కింద తీసుకుంటాం. ఎంటీయూ రకాలు నిర్దిష్ట పరిమాణం మేరకు ఉంటే సన్నరకం కింద కొనుగోలు చేసేలా చర్యలు తీసుకుంటాం. దొడ్డురకాల కింద పరిగణిస్తే మాత్రం రూ.500 బోనస్ రాదు. జిల్లాలో ఇప్పటి వరకు 31,223 మంది రైతుల నుంచి 1.90 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశాం.

శ్రీలత, మేనేజర్, ఖమ్మం జిల్లా పౌరసరఫరాల శాఖ

డబ్ల్యుహెచ్‌ఓ నుండి వైదొలగనున్న అమెరికా !

- హెచ్చరించిన నిపుణులు

లండన్ : ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యుహెచ్‌ఓ) నుండి అమెరికా వైదొలగడానికి డొనాల్డ్ ట్రంప్ బృందం చర్యలు తీసుకుంటోందని ఆరోగ్య రంగ నిపుణులు హెచ్చరించారు. ఈ చర్యల వల్ల ప్రపంచ ఆరోగ్య వ్యవస్థపైన తీవ్రమైన ప్రభావం వుంటుందని వారు పేర్కొన్నారు. ట్రంప్ బృంద సభ్యులు తమ ఆలోచనల గురించి నిపుణులకు తెలియచేసిన నేపథ్యంలో ఈ వ్యాఖ్యలు వెలువడ్డాయి. జనవరి 20న ట్రంప్ అధ్యక్షుడుగా ప్రమాణ స్వీకారం చేసిన రోజే ఈ నిర్ణయాన్ని ప్రకటించాలని భావిస్తున్నట్లు బృంద సభ్యులు చెప్పారు. ఇదే గనుక జరిగితే డబ్ల్యుహెచ్‌ఓకు పెద్ద మొత్తంలో నిధులు అందే ఒక మార్గం రద్దవుతుందన్నారు. కరోనా వైరస్ వంటి మహమ్మారులు తలెత్తినపుడు నెలకొనే ప్రజారోగ్య సంక్షోభాలను సమర్ధవంతంగా ఎదుర్కొనే సామర్ధ్యం దెబ్బతింటుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. నిధుల కొరత తీవ్రంగా వుండనున్నందున డబ్ల్యుహెచ్‌ఓ తన శాస్త్రీయ బృందాన్ని గణనీయంగా తగ్గించుకోవాల్సి వస్తుందని జార్జిటౌన్ లా ప్రొఫెసర్ గాస్టిన్ హెచ్చరించారు.

వైట్‌హౌస్ ఆర్థిక సలహాదారుల మండలి డైరెక్టర్‌గా స్టీఫెన్ మిరాన్

వాషింగ్టన్ : ఆర్థికవేత్త స్టీఫెన్ మిరాన్‌ను వైట్‌హౌస్ ఆర్థిక సలహాదారుల మండలి డైరెక్టర్‌గా నియమించనున్నట్లు అమెరికా అధ్యక్షుడుగా ఎన్నికైన డొనాల్డ్ ట్రంప్ చెప్పారు. ఈ మేరకు తన ట్రూత్ సోషల్ నెట్‌వర్క్‌లో పోస్టు పెట్టారు. బైడెన్ ప్రభుత్వ ఆర్థిక విధానాలను తీవ్రంగా విమర్శించే మిరాన్ ప్రస్తుతం కన్జర్వేటివ్ థింక్ ట్యాంక్ మన్‌హటన్ ఇనిస్టిట్యూట్ సభ్యులుగా వున్నారు. అమెరికన్ల జీవితాల అభ్యున్నతికి కృషి చేసే ఆర్థిక బృంద సభ్యులతో కలిసి స్టీఫెన్ మిరాన్ పనిచేస్తారని ఆయన తెలిపారు. కాగా ట్రంప్ తనను ఈ పదవికి ఎంపిక చేయడం తనకెంతో గౌరవమని మిరాన్ వ్యాఖ్యానించారు. ప్రజాభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తూ అధ్యక్షుడి విధాన ఎజెండాను అమలు చేయడానికి కృషి చేయడానికి తాను కూడా ఎదురుచూస్తున్నట్లు మిరాన్ చెప్పారు. ట్రంప్ మొదటి పదవీ కాలంలో కూడా మిరాన్ ఆర్థిక వ్యవహారాల సీనియర్ సలహాదారుగా పనిచేశారు.

నేటి నుంచి అమెరికాలో విదేశాంగ మంత్రి జై శంకర్ పర్యటన

న్యూఢిల్లీ : విదేశాంగ మంత్రి జై శంకర్ మంగళవారం అమెరికా పర్యటనకు బయలుదేరుతున్నారు. 24 నుండి 29 వరకు ఆరు రోజుల పాటు జరిపే ఈ పర్యటనలో కాన్సల్ జనరల్స్ ఆఫ్ ఇండియా సమావేశానికి హాజరవుతారు. అమెరికా విదేశాంగ మంత్రితో కీలకమైన ద్వైపాక్షిక, ప్రాంతీయ,అంతర్జాతీయ అంశాలపై చర్చలు జరుపుతారు. ట్రంప్ అధ్యక్షుడుగా ఎన్నికైన తర్వాత జై శంకర్ జరుపుతున్న తొలి పర్యటన ఇది. అధ్యక్ష ఎన్నికల ఫలితాలేవైనా వాటితో నిమిత్తం లేకుండా రెండు దేశాల మధ్య సంబంధాలు వృద్ధి చెందుతాయని జై శంకర్ గతంలో వ్యాఖ్యానించారు.

కమల్ అద్వాన్ ఆస్పత్రిపై భీకరంగా దాడులు

- ఐసియు, ఆపరేషన్ థియేటర్, ప్రసూతీ వార్డులకు బుల్లెట్ల తాకిడి
- భీతిల్లుతున్న రోగులు... గాజా గజ గజ

గాజా : ఉత్తర గాజాలో పనిచేస్తున్న రెండు ఆస్పత్రుల్లో ఒకటైన కమల్ అద్వాన్ ఆస్పత్రి లక్ష్యంగా ఇజ్రాయిల్ భయంకరంగా దాడులు కొనసాగిస్తునే వుందని, అక్కడి పరిస్థితులు భయానకంగా వున్నాయని ఆ ఆస్పత్రి డైరెక్టర్ హుస్సేన్ అబూ సయీఫ్ వ్యాఖ్యానించారు. ఇప్పటికే చాలా జాప్యం జరిగిందని, ఇంక ఆలస్యం చేయకుండా వెంటనే అంతర్జాతీయ సమాజం ఈ విషయంలో జోక్యం చేసుకోవాలని కోరారు. ఆస్పత్రిలో పరిస్థితులు చాలా ప్రమాదకరంగా, భీతి గొలిపేలా వున్నాయని చెప్పారు. కాగా ఆస్పత్రిని లక్ష్యంగా చేసుకోలేదంటూ ఇజ్రాయిల్ మిలటరీ ప్రతినిధి తిరస్కరించారు. ఆస్పత్రిపై దాడి జరిగినట్లే తెలియదని వ్యాఖ్యానించారు. ప్రస్తుతం ఆస్పత్రిలో 91మంది రోగులు చికిత్స పొందుతున్నారని, సోమవారం ఇజ్రాయిల్ డ్రోన్‌లతో ఆస్పత్రిపై దాడి జరిగిందని సయీఫ్ చెప్పారు. ఆదివారం రాత్రంతా ఈ దాడులు కొనసాగాయన్నారు. ఐసియును, ప్రసూతి వార్డు, ఆపేషన్ థియటర్‌లను బుల్లెట్లు తాకాయని, దీంతో రోగుల్లో తీవ్ర భయాందోళనలు నెలకొన్నాయని ఆయన చెప్పారు. జనరేటర్ కూడా దెబ్బతిందన్నారు. లోపల వున్న రోగులందరినీ చంపేయాలనే ఉద్దేశ్యంతోనే ఈ దాడులు కొనసాగుతున్నాయని ఆయన వ్యాఖ్యానించారు.

సింగరేణి కాంట్రాక్టు కార్మికుల నిరసన

- వేతనాలు పెంచాలని డిమాండ్
- పర్మినెంట్ కార్మికులతో సమానంగా పని.. సౌకర్యాల్లో తేడాపై ఆవేదన



నవతెలంగాణ-గోదావరిఖని

సింగరేణి ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా.. పెద్దపల్లి జిల్లా గోదావరిఖని జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘం ఆధ్వర్యంలో సోమవారం నల్ల బ్యాడ్జీలు పెట్టుకుని, ప్లకార్డ్స్ పట్టుకుని నిరసన తెలిపారు. అనంతరం ఆర్జీ-1 జీఎండి లలిత్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘం (సీఐటీయూ) రాష్ట్ర కార్యదర్శి వేల్పుల కుమారస్వామి మాట్లాడుతూ.. సింగరేణిలో కాంట్రాక్టు కార్మికులకు తగిన గుర్తింపు లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సింగరేణి నినాదం ఒకే కుటుంబం, ఒకే గమ్యం, ఒకే లక్ష్యం చదవడానికి బాగుంది కానీ ఇందులో కాంట్రాక్ట్ కార్మికులకు చోటులేదన్నారు. పర్మినెంట్ కార్మికులతో సమానంగా పని చేస్తున్నప్పటికీ వేతనాల్లో తేడాలున్నాయని, క్వార్టర్లు కేటాయించడంలో వివక్ష ఉందని అన్నారు. ఇప్పటికైనా సింగరేణి యాజమాన్యం కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్టు కార్మికులకు ఖాళీ క్వార్టర్లు కేటాయించాలని, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని కోరారు. పెండింగ్‌లో ఉన్న సమస్యలు పరిష్కరించాలని, లేనిపక్షంలో సింగరేణి వ్యాప్తంగా ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మేదరి సారయ్య, పి.రాజు, సిహెచ్.ఉపేందర్, ఇండ్ల ఓదెలు, నాయకులు టి.నరహరి రావు, చంద్రయ్య, కిరణ్, రాజయ్య, అంజి, వినోద, ప్రసాద్, ఖాళీ, జీన, చిలకమ్మ, శాంతి, కుమారి, లక్ష్మీ, శ్రీను, రఘు, రాజేష్, సంతోష్ పాల్గొన్నారు.

అటవీ అధికారుల సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శిగా మొజం అలీ ఖాన్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

అఖిల భారత అటవీ అధికారుల సమాఖ్య జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఎమ్‌డీ. మొజం అలీ ఖాన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అఖిల భారత అటవీ అధికారుల సమాఖ్య జాతీయ సమావేశం ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో జరిగింది. అందులో నూతన కమిటీని ఎన్నుకున్నారు. తెలంగాణకు పవన్ కుమార్ (ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ గజ్వేల్) దక్షిణాది రాష్ట్రాల అధ్యక్షులుగా ఎన్నికయ్యారు. ఆజం హుస్సేన్ (మెదక్ ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్) ఆలిండియా జాయింట్ సెక్రెటరీగా, జాకీర్ (డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ మహబూబ్ నగర్) ఆలిండియా ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా ఎన్నికయ్యారు.

హోండా, నిస్సాన్ కంపెనీల విలీనం



బిజినెస్

న్యూఢిల్లీ : జపాన్‌కు చెందిన రెండు దిగ్గజ ఆటోమొబైల్ కంపెనీలు హోండా, నిస్సాన్ పరస్పరం విలీనం కానున్నాయి. ఈమేరకు ఇరు సంస్థలు విలీన ప్రణాళికలను ప్రకటించాయి. 2025 జూన్ నాటికి చర్చలు పూర్తి చేసి 2026 ఆగస్టు నాటికి విలీనాన్ని పూర్తి చేయాలని ఇరు కంపెనీలు నిర్దేశించుకున్నాయి. ఎలక్ట్రిక్ వాహనాల (ఈవీ) మార్కెట్లో పోటీతత్వాన్ని పెంచడం, టెస్లా, చైనా వాహన తయారీదారు బీవైడీ వంటి ప్రత్యర్థులను ఎదుర్కోవాలని భావిస్తున్నాయి. నిస్సాన్ జాయింట్ హోల్డింగ్ కంపెనీకి హోండా నాయకత్వం వహిస్తుందని హోండా ప్రెసిడెంట్ తోషిహిరో మిబే పేర్కొన్నారు. బ్యాటరీలు, ఎలక్ట్రిక్ వాహనాలు తయారు చేయడంలో నిస్సాన్‌కు చాలా ఏండ్లుగా అనుభవం ఉందని.. ఇది హోండాకు దాని సొంత ఈవీలు, తదుపరి తరం హైబ్రిడ్ వాహనాలు అభివృద్ధి చేసుకోవడంలో సహాయపడుతుందన్నారు. ఆయన చెప్పారు. ఈ విలీనంతో దాదాపు రూ.4 లక్షల కోట్లకు పైగా విలువ చేసే కంపెనీగా ఏర్పడనుందని ఇరు సంస్థలు ప్రకటించాయి. దీంతో రెండు సంస్థలు అమ్మకాల పరంగా ప్రపంచంలో మూడో అతిపెద్ద వాహన తయారీదారుగా అవతరించనున్నాయి.

వరుస నష్టాల నుంచి ఉపశమనం

- సెన్సెక్స్ 500 పాయింట్ల పెరుగుదల
- బడ్జెట్ రోజూ ట్రేడింగ్

ముంబయి : గత వారం అన్ని సెషన్లలో భారీ నష్టాలను చవి చూసిన దేశీయ స్టాక్ మార్కెట్లకు సోమవారం ఎట్టకేలకు ఉపశమనం లభించింది. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలు, ఇప్పటికే భారీగా పడిపోయిన సూచీల ధరల నేపథ్యంలో మదుపర్లు కొనుగోళ్లకు మొగ్గు చూపారు. దీంతో బీఎస్ఇ సెన్సెక్స్ 499 పాయింట్లు పెరిగి 78,489కి చేరింది. ఎన్ఎస్ఇ నిఫ్టీ 166 పాయింట్లు రాణించి రూ.23,753 వద్ద ముగిసింది. దీంతో ఐదు సెషన్ల వరుస నష్టాలకు బ్రేక్ పడినట్లయ్యింది. అమెరికాలో ద్రవ్యోల్బణం కాస్త తగ్గుముఖం పట్టినట్లు గణాంకాలు వెలువడడం ఆసియా సహా భారత మార్కెట్లలోనూ సానుకూల సంకేతాలు మార్కెట్లకు మద్దతును అందించాయి. ఫిబ్రవరి 1న కేంద్ర బడ్జెట్ ప్రవేశపెడుతున్న నేపథ్యంలో శనివారం అవుతున్నప్పటికీ.. స్టాక్ మార్కెట్లు ట్రేడింగ్ కానున్నాయి. ఈ మేరకు బీఎస్ఇ, ఎన్ఎస్ఇ ప్రకటించాయి. ఉదయం 9 గంటల నుంచి 3.30 గంటల వరకు ఈక్విటీ ట్రేడింగ్, కమొడిటీ ట్రేడింగ్ సాయంత్రం 5 గంటల వరకు జరగనుందని వెల్లడించాయి.

శ్రేయాస్‌కు మహాకుంభ మేళా ప్రకటనల హక్కులు

నవ తెలంగాణ - హైదరాబాద్

సేల్స్, మార్కెటింగ్ రంగంలో ఉన్న హైదరాబాద్ కంపెనీ శ్రేయాస్ మీడియా మహా కుంభ మేళా-2025 ప్రత్యేక ప్రకటనల హక్కులను పొందినట్లు ప్రకటించింది. ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్ వేదికగా 2025 జనవరి 13 నుండి ఫిబ్రవరి 26 వరకు జరగనున్న ఈ కార్యక్రమానికి ఆధ్యశ్రీ ఇన్ఫోటైన్‌మెంట్‌లో భాగమైన శ్రేయాస్ మీడియా ప్రపంచంలోని అతిపెద్ద ఆధ్యాత్మిక సమ్మేళనంలో వెండింగ్ జోన్‌లు, అమ్యూజ్‌మెంట్ జోన్, ఫుడ్ కోర్ట్‌తో సహా పలు ఇతర కార్యకలాపాల హక్కులను సైతం దక్కించుకున్నట్లు వెల్లడించింది. ఇది ప్రపంచ వ్యాప్తంగా 50 కోట్ల మంది భక్తులను ఆకర్షిస్తుందని అంచనా. ఈ దఫా భారతీయ కంపెనీలు కుంభ మేళా సందర్భంగా ప్రకటనలు, బ్రాండింగ్‌కు సుమారు రూ.3,000 కోట్లు వెచ్చించే అవకాశం ఉందని శ్రేయాస్ మీడియా వ్యవస్థాపకులు, ఛైర్మన్ జి శ్రీనివాస్ రావు అంచనా వేశారు. మహా కుంభ మేళా వేదికగా బ్రాండ్లను కోట్లాది మందికి చేర్చడానికి సంస్థ తనకున్న అపార అనుభవం, అసమానమైన నైపుణ్యాన్ని ఉపయోగించుకుంటుందన్నారు. 2005లో అడ్వర్టైజింగ్ ఏజెన్సీగా ప్రారంభమైన శ్రేయాస్ మీడియా 50కి పైగా బ్రాండ్స్‌ను నిర్మించిందన్నారు.

కొత్త ఏడాదిలో లెక్సస్ కొత్త మొబిలిటీల ఆవిష్కరణ

బెంగళూరు : ప్రీమియం కార్ల తయారీ కంపెనీ లెక్సస్ ఇండియా వచ్చే ఏడాది నిర్వహించనున్న భారత్ మొబిలిటీ గ్లోబల్ ఎక్స్ పో 2025లో పాల్గొననున్నట్లు ప్రకటించింది. ఈ ఎక్స్‌పోలో రాబోయే రోజుల్లో లెక్సస్ ఇండియా నుంచి రాబోతున్న మొబిలిటీలను ప్రదర్శించనున్నట్లు వెల్లడించింది. "మేకింగ్ లగ్జరీ పర్సనల్" అనే విజన్‌తో మరింతగా మార్పు చేసిన లగ్జరీ, స్థిరమైన మొబిలిటీతో అతిథులకు మర్చిపోలేని అనుభూతిని ఇవ్వనున్నట్లు లెక్సస్ ఇండియా ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ తన్మయ్ భట్టాచార్య పేర్కొన్నారు.

డిఐసివికి ఐజిబిసి సర్టిఫికేట్

న్యూఢిల్లీ : తమ అనుబంధ సంస్థ డైమ్లర్ ట్రక్ ఎజికి ఇండియన్ గ్రీన్ బిల్డింగ్ కౌన్సిల్ (ఐజీబీసి) ప్లాటినం సర్టిఫికెట్ దక్కిందని డైమ్లర్ ఇండియా కమర్షియల్ వెహికల్స్ (డిఐసివి) తెలిపింది. నూతన వర్షన్ 2 స్టాండర్డ్స్ కింద ఈ గుర్తింపు పొందిన 31 తయారీ కంపెనీల్లో తమదొక్కటని పేర్కొంది. చెన్నయ్ సమీపంలోని ఒరగడమ్ తయారీ యూనిట్‌కు ఈ గుర్తింపు పర్యావరణ అనుకూల, నిర్వహణ ప్రగతికి నిదర్శనమని డిఐసివి సిఇఒ సత్యకామ్ ఆర్య పేర్కొన్నారు.

ఐస్ మేక్ నుంచి కొత్త కమర్షియల్ ఫ్రీజర్లు

నవ తెలంగాణ - హైదరాబాద్

ప్రముఖ రిఫ్రిజరేషన్ పరిశ్రమలో ఒక్కటైనా ఐస్ మేక్ రిఫ్రిజరేషన్ లిమిటెడ్ తాజాగా సరికొత్త కమర్షియల్ ఫ్రీజర్లను ఆవిష్కరించినట్లు తెలి పింది. ఇందులో చెస్ట్ ఫ్రీజర్లు, కూలర్లు, విసి కూలర్లు ఉన్నాయని వెల్లడిం చింది. ఈ పరిణామం ఐస్ మేక్ వ్యూహాత్మక ప్రణాళికలో ఒక ముఖ్యమైన మైలురాయి అని ఐస్ మేక్ రిఫ్రిజిరేషన్ లిమిటెడ్ సిఎండి చంద్రకాంత్ పటేల్ పేర్కొన్నారు. చెస్ట్ ఫ్రీజర్లు, కూలర్ల ఉత్పత్తి 2025 జనవరి 1నుంచి గుజరా త్‌లోని పూర్తిగా ఆటోమేటెడ్ మాన్యుఫాక్చరింగ్ ఫెసిలిటీలో ప్రారంభమవుతా యన్నారు. ఏడాదికి 72వేల యూనిట్ల ఉత్పత్తి సామర్థ్యం కలిగి ఉందన్నారు.

జియోకు టారిఫ్‌ల భారీ దెబ్బ

- 1.65 కోట్ల ఖాతాదారుల గుడ్‌బై
- బీఎస్ఎన్ఎల్‌కు విశేష స్పందన
- ఇతర టెల్కోల నుంచి లక్షల్లో వలసలు



న్యూఢిల్లీ : ఉచితం, తక్కువ టారిఫ్‌ల పేరుతో మార్కెట్లోకి వచ్చిన రిలయన్స్ జియోకు ఇటీవ ల ఖాతాదారులు వరుసగా షాక్ ఇస్తున్నారు. ఈ ఏడాది జులైలో రిలయన్స్ జియో తొలుత భారీగా టారిఫ్‌లను పెంచడం.. ఆ బాటలోనే భార తీ ఎయిర్‌టెల్, వొడాఫోన్ ఐడియాలు 27 శాతం వరకు టారిఫ్‌లను పెంచేశాయి. దీంతో వినియోగదారులపై ఆర్థిక భారం నెలకొంది. చౌక ధరల్లో ప్లాన్లను అందిస్తున్న బీఎస్ఎన్ఎల్‌ను ఎంచుకుంటున్నారు. హెచ్చు ఛార్జీలతో అత్యధి కంగా రిలయన్స్ జియో నష్టపోవడం విశేషం. మరోటెల్కో వొడాఫోన్ ఐడి యా తన ఖాతాదారులను కోల్పోతోంది. అక్టోబర్ నెలలో ఎయిర్‌టెల్‌కు మా త్రం మద్దతు లభించింది. మరోవైపు ప్రభుత్వ టెలికం కంపెనీ బీఎస్ఎన్ ఎల్‌లోకి వరుసగా నాలుగు నెలలుగా లక్షలాది మంది వచ్చి చేరుతున్నారు. ఈఏడాది అక్టోబర్ నెలలోనూ అదే రిపీట్ అయ్యింది. ప్రయివేటు టెల్కోలు జియో, వొడాఫోన్ ఐడియాలు భారీగా వినియోగదారులను కోల్పోయాయి. ఎయిర్‌టెల్ మాత్రం కొత్త ఖాతాదారులను జోడించుకోగలిగింది. ట్రాయ్ గణంకాల ప్రకారం.. గడిచిన అక్టోబర్ నెలలో ఎయిర్‌టెల్ కొత్తగా 19.29 లక్షల ఖాతాదారులను పొందింది. ఇంతక్రితం నెలలో ఈ కంపెనీ 14.35 లక్షల మంది వినియోగదారులను పోగొట్టుకుంది. సెప్టెంబర్ నెలలో జియో దాదాపు 79.7 లక్షల మంది యూజర్లను కోల్పోగా.. అక్టోబర్‌లో మరో 37.60 లక్షల మంది ఆ నెట్‌వర్క్‌కు గుడ్‌బై చెప్పారు. వొడాఫోన్ ఐడియాను మరో 19.77 లక్షల మంది యూజర్లు ఆ నెట్‌వర్క్‌కు వీడారు.

బీఎస్ఎన్ఎల్‌లోకి 68 లక్షల మంది..

అక్టోబర్ నెలలో బీఎస్ఎన్ఎల్ కొత్తగా మరో 5 లక్షల మంది ఖాతాదారు లను పొందింది. ఇంతక్రితం సెప్టెంబర్‌లో కూడా 8.5 లక్షల ఖాతాదారులను జోడించుకుంది. ఆగస్టులో 25.3 లక్షల మంది, అంతక్రితం నెల జులైలోనూ 29.3 లక్షల మంది కొత్తగా వచ్చి చేరారు. నాలుగు మాసాల్లో బీఎస్ఎన్ఎల్ 68 లక్షల పైనా ఖాతాదారులను సంపాదించుకుంది. టెలికం దిగ్గజం రిలయ న్స్ జియో అక్టోబర్‌తో ముగిసిన నాలుగు మాసాల్లో మొత్తంగా 1.65 కోట్ల ఖాతాదారులను పొగొట్టుకుంది. దీంతో 39.9 శాతం మార్కెట్ వాటా కలిగి ఉంది. ఎయిర్‌టెల్ 33.50 శాతం, వొడాఫోన్ ఐడియా 18.30 శాతం, బీఎస్ ఎన్ఎల్ 8.50 శాతం వాటాను కలిగి ఉన్నాయి.

4జితో మరింత జోరు..!

ప్రయివేటు టెల్కోలు అడ్డగోలుగా పెంచిన టారిఫ్‌లను వినియోగదారులు భరించలేక.. బీఎస్ఎన్ఎల్ వైపు మొగ్గు చూపుతున్నారని నిపుణులు విశ్లేషిస్తున్నారు. 4జి సేవలు విస్తృత స్థాయిలో అందుబాటులోకి వస్తే ఈ ప్రభుత్వ రంగ సంస్థ ఖాతాదారులు మరింత పెరిగే అవకాశం ఉందని.. ప్రయివేటు టెల్కోల నుంచి భారీగా వలసలు ఉండొచ్చని అంచనా వస్తున్నారు.

బ్రెజిల్‌లో కూలిన విమానం

- 10 మంది మృతి.. 12 మందికి గాయాలు

బ్రెజిలియా : బ్రెజిల్‌లో నివాస గృహాలపై ఒక చిన్న విమానం కూలిపోయిన ప్రమాదంలో 10 మంది మరణించగా, మరో 12 మంది తీవ్రంగా గాయపడ్డారు. ప్రముఖ పర్యాటక పట్టణమైన గ్రామాడోలో ఆదివారం ఈ ప్రమాదం జరిగింది. రియో గ్రాండే డూ సుల్ స్టేట్‌లోని కనేలా ఎయిర్‌పోర్టులో వ్యాపారవేత్త లూయిజ్ క్లాయుడియో గలియాజి కుటుంబంతో బయలుదేరిన ఈ విమానం తరువాత 10 నిమిషాల్లోనే కూలిపోయింది. ప్రమాదానికి గల కారణాలు ఇంకా తెలియలేదు. విమానంలో ఉన్న మొత్తం 10 మంది మరణించగా, నేలపై ఉన్న 12 మంది గాయపడ్డారని అధికారులు తెలిపారు. 61 ఏళ్ల వ్యాపారవేత్త లూయిజ్ క్లాయుడియో, అతని భార్య, వారి ముగ్గురు కుమార్తెలు, కుటుంసభ్యులతో సావొ పాలో పట్టణం వెళుతుండగా ఈ ప్రమాదం జరిగింది. కాగా, పర్వత ప్రాంతంలో ఉండే గ్రామాడో పట్టణం బ్రెజిల్‌లో ప్రముఖ పర్యాటక స్థలం. చల్లని వాతావరణం, హైకింగ్ ప్రదేశాలలతో క్రిస్మస్ సెలవులకు ప్రసిద్ధి పొందింది.

బీజేపీ పీఎంఆర్‌ఎఫ్ నుంచి సహాయం చేసిందా?

- భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

సంధ్య థియేటర్ ఘటనలో మరణించిన రేవతి కుటుంబానికి పీఎం రిలీఫ్ ఫండ్ నుంచి బీజేపీ ఏమైనా సహాయం చేసిందా? అని భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ప్రశ్నించారు. సోమవారం గాంధీభవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. అసెంబ్లీలో ప్రతిపక్షాలు అడిగిన ప్రశ్నకు సీఎం రేవంత్ రెడ్డి సమాధానమిచ్చారే తప్ప అల్లు అర్జున్‌తో కానీ, పుష్ప-2 సినిమాతో కాని తమకు ఎలాంటి వైరం లేదని స్పష్టం చేశారు. అయితే ప్రతిపక్షాలు పుష్ప సినిమా విడుదల నుంచి రాజకీయ లబ్ది పొందేందుకు ప్రయత్నిస్తున్నాయని ఆరోపించారు. బాధ్యత లేకుండావ్యవహరించినందు వల్లే కేసు నమోదు చేశారని వివరించారు.

యూపీ బీజేపీ ఎమ్మెల్యే అరాచకం

- లైంగికదాడి, మోసం కేసులో ఎఫ్ఐఆర్
- బంధువులు, అనుచరులపై కూడా


ఫైల్

లక్నో : ఉత్తరప్రదేశ్‌లో బీజేపీ ఎమ్మెల్యే హరీష్ షఖ్యాపై అత్యాచారం, మోసం కేసు నమోదైంది. స్థానిక కోర్టు ఆదేశాల మేరకు ఎమ్మెల్యే, ఆయన బంధువులు సహా 16 మందిపై పోలీసులు కేసు నమోదు చేశారు. అయితే తనపై వచ్చిన ఆరోపణలను హరీష్ తోసిపుచ్చుతూ అవి రాజకీయ కుట్రలో భాగమేనని ఆరోపించారు. బదౌన్ జిల్లాలోని బిల్సీ శాసనసభ స్థానానికి హరీష్ ప్రాతినిధ్యం వహిస్తున్నారు. హరీష్‌తో పాటు ఆయన సోదరుడు సత్యేంద్ర షఖ్యా, మేనల్లుడు, పలువురు వ్యాపారవేత్తలు సామూహిక అఘాయిత్యం చేశారని, ఫిర్యాదుదారుడిని తప్పుడు కేసులలో ఇరికించి కోట్లాది రూపాయల మేర మోసానికి పాల్పడ్డారని ఎఫ్ఐఆర్‌లో తెలిపారు.